అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శుక్రవారం 14-06-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 165 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు వెల : 6.50



మాట్లాడుతున్న బి.వి రాఘవులు, వేదికపై తమ్మినేని వీరభద్రం, ఎస్. వీరయ్య, చెరుపల్లి సీతారాములు



రాష్ట్ర బడ్జెట్

అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న సర్కార్



- మార్చిలో ఓటాన్ అకౌంట్‌ను ప్రతిపాదించిన ప్రభుత్వం
- ఇప్పుడు పూర్తి స్థాయి పద్దుపై కసరత్తులు
- కేంద్ర బడ్జెట్‌పై గంపెడాశలు
- 18 నుంచి శాఖల వారీగా మంత్రులతో డిప్యూటీ సీఎం భేటీలు
- అదే రోజు క్యాబినెట్‌లో రుణమాఫీతోపాటు బడ్జెట్‌పైనా చర్చ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ వర్షాకాల సమావేశాల నిర్వహణపై దృష్టి సారించింది. ఆ సమావేశాల్లోనే పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఎంపీ ఎలక్షన్లు, సంబంధిత నోటిఫికేషన్, కోడ్ కారణంగా రేవంత్ సర్కారు గత మార్చిలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రతిపాదించిన సంగతి విదితమే. అయితే నిబంధనల ప్రకారం జులై చివరి నాటికి పూర్తి స్థాయి పద్దును అసెంబ్లీకి సమర్పించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో వివిధ శాఖల నుంచి ప్రతిపాదనలను స్వీకరించాలంటూ డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ మేరకు సీఎస్ శాంతి కుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్ని శాఖలకు సమాచారం అందించారు. ఈనెల 18 నుంచి డిప్యూటీ సీఎం... మంత్రులతో విడివిడిగా భేటీ అవుతారు. ఒక్కో రోజు ఒక్కో శాఖపై పూర్తి స్థాయిలో సమీక్ష నిర్వహిస్తారు. మార్చిలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆయా శాఖలకు కేటాయించిన నిధులు, వాటిలో ఎంత మేర ఖర్చయింది..? కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు, సహాయాల పరిస్థితిపై ఆయన కూలంకుశంగా చర్చించనున్నారు. ఆ సందర్భంగా సంబంధిత మంత్రులతో సమాలోచనలు చేయనున్నారు. లోక్‌సభ ఎన్నికల కారణంగా కేంద్రం కూడా మార్చిలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌నే ప్రవేశపెట్టింది. అందువల్ల ఇప్పుడు ఎన్డీయే సర్కారు కూడా పూర్తి స్థాయి పద్దును పార్లమెంటుకు సమర్పించాల్సి ఉంటుంది. ఆ పద్దులో రాష్ట్రానికి ఇచ్చే గ్రాంట్లు, ఇతర ఆర్థిక సహాయాలను పరిశీలించిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ తన పద్దుకు తుది మెరుగులు దిద్దనుంది.

సీఎం రేవంత్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు అనేక హామీలిచ్చిన సంగతి విదితమే. ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహాలక్ష్మీ, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత, రైతు భరోసా కోసం గ్రామ సభల ద్వారా మొత్తం 1.28 కోట్ల మంది దరఖాస్తు చేసుకున్నారు. వెరిఫికేషన్ తర్వాత 1.09 కోట్ల అప్లికేషన్లు మిగిలినట్టు ప్రభుత్వం ప్రకటించింది. వీటిలో అత్యంత కీలకమైన రైతు భరోసా కోసం రైతులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం పేదలు ఆశగా ఎదురు చూస్తున్నారు. రైతు భరోసాను అమలు చేయాలంటే బడ్జెట్‌లో సుమారు రూ.15 వేల కోట్లు (ఎకరానికి రూ.7,500 చొప్పున రెండు పంటలకు కలిపి రూ.15 వేలు) కేటాయించాలి. ఇందిరమ్మ ఇండ్లకు కూడా పెద్ద మొత్తంలో నిధులు అవసరమవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు గత బీఆర్ఎస్ సర్కారు రూ.7 లక్షల కోట్ల మేర అప్పు చేసిందంటూ ...13లో



సీఎంతో జపాన్ రాయబారి

ములాఖాత్

తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలపై చర్చ

ఎక్స్ వేదికగా రేవంత్ రెడ్డి ట్వీట్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జపాన్ రాయబారి సుజుకి హిరోషి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వ ప్రాధాన్యతా రంగాలు, ఉపాధి కల్పన తదితర అంశాలపై వారి మధ్య చర్చ జరిగింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

రాష్ట్రంలో మహిళాశక్తి క్యాంటీన్లు



అధికారులతో సీఎస్ శాంతి కుమారి

రెండేండ్లలో 150 ఏర్పాటు : సీఎస్ శాంతి కుమారి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో 'మహిళా శక్తి - క్యాంటీన్ సర్వీస్'లను ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. రాష్ట్రంలో క్యాంటీన్ సర్వీస్‌ల ఏర్పాటుపై గురువారం సచివాలయంలో సీఎస్ సమీక్షా ...13లో

కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు

అమలు చేయాలి

వ్యవసాయ కూలీలకు రూ.12 వేలివ్వాలి

- వానాకాలం నుంచే కౌలురైతులకు రైతుభరోసా ఇవ్వాలి
- ధరణి సమస్యలు పరిష్కరించాలి
- ఫీజు బకాయిలు విడుదల చేయాలి
- జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఖాళీ పోస్టులు నింపాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. గురువారం హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అధ్యక్షతన సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు పార్లమెంట్ ఎన్నికలు, దేశ రాజకీయ పరిణామాలను వివరించారు. అనంతరం రాష్ట్ర కమిటీ పలు ప్రజా సమస్యలపై చర్చించి ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య పాల్గొన్నారు.

'కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ ప్రకారం వ్యవసాయ కూలీలకు, మహిళలకు ఆర్థిక సహాయం చేయాలి. కౌలు రైతులకు ఈ వానాకాలం నుంచే రైతు భరోసా అమలు చేయాలి. పంటల బీమా పథకం రైతాంగానికి ఉపయోగపడే విధంగా బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే భరించి అమలు చేయాలి. ధరణి సమస్యలను పరిష్కరించాలి. రూ.రెండు లక్షల లోపు రుణమాఫీ అమలు చేయాలి. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ధాన్యానికి, ఇతర పంటలకు బోనస్ ఇవ్వాలి. వ్యవసాయ ప్రణాళిక వెంటనే ప్రకటించాలి. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా నిరుద్యోగభృతి ఇవ్వాలి. జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఖాళీ పోస్టులన్నింటినీ భర్తీ చేయాలి. విత్తనాలు, ఎరువులు, రుణసౌకర్యం కల్పించాలి. గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలిచ్చి ఇంటి నిర్మాణానికి ఇందిరమ్మ పథకం కింద ఆర్థిక సహాయం చేయాలి. అటవీ హక్కుల చట్టం ప్రకారం అర్హులైన వారందరికీ హక్కుపత్రాలివ్వాలి. ఉద్యోగుల అన్ని రకాల బిల్లులకు సంబంధించిన బకాయిలను విడుదల చేయాలి.'అని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది.

'కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12 వేలు ఆర్థిక సహకారం చేస్తామనీ, మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని హామీ ఇచ్చింది. రాష్ట్రంలో 20 లక్షల మందికిపైగా కౌలురైతులు 30 శాతానికి పైగా వ్యవసాయం చేస్తున్నారు. రైతుల ఆత్మహత్యల్లో సగంమంది కౌలు రైతులే ఉన్నారు. 2011 చట్టం ప్రకారం రుణ అర్హత కార్డులివ్వాలి. ప్రజాపాలనలో 1.30 కోట్ల దరఖాస్తులు రాగా, అందులో 70 వేలు భూమి సమస్యలే ఉన్నాయి. ఈ ధరణి సమస్యలమీద ఇప్పటికే క్షేత్రస్థాయి విచారణ పూర్తయ్యింది. ప్రభుత్వం దగ్గరే పెండింగ్‌లో ఉన్నది. తక్షణమే ప్రభుత్వం విధాన నిర్ణయం చేసి ...13లో

మెగా డీఎస్సీపై తొలిసంతకం

సీఎంగా చంద్రబాబు బాధ్యతల స్వీకరణ



తొలి సంతకం పెడుతున్న ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు గురువారం బాధ్యతలు స్వీకరిం చారు. సాయంత్రం 4:41 గంటలకు అమరావతిలోని సచివాలయంలో మొదటిబ్లాక్‌లోని తన చాంబర్‌లో వేదపండితుల ఆశీర్వచనాల మధ్య బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్, రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్ తదితరులు పాల్గొన్నారు. సీఎం హోదాలో సచివాలయానికి వచ్చిన చంద్రబాబుకు వివిధ శాఖల ఉన్నతాధికారులు, ఉద్యోగ సంఘాల నేతలు ఘనస్వాగతం పలికారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు 16,347 పోస్టుల భర్తీకి సంబంధించిన మెగా డీఎస్సీ ఫైలుపై సీఎం చంద్రబాబు మొదటి సంతకం చేశారు. రెండోది ఏపీ ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు ఫైలుపై, మూడోది సామాజిక పింఛన్లు రూ.4 వేలకు పెంపు దస్త్రంపై, నాలుగోది అన్న క్యాంటీన్ల పునరుద్ధరణపై, నైపుణ్య గణనపై ఐదో సంతకం చేశారు. అనంతరం ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో సీఎం సమావేశమయ్యారు.

బాబును కలిసేందుకు వివాదాస్పద అధికారుల ప్రయత్నం

సీఎం చంద్రబాబును కలిసేందుకు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు క్యూ కట్టారు. గత ప్రభుత్వ హయాంలో వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్న ...13లో

అఫిడవిట్లను పరిశీలించాకే విచారణ

పారదర్శకంగా ప్రక్రియ : జస్టిస్ ఘోష్



(ఫైల్)

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కాళేశ్వరం బ్యారేజీల వైఫల్యంపై విచారణకు హాజరైన అధికారులతోపాటు ఫిర్యాదుల రూపంలో వచ్చిన అఫిడవిట్ల పరిశీలన తర్వాతే బహిరంగ విచారణ చేపడతామని జ్యుడీషియల్ కమిషన్ చైర్మెన్ జస్టిస్ పీసీ ఘోష్ చెప్పారు. విచారణ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. బీఆర్కే భవన్‌లో బహిరంగ విచారణ చేపడతామని ప్రకటించారు. సాంకేతిక నిపుణుల కమిటీ నుంచి రెండు వారాల్లోగా మధ్యంతర నివేదికను కోరినట్టు ...13లో

ఎక్సైజ్ శాఖలో ఏం జరుగుతోంది?

గత కొన్ని రోజులుగా నెలకొన్న పరిణామాలపై సీఎం ఆగ్రహం

- సంబంధిత మంత్రికి తెలియకుండానే అనుమతులిస్తున్నారా?
- నిలిపేసిన సోమ్, టోయిట్ కంపెనీలకు అనుమతులు
- ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని సర్కార్ ఆందోళన
- నేడు ఆబ్కారీశాఖపై ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి సమీక్ష





నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కొత్తగా ఎలాంటి లిక్కర్ షాపులకు అనుమతులివ్వ లేదని ఆబ్కారీ శాఖ మంత్రి గత నెలలో ప్రకటించారు. మంత్రి ప్రకటించిన వారం రోజులకే మధ్యప్రదేశ్‌కు చెందిన సోమ్ డిస్టిలరీ, మౌంట్ ఎవరెస్ట్, కర్నాటకకు చెందిన టోయిట్, హైదరాబాద్‌కు చెందిన ఎక్సాటికాతోపాటు మరో కంపెనీకి రాష్ట్రంలో బీర్ల సరఫరాకు ఆబ్కారీ శాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ప్రతి పక్షాలతోపాటు స్వపక్షంలోనూ ...6లో

'మానవాళి'పై

ఇజ్రాయిల్ దాడి @250 రోజులు

ఇప్పటివరకు 37,202 మంది మృతి



గాజా : నిరంకుశత్వంతో, అక్రమణే లక్ష్యంగా గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న దాడి నేటితో 250 రోజులకు చేరుకుంది. ఈ దాడిలో మొత్తం 37,202 మంది మరణించారు. వారిలో సగం మంది పిల్లలు (15,694 మంది) 498 మంది ఆరోగ్య కార్యకర్తలు మరియు 150 మంది ...13లో



గ్రేస్ మార్కులు తొలగిస్తాం

నీట్ పరీక్షపై సుప్రీంకు కేంద్రం వెల్లడి

- 23న తిరిగి పరీక్ష, 30న ఫలితాలు

13లో.


ఎన్డీఏలో యూసీసీ మంట

మా ఎజెండాలోనే ఉంది : బీజేపీ

- ఏకపక్షం కాదు...ఏకాభిప్రాయం అవసరం : జేడీయూ



నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి వారం రోజులైనా కాలేదు. అప్పుడే బీజేపీ వైఖరిపై మిత్రపక్షాలు కస్సుబుస్సు లాడుతున్నాయి. ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) తమ ఎజెండాలోనే ఉన్నదని బీజేపీ నేత, కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘావాల్ స్పష్టం చేయగా అలాంటి ఏ చర్య చేపట్టినా ఏకాభిప్రాయంతోనే జరగాలని ఎన్డీఏలో మూడో అతిపెద్ద భాగస్వామ్య పక్షమైన ఐక్య జనతాదళ్ (జేడీయూ) తెగేసి చెప్పింది. తమ పార్టీ యూసీసీకి వ్యతిరేకం కాదని, అయితే అది ఏకాభిప్రాయంతోనే అమలు జరగాలని జేడీయూ జాతీయ కార్యదర్శి జేసీ త్యాగి చెప్పారు.



న్యూఢిల్లీ : యూసీసీ వంటి ముఖ్యమైన విధాన నిర్ణయాలను బీజేపీ ఏకపక్షంగా తీసుకోకూడదని, ఎన్డీఏ సంకీర్ణ భాగస్వాములను విధిగా సంప్రదించాలని కమల దళానికి జేడీయూ స్పష్టమైన సంకేతం పంపిందని త్యాగి ప్రకటన చెబుతోంది. న్యాయ శాఖ సహాయ మంత్రిగా (స్వతంత్ర హోదా) ఇటీవలే నియమితులైన మేఘావాల్ మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ యూసీసీ ఇప్పటికీ తమ పార్టీ ఎజెండాలోనే ఉన్నదని తెలిపారు. 'అది మా ఎజెండాలోనే ఉంది. ముస్ముందు ఏమి జరుగుతుందో చూడండి' అని ...13లో

లాసెట్‌లో

72.66 శాతం ఉత్తీర్ణత

- ఫలితాలు విడుదల చేసిన లింబాద్రి



వివరాలు 6లో

రైతు బీమాకు ధీమా

- ప్రీమియం మొత్తం చెల్లించేలా సర్కారు అడుగులు
- గ్రామం యూనిట్‌గా పంటల బీమా
- కసరత్తు ప్రారంభించిన వ్యవసాయ శాఖ



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

గత పదేండ్లుగా అన్నదాత కోల్పోయిన భరోసాకు బీమా రూపంలో ధీమా రానుంది. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు ఊహించని విపత్తు తలెత్తితే రైతన్న ఆగమవుతున్నాడు. వాతావరణంలో మార్పుల మూలంగా ఎప్పుడు వర్షం కురుస్తుందో, ఏ రూపంలో తుఫాన్లు వస్తాయో, ఏ వైపు నుంచి వరదలు వచ్చి పంట నాశనమవుతుందో ఊహించని పరిస్థితులు నెలకొన్నాయి. ఒకవైపు అతివృష్టి మరోవైపు అనావృష్టి పరిస్థితులు...వెరసి రైతు పరిస్థితి అడకత్తెరలో పోక చెక్క మాదిరిగా తయారైంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీమేరకు రైతు బీమాతో అన్నదాతకు భరోసా కల్పించాలని నిర్ణయించింది. మొత్తం ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించి, తద్వారా రైతు బీమాను అందించాలని భావిస్తోంది. గ్రామం యూనిట్‌గా పంటల బీమాను రూపొందించేందుకు వ్యవసాయ శాఖ కసరత్తు చేస్తున్నది. అందుకనుగుణంగా నియమ నిబంధనలు రూపొందించేందుకు సిద్ధమవుతున్నది.

రైతు వాటా కూడా సర్కారే భరిస్తుంది

రాష్ట్రంలో అమలు చేసే పంటల బీమా పథకంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలతోపాటు రైతులు చెల్లించాల్సిన ప్రీమియం వాటాను రాష్ట్ర సర్కారే భరించనుంది. పరిస్థితులకు అనుగుణంగా స్కీమ్ అమలు మాత్రం రకరకాలుగా ఉండనుంది. అకాల వర్షాలతో పంటకు నష్టం జరిగితే ఒక విధానం బీమా వస్తుంది. కోత కోసి కల్లాల్లో ఉన్నప్పుడు అకాల వర్షాలతో నష్టం జరిగితే మరో విధంగా బీమా అందుతుంది. దిగుబడి చాలా స్వల్పంగా వస్తే పరిహారం అందించేందుకు మరో రకంగా ఉంటుంది. ఆయా గ్రామాల పరిస్థితులకు అనుగుణంగా స్కీము అమలు చేయాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. ఇలా పలు రకాలుగా క్రాప్ ఇన్సూరెన్స్ స్కీమ్‌లో వెసులుబాటు కల్పిస్తున్నారు. దీంతో ఆయా గ్రామాల్లోని వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా క్రాప్ ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయనున్నారు. పంటల బీమా కోసం నిర్వహించే టెండర్లలో బీమా కంపెనీలు కోట్ చేసే ప్రీమియం ధరలను బట్టి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ఈ ప్రక్రియ వేగవంతంగా పూర్తి కావడానికి గైడ్ లైన్స్ రూపకల్పనకు తుదిరూపం ఇచ్చేందుకు సమాయత్తమవుతోంది.

ఈ వానాకాలం సీజన్ నుంచే రైతు బీమాను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో గైడ్ లైన్స్ సిద్ధం చేస్తున్నది. రాష్ట్రంలోని ప్రతీ గ్రామం యూనిట్‌గా, వివిధ రకాల అంశాలను పరిగణనలోకి తీసుకుని క్రాప్ ఇన్సూరెన్స్ అమలు చేయనుంది. రాష్ట్రంలో వానాకాలం సీజన్‌లో 1.32 కోట్ల ఎకరాల్లో పంటలు సాగవుతా యని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ప్రకృతి విపత్తులతో పంటలకు నష్టం జరిగితే రైతులకు పరిహారం అందేలా ఏర్పాట్లు చేస్తున్నది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2019 నుంచి ఫసల్ బీమా పథకాన్ని నిలిపివేసింది. దీంతో గత ఐదేండ్లుగా పంటలు నష్టపోయిన రైతులు పరిహారం అందక తీవ్రంగా నష్టపోయారు. కాగా తాజాగా కొత్త సర్కారు ప్రతి ఏటా రూ.2 వేల కోట్ల ప్రీమియం అంచనా వేసింది. రైతు బీమా పథకం ప్రకారం రైతు ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. రైతులు చెల్లించే బీమా ప్రీమియం వాటాను కూడా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించేందుకు నిర్ణయించింది. దీంతో రైతులకు పైసా ఖర్చు లేకుండానే ఉచితంగా పంటల బీమా అందుబాటులోకి రానుంది. వ్యవసాయ శాఖ అంచనాల మేరకు వానాకాలం, యాసంగి సీజన్లకు కలిపి రూ.2 వేల కోట్ల ప్రీమియం ఇన్సూరెన్స్ కంపెనీలకు చెల్లించాల్సి ఉంటుంది. ఇందులో రైతుల వాటా దాదాపు రూ.300 కోట్లు మేర ఉంటుందని అంచనాలున్నాయి.

రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వానలు

- పలు జిల్లాలకు భారీ వర్ష సూచన



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకూ నైరుతి రుతుపవనాలు విస్తరించాయనీ, రాష్ట్రంలో వచ్చే రెండు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలిక పాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న తెలిపారు. గురువారం రాష్ట్రంలోని ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో మోస్తరు వర్షం పడే సూచనలున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశముంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రాబోయే 48 గంటల పాటు ఆకాశం మేఘావృతమై ఉంటుంది. సాయంత్రం, రాత్రి సమయాల్లో తేలికపాటి జల్లులు, అక్కడక్కడా మోస్తరు వర్షం పడొచ్చు.


నిమ్స్‌లో పీహెచ్ డీ దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జాతీయ స్థాయిలో అర్హులైన అభ్యర్థులు పీహెచ్‌డీ చేసేందుకు నిమ్స్ దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ మేరకు గురువారం నిమ్స్ డీన్ డాక్టర్ లిజా రాజశేఖర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. సంస్థలోని వివిధ విభాగాల్లో పీహెచ్‌డీ చేసేందుకు అవకాశముందని తెలిపారు. ఆన్‌లైన్ అప్లికేషన్, ప్రాస్పెక్టస్, రెగ్యులేషన్స్ కోసం నిమ్స్ వెబ్ సైట్‌ను సందర్శించాలని సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తుకు ఈ నెల 27ను తుది గడువుగా నిర్ణయించినట్టు తెలిపారు.

తెలుగు పాఠ్యపుస్తకాలు వెనక్కి

- విద్యాశాఖ నిర్ణయం
- అధికారులపై ప్రభుత్వం ఆగ్రహం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఒకటి నుంచి పదో తరగతి వరకు తెలుగు పాఠ్యపుస్తకాలను వెనక్కి తీసుకోవాలని విద్యాశాఖ నిర్ణయించింది. బుధవారం నుంచి పాఠశాలలు పున:ప్రారంభమైన విషయం తెలిసిందే. ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులకు అధికారులు పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్‌లను పంపిణీ చేశారు. తెలుగు వాచకం (ప్రథమ భాష) పుస్తకాల్లో ముందుమాటను మార్చకుండా పుస్తకాలను ఎస్‌సీఈఆర్టీ ముద్రించింది. 'తెలంగాణ ముఖ్యమంత్రి ఎవరు?, పాఠ్యపుస్తకాల్లో ఇంకా కేసీఆర్ పేరే' అన్న శీర్షికతో గురువారం నవతెలంగాణ కథనాన్ని ప్రచురించిన సంగతి తెలిసిందే. ఇది వివాదాస్పదం కావడంతో వాటిని వెనక్కి తీసుకోవాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఈ మేరకు ఆర్జేడీలు, డీఈవోలకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన గురువారం ఆదేశాలు జారీ చేశారు. ఆ పుస్తకాలను భద్ర పరచాలని కోరారు. విద్యాశాఖ, ఎస్‌సీఈఆర్టీ అధికారుల నిర్వాకంపై ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. తాజా సమాచారంతో ఆ పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేయాలని విద్యాశాఖ నిర్ణయించింది.

(దేవాదాయ ధర్మాదాయశాఖ, తెలంగాణ ప్రభుత్వం)

శ్రీ పాండురంగ విఠలేశ్వర వేంకటాద్రి స్వామి దేవాలయము

9-3-14 టు 17, రైల్వే అకౌంట్స్ కార్యాలయము ఎదురుగా, రెజిమెంటల్ బజార్, సికింద్రాబాద్-500 025

లీజు ప్రకటన

ఎల్ఆర్.నెం./ఎస్‌పివివిఎస్‌టి/2024 తేది: 13-06-2024

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా, సదరు ఆలయమునకు ఇరువైపులా ఉన్న ప్రాపర్టీస్ టెండర్-కమ్-బహిరంగ వేలము ద్వారా లీజుకు ఇవ్వుట గురించి. షెడ్యూల్ ప్రాపర్టీ 1. బిల్డింగ్ ప్రెమిసెస్ నెం. 9-3-14 నుండి 9-3-16 నందు గ్రౌండ్‌ఫ్లోర్ నుండి నాల్గవ అంతస్తు వరకు మరియు పెంట్‌హౌస్‌తో కలిగియున్న 8343-72 స్క్వేర్ ఫీట్ విస్తీర్ణంగల బిల్డింగ్‌ను సూపర్‌మార్కెట్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఎలక్ట్రికల్ షోరూం, జ్యూయలరీ షాప్, బ్యాంక్ మరియు కార్పొరేట్ కార్యాలయాలకు మరియు హాస్టల్‌కు ఉపయోగించుకొనుటకు 3 సంవత్సరాలకు సీల్డ్ టెండర్-కమ్-బహిరంగ వేలం ద్వారా లీజుకు ఇవ్వుటకు మరియు 2. దుకాణము నెం. 9-3-17 (66 చ॥ అడుగులు) గల దానిని వ్యాపారము నిమిత్తం అనగా (మందుల దుకాణం, టిఫిన్ సెంటర్, మొబైల్ రిపేరింగ్ సెంటర్, ఎ.టి.ఎం. సెంటర్, టిక్కెట్ బుకింగ్ కౌంటర్, పూజా స్టోర్ మరియు పూల దుకాణం) మొదలగునవి ఉపయోగించుటకు మూడు (3) సం॥ల కాలపరిమితికి బహిరంగవేలము ద్వారా అద్దెకు ఇవ్వుటకు నిశ్చయించనైనది. కావున ఆసక్తి గలవారు తేది 06-07-2024 నాడు 11-00 గం॥ల లోపు బిల్డింగుకు రూ॥ 5,00,000/- మరియు దుకాణము రూ॥ 1,00,000/- నగదు ద్వారా లేదా దేవాలయము పేరున డి.డి. ద్వారా ధరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొనగలరు. బహిరంగవేలము మధ్యాహ్నం 2-00 గం॥లకు దేవాలయం ప్రాంగణము నందు నిర్వహించబడును. తదుపరి వివరములకు ఆలయ కార్యాలయమునందు సంప్రదించగలరు.

సం/- కార్యనిర్వహణాధికారి

DIPR R.O.No.596-PP/CL/ADVT/1/2024-25, Dt. 13-06-2024

తెలంగాణ ప్రభుత్వం

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ

ఆపరేషన్ / మేడ్చల్ జోన్ టెండరు పేపర్ నోటిఫికేషన్ నెం.01/2024-25

షాపూర్‌నగర్ సర్కిల్‌లో రాయపల్లి వద్ద ఎగ్జిస్టింగ్ 33కెవి వే ద్వారా 33/11కెవి రాంపల్లి, ధర్మపురం ఎస్‌ఎస్ మరియు నాగారం ఎస్‌ఎస్‌కు ప్రత్యామ్నాయ సోర్స్ ఏర్పాటుకు 0.48 కిమీ, 33కెవి యుజి కేబుల్ వేయుట మరియు 132/33కెవి ఘనపూర్ ఎస్‌ఎస్ నుండి 6.95కిమీ.ల 33 కెవి ఎస్‌సి.ఓ.హెచ్ ఇంటర్‌లింకింగ్ లైన్ ఎరెక్షన్ కొరకు టి.ఎస్‌పి.నెం.01/24-25 కొరకు అనుభవంగల మరియు జివితరికిష్టర్డ్ వెండర్ల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ఓపెన్ టెండర్లను ఆహ్వానిస్తున్నారు. బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ& సమయం:13.06.2024న 14.00గం.ల నుండి, బిడ్ సమర్పించుటకు ముగింపు తేదీ& సమయం: 27.06.2024న 14.00గం.లవరకు. టెక్నికల్ బిడ్ తెరుచు తేదీ& సమయం: 28.06.2024న 14.30గం.లకు& ప్రైస్‌బిడ్ తెరుచు తేదీ& సమయం: 03.07.2024న 15.00గం.లకు. తదుపరి వివరాలకు దయచేసి www.tender. telangana.gov.in/ www.tssouthernpower.com దర్శించండి.

సం/- చీఫ్ జనరల్ మేనేజర్, ఆపరేషన్/ మేడ్చల్ జోన్/ హైదరాబాద్

DIPR R.O.No.572-PP/CL/ADVT/1/2024-25, Dt: 13-06-2024

HYDROMAC HYDRAULICS

Regd. Office: Plot.No.4-199, Ground Floor, Geethanagar, Ferozguda, Balanagar, Secunderabad, Telangana, 500011.

ఫారం నెం.యుఆర్‌సి-2

కంపెనీల చట్టం, 2013లోని చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన నోటీసు ఇవ్వవలసిన ప్రకటన

(కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 374(బి), కంపెనీల (రిజిస్టర్ చేయుటకు అధికారం ఇవ్వబడిన) రూల్స్, 2014 లోని రూల్ 4(1)నకు అనుగుణంగా)

1. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, వాటాల ద్వారా కంపెనీ లిమిటెడ్‌గా కంపెనీల చట్టం, 2013లోని చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్టర్డ్ పార్ట్‌నర్‌షిప్ కంపెనీగా నమోదు కాబడుతున్న ఎం/ఎస్. హైడ్రోమ్యాక్ హైడ్రాలిక్స్ కు సంబంధించి రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్(సిఆర్‌సి) వారికి పదిహేను రోజుల తరువాత.. కానీ, ముప్పై రోజులు ముగియుటకు ముందే దరఖాస్తు చేయుటకు ప్రతిపాదించబడిందని కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 366 యొక్క సబ్-సెక్షన్ (2)నకు అనుగుణంగా తెలియజేయడమైనది.

2. కంపెనీ యొక్క ప్రధాన ఉద్దేశ్యాలు దిగువ విధంగా కలవు :

ఎ) రబ్బర్ ప్లేట్లు, షీట్లు, స్ట్రిప్స్, కడ్డీలు, ట్యూబులు, పైపులు, గొట్టాలు, మరియు ప్రొఫైల్-షేప్స్ వగైరా తయారు చేయుట.

బి) గొట్టపు పైపులు, ఫిట్టింగ్స్ మరియు ప్లాంట్ మరియు మెషినరీ కొరకు హార్డ్‌వేర్ ఐటంలు మరియు మెషినరీ మరియు పరికరాల యొక్క స్పేర్ పార్ట్స్ తయారీ మరియు వ్యాపారం రెండూ, మెషినరీని కూర్చుటకు అవసరమైన హార్డ్‌వేర్ ఐటంలు మరియు స్పేర్ పార్ట్స్‌తోపాటు.

3) ప్రతిపాదిత కంపెనీ యొక్క డ్రాఫ్ట్ మెమోరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ యొక్క ప్రతిని ఆఫీసు: ప్లాట్ నెం.4-199, గ్రౌండ్‌ఫ్లోర్, గీతానగర్, ఫిరోజ్‌గూడ, బాలానగర్, సికింద్రాబాద్, తెలంగాణ, 500011 వద్ద పరిశీలించుకోవచ్చును.

4) ఈ దరఖాస్తును వ్యతిరేకించదలచిన ఏ వ్యక్తి అయినా వ్రాతపూర్వకంగా వారి అభ్యంతరాలను కంపెనీకీ దీని రిజిస్టర్డు ఆఫీసు వద్ద ఒక కాపీతో ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఇరవైఒక్క రోజుల్లోపు రిజిస్ట్రార్ ఎట్ సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్(సిఆర్‌సి), మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫెయిర్స్(ఐఐసిఏ), ప్లాట్ నెం.6, 7, 8, సెక్టార్-5, ఐఎంటి మనేసర్, జిల్లా గుర్గామ్(హర్యానా), పిన్‌కోడ్-122050 వారికి తెలియజేయవలెను.

తేది : 13 జూన్, 2024.

For HYDROMAC HYDRAULICS

షేక్ నయీమ్ సాయికుమార్

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్,4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హొసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూర్-560068.

ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత/లు పేరు/ లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	కొత్తపెల్లి స్వప్న/ మోసమ్ అనూప్/ LBHYD00005924829/ LBHYD00006185928	ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.205, రెండో అంతస్తు, మున్సిపల్ నెం.33-1-ఎ/205 (పిటిఐ నెం.1177035258), దీని యొక్క ప్లింత్ ఏరియా 919 చ.అ. (కామన్ ఏరియాతో పాటుగా)మరియు కారు పార్కింగ్ యొక్క విస్తీర్ణం 80చ.అ. దీనితో పాటుగా అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 26చ.గ. లేదా 21.73చ.మీ. మొత్తం విస్తీర్ణం 566చ.గ. రెసిడెన్షియల్ కాంప్లెక్స్ "నవ టవర్స్", ఫ్లాట్ నెంబర్లు 41దక్షిణ భాగం, 42, 43 మరియు 44, సర్వే నెంబర్లు 180, 181 మరియు 182, టిఎస్ఆర్ నగర్, బడంగ్‌పేట్ గ్రామం, బాలాపూర్ రెవిన్యూ మండలం, (గతంలో సరూర్‌నగర్ రెవిన్యూ మండలం) మున్సిపల్ కార్పొరేషన్, రంగారెడ్డి జిల్లా. మరియు హద్దులు: ఫ్లాట్ నెం.205 యొక్క హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: డక్ట్ & ఫ్లాట్ నెం.204, తూర్పు:బాల్కనీ, పడమర: డక్ట్ మరియు ఫ్లాట్ నెం.203, మొత్తం స్థలం యొక్క హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.41 ఉత్తర భాగం, దక్షిణం: 30' వెడల్పు రోడ్డు, తూర్పు: 25' వెడల్పు రోడ్డు, పడమర:రోడ్డు./ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది: 10-06-2024	12/12/2023 Rs. 33,10,591.99/-	హైదరాబాద్
2.	కళ్లెం అనిత/ కళ్లెం లింగారెడ్డి / LBHYD00005762360/ LBHYD00005770918	ఆస్తికి సంబంధించి నూతనంగా నిర్మించబడిన పాక్షికంగా నిర్మాణం పూర్తయిన నివాసం ఫ్లాట్ నెం.66(పడమటి భాగంపై) నిర్మితమైనది, దీని యొక్క విస్తీర్ణం 100 చ.గ. లేదా 83.6చ.మీ. దీని యొక్క ప్లింత్ ఏరియా 559.62చ.మీ. ఆర్‌సీసీ పైకప్పుతో కూడిన నిర్మాణం యొక్క సర్వే నెంబర్లు 32 మరియు 33, కుంట్లూరు గ్రామం, అబ్దుల్లాపూర్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ, రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్ హయాత్ నగర్ మరియు హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.82, దక్షిణం: 25 అడుగులు వెడల్పు రోడ్డు, తూర్పు: ఫ్లాట్ నెం.66 (తూర్పు భాగం), పడమర: ఖాళీ స్థలం/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:10-06-2024	03/01/2024 Rs. 25,79,251.00/-	హైదరాబాద్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించబడును.

తేది:14,జూన్, 2024
ప్రదేశం:హైదరాబాద్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

Dr.Reddy's

NOTICE OF LOSS OF SHARE CERTIFICATES

Notice is hereby given that the following Share Certificates issued by the Company are reported to have been lost or misplaced and the registered Shareholders/Claimants thereto have applied to the Company for the issue of duplicate share certificates.

S No.	Folio No.	Name of the Shareholder	Certificate No(s).	No. of Shares	Distinctive Nos. From - To
1	R01550*	Ram Singh Wasu Ravneet Kaur	26312	200	94335735-94335934
2	C00493*	Charanjit Singh Ram Singh Wasu	26309	200	94335501-94335700
3	S01171*	Sita Ram Gupta	19415	976	77081313-77082288
4	R01137**	Ramesh B Nagarsheth	47656	25	3094523-3094547
		Abha R Nagarsheth	84357	25	5988924-5988948
5	A01239*	A V Lokendra Rao	24212	60	93945712-93945771

*Shares of Rs.5/- face value **Shares of Rs.10/- face value

The public is hereby cautioned against dealing in any manner with the above share certificates. Any person(s) who has/have any claim in respect of the said share certificate(s) should lodge claim(s) at the Company's **Regd. Office: 8-2-337, Road No.3, Banjara Hills, Hyderabad - 500 034** within 15 days of publication of this notice after which no claim(s) will be entertained and the Company will proceed to issue duplicate share certificate(s).

Place : Hyderabad
Date : 13-06-2024

For Dr. Reddy's Laboratories Limited
K Randhir Singh
Company Secretary, Compliance Officer and Head - CSR

Dr. REDDY'S LABORATORIES LIMITED
Regd. Office: 8-2-337, Road No.3, Banjara Hills, Hyderabad - 500 034
CIN: L85195TG1984PLC004507, Tel: 91 40 4900 2900; Fax: 91 40 4900 2999
email: shares@drreddys.com; website:www.drreddys.com

homefirst We'll take you home

Home First Finance Company India Limited,
CIN:L65990MH2010PLC240703,
Website: homefirstindia.com
Phone No.: 180030008425
Email ID: loanfirst@homefirstindia.com

స్వాధీనతా ప్రకటన

నిర్దేశం : ద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 సబ్‌రూల్(1) ప్రకారం స్వాధీనతా ప్రకటన

ఇందుమూలంగా హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి తెలియజేయునది ఏమనగా ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించాలని వారిని కోరుతూ దిగువపేర్కొన్న సంతకందారు రుణగ్రహీత/ హామీదారులకు డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. దిగువ పేర్కొన్న మీరు/ రుణగ్రహీతలంతా బ్యాంకుకు బకాయి ఉన్న మొత్తాన్ని నిర్దిష్ట కాలపరిమితిలో తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, ఇందుమూలంగా తమరికి/ రుణగ్రహీతలందరికీ మరియు సమస్త ప్రజానీకానికి ఈనోటీసు ద్వారా తెలియజేయడమేమనగా హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ వారు SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13లోని సబ్‌సెక్షన్(4)తో పాటు చదవదగిన నిబంధనలను ఉపయోగించుకొని దిగువ పేర్కొన్న తనఖాపెట్టిన ఆస్తిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.

క్ర. సం.	రుణగ్రహీతలు/ సహ రుణగ్రహీతలు/ హామీదారుల పేరు	తనఖాపెట్టిన ఆస్తికి సంబంధించిన వివరాలు	డిమాండ్ నోటీస్ తేది సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు	డిమాండ్ నోటీసు నాటికి బకాయి ఉన్న మొత్తం (రూపాయల్లో)	స్వాధీనతా తేది
1.	ఆనంద్‌రాజ్ సాలోమాన్	ఫ్లాట్ నెం.203, భవనం పేరు: అవంతి అపార్ట్‌మెంట్స్, ఇంటి నెం.5-62/బి/ఎస్3, వివేకానంద నగర్ కాలనీ, స్ట్రీట్ నెం.8, హబ్సిగూడ, హైదరాబాద్-500007.	04-04-2024	10,24,159	10-06-2024
2	అక్ష రాజి రెడ్డి	ఫ్లాట్ నెం.82పార్ట్‌లోని నివాసం, సర్వే నెం.71, అహ్మద్‌గూడ, గ్రామం& గ్రామ పంచాయతీ, కీసర మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500083.	04-04-2024	13,52,305	10-06-2024
3	పంది ప్రకాష్, పంది నిరోష, పంది లక్ష్మమ్మ	సర్వే నెం.61/1/ఎలోని ఇంటి నెం.1-148, ఇంటి నెం.1-207 (కొత్త), ఖానాపూర్ గ్రామం, ఇబ్రహింపట్నం రెవెన్యూ మండలం, నగర పంచాయతీ పరిధి, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-501506.	04-04-2024	10,66,230	10-06-2024
4	వరకంటి రాజు, వరకంటి అనిత	ఇంటి నెం.3-1-60(పాత నెం.1-100), తుర్కయాంజిల్ గ్రామం, మల్కాజ్‌గిరి మండలం, జిహెచ్‌ఎంసి పరిధి, అల్వాల్ సర్కిల్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500010.	04-04-2024	9,62,101	10-06-2024
5	స్వజన్ కుమార్ తిరుమరి, నళిని బత్తుల	ఫ్లాట్ నెం.14(ఉత్తర భాగం), సర్వే నెం.233, వార్డు నెం.5, బ్లాక్ నెం.3, సాహెబ్‌నగర్ కలాన్ గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500070.	04-04-2024	20,08,425	10-06-2024
6	గద్దం రఘుపతి, గద్దం విజయ్ కుమార్	రెసిడెన్షియల్ నివాసం నెం.2-45, జి.విజయ్‌కుమార్, గ్రామకంఠంలోని రాంపల్లి దయార గ్రామం& గ్రామ పంచాయతీ, కీసర మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-501301.	04-04-2024	19,65,000	10-06-2024
7	అర్పుల మల్లేశ్వరి, అర్పుల ప్రవీణ్ కుమార్	ఫ్లాట్ నెం.21/పార్ట్ (దక్షిణ భాగం), ఫ్లాట్ నెం.22/పార్ట్ (ఉత్తర భాగం పోర్షన్), సర్వే నెం.941& 942, మేడ్చల్ గ్రామం, మేడ్చల్ మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, తెలంగాణ-501401.	04-04-2024	7,29,232	10-06-2024
8	జివి సాయి కృష్ణ, జి పద్మ	రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.104, మొదటి అంతస్తు, శేషసాయి అపార్ట్‌మెంట్స్, మున్సిపల్ నివాసం నెం.2-97/ 104, అవరణ నెం.2-97/9, ఫ్లాట్ నెం.90/3 మరియు 90/4, సర్వే నెం.886, వాణీ నగర్, మల్కాజ్‌గిరి మున్సిపాలిటీ, జిహెచ్‌ఎంసి, మల్కాజ్‌గిరి సర్కిల్& మండలం, హైదరాబాద్, తెలంగాణ-500015.	04-04-2024	8,81,231	10-06-2024
9	గంగవోళ్ల శ్రీకాంత్, గంగవోళ్ల పద్మ	ఫ్లాట్ నెం.37, సర్వే నెం.281& 282/1, ఇస్నాపూర్ గ్రామం, పటాన్‌చెరు మండలం, సంగారెడ్డి జిల్లా, రంగారెడ్డి , హైదరాబాద్, తెలంగాణ-502307.	04-04-2024	12,97,669	10-06-2024
10	ఏల రాములు, ఏల రేణుక, ఎల్లా సాయికుమార్	ఫ్లాట్ నెం.10 దక్షిణ భాగం, సర్వే నెం.707, కొర్రెముల గ్రామం, చౌదరిగూడ గ్రామ పంచాయతీ, ఘట్‌కేసర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500088.	04-04-2024	3,62,494	10-06-2024
11	మదాసి వెంకటేశ్, మిస్తగునుపుల లావణ్య	ఇంటి నెం.14-45, (పాత ఇంటి నెం.14-45& 14-55), సర్వే నెం.774/1& 775/1& 2, ఓల్డ్ మిర్జాల్‌గూడ, జిహెచ్‌ఎంసి పరిధి, మల్కాజ్‌గిరి సర్కిల్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500047.	04-04-2024	13,04,306	10-06-2024
12	కటుకూరి విపుల్, కటుకూరి శిరీష	రెసిడెన్షియల్ నివాసం నెం.10-3-9/3/4 (పాత), కొత్త ఇంటి నెం.10-2-206, లింగోజిగూడ గ్రామం, జిహెచ్‌ఎంసి పరిధి, ఎల్‌బి నగర్ సర్కిల్, సరూర్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500035.	04-04-2024	18,72,350	10-06-2024
13	బొమ్మసాని మణెమ్మ, బొమ్మసాని రామకృష్ణ	డోర్ నెం.1-66,సర్వే నెం.1లోని ఖాళీ స్థలం, గిర్మాపూర్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, మేడ్చల్ మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500010.	04-04-2024	16,67,381	10-06-2024

రుణగ్రహీత బకాయి చెల్లించడంలో విఫలమైన కారణంగా రుణగ్రహీత/హామీదారుడు మరియు సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్13(4) మరియు రూల్8 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని తనఖా పెట్టిన పైన పేర్కొన్న ఆస్తిని దిగువ పేర్కొన్న సంతకందారు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఇందుమూలంగా రుణగ్రహీతలు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమేమనగా పైన పేర్కొన్న ఆస్తికి/ సెక్యూర్డ్ అస్తులకు సంబంధించి ఎలాంటి లావాదేవీలు నిర్వహించొద్దు. రుణగ్రహీల వద్ద నుంచి భవిష్య వడ్డీ సహా మొత్తాన్ని రాబట్టే అధికారం హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్‌కు ఉన్నది.ఏదేని లావాదేవీలను జరపదలచిన వారు హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా వారికి బాకీ మొత్తం మరియు దానిపై భవిష్య వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటుంది. రుణగ్రహీతకు తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్(8)లోని నిబంధలకు అనుగుణంగా సెక్యూర్డ్ ఆస్తిని తిరిగి విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి తదితర వివరాలను పొందవచ్చును.

తేది:14-06-2024
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి
హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

Union Bank of India (यूनियन बैंक)

హైదరాబాద్- యూనియన్ ఎం.ఎస్.ఎం.ఇ ఫస్ట్ బ్రాంచి, (పూర్వం యస్‌యస్‌బి ఫైనాన్స్ బ్రాంచి) 53/3ఆర్‌టి, పోలీస్ స్టేషన్ దగ్గర, సంజీవ రెడ్డి నగర్, హైదరాబాద్, తెలంగాణ-500038

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 54/ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము (SARFAESI ACT) డిమాండ్ నోటీసు

టు: శ్రీ శ్రీనివాస్ సత్యనారాయణ ఉరఫ్ యు. శ్రీనివాస్, ఫ్లాట్ నెం. 102, ప్లాట్ నెం. 153, మౌనిక రెసిడెన్సీ, 6వ ఫేజ్, కెపిహెచ్‌బి కాలనీ, హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ ఏటిఎం దగ్గర, హైదరాబాద్-500072.

సర్ / మేడమ్,

విషయం : సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్షన్ నోటీసు అమలు - మీరు మాతో అనుభవిస్తున్న క్రెడిట్ సౌకర్యాలకు సంబంధించి - ఎన్.పి.ఎ.గా వర్గీకరించబడింది.

బకాయిలు/ఇన్‌స్టాల్‌మెంట్/వడ్డీని తిరిగి చెల్లించడంలో మీ డిఫాల్ట్‌కు అనుగుణంగా 21-03-2024 నాటికి మీ హౌసింగ్ లోన్ ఖాతా 508306650001429 ఎన్.పి.ఎ. ఖాతాగా వర్గీకరించబడింది. ఇప్పటివరకు రూ.29,63,948.67 (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల అరవైమూడు వేల తొమ్మిదివందల నలభై ఎనిమిది రూపాయలు మరియు అరవై ఏడు పైసలు మాత్రమే) క్రింది చూపిన విధంగా మీ ఖాతా/ఖాతాలో బాకీ ఉంది.

సౌకర్యము	బకాయిసొమ్ము
హౌసింగ్ లోన్	రూ.29,63,948.67

మొత్తం: రూ.29,63,948.67 (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల అరవైమూడు వేల తొమ్మిదివందల నలభై ఎనిమిది రూపాయలు మరియు అరవై ఏడు పైసలు మాత్రమే)

మేము పదేపదే డిమాండ్ చేసినప్పటికీ, మీరు మీ ఖాతా/ఖాతాలలో బకాయి ఉన్న మొత్తానికి ఎటువంటి మొత్తాన్ని చెల్లించలేదు / మీరు మీ బాధ్యతలను విడుదల చేయలేదు.

9.6% పి.ఎ. చొప్పున వడ్డీతో కలిపి రూ.29,63,948/- మొత్తాన్ని చెల్లించవలసిందిగా, ఆర్థిక ఆస్తుల భద్రత మరియు పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీచట్టం,2002 అమలు లోని సెక్షన్ 13(2) ప్రకారం మేము మిమ్మల్ని కోరుతున్నాం. మీరు అమలుచేసిన లోన్ డాక్యుమెంట్‌ల నిబంధనలు మరియు షరతుల ప్రకారం నెలవారీ విశ్రాంతితో మరియు ఈ నోటీసు అందిత తేదీ నుండి 60 రోజులలోపు మీ బాధ్యతలను పూర్తిగా డిశ్చార్జ్ చేయండి,లేని పక్షంలో మీరు రూపొందించిన కింద సెక్యూరిటీలను అనుకూలంగా అమలు చేయడానికి మేము నిర్బంధించబడతాము పేర్కొన్న చట్టం క్రింద ఇవ్వబడిన సరైన లేదా అన్ని హక్కుల ను అమలు చేయడం ద్వారా బ్యాంకు.

తనఖాపుంచబడిన ఆస్తుల వివరణ : తెలంగాణ-500072, హైదరాబాద్, కూకట్‌పల్లి, కె.పి.హెచ్.బి. కాలనీ, హెచ్.ఐ.జి. సర్వే నెం. 1009, ఫేజ్-6 లోని ప్లాట్ నెం. 153 లోని మౌనిక రెసిడెన్సీ, 1వ అంతస్తు లోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.102 కు సంబంధించిన ఆస్తి.

1) మీరు 60 రోజులలోపు బకాయిలను చెల్లించడంలో విఫలమైతే మరియు ఈ చట్టం ప్రకారం బ్యాంక్ తన అన్ని హక్కులను ఉపయోగించుకుంటే మరియు సురక్షితమైన ఆస్తుల అమ్మకంతో బకాయిలు పూర్తిగా సంతృప్తి చెందకపోతే మేము తగిన చట్టపరమైన చర్య తీసుకోవలసి ఉంటుందని దయచేసి గమనించండి. మీ నుండి మిగిలిన మొత్తాన్ని రికవరి చేయడానికి న్యాయస్థానం/డెట్ రికవరీ ట్రిబ్యునల్‌లో మీకు వ్యతిరేకంగా.

2) చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, ఈ నోటీసు అందిన తర్వాత మీరు బ్యాంక్ అనుమతి లేకుండా సాధారణ వ్యాపారంలో మినహా పైన పేర్కొన్న సెక్యూరిటీలను పారవేసేందుకు లేదా వాటితో వ్యవహరించకుండా నిరోధించబడతారు. ఈ విభాగం యొక్క ఏదైనా ఉల్లంఘన తీవ్రమైన పరిణామాలకు దారితీస్తుందని దయచేసి గమనించండి.

3) సురక్షిత ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి SARFAESIA లోని సెక్షన్ 13 లోని ఉప విభాగం (8) యొక్క నిబంధనలపై మీ దయతో కూడిన శ్రద్ధను ఆహ్వానిస్తున్నాము.

స్థలం : హైదరాబాద్, తేది : 25-03-2024 సం/- ఎం. తేజస్విని, చీఫ్ మేనేజర్, ఆథరైజ్డ్ ఆఫీసర్

homefirst We'll take you home

Home First Finance Company India Limited,
CIN:L65990MH2010PLC240703, Website: homefirstindia.com
Phone No.: 180030008425 Email ID: loanfirst@homefirstindia.com

అనుబంధం-4-ఎ (రూల్ 8(6)లోని ప్రొవిజో చూడండి)

స్థిరాస్తుల విక్రయం కోసం సేల్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం స్థిరాస్తుల యొక్క విక్రయానికి సంబంధించి ఇ-వేలం ద్వారా విక్రయ నోటీసు

ఇందుమూలంగా కాలమ్ (2)లో పొందుపర్చిన రుణగ్రహీత(లు)లకు, సహ రుణగ్రహీత(లు)కు ప్రత్యేకించి మరియు సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న అనగా దిగువ పేర్కొన్న స్థిరాస్తులను అనగా కాలమ్ (3)లో పొందుపర్చిన వాటిని సెక్యూర్డ్ క్రెడిటార్ అయినటువంటి హోమ్‌ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ వారి వద్ద తాకట్టుపెట్టిన / ఛార్జ్‌చేయబడిన సెక్యూర్డ్ ఆస్తులను దీని యొక్క అధీకృత అధికారి బకాయిలు చెల్లించని కారణంగా భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. రుణగ్రహీత బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్13(12) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని రుణగ్రహీత నుంచి అసలు మరియు వడ్డీతో పాటుగా పూర్తి బకాయిలను రాబట్టుకునే ఉద్దేశంతో సదరు సెక్యూర్డ్ ఆస్తులను " ఎక్కడ ఎలా ఉందో అలాగే" "ఏది ఏలా ఉందో అలాగే" మరియు "ఏదైనాసరే అది అలాగే " ప్రాతిపదికన విక్రయించనున్నారు. కాలమ్(1)లో పేర్కొన్న వివరాల ప్రకారం రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు) నుంచి పొందిన రుణాల బకాయిలను రాబట్టుకునేందుకు హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ "ఆన్‌లైన్" విధానంలో వేలం నిర్వహించనున్నట్లు ప్రకటించింది.

క్ర. సం.	రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీత(లు) పేరు	ఆస్తి చిరునామా	డిమాండ్ నోటీస్ తేది	డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం	స్వాధీనతా తేది	రిజర్వ్ ధర	ధరావత్తు (ఇఎండి) మొత్తం	వేలం తేది మరియు సమయం	ఇఎండి మరియు డాక్యుమెంట్ల సమర్పణ కొరకు తుది గడువు	అధీకృత అధికారి సెల్ నెంబర్
1.	కటుకూరి విపుల్, కటుకూరి శిరీష	రెసిడెన్షియల్ నివాసం నెం. 10-3-9/3/4 (పాత), కొత్త ఇంటి నెం.10-2-206, లింగోజిగూడ గ్రామం, జిహెచ్‌ఎంసి పరిధి, ఎల్‌బి నగర్ సర్కిల్, సరూర్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500035.	04-04-2024	18,72,350	10-06-2024	60,67,460	6,06,746	15-07-2024 (11am -2pm)	13-07-2024 (upto 5pm)	8309926456

షరతులు & నిబంధనలు

ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్	ఇ-వేలం నిర్వహణ వెబ్‌సైట్/వివరాల కొరకు, షరతులు నిబంధనల కోసం సందర్శించాలి	అకౌంట్ నెంబర్ : ఇఎండి/ఇతర అకౌంట్ డిపాజిట్ కోసం	బ్రాంచ్ ఐఎఫ్ఎస్‌సి కోడ్	బెనిఫిషియరీ పేరు
కంపెనీ పేరు: ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆక్షన్ టైగర్) :హెల్ప్‌లైన్ నెంబర్: 079-35022160/149/812 సంప్రదించాల్సిన వ్యక్తి: రామ్ శర్మ- 8000023297 e-mail id:- ramprasad@auctiontiger.net and Support@auctiontiger.net.	http://www.homefirstindia.com https://homefirst.auctiontiger.net	912020036268117- హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్- యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, ఎంఐడిసి, అంధేరి ఈస్ట్	UTIB0000395	అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

బిడ్ పెంపు మొత్తం- రూ.10,000/- దిగువ పేర్కొన్న అధీకృత అధికారి చేత http://homefirst.auctiontiger.com వెబ్‌పోర్టల్ ద్వారా ఇ-వేలం నిర్వహించబడును. పోర్టల్ సైట్‌లో ఇ-వేలం టెండర్ డాక్యుమెంట్, ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫామ్, డిక్లరేషన్, సాధారణ షరతులు & నిబంధనలను ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా పొందవచ్చును. అధీకృత అధికారి వద్ద ఉన్న సమాచారం మరియు అవగాహన ప్రకారం వేలం నిర్వహించు ఆస్తిపై ఎలాంటి తాకట్టు లేదు. ఏదేమైనప్పటికీ బిడ్డాహిక వేలంలో పాల్గొనేవారు తాకట్టుకు సంబంధించి సమగ్ర స్వతంత్ర్య విచారణ చేసుకోవాలి మరియు టైటిల్ గురించి తెలుసుకోవాలి మరియు హక్కులు/వివాదాలు/బకాయిలు/క్లెయిమ్‌ల గురించి వేలం కంటే ముందుగా విచారించుకోవాల్సి ఉంటుంది. హోమ్ ఫస్ట్‌కు దరఖాస్తు చేసుకున్న మాత్రమే వారికి వేలంలో కమిట్‌మెంట్ ఇస్తున్నట్టుగా భావించరాదని కోరడమైనది. అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటార్ థర్డ్ పార్టీ క్లెయిమ్‌లకు/హక్కులకు/బకాయిలకు బాధ్యత వహించదని తెలుసుకోవాలి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002లోని షరతులు మరియు నియమాలకు లోబడి ఆస్తుల విక్రయం నిర్వహించనున్నారు.

సర్ఫేసి యాక్ట్,2002లోని చట్టబద్ధమైన నిబంధనల ప్రకారం 30రోజుల సేల్ నోటీసు

రుణగ్రహీత/హామీదారులకు తెలియజేయునది ఏమనగా డిమాండ్ నోటీసులో పేర్కొన్న విధంగా బకాయి ఉన్న అసలు మరియు వడ్డీ, ఇతర ఖర్చులు, వ్యయాలతో పాటు కలుపుకొని మొత్తాన్ని ఇ-వేలం తేదీ లోపు చెల్లించాల్సి ఉంటుంది, లేని యెడల పైన పేర్కొన్న ఆస్తిని వేలం ద్వారా బకాయిలను రాబట్టుకునేందుకు విక్రయించబడును మరియు వడ్డీ, కాస్ట్‌తో పాటుగా రికవర్ చేయబడును.

తేది:14-06-2024, ప్రదేశం: రంగారెడ్డి సం/- అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

సంకీర్ణ రాజ్యంలో సమాఖ్యతత్వం పరిఢవిల్లేనా ?

బీజేపీ పాలనలో అంతా కేంద్రీకృత పాలనే

- అన్నింటా వారిదే పెత్తనం
- జీఎస్టీ అమలుతో కుదేలైన రాష్ట్రాలు

రుణ పరిమితిపై ఆంక్షలు
రాష్ట్రాల అభివృద్ధికి అడుగడుగునా మోకాలడ్డు



న్యూఢిల్లీ : కేంద్రంలో నరేంద్ర మోడీ నేతృత్వంలో ఎన్డీఏ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడిన విషయం తెలిసిందే. గత పది సంవత్సరాల కాలంలో పరిపాలన యావత్తూ 'వన్ మ్యాన్ షో' తరహాలో సాగింది. అయితే ఇప్పుడు ఆ వాతావరణం లేదు. తెలుగుదేశం, జేడీయూ సహా పలు పార్టీల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి పరిపాలన సాగించాల్సి ఉంటుంది. తెలుగుదేశం, జేడీయూ పార్టీలకు కలిపి 28 మంది సభ్యులు ఉన్నారు. వారు కోరుకుంటే ఏ క్షణమైనా ప్రభుత్వాన్ని అస్థిరపరచవచ్చు.

2014, 2019 ఎన్నికల్లో బీజేపీకి స్పష్టమైన మెజారిటీ వచ్చింది. దీంతో ప్రధాని మోడీ ఆడింది ఆట...పాడింది పాట మాదిరిగా సాగిపోయింది. దీంతో పాటు పలు రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. కేంద్ర నిధులపై కట్టుదిట్టమైన నియంత్రణల ద్వారా ప్రతిపక్ష పాలిత రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం అనేక ఇబ్బందులు పెట్టింది. ఆయా రాష్ట్రాల్లో గవర్నర్లు కూడా ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. శాసనసభల్లో ఆమోదించిన బిల్లులకు ఆమోదం తెలపకుండా మోకాలడ్డారు. ప్రజా తీర్పును కాలరాస్తూ బీజేపీ యేతర ప్రభుత్వాలను కూలదోయడానికి కూడా బీజేపీ నాయకత్వం వెనకాడలేదు. దీంతో సమాఖ్య స్ఫూర్తి దెబ్బతింది. అధికారాలన్నీ ఒకే వ్యక్తి చేతిలో కేంద్రీకృతమయ్యాయి.

ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం పోయి ఎన్డీఏ ప్రభుత్వం పరిపాలన సాగిస్తోంది. ఈ నేపథ్యంలో దేశంలో ఆర్థిక పరంగా సమాఖ్యతత్వం రూపుదిద్దుకుంటుందా అనే ప్రశ్న తలెత్తుతోంది.

అప్పుడు రాష్ట్రాల చేతిలో అధికారాలు

బండి చక్రాల మాదిరిగా అటు కేంద్రం, ఇటు రాష్ట్రాలు సమాఖ్యతత్వాన్ని ముందుకు తీసుకుపోవాల్సి ఉంటుంది. అదే రాజ్యాంగం నిర్మించిన డబుల్ ఇంజిన్ సర్కార్. 72, 73వ రాజ్యాంగ సవరణల ద్వారా మన దేశం రాజ్యాంగపరంగా మూడు ఇంజిన్ల ప్రభుత్వంగా మారిపోయింది. స్థానిక సంస్థలు గతంలో మూడో ఇంజిన్‌గా పనిచేశాయి. అయితే దురదృష్టవశాత్తూ ఇప్పుడవి నిర్వీర్యమైపోయాయి. గతంలో రాష్ట్రాలకు స్వతంత్రంగా పన్నులు విధించుకునే అధికారం ఉండేది.

రాష్ట్రాలను స్వతంత్రంగా అభివృద్ధి చేసుకునేందుకు, అందుకోసం నిధులు ఖర్చు చేసేందుకు వాటికి స్వేచ్ఛ ఉండేది. వ్యయంలో ఐదింట మూడో వంతు రాష్ట్రాల పరిధిలోనే జరిగేది. కేంద్రం వద్ద రుణ బకాయిలు ఉన్నప్పుడు మినహాయించి ఇతరత్రా రుణాలు తీసుకునేందుకు కూడా రాష్ట్రాలకు పూర్తి అధికారాలు ఉండేవి.

జీఎస్టీ అమలుతో...

జీఎస్టీ అమలుతో అంతా తారుమారై పోయింది. జీఎస్టీ విధానాన్ని నిర్ణయించడంలో, దానిని అమలు చేయడంలో తమకు సమాన అధికారాలు ఉంటాయన్న నమ్మకంతో తమ అమ్మకపు/విలువ ఆధారిత పన్ను అధికారాలను, కొన్ని ఇతర పన్నులకు సంబంధించిన అధికారాలను జీఎస్టీలో కలిపేసేందుకు రాష్ట్రాలు అంగీకరించాయి. అయితే మోడీ ప్రభుత్వం కేంద్ర, బీజేపీ పాలిత రాష్ట్రాల ఉమ్మడి అధికారాలను ఉపయోగించి జీఎస్టీ విధానాన్ని, దాని అమలును కేంద్ర ప్రభుత్వ పన్నుగా మార్చేసింది. కోవిడ్ సమయంలో తమకు ఇస్తానని హామీ ఇచ్చిన జీఎస్టీ పరిహారాన్ని చెల్లించాలంటూ రాష్ట్రాలు ఎన్ని అభ్యర్థనలు చేసినప్పటికీ అవన్నీ కేంద్రం వద్ద చెవిటి వాని ముందు శంఖం ఊదిన చందంగా మారిపోయాయి.

అప్పుకు అడ్డుపడి...

ప్రతిపక్ష పార్టీల రాష్ట్రాలకు అప్పు పుట్టకుండా కేంద్రం అనేక సమస్యలు సృష్టించింది. ముఖ్యంగా కేరళ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల రుణ పరిమితిని కుదించారు. గతంలో అధికంగా తీసుకున్న అప్పును రికవరీ చేసే పేరుతో తాజా రుణాలకు మోకాలడ్డారు. కోవిడ్ సమయంలో అదనపు రుణాలు పొందేందుకు అనుమతించిన ప్పటికీ సవాలక్ష షరతులు విధించారు. కేంద్రం కబంధ హస్తాల నుండి రాష్ట్రాలు తప్పించుకోకుండా మోడీ ప్రభుత్వం వడ్డీ లేకుండా యాభై సంవత్సరాల మూలధన వ్యయ రుణాలను ఇవ్వడం ప్రారంభించింది. దీంతో రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వ అప్పుల కోసం ఎగ బడ్డాయి. ఇన్ని ప్రతికూల పరిస్థితుల మధ్య రాష్ట్ర ఇంజిన్ ఆగిపోయే పరిస్థితికి వచ్చింది. కేంద్ర ప్రభుత్వ ఇంజిన్‌కు రాష్ట్రాలు ట్రాక్టర్ ట్రాలీ ఇంజిన్‌గా మారిపోయాయి.

గుదిబండగా కేంద్ర పథకాలు

కేంద్ర ప్రభుత్వం స్పాన్సర్ చేసే పథకాలు (సీఎస్ఎస్) కూడా రాష్ట్రాలకు గుదిబండగా మారాయి. రాష్ట్రాల ఖర్చులు, అభివృద్ధిపై అవి ప్రభావం చూపాయి.

సీఎస్ఎస్‌ల పేరు మార్చి అవి కేంద్ర ప్రభుత్వ పథకాలన్న భ్రమ కల్పించే ప్రయత్నం చేశారు. ఈ పథకాలకు నిధుల కేటాయింపులపై కేంద్రానిదే నియంత్రణ. ఆయా పథకాల అమలులో కేంద్రం జోక్యం అధికంగానే ఉంటుంది. సీఎస్ఎస్‌లకు రాష్ట్రాలు అందించాల్సిన వాటాను గణనీయంగా పెంచారు. అదే సమయంలో రాష్ట్ర పథకాల పరిమాణాన్ని కుదించారు. మొత్తంగా పథకాల వ్యయ భారం రాష్ట్రాలపైనే అధికంగా పడింది. మరోవైపు కేంద్ర నిధుల విడుదలను నియంత్రించారు. ఆడిట్ల పేరుతో చిన్న చిన్న లోపాలను భూతద్దంలో వెతికిపట్టి, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలకు నిధులు విడుదల చేయకుండా ఆపేశారు.

కింకర్తవ్యం ?

రాష్ట్రాల అధికారాలను, స్వయం ప్రతిపత్తిని కాపాడాలంటే ఏం చేయాలి?. దీనిపై నిపుణులు ఏమంటున్నారంటే...జీఎస్టీ మండలిలో నిర్ణయాలు తీసుకునే అధికారాలు రాష్ట్రాల చేతిలో కూడా ఉండాలి. కేంద్రానికి ఉన్న ఓటింగ్ అధికారాన్ని 15%కి తగ్గించాలి. దీనివల్ల జీఎస్టీ మండలిలో కేంద్రానికి విశేషాధికారాలు ఉండవు. రాష్ట్ర ప్రభుత్వాలు సంప్రదింపుల ప్రక్రియ ద్వారా ఏకాభిప్రాయం సాధించి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా నిలువరించాలి. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా సీఎస్ఎస్ పథకాలను రద్దు చేసి, ఆ నిధులను రాష్ట్రాలకు బదిలీ చేయాల్సిన అవసరం ఉంది. దీనివల్ల రాష్ట్రాలకు కేంద్ర నిధులు అందుతాయి. రాష్ట్రాలకు రుణాలు ఇచ్చే పద్ధతికి కేంద్రం స్వస్తి చెప్పాలి. మూలధన వ్యయ రుణ పథకాన్ని కేంద్రం వెంటనే నిలిపివేయాలి.

కేసరపల్లిలో కన్పించని నితీశ్ !

గైర్హాజరుపై ఊహాగానాలు

- ఎన్డీఏ బీటలు వారుతోందన్న ఆర్జేడీ
- శాఖల కేటాయింపుపై అసంతృప్తితోనే అన్న కాంగ్రెస్
- ఇతర కార్యక్రమాలు ఉండడం వల్లనే అంటున్న బీజేపీ



న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడి ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఎన్డీఏ భాగస్వామ్య పక్షమైన జేడీయూ నేత, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ గైర్హాజరు కావడంపై రాజకీయంగా పలు ఊహాగానాలు చెలరేగుతున్నాయి. కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటులో చంద్రబాబుతో కలిసి కీలక పాత్ర పోషించిన నితీష్, ఏపీ ప్రభుత్వ ప్రమాణస్వీకారానికి దూరంగా ఉండిపోయారు. ఆ సమయంలో ఆయన బీహార్ రాజధాని పాట్నాలోనే ఉన్నారు. దీనిపై మిత్రపక్షాలే కాకుండా ప్రతిపక్షాలు కూడా స్పందించాయి.

చంద్రబాబు ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఎన్డీఏకు చెందిన అతిరథ మహారథులు, సినీ ప్రముఖులు, వివిధ రంగాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఎంతో అట్టహాసంగా జరిగిన ఈ వేడుకకు నితీష్ దూరంగా ఉండడం పలు ఊహాగానాలకు ఆస్కారం కలిగిస్తోంది.

భాగస్వామ్య పక్షాల ఐక్యతపై అనుమానాలు కూడా తలెత్తుతున్నాయి. ఇతర కార్యక్రమాలు ఉండడం వల్లనే నితీశ్ విజయవాడ వెళ్లలేకపోయారని బీజేపీ చెబుతోంది. ప్రతిపక్షాలు మాత్రం దీనిని అంతర్గత విభేదాలుగా చూస్తున్నాయి.

ఇది వారి అంతరంగిక వ్యవహారమే అయినప్పటికీ ఎన్డీఏలో పరిస్థితులు సజావుగా లేదన్న విషయం స్పష్టమవుతోందని ఆర్జేడీ ప్రతినిధి ఇజాజ్ అహ్మద్ వ్యాఖ్యానించారు. కూటమిలో బీటలు కన్పిస్తున్నాయని ఆయన అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ప్రకటించడానికి ముందే ఎన్డీఏ కూటమిలో విభేదాలు ఏర్పడతాయని తమ పార్టీ నేత తేజస్వి యాదవ్ అంచనా వేశారని గుర్తు చేశారు. కాగా క్యాబినెట్ ఏర్పాటు సమయంలో శాఖల కేటాయింపుల సరిగా జరగలేదన్న అసంతృప్తితోనే నితీష్ విజయవాడ వెళ్లలేదని కాంగ్రెస్ ప్రతినిధి జ్ఞాన్ రంజన్ తెలిపారు. 'శాఖల కేటాయింపులో బీహార్‌ను పట్టించుకోకపోవడంతో అందరి కండ్లూ నితీశ్ పైనే పడ్డాయి. ఇలా జరుగుతుందని మాకు తెలుసు. అయితే ఇంత త్వరగా జరుగుతుందని మాత్రం అనుకోలేదు' అని అన్నారు. ఎన్డీఏ ఎక్కువ కాలం మనుగడ సాగించలేదని ఆయన చెప్పారు.

ప్రతిపక్షాల వాదనను బీజేపీ తోసిపుచ్చింది. 'బీజేపీ వింధ్య పర్వత శ్రేణులకు ఉత్తర ప్రాంతంలోనే బలంగా ఉన్నదని మమ్మల్ని నిందించిన రోజులు పోయాయి. మాకు ఇప్పటికే ఒడిశాలో ప్రభుత్వం ఉంది. దక్షిణాదిన కూడా ఎన్డీఏ మెరుగ్గా కన్పిస్తోంది' అని ఆ పార్టీ జాతీయ ప్రతినిధి గురు ప్రకాష్ చెప్పారు. ఇతర కార్యక్రమాలు ఉండడం వల్లనే చంద్రబాబు ప్రమాణస్వీకారానికి నితీశ్ వెళ్లలేదని అంటూ దీనికి వక్రభాష్యాలు చెప్పవద్దని మీడియాను హెచ్చరించారు.

మోడీ సర్కారుకు పరీక్ష

- దేశంలో శాంతి భద్రతలపై అనుమానాలు
- జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు, అమర్‌నాథ్ యాత్రపై ప్రభావం
- రాజకీయ విశ్లేషకులు, నిపుణుల అంచనాలు



న్యూఢిల్లీ : జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రదాడులు కొత్తగా ఏర్పడిన మోడీ ప్రభుత్వానికి సవాల్‌గా పరిణమించాయి. అంతేకాదు, జమ్మూకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు, అమర్‌నాథ్ యాత్రల పైనా ఇవి ప్రభావాన్ని చూపే అవకాశాలున్నాయని విశ్లేషకులు చెప్తున్నారు. ఈనెల 9న ఒక పర్యాటకులు ప్రయాణిస్తున్న ఒక బస్సుపై ఉగ్రవాదులు కాల్పులు జరపటంతో తొమ్మిది మంది మరణించిన విషయం తెలిసిందే. దీంతో ఈ ఉగ్రదాడుల కలకలం దేశంలోని భద్రతను ప్రశ్నార్థకంగా మార్చిందనీ, కొత్తగా ఏర్పడిన మోడీ సర్కారుకు ఇది అతిపెద్ద సవాలు అని విశ్లేషకులు, నిపుణులు చెప్తున్నారు.

ప్రధాని మోడీ.. ఎన్నికల సమయంలో కాశ్మీర్‌లో ఓటింగ్ శాతాన్ని తన పదవీకాలంలో అత్యంత సంతోషకరమైన విషయంగా అభివర్ణించారు. ఆర్టికల్ 370ని తన ప్రభుత్వం ప్రభావవంతంగా రద్దు చేసినందున ఇక్కడ ఇక ఎన్నికలు రావచ్చనే ఆశలను ఆయన రేకెత్తించారు. సెప్టెంబరు 30వ తేదీ వరకు సుప్రీంకోర్టు గడువు కంటే ముందే అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నదని ఆయన అన్నారు.

జమ్మూలోని రియాసిలో పౌర రవాణా బస్సుపై ఇప్పటివరకు జరిగిన మూడు దాడుల్లో మొదటిది.. జూన్ 9న రాత్రి 7 గంటల సమయంలో, రాష్ట్రపతి భవన్‌లో మోడీ, ఆయన మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలోనే జరిగింది. ఆ వేడుక జరిగినంత కాలం టెలివిజన్ ఛానెల్‌లు ఈ దాడికి సంబంధించిన వార్తను ప్రసారం చేయలేదు. కానీ సోషల్ మీడియాలో, కత్రాకు వెళ్లే యాత్రికులు ఉన్న బస్సుపై ఉగ్రవాదులు కాల్పులు జరుపుతున్నారనే వార్తలు వేగంగా వ్యాపించాయి. డ్రైవర్‌పై కాల్పులు జరగటంతో.. బస్సు కింద ఉన్న లోయలో పడి తొమ్మిది మంది మృతి చెందారు. అయితే, దాడి వెనుక ఉన్నవారు మోడీ ప్రమాణ స్వీకారోత్సవం సమయంలోనే శాంతి భద్రతలపై సవాలు విసిరారని విశ్లేషకులు అంటున్నారు. ఎన్నికల సమయంలో నెలకొని ఉన్న శాంతి తాత్కాలికమనీ, దేశంలో అలజడులు ఎప్పుడైనా, ఏ రూపంలోనైనా చెలరేగచ్చన్న అనుమానాలను కొట్టిపారేయలేమనీ, ఇందుకు రియాసి ఘటనే ప్రత్యక్ష ఉదాహరణ అని చెప్తున్నారు.

2019 నుంచి కాశ్మీర్‌లో భద్రతను పెంచటంతో కావచ్చు, మతపరమైన రూపకల్పన కారణంగా.. ఉగ్రవాదులు తమ దృష్టిని జమ్మూ వైపు మళ్లించినట్టు సమాచారం. 2021 నుంచి ఈ ప్రాంతం, ముఖ్యంగా రెండు సరిహద్దు జిల్లాలైన రాజౌరి, పూంచ్‌లు ఘోరమైన ఉగ్రవాద సంఘటనలను చూశాయి. భద్రతా దళాలకు 2023 ఏడాది ఈ ప్రాంతంలో భయంకరమైనదిగా మిగిలింది. ఆ ఏడాది ఐదు దాడులతో 20 మంది సైనిక సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. స్థానిక గుజార్ జనాభాలో కొందరే మాంతర ఉగ్రవాదికి ఆశ్రయం కల్పించడంలో నిమగ్నమై ఉన్నారనే అనుమానం, పూంచ్‌లో ఆర్మీ సిబ్బంది పౌరులను చిత్రహింసలకు గురిచేయడానికి దారితీసింది.

అనంత్‌నాగ్-రాజౌరీ నియోజకవర్గంలో మే 25న ఎన్నికలు జరగనున్న తరుణంలో తాజాగా మూడు ఉగ్రవాద ఘటనలు చోటుచేసుకున్నాయి. ఏప్రిల్ 22న రాజౌరిలోని కుంట టాప్‌లో ఆర్మీలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి హత్యకు గురయ్యాడు. అదే రోజు, ఉధంపూర్‌లోని బసంత్‌గఢ్ ప్రాంతంలో ఒక గ్రామ రక్షణ గార్డు మరణించాడు. మే 2న, పూంచ్‌లోని సురన్‌కోట్ ప్రాంతంలో భారత వైమానిక దళం కాన్వాయ్‌పై దాడి జరిగింది. ఇందులో ఒక అధికారి మరణించారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.

ఉగ్రవాదులు జమ్మూలో మరింత లోతుగా చొచ్చుకుపోయారనీ, వారు తమ ఉనికి కోసం తీవ్రంగా పని చేస్తున్నారని విశ్లేషకులు అంటున్నారు. కాగా, సాధారణంగా జులైలో ప్రారంభమయ్యే అమర్‌నాథ్ యాత్రకు ఈ దాడులు భద్రతాపరమైన సవాళ్లను విసురుతాయని చెప్తున్నారు. అయితే, ప్రస్తుత పరిస్థితులు సుప్రీం కోర్టు నిర్దేశించిన సెప్టెంబర్ చివరి గడువులోగా జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలపై పునః పరిశీలనకు దారితీస్తాయో, లేదో వేచి చూడాల్సిందేనని విశ్లేషకులు చెప్తున్నారు. అలాగే, ఇది కొత్తగా ఏర్పడిన మోడీ ప్రభుత్వానికి, కాశ్మీర్‌కు చెందిన ముగ్గురు ఎంపీలకు ఒక పరీక్షగా మారిందని అంటున్నారు. రాబోయే పార్లమెంటు సమావేశాల్లో ఇది ప్రధానాంశంగా మారుతుందని వారు చెప్తున్నారు.

ఐఏఎస్సుల్లేరు

దేశవ్యాప్తంగా 1,365 ఖాళీలు

- యూపీఎస్సీ నియామకాలపై కేంద్రం ఆంక్షలు
- సంఖ్య పెంచాలని సిఫారసు చేసినా సైలెంట్

టచ్ ఉన్న రిటైర్డ్ అధికారులతో ఖాళీల భర్తీ



న్యూఢిల్లీ : ఐఏఎస్ అధికారుల నియామకాలను పెంచాలని సిబ్బంది, శిక్షణ మంత్రిత్వ శాఖ తన అంతరంగిక నివేదికలో అభిప్రాయపడింది. ఐఏఎస్ అధికారుల నియామకాలను ఏడాదికి 180 నుంచి 210-220కి పెంచాలని సిఫారసు చేసింది. 'ఐఏఎస్ అధికారుల సంఖ్యను పెంచాల్సిన అవసరం చాలా కాలం నుండే ఉంటోంది. ప్రతి సంవత్సరం అదనంగా మరో 30-40 మందిని యూపీఎస్సీ నియమించాలని నివేదిక సిఫారసు చేసింది' అని పేరు చెప్పడానికి ఇష్టపడని ప్రభుత్వ అధికారి ఒకరు 'ది ప్రింట్' పోర్టల్‌కు తెలిపారు. సిబ్బంది-శిక్షణ మంత్రిత్వ శాఖ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (ఐఐపీఏ) సంయుక్తంగా ఈ నివేదికను రూపొందించాయి.

జిల్లా, రాష్ట్ర, కేంద్ర స్థాయిల్లో ప్రభుత్వ శాఖల్లో భారీగా ఖాళీలు ఉన్నాయని ఆ అధికారి చెప్పారు. 2014 తర్వాత దేశంలో మరో వందకు పైగా జిల్లాలు ఏర్పడ్డాయి. అయితే అక్కడ సిబ్బంది కొరత ఉంది. ఈ నేపథ్యంలో ఆ ఖాళీలన్నీ భర్తీ చేసే వరకూ పది సంవత్సరాల పాటు ఏడాదికి 30 మంది కొత్త ఐఏఎస్ అధికారులను నియమించాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని ప్రభుత్వాధికారి వివరించారు. ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారం ప్రకారం దేశవ్యాప్తంగా 1,365 ఐఏఎస్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అయితే ఏటా 180 మంది అధికారులను మాత్రమే యూపీఎస్సీ నియమించాలని ప్రభుత్వం 2012 నుంచి ఆంక్షలు విధించింది. ప్రతి ఏటా నియమించే ఐఏఎస్ అధికారుల సంఖ్యను పెంచే యోచన ఏదీ లేదని గత ప్రభుత్వంలో సిబ్బంది, శిక్షణ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రిగా పనిచేసిన జితేంద్ర సింగ్ 2023లో పార్లమెంటుకు తెలియజేశారు. అధికారుల నియామకాలు పెంచితే నాణ్యతలో రాజీ పడాల్సి వస్తుందని, అధికారుల వృత్తిపరమైన గమనంలో వక్రీకరణలకు దారితీస్తుందని ఆయన తెలిపారు. అయితే ఖాళీల సంఖ్య అధికంగా ఉన్నందున నియామకాలను చేపట్టే విషయంపై ప్రభుత్వం ఆలోచన చేయవచ్చునని ప్రభుత్వాధికారి చెప్పారు. వీటికి అదనంగా డిప్యూటీ సెక్రెటరీ, డైరెక్టర్, జాయింట్ సెక్రెటరీ స్థాయిలో లేటరల్ ఎంట్రీ ద్వారా నియామకాలు జరిపేందుకు రంగం సిద్ధమైందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఇలాంటి 51 పోస్టుల భర్తీ కోసం త్వరలోనే ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

2018-2023 మధ్యకాలంలో అఖిల భారత సర్వీసుల్లో (ఏఐఎస్) ఖాళీల భర్తీకి ప్రయత్నాలు జరిగాయి. ఈ కాలంలో సివిల్ సర్వీసెస్ పరీక్షల ద్వారా జరిపిన నియామకాలు 812 నుంచి 1143కు పెరిగాయి. 2021లో 749 మంది అధికారులను మాత్రమే నియమించారు. ఇక ఐపీఎస్ అధికారుల విషయానికి వస్తే 2019లో 150 మందిని నియమించగా 2020 నుంచి ప్రతి ఏటా 200 మంది అధికారులను నియమించారు. ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్‌లో కూడా అధికారుల నియామకాలు పెరిగాయి.

మళ్లీ వారే..

- మూడోసారి జాతీయ భద్రతా సలహాదారుగా అజిత్ దోవల్
- పీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీగా పీకే మిశ్రా కొనసాగింపు



న్యూఢిల్లీ : కేంద్రంలో మూడోసారి అధికారంలో వచ్చిన మోడీ ప్రభుత్వం తమ కోటరీని ఏర్పాటు చేసుకుంటోంది. ఇప్పటికే కేంద్ర క్యాబినెట్‌లో తమ వారిని భర్తీ చేసుకున్నది. అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, నడ్డాకు ప్రాధాన్యతనిస్తూ.. మోడీ మంత్రిత్వ శాఖలను కేటాయించారు. ఇపుడు అధికారగణం వైపు దృష్టి సారించారు. వారి నియామక గడువు పూర్తవటంతో.. పాతవాళ్లనే కొనసాగించాలని నిర్ణయించారు. జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ ధోవల్‌కు మూడోసారి బాధ్యతలు కట్టబెట్టారు. ప్రధాని సలహాదారులుగా అమిత్‌ఖరే, తరుణ్‌కపూర్‌లు కొనసాగనున్నారు. పీకే మిశ్రా ప్రధానికి ప్రిన్సిపల్ సెక్రెటరీగా కొనసాగనున్నారు. ఆయన పదేండ్ల నుంచి మోడీకి పీఎస్‌గా ఉన్నారు. అజిత్ ధోవల్, పీకే మిశ్రాల పునర్నియామకానికి కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది.

యడియూరప్పపై అరెస్టు వారెంట్ జారీ

పోక్సో చట్టం కింద నమోదైన కేసులో...

బెంగుళూరు : కర్నాటక మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యడియూరప్ప కు వ్యతిరేకంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టు (పోక్సో కోర్టు) గురువారం సాయంత్రం నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంట్ జారీ చేసింది. 2012 మార్చి 14న పోక్సో చట్టం కింద నమోదైన కేసులో ఈ అరెస్టు వారెంట్‌ను జారీ చేసింది. 2012 ఫిబ్రవరిలో సహాయం కోరి తన తల్లితో పాటు వచ్చిన 17 ఏండ్ల బాలికపై యడియూరప్ప లైంగిక వేధింపులకు పాల్పడినట్లు కేసు నమోదయింది. అరెస్టు వారెంట్ జారీ కావడంతో ఈ కేసును విచారిస్తున్న సీఐడీ యడియూరప్ప ను అరెస్టు చేయడానికి సిద్ధంగా ఉంది. యడియూరప్ప కోసం సిఐడి బృందాలు గాలింపు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం యెడూరప్ప బీజేపీ పార్లమెంటరీ బోర్డు, కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యులుగా ఉన్నారు. యడియూరప్ప కార్యాలయం విడుదల చేసిన సమాచారం ప్రకారం ప్రస్తుతం ఆయన న్యూఢిల్లీలో ఉన్నారు. బాధితురాలు వేసిన రిట్ పిటీషన్‌ను విచారిస్తూ యడియూరప్ప ను ఇంకా ఎందుకు అరెస్టు చేయలేదని కర్నాటక హైకోర్టు ఇటీవల ప్రశ్నించింది. దీంతో ఈ నెల 12న విచారణకు హాజరు కావాలని యడియూరప్ప కు సీఐడీ సమన్లు జారీ చేసింది. దీనికి యెడూరప్ప స్పందిస్తూ ప్రస్తుతం తాను న్యూఢిల్లీలో ఉన్నానని, ఈ నెల 17న విచారణకు హాజరవుతానని సమాధానం ఇచ్చారు. దీంతో యెడూరప్పను అరెస్టు చేయడానికి వారెంట్ జారీ చేయాలని కోరుతూ సీఐడీ ఫస్ట్ ట్రాక్ కోర్టును ఆశ్రయించింది. దీనిని అంగీకరిస్తూ గురువారం సాయంత్రం యడియూరప్ప పై కోర్టు నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంట్ జారీ చేసింది. కాగా, ముందుగా ఈ కేసులో బాధితురాలి తరుపున ఆమె తల్లి న్యాయపోరాటం ప్రారంభించింది. 2014 మార్చి 14న సదాశివనగర్ పోలీస్‌స్టేషన్‌లో ఆమె ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ప్రకారం ఒక సహాయం కోసం యెడ్యూరప్ప ఇంటికి వెళ్లగా అక్కడ ఘటన జరిగింది. బాలికను గదిలోకి తీసుకెళ్లిన యడియూరప్ప తలుపులకు తాళం వేసి ఆమెపై వేధింపులకు పాల్పడ్డాడు. ఈ ఘటన గురించి బయటకు వెల్లడించకుండా ఉండటానికి డబ్బును ఆశగా చూపినట్లుగా ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా, అనారోగ్య కారణాలతో ఆమె ఈ ఏడాది మేలో మృతి చెందడంతో ప్రస్తుత బాధితరాలి సోదరుడు ఈ న్యాయపోరాటాన్ని కొనసాగిస్తున్నారు. యడియూరప్ప అరెస్టు గురించి హైకోర్టులో రిట్ పిటీషన్ వేసింది కూడా అతనే. మరోవైపు తనపై ఈ కేసు రద్దు చేయాలని యెడ్యూరప్ప కూడా హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటీషన్ హైకోర్టులో పెండింగ్‌లో ఉంది. ఈ రెండు పిటీషన్ల విచారణను శుక్రవారం హైకోర్టు చేపట్టనుంది. అలాగే ముందస్తు బెయిల్ కోరుతూ యడియూరప్ప హైకోర్టును ఆశ్రయించే అవకాశం ఉందని సమాచారం.


(ఫైల్)

సంస్కారంలేని చదువు
వాసనలేని పువ్వులాంటిది - మహాత్మా గాంధీ

సంపాదకీయం

ఇటలీలో జి7 దేశాల మల్లగుల్లాలు!

ఏడు ధనికదేశాల కూటమి(జి7) 50వ వార్షిక సమావేశం గురువారం నాడు ఇటలీలో ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరిగే ఈ భేటీకి రికార్డు స్థాయిలో భారత్,బ్రెజిల్‌తో సహా పన్నెండు దేశాల నేతలను అతిథులుగా ఆహ్వానించటం ఒక విశేషం. రష్యా మీద ఆంక్షలను వెయ్యి నుంచి నాలుగువేల వరకు విస్తరించేందుకు. ఇప్పటికే స్తంభింపచేసిన 28 వేల కోట్ల డాలర్ల (280 బిలియన్ డాలర్లు) రష్యా ఆస్తుల మీద వచ్చే రాబడి నుంచి ఉక్రెయిన్‌కు 50 కోట్ల డాలర్ల సాయం అందించాలన్న అమెరికా ప్రతిపాదనలు,చైనా కట్టడి అనే నిరంతర అజెండా ప్రధానంగా ఈ సమావేశం ముందున్నాయి.తన మీద పడే భారాన్ని తప్పించుకొనే అమెరికా ఎత్తుగడ, ఎన్నికల్లో స్వలాభం పొందే జోబైడెన్ మంత్రాంగం ఉంది. ఉక్రెయిన్‌కు సాయంపై ఐరోపా సమాఖ్యలో ఏకాభిప్రాయం వస్తేనే అది వీలుపడుతుంది. అయితే అలాంటి హామీ ఇచ్చే పరిస్థితి లేదన్నది విశ్లేషకుల అంచనా.ఎన్ని ఆంక్షలు విధిస్తే అంతగా అన్నట్లు వాటి ప్రభావం రష్యామీద ఇప్పటివరకు పెద్దగా లేదు. ఈ కారణంగానే మరోసారి గట్టిగా ఊపి చూద్దాం అనే తెగింపుతో పశ్చిమదేశాలు ఉన్నాయి. అంతా మీరే చేస్తున్నారంటూ రష్యా ఆర్థికంగా, ఇతరంగా నిలదొక్కుకోవటానికి కారణం చైనా అని పశ్చిమదేశాలు చిందులు వేస్తున్నాయి. తాము ఇచ్చిన ఆయుధాలతో అన్నెంపున్నెం ఎరగని పిల్లలు, మహిళలను గాజాలో ఊచకోత కోస్తున్న ఇజ్రాయిల్ దుశ్చర్యలు దానికి కనిపించవు.



చైనా అందిస్తున్న యంత్రాలు, చిప్స్ వంటి వాటిని ఆయుధాల తయారీతో సహా వినియోగవస్తువుల తయారీకీ రష్యా వినియోగించవచ్చు. దీన్ని సహించలేక అనేక ఆరోపణలు చేస్తున్నాయి. అవసరానికి మించి అధిక ఉత్పత్తులు చేసి ప్రపంచ మార్కెట్లలో కుమ్మరిస్తున్నదనేది ఒకటి. ఆ సాకుతో చైనా విద్యుత్ వాహనాల దిగుమతులపై పన్ను మొత్తాన్ని 25 నుంచి 100శాతానికి పెంచిన అమెరికా అడుగుజాడల్లో ఐరోపా దేశాలు 38శాతం వరకు పెంచేందుకు నిర్ణయించి ఈ సమావేశానికి వచ్చాయి. అంటే రష్యా, చైనాలతో అమీ తుమీ తేల్చు కొనేందుకు సిద్ధప డుతున్నాయి. ఇల్ల లకగానే పండగ కాదన్నట్లు అమెరికా ప్రతిపాదనల మీద ఏకాభిప్రాయం కుదురు తుందనే పరిస్థితి లేదు. రష్యా ఆస్తులు ఐరోపా దేశాల్లో ఉన్నాయి. 'మీరు మమ్మల్ని ఇబ్బంది పెడితే మిమ్మల్ని ఇరికించే అవకాశం మాకూ ఉంది వెనుకా ముందు ఆలోచించుకోండని' రష్యా హెచ్చరిం చింది. గతవారంలో జరిగిన ఐరోపా పార్లమెంటు ఎన్నికల్లో పచ్చిమితవాద శక్తుల బలం పెరుగుదల, దానితో ముడిపడిన సమస్యలను ఈ సమావేశం విస్మరించే అవకాశం లేదు.

గాజాలో ఇజ్రాయిల్ మారణకాండ 250 రోజులుగా కొనసాగుతున్నది, హమాస్ తీవ్రవాదులను పట్టుకొనే పేరుతో ఇజ్రాయిల్ జరుపుతున్న ఈదారుణకాండలో ఇంతవరకు ఎంతమందిని పట్టుకున్నదీ చెప్పలేని స్థితి. మరోవైపు ప్రపంచ వ్యాపితంగా దానికి మద్దతిస్తున్న పశ్చిమదేశాల మీద ఒత్తిడి తీవ్రమవుతున్నది. ఉక్రెయిన్‌లో రష్యా సైనిక చర్య 840వ రోజులో ప్రవేశించింది.రోజు రోజుకూ జెలెన్‌స్కీ సేనలు బలహీనపడటం తప్ప జరుగుతున్నదేమీ లేదు. పశ్చిమ దేశాలు అందించిన ఆధునిక ఆయుధాలు రష్యాను ఇప్పటివరకు ఒక్క అడుగు కూడా వెనక్కునెట్టలేకపోయాయి. తమ మీద జరుపుతున్న వాణిజ్యపోరును పశ్చిమదేశాలు ఎంతకాలం, ఎలా కొనసాగిస్తాయో తగ్గేదేలే మేమూ చూస్తామన్నట్లుగా చైనా ఉంది.తన ఎత్తుగడలను తానూ అమలు చేస్తున్నది.పశ్చిమ దేశాలు కాటువేసేందుకు అవకాశాలు దొరక్క ప్రస్తుతం బుసలు కొట్టే స్థితిలోనే ఉన్నప్పటికీ వాటి కోరల్లో దాగిన విషాన్ని విస్మరించకూడదు.

వివిధ ప్రపంచ పరిణామాల పట్ల డోలాయమానస్థితి, విబేధాలు, అసాధారణ సవాళ్ల నడుమ ఈ కూటమి ఇటలీ మథనంలో ఏమి వెలువడుతుంది అన్నదానిపై ఆసక్తి నెలకొన్నది. తమ కంట్లో నలుసుల్లా, కొరుకుడు పడని ముక్కల్లా ఉన్న చైనా, రష్యా, ఇరాన్ వంటి దేశాలను ఎలా కట్టడి చేయాలి? ప్రపంచాధిపత్యాన్ని ఎలా నిలుపుకోవాలి? కానసాగించాలనే యావతో ఉన్న జి7కు ఆత్రం తప్ప ఎలా ముందుకు పోవాలో తెలియని స్థితి గత జపాన్ సమావేశాల్లో వెల్లడైంది. గాజాలో జరుగుతున్న మారణకాండను నిలిపేసేందుకు ఏ మాత్రం ముందుకు రాని ఈ గుంపు తమ కారణంగానే తలెత్తిన ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరిం చేందుకు చొరవ చూపకపోగా మరింత ఆజ్యం పోసి జనాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నది. కాలిగోళ్లపుడే కాపురం చేసేదీ లేనిదీ తెలుస్తుందన్నట్లుగా ఈ సమావేశాలకు వస్తూ కొన్ని దేశాలు తీసుకున్న నిర్ణయాలు ఘర్షణ, ఉద్రిక్తతలను పెంచేవేవిగా ఉన్నందున ఇటలీ భేటీలో జరిగేదేమిటో ఊహించుకోవచ్చు.

> **తమ కంట్లో నలుసుల్లా,కొరుకుడు పడని ముక్కల్లా ఉన్న చైనా, రష్యా ఇరాన్ వంటి దేశాలను ఎలా కట్టడి చేయాలి? ప్రపంచాధిపత్యాన్ని ఎలా నిలుపుకోవాలి? కానసాగించాలనే యావతో ఉన్న జి7కు ఆత్రం తప్ప ఎలా ముందుకు పోవాలో తెలియని స్థితి గత జపాన్ సమావేశాల్లో వెల్లడైంది. గాజాలో జరుగుతున్న మారణకాండను నిలిపేసేందుకు ఏ మాత్రం ముందుకు రాని ఈ గుంపు తమ కారణంగానే తలెత్తిన ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు చొరవ చూపకపోగా మరింత ఆజ్యం పోసి జనాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నది.**

ఈ నిరుద్యోగానికి పరిష్కారం ఎలా?



ప్రభాత్ పట్నాయక్

ఆర్థిక శాస్త్రంలో డిమాండుకు కొరత ఉన్న వ్యవస్థకి, సప్లయ్‌కి కొరత ఉన్న వ్యవస్థకి (పెట్టుబడులకు, ముడి సరుకులకు, కార్మికులకు, టెక్నాలజీకి కొరత ఉండడాన్ని సప్లయ్‌కి కొరత ఉన్నట్టు పరిగణిస్తాం) మధ్య తేడాను చూస్తారు. మొదటి తరహా వ్యవస్థలో స్థూల డిమాండు పెరిగితే అందుకు అనుగుణంగా సరుకుల ఉత్పత్తిని పెంచుకోవచ్చు. డిమాండుకు తగినట్టు సరుకుల సరఫరా లేకపోతే వాటి ధరలు పెరుగుతాయి. ఉత్పత్తిని పెంచడం ద్వారా అటువంటి ధరల పెరుగుదలను నివారించవచ్చు. అదే రెండో తరహా వ్యవస్థలో (సప్లయ్‌కి కొరత ఉన్న వ్యవస్థలో) స్థూల డిమాండు గనుక పెరిగితే అది ఉత్పత్తి పెరుగుదలకు దారితీయదు. అప్పటికే ఆ వ్యవస్థలో ఉన్న ఉత్పత్తి సామర్ధ్యాన్ని పూర్తిగా వినియోగించివున్నందున (అప్పుడు అదనంగా ఉత్పత్తి చేయడం సాధ్యం కాదు) గాని, లేదా ఏవైనా కీలకమైన ముడి సరుకులకో, పరికరాలకో, కార్మికులకో కొరత ఏర్పడినందువలన గాని మార్కెట్‌కు అవసరమైనంత మేరకు ఉత్పత్తి చేయలేని పరిస్థితి ఉంటుంది. అటువంటి స్థితిలో స్థూల డిమాండు మరింత పెరిగితే అది ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది. యుద్ధ సమయాల్లో మినహాయిస్తే సాధారణంగా పెట్టుబడిదారీ వ్యవస్థ ఎప్పుడూ డిమాండుకు కొరత ఉన్న వ్యవస్థగానే ఉంటుంది. అదే సోషలిస్టు వ్యవస్థలో (గతంలోని సోవియట్ యూనియన్ లేదా తూర్పు యూరప్ దేశాల వ్యవస్థలలో) సప్లయ్‌కి కొరత ఉండేది. డిమాండుకు కొరత ఉన్న వ్యవస్థలో గనుక స్థూల డిమాండ్ పెరిగితే దానితోబాటు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి.

ప్రస్తుతం మన దేశంలో నిరుద్యోగం ఒక తీవ్ర సామాజిక సమస్యగా ఉంది. దాని తీవ్రత తాజా ఎన్నికలలో బీజేపీ బలం తగ్గడానికి దోహదం చేసింది. అందుచేత నిరుద్యోగ సమస్యను అత్యవసరంగా పరిష్కరించవలసిన అగత్యం ముందుకొచ్చింది. ఈ పరిస్థితిలో ఆర్థిక వ్యవస్థల్లో పైన తెలిపిన తేడాను దృష్టిలో ఉంచుకోవడం అవసరం.

మన దేశంలో ప్రభుత్వ సర్వీసులతో సహా సేవా రంగంలో చాలా గణనీయంగా ఉపాధి కల్పనను కావాలనే తగ్గించారు. ఇక్కడ పెట్టుబడికి కొరత అన్న సమస్య ఏదీ లేదు. అదే విధంగా మనకి ఇప్పుడు పెట్టుబడికి గాని, కార్మికులకు గాని, ఏ ఇతర ఇన్‌పుట్‌లకు గాని కొరత లేదు. ఆహారధాన్యాల నిల్వలు పుష్కలంగా ఉన్నాయి. పేదలకు ఆహార ధాన్యాలను ఉచితంగా పంపిణీ చేయడాన్ని తొలుత ఎకసెక్కం చేసిన మోడీ ప్రభుత్వం కూడా ఉన్న ఆహార ధాన్యాల నిల్వలను కుటుంబానికి 5 కిలోల చొప్పున ఉచితంగా పంపిణీ చేసి ఎన్నికల్లో లబ్ది పొందడానికి ప్రయ త్నించింది. ఇప్పుడు తగ్గిన నిల్వలను పెంచుకోడానికి అంతర్జాతీయ మార్కెట్ నుండి గోధుమలను కొనుగోలు చేయ డానికి మన దేశం ప్రయత్నిస్తోంది. దీనికి కారణం ఉన్న నిల్వలను సక్రమంగా వినియోగించలేక దుర్వినియోగం చేయడమే. అంతేకాని దేశంలో ఇప్పుడు ఆహారధాన్యాల కొరత ఏమీ లేదు. అందుచేత ప్రస్తుతం మన దేశంలో నెలకొన్న తీవ్ర నిరుద్యోగానికి కారణం డిమాండుకు తీవ్ర కొరత ఉన్న వ్యవస్థే. దీనిని పరిష్కరించడానికి వెంటనే స్థూల డిమాండును పెంచాలి. దానికోసం ప్రభుత్వ వ్యయాన్ని బాగా పెంచాలి.

ఇప్పుడు చాలా ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీలుగా భర్తీ కాకుండా పడివున్నాయి. విద్యా రంగంలో సిబ్బంది కొరత తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. దాని ఫలితంగా విద్యా ప్రమాణాలు దెబ్బ తినిపోతున్నాయి. చివరికి సైన్యంలో సైతం మామూలు స్థాయిలో ఖాళీలను నింపడం లేదు. దానికి తోడు అగ్నివీర్ వంటి పథకాలను ప్రవేశపెట్టడం నిరు ద్యోగ తీవ్రతను పెంచింది. ఉపాధి కల్పనలో తక్కిన యజమానులకన్నా ముందుండి దారి చూపవలసిన ప్రభుత్వం నిరుద్యోగాన్ని పెంచడంలో ముందుంది. ద్రవ్యపరంగా నియంత్రణలు అమలులో ఉండడమే దీనికి కారణం. ఈ అంశాన్ని మరింత లోతుగా పరిశీలిద్దాం.



ఇంతకు ముందు మనం డిమాండుకు కొరత ఉన్న ఆర్థిక వ్యవస్థకి, సప్లయ్‌కి కొరత ఉన్న ఆర్థిక వ్యవస్థకి మధ్య ఉండే తేడాను గురించి చర్చించాం. ఏదైనా ఒక సర్వ స్వతంత్ర దేశపు ఆర్థిక వ్యవస్థలో సప్లయ్‌కి సంబంధించిన కొరత ఉండే అవకాశం లేదు. ఇక ఒక సర్వ స్వతంత్ర దేశం మీద ద్రవ్యపరమైన నియంత్రణలు మామూలుగా ఉండే అవకాశం లేదు. ఏవైనా ద్రవ్య పరమైన నియంత్రణలు ఉంటే అవి అంతర్జాతీయ పెట్టుబడి మన ప్రభుత్వం మీద విధించినవై వుండాలి, అందుకు ఆ అంతర్జాతీయ పెట్టుబడికి స్థానిక మిత్రులైన దేశీయ కార్పొరేట్-ద్రవ్య పెట్టుబడి ముఠా తోడై వుండాలి. అంటే ద్రవ్య నియంత్రణతో మన దేశం తన స్వయం నిర్ణయాధికారాన్ని కొంతమేరకు కోల్పోయినట్టు భావించాలి. అంతే తప్ప స్వతహాగా మన ప్రభుత్వం ఏవో పరిమితుల మధ్య ఉన్నట్టు కాదు.

నిజానికి డిమాండుకు కొరత ఉన్న వ్యవస్థలో ఆ డిమాండును పెంచడానికి అవసరమైన అదనపు వ్యయాన్ని ప్రభుత్వం చేయాలంటే అందుకు ఆటంకం ఏమీ ఉండదు. 90 సంవత్సరాల క్రితమే కాలెక్కీ-కీన్స్ సైద్ధాంతికంగా అర్థశాస్త్రంలో తెచ్చిన పెనుమార్పులు ఆటంకాలు వుంటాయనే వాదాన్ని తిప్పికొట్టాయి. అప్పుడు తిరస్కరించబడ్డ వాదనలనే ఇప్పుడు మళ్ళీ ముందుకు తీసుకొస్తున్నారు. ఇప్పుడు ప్రభుత్వ వ్యయం మీద పరిమితులు బడా కార్పొరేట్లు విధించినవే తప్ప స్వతహాగా ఉన్నవి కానే కావు. అందుచేత అంతర్జాతీయ, దేశీయ బడా పెట్టుబడి దురాశా పూరితమైన నిబంధనల ఉచ్చు నుండి బయటపడి, నిరుద్యోగాన్ని పరిష్కరించేందుకు తన దృఢ నిశ్చయాన్ని ప్రభుత్వం ప్రదర్శించాల్సి వుంది.

> **ఇప్పుడు చాలా ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీలుగా భర్తీ కాకుండా పడివున్నాయి. విద్యా రంగంలో సిబ్బంది కొరత తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. దాని ఫలితంగా విద్యా ప్రమాణాలు దెబ్బ తినిపోతున్నాయి. చివరికి సైన్యంలో సైతం మామూలు స్థాయిలో ఖాళీలను నింపడం లేదు. దానికి తోడు అగ్నివీర్ వంటి పథకాలను ప్రవేశపెట్టడం నిరుద్యోగ తీవ్రతను పెంచింది. ఉపాధి కల్పనలో తక్కిన యజమానులకన్నా ముందుండి దారి చూపవలసిన ప్రభుత్వం నిరుద్యోగాన్ని పెంచడంలో ముందుంది. ద్రవ్యపరంగా నియంత్రణలు అమలులో ఉండడమే దీనికి కారణం.**

ప్రభుత్వం తన వ్యయాన్ని పెంచడానికి ద్రవ్యలోటును పెంచి ఖర్చు చేయాల్సి వుంటుంది. దానివలన ఉపాధి కల్పన పెరుగుతుంది. ఇలా ద్రవ్యలోటు పెరిగితే దాని ఫలితంగా ప్రయివేటు పెట్టుబడులు తగ్గుతాయన్న వాదనలు పస లేనివి. నిజానికి ద్రవ్యలోటు పెరిగితే దానివలన కలిగే నష్టం ఏమిటంటే అది సంపదలో అసమానతలు పెరగడానికి దారితీస్తుంది. ఇదెలాగ జరుగుతుందో చూద్దాం. ఉదాహర ణకు ప్రభుత్వం రూ.100 మేరకు తన వ్యయాన్ని పెంచిందను కుందాం. అందుకోసం అప్పు చేసింది అనుకుందాం (ద్రవ్య లోటు పెంచడం అంటే అప్పు చేసి ఖర్చు చేయడమనే అర్థం). అలా ఖర్చు చేసిన రూ.100 చివరికి పెట్టుబడి దారుల దగ్గరకే చేరుతాయి (ముందు కార్మికులకు అందినా, ఆ సొమ్మును వారు ఖర్చు చేస్తారు గనుక అంతిమంగా ఆ సొమ్ము పెట్టుబడిదారుల దగ్గరకే చేరు తుంది). ప్రభుత్వం ఆ పెట్టుబడి దారుల నుండే అప్పు తీసుకుంటుంది.

దీనిని ఇంకా బాగా అర్థం చేసుకోవాలంటే మనం ఆర్థిక వ్యవస్థని మూడు విడివిడి భాగాలుగా విడదీసి చూడాలి. మొదటిది: ప్రభుత్వం. రెండోది:శ్రామిక ప్రజలు, మూడోది : పెట్టుబడిదారులు. ఈ మూడు భాగాల దగ్గర ఏర్పడే లోటు అంతా కలిపితే ఎప్పుడూ సున్నాగానే ఉంటుంది (లోటు అంటే అప్పు చేసి ఖర్చు చేయడం. ఒకడు అప్పు చేయాలంటే దానిని ఇచ్చేవాడు మరొకడు ఉండాలి కదా. ఇద్దరిదీ కలిపితే నికర లోటు సున్నా అవుతుంది కదా). శ్రామిక ప్రజలు ఎంత సంపాదిస్తారో అంతా ఖర్చు చేసేస్తారు. అందుచేత వారివద్ద లోటు ఏమీ ఉండదు (వాళ్లలో వాళ్లు ఒకరికొకరు అప్పులిచ్చుకోవాలే తప్ప పెట్టుబడిదారులు పేదలకు అప్పులివ్వరు). అందుచేత ప్రభుత్వం అప్పు చేసి ఖర్చు చేయాలంటే అంతిమంగా అది పెట్టుబడిదారుల నుండే మిగులు నుండే చేయాలి. ప్రభుత్వం బ్యాంకుల నుండి మొదట రూ.100 అప్పు తెచ్చి ఖర్చు చేస్తుంది. ఆ ఖర్చు అంతిమంగా పెట్టుబడిదారుల దగ్గరకు చేరుతుంది. అప్పుడు ఆ పెట్టుబడిదారుల నుండి ప్రభుత్వం రూ.100 అప్పు తెచ్చి బ్యాంకుల అప్పు తీరుస్తుంది. ఈ క్రమంలో పెట్టుబడిదారుల దగ్గర రూ.100 మిగులు పోగుబడుతుంది. దీనివలన పెట్టుబడిదారులు అదనంగా కష్టపడేదేమీ లేదు సరికదా, వారికి మిగులు చేరుతుంది. ప్రభుత్వం చేసే అదనపు వ్యయం వలన ఈ పెట్టుబడిదారుల దగ్గర అమ్ముడుపోకుండా మిగిలిపోయిన సరుకులు చెల్లుబాటు అవుతాయి. దానితోబాటు అదనంగా సంపద పోగు బడుతుంది. ఇది సంపద అసమానతలకు దారి తీస్తుంది. ఈ విధంగా సంపదలో అసమానతలు పెరిగిపోకుండా ఉండాలంటే, పెట్టుబడిదారుల దగ్గర పోగుబడిన అదనపు సంపదను పన్ను రూపంలో ప్రభుత్వం తిరిగి తీసుకోవాలి. అలా తీసుకున్నందువలన పెట్టుబడిదారులకు అంతవరకూ ఉన్న సంపద ఏమీ తగ్గిపోదు. కేవలం అదనంగా పోగుబడినది మాత్రమే పన్ను రూపంలో వెనక్కి పోతుంది.

అంటే ప్రభుత్వ వ్యయాన్ని పెంచి నిరుద్యోగాన్ని తగ్గించడం ద్వారా అంతరకూ పెట్టుబడిదారుల దగ్గర పోగుబడిన సంపద ఏమీ తగ్గిపోదు. అందుచేత అంతర్జాతీయ, దేశీయ బడా కార్పొరేట్లు ఎటువంటి ఆటంకాలు కల్పించినా, వాటన్నింటినీ అధిగమించే ధైర్యాన్ని ప్రభుత్వం ప్రదర్శించగలిగితే నిరుద్యోగాన్ని పరిష్కరించవచ్చు. ముందు ప్రభుత్వ విద్యాలయాల్లో, యూనివర్సిటీల్లో ఉన్న బోధన, బోధనేతర పోస్టులనన్నింటినీ భర్తీ చేయాలి. అదే విధంగా వైద్య రంగంలో కూడా భర్తీ చేయాలి. ఆ తర్వాత ఈ రంగాల్లో అదనపు పోస్టులను మంజూరు చేయాలి. అప్పుడు పతనమౌతున్న మన విద్యా, వైద్య ప్రమాణాలను నిలబెట్టగలుగుతాం. వాటితోబాటు ఇప్పుడు ఉనికిలో ఉన్న ఉపాధి హామీ పథకాన్ని విస్తరించాలి. దానికి విధించిన పరిమితులను ఎత్తివేయాలి. గ్రామాల్లో ఎంతమంది పని కావాలని అడిగితే అంతమందికీ పనులు కల్పించాలి. ఆ పథకాన్ని పట్టణ ప్రాంతాలకూ విస్తరించాలి. ఆ పథకం కింద చెల్లించే వేతనాలను కూడా సహేతుకంగా, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పెంచాలి.

ఈ మూడూ చేస్తే దాని ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక రకాల వినిమయ సరుకులకు డిమాండ్ బాగా పెరుగుతుంది. ఇప్పుడున్న ఉత్పత్తి సామర్ధ్యాన్ని పూర్తి స్థాయి మేరకు వినియోగించగలుగుతాం. అంతేకాక అదనపు సామర్ధ్యాన్ని కూడా నెలకొల్పవలసిన పరిస్థితి వస్తుంది. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమల్లో అభి వృద్ధికి ఇది దారి తీస్తుంది (ఆ పరిశ్రమలకు అవసరమైన రుణ సదుపాయాలను కూడా కల్పించాల్సి వుంటుంది). అంటే, ప్రభుత్వం తన వ్యయం ద్వారా కల్పించే అదనపు ఉపాధి వలన ప్రయివేటు రంగంలో కూడా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

ప్రభుత్వం చేసే ఈ అదనపు వ్యయానికి కావలసిన ఆర్థిక వనరులను సమీకరించడానికి పెట్టుబడిదారుల మీద, తక్కిన బడా సంపన్నుల మీద అదనపు పన్నులు విధించాలి. వారి ఆదాయాలమీద, వారి దగ్గర వున్న సంపద మీద పన్నులు విధించాలి. ముఖ్యంగా వారి స్థిరాస్తుల మీద, వారి నగదు నిల్వల మీద (షేర్ల రూపంలో ఉన్నవాటితో సహా) అదనపు పన్నులు వేయాలి. దానివలన వారు పెట్టే పెట్టుబడులు ఏమీ తగ్గిపోవు. సంపదమీద పన్ను సమర్థ వంతంగా వసూలు కావాలంటే వారసత్వ పన్ను కూడా అదే సమయంలో విధించాలి. మన దేశంలో ఇప్పుడు సంపద పన్ను కాని, వారసత్వ పన్ను కాని అమలు చేయడంలేదు. నయా ఉదారవాద శకంలో కొద్దిమంది దగ్గర విపరీతంగా సంపద పోగుబడుతున్నప్పుడు, అసమానతలు విపరీతంగా పెరుగుతున్నప్పుడు ఈ మాదిరి పన్నులు అసలే లేక పోవడం దిగ్భ్రాంతికరం. అదే సమయంలో ఈ రెండు రకాల పన్నులనూ ఇప్పటి నుంచైనా అమలు చేస్తే ప్రభుత్వం దగ్గర పెద్ద మోతాదులో ఆర్థిక వనరులు సమకూరే అవకాశాలు మెండుగా ఉన్నాయని స్పష్టంగా కనపడుతోంది.

> **ఇప్పుడున్న పరిస్థితుల్లో నిరుద్యోగాన్ని పరిష్కరించడానికి ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం ఒక్కటే తక్షణ పరిష్కారం. ఆ అదనపు ప్రభుత్వ వ్యయానికి కావలసిన వనరులను సమీకరించడానికి సంపద పన్ను, వారసత్వ పన్ను విధించడమే సముచిత మార్గం. దీనివలన ఒకే దెబ్బకు అనేక పిట్టల్ని కొట్టవచ్చు. ఒకటి: ఉద్యోగాలు పెరుగుతాయి, రెండు: సంపద అసమానతలు పెరిగిపోకుండా అదుపులో ఉంటాయి. తద్వారా ప్రజాస్వామ్యం బలపడుతుంది, మూడు: విద్యా, వైద్య ప్రమాణాలు మన దేశంలో మెరుగుపడతాయి.**

ఇప్పుడున్న పరిస్థితుల్లో నిరుద్యోగాన్ని పరిష్కరించడానికి ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం ఒక్కటే తక్షణ పరిష్కారం. ఆ అదనపు ప్రభుత్వ వ్యయానికి కావలసిన వనరులను సమీకరించడానికి సంపద పన్ను, వారసత్వ పన్ను విధించడమే సముచిత మార్గం. దీనివలన ఒకే దెబ్బకు అనేక పిట్టల్ని కొట్టవచ్చు. ఒకటి: ఉద్యోగాలు పెరుగు తాయి, రెండు: సంపద అసమానతలు పెరిగిపోకుండా అదుపులో ఉంటాయి. తద్వారా ప్రజాస్వామ్యం బలపడుతుంది, మూడు: విద్యా, వైద్య ప్రమాణాలు మన దేశంలో మెరుగుపడతాయి.

(స్వేచ్ఛానుసరణ)

న్యాయం అన్యాయం
పాలయినప్పుడు
రచ్చకెక్కి ఏడ్చే ఏడుపు పాట
ఎవరు కాదంటారు

చెట్టు మీది పిట్ట గూడు
చెదిరిపోయే భయమవుతుంది
గూటిలోని గువ్వ పిల్ల గుండె
పగులుతుంది

పిడుగు లాంటి వార్త
దేశాన్ని వొణికిస్తుంది
రెపరెపలాడే
జాతి జెండా కోసం
చావు నోట్లో తలపెట్టి వీరుడు
మరణిస్తాడు
అగ్ని వర్షం చల్లారి బూడిద
మిగులుతుంది

ఒక్క గుండె మనుషులు

గాయం మానిపోయినా
మరక మాత్రం గుండెల్లో
పొడుస్తూనే ఉంటుంది
ఎన్ని ఓదార్పులు
ఒక్కటై వచ్చినా
వొలికి పోయిన
కలలు చేతికందవు

దేవదూత లాంటి
రాయబారి అడుగులు
ముందుకు కదులుతాయి
ఒక కంటి దీపం ఆరిపోతుంది
ఒక ఇల్లు అనాథగా
మిగిలిపోతుంది
నగరం శిథిలమయ్యి
శ్మశానమవుతుంది
అప్పుడు కుదురుతుంది సంధి


ఫిరంగి వెంటబెట్టుకొని అస్త్ర
శస్త్రాలు ధరించి
నీ బలం నిరూపించుకోవడానికి
యుద్ధ భేరి మోగిస్తావు గానీ
నెత్తురు చప్పరించు రాక్షస గీతం
ఏ హృదయం మెచ్చుకుంటుంది
కంట్లో పొడిచి కనుగుడ్లు ఐదు
వేళ్ళతో పెకిలించే
ఉన్మాద రచనకు
అభిమానులు ఉంటారా

కళ్ళముందు పేగు బంధాలు
మొగ్గలోనే రాలుతుంటే
నిలబడిన చోటే సమాధి చేసే
వేయికాళ్ళ విధ్వంసానికి
ఒక్క గుండె మనుషులు
ఎలా స్వాగతం పలుకుతారు

కాళ్ళు నరికి పరుగులు
ఎత్తుకు పోయి
చేతులు విరిచి మెతుకు కలలు
మాయంజేసి భూమి మీది
స్వర్గం నరకమవుతుంటే
యుద్ధం ఎవరికి నచ్చుతుంది.

- గజ్జెల రామకృష్ణ
8977412795

నరేంద్రమోడీకి పరమాత్ముడు రాసిన లేఖ!



డాక్టర్ దేవరాజు మహారాజు

తనకు తన తల్లితో బయలాజికల్‌గా సంబంధం లేదని, లాజిక్ లేకుండా తనను ఆ పరమాత్ముడే నేరుగా ఈ భూమి మీదికి పంపాడనీ భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ ప్రకటించుకున్న నేపథ్యంలో - ప్రముఖ జర్నలిస్ట్ రవీష్ కుమార్ ప్రసెంటేషన్‌కు అనుసరణగా తెలుగు పాఠకుల కోసం 'నరేంద్ర మోడీకి పరమాత్ముడు రాసిన లేఖ'-ను పొందుపరుస్తున్నాను.

DEAR NARENDRA,

THIS IS ME, GOD, THE PARAMATMA WHO YOU CLAIMED HAD SENT YOU - అంటూ ఇంగ్లీషులో ప్రారంభమైన ఉత్తరంలోని ప్రారంభ వాక్యాల సారాంశం ఇలా ఉంటుంది-

ప్రియమైన నరేంద్ర

నేను భగవంతుణ్ణి! నిన్ను ఎవరు భూమి మీదికి నేరుగా పంపించాడని చెప్పుకుని తిరుగుతున్నావో ఆ నేను - పరమాత్మను!!

అసలు నీ మీడియానే నాకు నచ్చలేదు-నేను ఎవరికీ అధికారిక పత్రం ఇవ్వను.వాళ్లు మూల మూలాలకు వెళ్లి నేను పంపించానని చెప్పుకుని తిరగడానికి ఈ పరమాత్ముడు అలా ఎవ్వరినీ పంపించడు. పరమాత్ముడి స్థాయి వేరే ఉంటుంది నరేంద్రా? నువ్వు అర్థం చేసుకోలేవు. అయన మృత్యులోకానికి సుదూరంలో ఉంటాడు. ఆయన చదివేవి కేవలం శ్లోకాలు. నీలాగా జనానికి శోకాన్ని పంచడు. మోసాలు చేయడు

ప్యారే నరేంద్ర! ఆగేకి బాత్ హిందీమె కహనా చాహతా హూ- హిందీలో ఎందుకంటే నీకు చదువు లేదని ఇంగ్లీషు రాదని నాకు తెలుసుకదా? నేను నిన్ను నేరుగా భూమి మీదికి పంపలేదు. అన్ని జీవుల్లాగే నువ్వూ పుట్టావు. కానీ మనిషిగా పుట్టిన విషయం మరిచిపొయ్యావు. నువ్వు నా పేరుని వాడుకుని నాకు ద్రోహం చేశావు. నన్ను అప్రతిష్టపాలు చేశావు.

జంబూద్వీపానికి ఒక నియమం ఉంది. ఇక్కడికి వచ్చిన వారు వెళ్లిపోక తప్పదు. కుర్చీలు కూడా మారుతూ ఉంటాయి. కుర్చీలో కూర్చునే నియమాలూ, పద్ధతులు కూడా మారుతూ ఉంటాయి. ప్రపంచంలోని అన్ని శక్తులూ నాలో నిబిడీకృతమయ్యే ఉన్నాయి. కానీ, వేరు వేరు భూభాగాల్లోని మానవులు వారి వారి శక్తులను సంకలన పరుచుకుని, రాజ్యాంగ మనేది రూపొందించుకున్నారు. దాన్ని మించిన శక్తి వారికి మరొకటి లేదు. ఒకవేళ భగవంతుడే అంటే నేనే - భూమికి దిగి వచ్చినా అక్కడి ప్రజాస్వామ్య విలువల్ని కాపాడుతూ రాజ్యాంగబద్ధంగా పనిచేయాల్సిందే! ఎందుకంటే, అక్కడ రాజ్యాంగమే ప్రధాన అంగం. అదే విధి, విధానం! ప్రజాస్వామ్య దేశాలలో దేవుడూ, విధి వంటివి ముఖ్యం కాదు.రాజ్యాంగమే ముఖ్యం! విధి విధానాలన్నీ రాజ్యాంగబద్ధంగా నడవాల్సిందే. వారి పరమాత్మ ఎవరన్నది ఈ ఎన్నికల్లో దేశ ప్రజలు ఎలుగెత్తిచెప్పారు. రాజ్యాంగమే వారి పరమాత్మ, దాని ఆత్మే వారి నాగరికత!

నాకు కన్యాకుమారి చాలా ఇష్టం! కానీ, నువ్వు కాశీలో ఉండాల్సిన సమయంలో కాశీలో లేవు. భారత దేశంలోని అసంఖ్యాక ప్రజలు వారి వారి ఇల్లూ ముంగిలి, సంసారాలు వదిలేసి కాశీకి వచ్చారు. కానీ, నువ్వేం చేశావ్? కాశీలో లేకుండా కన్యాకుమారికి వెళ్ళిపోయావు.కాశీ ప్రజలు నీకు ఎందుకు తక్కువ ఓట్లిచ్చారో ఆలోచించావా? ఈ పుణ్యక్షేత్రంలో ఆధ్యాత్మిక వేషధారణలో తిరగొచ్చు. కానీ, ఆ కాశీ విశ్వేశ్వరుడి ఆదేశం ఎప్పుడైనా పాటించావా? విశ్వాస పాత్రులైన వారు మరి, ఆదేశాలు తప్పక పాటించాలి కదా? అది అందరి కర్తవ్యం. ఇతర పార్టీలను చీల్చగూడదు. వారి ఇండ్లు కూల్చగూడదు. ప్రతిపక్ష నాయకులను జైల్లో వేయగూడదు. భిన్నమైన ఆలోచనా ధోరణి గల వారిని చంపించ గూడదు - అని కదా ఆ దేవుడి ఆదేశం? పాటించావా మరీ? ఆ... - ఒకవేళ నిన్ను పాలించమని ప్రజలు నీకు అత్యధికంగా సీట్లిస్తే వెళ్ల-హాయిగా పరిపాలన చెయ్. ప్రజా సంక్షేమం చూడు - అంతే!!



ఆ స్వామి, ఆ విశ్వేశ్వరుడు మూడు లోకాలు పాలించడం లేదా? ఒక లోకానికి మరో లోకానికీ మధ్య ద్వేషం పెంచుతున్నాడా? కులమతాలను, లింగ భేదాలకూ అతీతంగా ఆ భగవంతుడు అందరినీ సమంగా ప్రేమించడం నువ్వు చూడలేదా? ఏం నీకు కండ్లు మూసుకుపొయ్యాయా? ఎవరి పట్లా కక్ష చూపడుకదా? ఏవైనా పొరపాట్లు జరిగితే అవి మానవ మాత్రుల అహంకారం వల్ల జరిగేవే, దేవుడి వల్ల కాదు- దేవుడన్న వాడికి మయావ్యామోహాలు ఉండవు. దేవుడి పుత్రుణ్ణని చెప్పుకునే నువ్వు ఆ మాయామోహాలు దాటుకుని ఎందుకు రాలేదూ? తుచ్ఛ మానవుడిలా ప్రవర్తిస్తూ అందరి కన్నా ఉన్నతమైన వాడిననే భ్రమలో బతుకుతున్నావు.

ఘోరంగా విఫలమై ఓడిపోయినా, నైతిక బాధ్యత వహిస్తున్నావా? లేదే? ఇంకా ఎందుకు విర్రవీగుతున్నావ్? ఇంకా నీకు అధికారం మీద, కుర్చీ మీద వ్యామోహమే పోలేదు. నువ్వు దేవుడి పుత్రుణ్ణని ఎలా ప్రకటించుకున్నావ్? కొంచెమైనా సిగ్గుపడాలి కదా? నిజాయితీ, నిబద్ధత గల సామాన్య పౌరులు దేశంలో ఎంతోమంది ఉన్నారు. నీతి, నిజాయితీల విషయంలో ఎంతటి అధమస్థాయిలో ఉన్నావో ఇకనైనా నువ్వు ఆలోచించుకో.

చెప్పు, నరేంద్రా! చెప్పు - నువ్వు కన్యాకుమారి వెళ్లావు. ఆధ్యాత్మికతకు ఉండే మహోన్నతమైన స్థానాన్ని, హుందాతనాన్ని నువ్వు నవ్వుల పాలు చేశావ్. గేలి చేశావ్. చులకన చేశావ్. పరమాత్ములమైన మేము ఇలాంటి తప్పిదాలు చేయము. సత్య మార్గాన్ని, న్యాయ మార్గాన్ని అనుసరించు. న్యాయాన్ని అభినయంతో జతపరచకు నరేంద్రా. అది ఘోరమైన తప్పిదం. అవి రెండూ వేరు వేరు. అభినయమంటే నటన- నటనతో ప్రజలకు న్యాయాన్ని అందించలేవు. నువ్వే కాదు, నీ గ్రూపులో చేరే కుట్రదారులు, వెన్నుపోటుదారులు ఎవరూ ప్రజలకు నటనతో న్యాయాన్ని అందించలేరు.

ఇంతెందుకూ? కాశీలో గంగను చూసినప్పుడల్లా గొప్పభావుకుడివై పోయినట్లు నటిస్తావ్. గొప్ప శ్రద్ధా భక్తులున్నట్లు - నువ్వు ఏర్పాటు చేసుకున్న ఇంటర్యూలలో చెపుతుంటావు. ఎప్పుడైనా ఆ గంగమ్మ తల్లి రోదనను వినిపించుకున్నావా? గంగానదిని ప్రక్షాళన చేస్తున్నామని, శుద్ధి చేస్తున్నామని ప్రకటిస్తావే తప్ప-చేశావా? కాలుష్యపు కోరల నుంచి ఆ తల్లిని విడిపించావా? శుభ్రపడి శుద్ధి కావాలని గంగ తపించి పోతూ ఉంది. కాశీ ఘాట్‌ను ఒక 'మాల్' లాగా చేసి పెట్టావ్ నరేంద్రా - గ్రహించుకో-

> **చెప్పు, నరేంద్రా! చెప్పు - నువ్వు కన్యాకుమారి వెళ్లావు. ఆధ్యాత్మికతకు ఉండే మహోన్నతమైన స్థానాన్ని, హుందాతనాన్ని నువ్వు నవ్వుల పాలు చేశావ్. గేలి చేశావ్. చులకన చేశావ్. పరమాత్ములమైన మేము ఇలాంటి తప్పిదాలు చేయము. సత్య మార్గాన్ని, న్యాయ మార్గాన్ని అనుసరించు. న్యాయాన్ని అభినయంతో జతపరచకు నరేంద్రా. అది ఘోరమైన తప్పిదం. అవి రెండూ వేరు వేరు. అభినయమంటే నటన- నటనతో ప్రజలకు న్యాయాన్ని అందించలేవు. నువ్వే కాదు, నీ గ్రూపులో చేరే కుట్రదారులు, వెన్నుపోటు దారులు ఎవరూ ప్రజలకు నటనతో న్యాయాన్ని అందించలేరు.**

చివరగా మరొక మాట! నాలాగా కనిపించాలని వేషాలెయ్యకు. దేశ ప్రజలకు అబద్ధాలు చెప్పకు. ఇతరుల బాధలు తెలుసుకో. వాటిని తగ్గించడానికి నీ అధికారాన్ని ఉపయోగించు. అంతేకానీ, అధికారం ఉందికదా అని దుర్వినియోగం చెయ్యకు. అప్పుడు నేనే నీకు తగిన బుద్ధి చెప్పాల్సి ఉంటుంది. ఒక్కసారి ఆ జెఎన్‌యూ విద్యార్థి ఉమర్ ఖాలిద్‌ను గుర్తు చేసుకో. ఆ అబ్బాయి చేసిన అపరాధమేమిటీ? మూడేండ్ల నుండి జైల్లో మగ్గుతున్నాడు. బెయిల్ కూడా దొరకకుండా చేశావ్. ఎంతో భవిష్యత్తు గల యువకుడు. ఎంతో వేదనను, యాతనను అనుభవిస్తున్నాడు. ఇలా దేశంలో ఎంతో మంది....

సూచన ప్రాయంగా నేను కొన్ని విషయాల్నే ప్రస్తావించాను నరేంద్రా - వీటిలోంచి నువ్వు ఎక్కువ విషయాలు గ్రహించు - బుద్ధిగా మసలుకో-

- ఇట్లు, నీ పరమాత్మ.

- సుప్రసిద్ధ సాహితీవేత్త, జీవశాస్త్రవేత్త (మెల్బోర్న్ నుంచి)

కోడుగుడ్ల పంపిణీపై..
కోమట్లగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో విచారణ



'నవతెలంగాణ' ఎఫెక్ట్

నవతెలంగాణ-గంగారం

మహబూబాబాద్ జిల్లా గంగారం మండల కేంద్రంలోని కోమట్లగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో పాడైపోయిన కోడిగుడ్లను పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు పంపిణీ చేయడంతో ఈనెల 12న 'అంగన్‌వాడీ కేంద్రంలో కుళ్లిపోయిన కోడిగుడ్లు' అనే శీర్షిక 'నవతెలంగాణ'లో వార్త ప్రచురితమైంది. దానిపై ఐసీడీఎస్ అధికారులు విచారణకు ఆదేశించడంతో గురువారం సూపర్‌వైజర్ రామలక్ష్మీ మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రానికి చేరుకుని సెంటర్ పరిధిలోని నలుగురు బాలింతల సమక్షంలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా గుడ్లను పరిశీలించి వేసవి ఎండల వేడికి గుడ్లు పాడైపోయాయన్నారు. బాలింతలకు గుడ్లు, ఇతర పోషక ఆహార పదార్థాలు పంపిణీ చేసే ముందు అంగన్‌వాడీ టీచర్లు పరిశీలించి నాణ్యమైన వాటినే పంపిణీ చేయాలని ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

పిడుగుపాటుకు పాడి ఆవు మృత్యువాత

నవతెలంగాణ-కేశంపేట

రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల పరిధిలోని బొదునంపల్లి గ్రామశివారులో గురువారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన అకాల వర్షంతో పాటు పిడుగు పడటంతో గ్రామానికి చెందిన ఎన్నం కృష్ణారెడ్డికి చెందిన పాడి ఆవు మృత్యువాత పడింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. వ్యవసాయ పొలంలో పశువులు మేపుతుండగా ఒక్కసారిగా పిడుగు పడింది. పక్కనే ఉన్న రైతు కృష్ణారెడ్డికి తృటిలో ప్రమాదం తప్పింది. కండ్ల ముందే జరిగిన సంఘటన చూసి రైతు ఆవును పట్టుకుని కన్నీరు మున్నీరయ్యాడు. బాధిత రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.



ప్రహరీ కూలి ముగ్గురు కూలీలు మృతి

- పునాది తీస్తుండగా ఘటన

నవతెలంగాణ-నస్పూర్



నిర్మాణ పనులు చేస్తున్న సమయంలో ప్రహరీ గోడ కూలి ముగ్గురు భవన నిర్మాణ కార్మికులు మృతిచెందారు. ఈ విషాద ఘటన మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాలో గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలానికి చెందిన బాపురం శంకర్(42), ఎనంక హనుమంతు(45), గోలేం పోశం(60) భవన నిర్మాణ కూలీలుగా పనిచేస్తున్నారు. గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆస్పత్రి నిర్మాణ పనుల్లో కార్మికులు నిమగ్నమవ్వగా.. పక్కన ఉన్న ప్రహరీ గోడ ఒక్కసారిగా కూలింది. దీంతో ముగ్గురు కూలీలు శిథిలాల కింద చిక్కుకుని ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు, అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను వెలికి తీసి మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలాన్ని కమిషనర్ శ్రీనివాస్ పరిశీలించారు. సంఘటనపై సమగ్ర దర్యాప్తు చేస్తామన్నారు. ఎలాంటి జాగ్రత్తలూ తీసుకోకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రి పరిసరాల్లో కార్మికుల కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి.

మంత్రాల నెపంతో మహిళపై గొడ్డలితో దాడి

నవతెలంగాణ-జనగామ డెస్క్



మంత్రాల నెపంతో ఓ మహిళపై గొడ్డలితో దాడి చేసి గాయపరిచిన ఘటన జనగామ జిల్లా నర్మెట మండల కేంద్రంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. నర్మెట మండల కేంద్రంలోని యాదవ కాలనీకి చెందిన నక్కల రవి తండ్రి పోచయ్య కుటుంబ సభ్యులు కొద్ది రోజులుగా అనారోగ్యం పాలవుతున్నారు. వారి పాలోళ్లయిన నక్కల సత్తమ్మ-గట్టయ్య దంపతులు మంత్రాలు చేస్తున్నారనే అనుమానంతో బుధవారం రాత్రి రవి.. సత్తెమ్మపై గొడ్డలితో దాడి చేసి గాయపరిచాడు. ప్రస్తుతం ఆమె వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నది. సత్తెమ్మ కుమారుడు అంజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు రవిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

వీవీపీ నర్సింగ్ ఉద్యోగులకు
రెండు రోజుల్లో పదోన్నతుల ప్రక్రియ

- టీయుఎంహెచ్ఇయూకు కమిషనర్ హామీ




నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) నర్సింగ్ ఉద్యోగులకు రెండు రోజుల్లో పదోన్నతుల ప్రక్రియ చేపడతామని టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ హామీ ఇచ్చారు. గురువారం హైదరాబాద్‌లోని కోఠిలోని కార్యాలయంలో కమిషనర్ ను తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ-సీఐటీయూ అనుబంధం) నాయకులు కలిశారు. పరిషత్ లో పని చేస్తున్న నర్సింగ్ సిబ్బందికి ప్రమోషన్లు ఇవ్వాలని చాలా కాలంగా ఉద్యోగులు ఆందోళన చేస్తున్నారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. 1999 బ్యాచ్ నుంచి ఇప్పటి వరకు నర్సింగ్ సిబ్బందికి పదోన్నతులు కల్పించలేదు. చాలామంది పదోన్నతికి అర్హత ఉండి అది పొందకుండానే పదవీ విరమణ చేశారని గుర్తుచేశారు. ప్రమోషన్ల సమస్యపై గతంలో ఆందోళన చేస్తే ఎన్నికల తర్వాత పరిష్కరిస్తామని కమిషనర్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

ఈ నేపథ్యంలో నర్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జూన్ 11న రాష్ట్రవ్యాప్తంగా ఆస్పత్రుల వద్ద ప్లకార్డ్స్ ప్రదర్శించి ఆయా ఆస్పత్రుల సూపరింటెండెంట్లకు వినతిపత్రాలు సమర్పించారు. దీనిని సహించని సర్కారు మెమోలు జారీ చేసింది. ముఖ్యంగా ఘట్ కేసర్, మల్కాజిగిరి ఆస్పత్రుల్లో పని చేసే నర్సింగ్ ఉద్యోగులకు మెమోలు ఇవ్వడంతో ఉద్యోగులు ఆందోళనకు గురయ్యారు. ఈ విషయంలో కమిషనర్ మెమోలను వెనక్కి తీసుకోవాలని నాయకులు కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. దీనిపై కమిషనర్ స్పందిస్తూ, అనుమతి లేకుండా భవిష్యత్తులో ఎలాంటి కార్యక్రమాలు చేయొద్దని సూచించారు. జారీ చేసిన మెమోలను ఉపసంహరించుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో నాయకులు కమిషనర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కమిషనర్ ను కలిసిన వారిలో టీయుఎంహెచ్ఇయూ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భూపాల్, అధ్యక్షులు పసి యొద్దీన్, ప్రధాన కార్యదర్శి యాదా నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.బలరామ్, నర్సింగ్ ఫెడరేషన్ నాయకులు వి.భూలక్ష్మి, సువర్ణలత, బాలు నాయక్ తదితరులున్నారు.

కార్పొరేట్ విద్యాసంస్థల పుస్తకాల దందా

విద్యార్థులకు అధిక ధరలకు విక్రయిస్తున్న ప్రయివేటు స్కూళ్లు



- సొంత పాఠ్య పుస్తకాలే వాడుతున్న యాజమాన్యాలు
- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు
- జీవో నెంబర్ 1ని అమలు చేయని విద్యాశాఖ
- ఎస్‌సీఈఆర్టీ సిలబస్‌ను పట్టించుకోని వైనం
- సేల్ బుక్ ప్రింటర్ల పాఠ్యపుస్తకాలను కొనకుండా ఇష్టారాజ్యం
- పట్టించుకోని రాష్ట్ర సర్కార్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తున్నాయి. ప్రభుత్వం ఆదేశాల ప్రకారం రాష్ట్ర విద్యా, పరిశోధన శిక్షణ మండలి (ఎస్‌సీఈఆర్టీ) రూపొందించిన సిలబస్‌తో కూడిన పాఠ్యపుస్తకాలనే కొని వాడాలని జీవో నెంబర్ ఒకటి చెప్తున్నది. కానీ ప్రభుత్వ ఆదేశాలను కార్పొరేట్ యాజమాన్యాలు యథేచ్ఛగా బేఖాతర్ చేస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలను అమలు చేయని ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలంటూ జీవో నెంబర్ ఒకటి చెప్తున్నది. సొంతంగా సిలబస్‌ను తయారు చేసుకుని ముద్రించిన పుస్తకాలనే ఆయా పాఠశాలల్లో చదివే విద్యార్థులకు విక్రయిస్తున్నాయి. అధిక ధరలకు అమ్ముతుండడం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులపై మోయలేని భారం పడుతున్నది. బహిరంగ మార్కెట్‌లో రూ.600 నుంచి రూ.వెయ్యి వరకు పాఠ్యపుస్తకాల ధరలున్నాయి.కానీ ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో రూ.నాలుగు వేల నుంచి రూ.15 వేల వరకు అమ్ముతున్నాయి. ఈ ధరలను ఎవరు నిర్ణయాస్తారో తెలియదు.ఒక్కో యాజ మాన్యంలో ఒక్కో తరగతి పుస్తకాల ధరలు ఒక్కో రకంగా ఉంటాయి. తక్కువ ధరకు దొరకాల్సిన పాఠ్యపుస్తకాలు ఎక్కువ ధరకు



విక్రయిస్తుండడంతో తల్లిదండ్రులు నష్టపోతున్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎస్‌సీఈఆర్టీ ముద్రించిన పుస్తకాలను కొనుగోలు చేయడం లేదు.నిబంధనలను యథేచ్ఛగా తుంగలో తొక్కుతున్నా ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. జీవో నెంబర్ ఒకటి ప్రకారం ప్రభుత్వ పాఠ్యపుస్తకాలను వినియోగించకపోతే గుర్తింపును ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలంటూ ఆయా యాజమాన్యాలకు నోటీసులు జారీ చేయడం లేదు. దీంతో ప్రయివేటు,కార్పొరేట్ పాఠశాలల యాజ మాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తున్నాయి. పాఠ్యపుస్తకాలతోపాటు నోట్ పుస్తకాలు, స్టేషనరీ, యూనిఫారాలు, షూ, బెల్టు, టై, బ్యాగులు వంటి వాటిని తమ వద్దే కొనాలంటూ తల్లిదండ్రులకు హుకుం జారీ చేస్తున్నాయి. చదువు పేరుతో అన్ని రకాలుగా దోపిడీకి పాల్పడుతున్నాయి.

హైదరాబాద్ డీఈవో ఆదేశాలతో కొంత ఊరట

ప్రయివేటు,కార్పొరేట్ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫారాలు, షూ, బెల్టు వంటి వాటిని విక్రయించడంపై నిషేధం విధిస్తూ హైదరాబాద్ డీఈవో ఆర్ రోహిణి సర్క్యులర్ జారీ చేశారు.రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా ఎస్‌సీఈఆర్టీ రూపొందించిన సిలబస్ పుస్తకాలనే చదవాలని ఆదేశించారు.లాభాపేక్ష లేకుండా ప్రయివేటు స్కూళ్లలో పాఠ్యపుస్తకాలు, యూనిఫారా లు విక్రయించాలని సూచించారు. ఈ ఆదేశాల వల్ల విద్యార్థులు,తల్లిదండ్రులకు కొంత ఊరట లభించింది.ఇష్టారాజ్యంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు అమ్ముతున్న కొన్ని ప్రయివేటు యాజ మాన్యాలు విక్రయించకుండా ప్రభుత్వం నిర్ణ యించిన ధరలకు అమ్మాల్సి వచ్చింది. అయితే అన్ని ప్రయివేటు పాఠశాలలు ఈ ఆదేశాలను పాటించడం లేదు.పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు, యూని ఫారాలు,స్టేషనరీ వంటి వాటిని వ్యాపారం చేస్తు న్నాయి.దీన్ని ప్రభుత్వం అరికట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలను సందర్శించి ఆకస్మిక తనిఖీలు చేసి ఎక్కువ ధరలకు విక్రయించే వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

మద్దతు ధరకు చట్టబద్ధత
రుణ విమోచన చట్టాలను సాధించుకోవాలి

అతుల్ కుమార్ అంజాన్ సంస్మరణ సభలో వక్తలు



నవతెలంగాణ- హిమాయత్‌నగర్

రైతుల పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధర లభించే విధంగా మద్దతు ధరకు చట్టబద్ధతతో పాటు, రుణ విమోచన చట్టాలను సాధించుకోవాలి.. అప్పుడే అవిశ్రాంత రైతు ఉద్యమ నాయకులు, ఏఐకెఎస్ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి అతుల్ కుమార్ అంజాన్ ఆశయం నెరవేరినట్టు అని రైతు సంఘాల నాయకులు, వ్యవసాయరంగ శాస్త్రవేత్తలు అన్నారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో అతుల్ కుమార్ అంజాన్ సంస్మరణ సభ నిర్వహించారు.

ఏఐకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంత్‌రావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సభకు ప్రధాన వక్తగా హాజరైన ఏఐకెఎస్ జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య మాట్లాడుతూ.. అతుల్ కుమార్ మరణం భారత రైతాంగంతో పాటు ఏఐకెఎస్‌కు తీరని లోటన్నారు. ఔరంగబాద్‌లో జరిగిన ఏఐకెఎస్ జాతీయ సభల సందర్భంగా అప్పటి అధ్యక్షులు చంద్రప్పను, ప్రధాన కార్యదర్శి అతుల్ కుమార్.. దేశంలో అఖిల భారత కిసాన్ సభ (ఏఐకెఎస్)కు కోటి మంది రైతుల సభ్యత్వం, లక్ష గ్రామాల్లో శాఖల ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారని గుర్తు చేశారు. మహా నాయకులు చేసిన ఈ ఆలోచనను ఏఐకెఎస్ సభ్యులుగా కలిసి కట్టుగా కృషి చేసి సాధించుకుందామని పిలుపునిచ్చారు.

ఏఐకెఎస్ జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ.. రైతుల సమస్యలను తేటతెల్లంగా పరిష్కరించడానికి, అందుకు కావాల్సిన కార్యాచరణను రూపొందించడంలో అతుల్ కుమార్‌ను మించిన నాయకుడు లేడన్నారు. రైతు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా సాగిన రైతుల ఐక్య ఉద్యమంలో అతుల్ పోషించిన క్రియాశీలకపాత్ర మరువలేనిదన్నారు.

వ్యవసాయరంగ శాస్త్రవేత్త దొంతి నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. స్వామినాథన్ కమిషన్ సభ్యుల్లో ఒక్కరైన అతుల్ కుమార్ ఆ కమిటీ నివేదిక తయారీలో పోషించిన భూమిక కారణంగా రైతులకు ఎంతో మేలు చేసే అంశాలు పొందుపర్చారని చెప్పారు. దీనిని వివరించి చెప్పాల్సిన బాధ్యత ఏఐఏఎస్ నాయకులదేనన్నారు. ఎకరా వరి సాగు చేయాలంటే 2018లో రూ.34 వేలుగా ఉన్న ఖర్చు 2021 నాటికి రూ.44 వేలకు చేరిందన్నారు. అందుకు అనుగుణంగా మద్దతు ధర ఇవ్వకుండా పాలకులు సమ్మాన్ నిధి, రైతు బంధు, రైతు భరోసాల పేరుతో రైతులను మభ్యపెడుతూ అప్పుల పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగ శాస్త్రవేత్త సోమమర్ల మాట్లాడుతూ.. రైతులకు గిట్టుబాటు ధర లభించినప్పుడే వారి జీవితాలు బాగుపడుతాయని, వీటిని సాధించేందుకు ఏఐకెఎస్ నాయకులు అతుల్ కుమార్ తన జీవితాంతం అవిశ్రాంతంగా ఉద్యమించారన్నారు. గతంలో కమ్యూనిస్టు పార్టీలు జరిపిన పోరాటాల కారణంగా చిన్న చిన్న రైతులకు కొంత భూమి దక్కిందని, భూ సంస్కరణలు పరిపూర్ణమైనప్పుడే భూ సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ మాట్లాడుతూ.. అతుల్ కుమార్ అంజాన్ విద్యార్థి, రైతు ఉద్యమ నేతగా జీవితాంతం అనేక పోరాటాల్లో కీలక భూమిక పోషించారని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగించేందుకు ఏఐకెఎస్ ప్రతి నాయకుడూ మరో అతుల్ కుమార్ అంజాన్ మాదిరిగా తయారు కావాలని ఆకాంక్షించారు. ఈ సభలో తెలంగాణ రాష్ట్ర కౌలు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్య నారాయణ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు కొల్లూరి రాజయ్య, ప్రభులింగం, దొండపాటి రమేష్, కార్యదర్శులు గోవింద్, దేవిదాస్, వార్ల వెంకటయ్య రామకృష్ణారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



బ్లాస్టింగ్స్‌తో ఇండ్లకు పగుళ్లు

- ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తాం : జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా
- ఓపెన్ కాస్ట్‌లో దెబ్బతిన్న ఇండ్ల పరిశీలన

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి మండలం గుర్రంపేట ఎస్సీ కాలనీ ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం జయశంకర్-భూపాలపల్లి జిల్లాలోని గుర్రంపేట గ్రామ సమీపంలోని సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్‌లో జరుగుతున్న బ్లాస్టింగ్ వల్ల పెద్దపెద్ద రాళ్లు వచ్చి ఇండ్ల మీద పడుతున్నాయని, ఇండ్లకు పగుళు ఏర్పడుతున్నాయని, ఎప్పుడు ఏమవుతుందో తెలియక భయబ్రాంతులకు గురవుతూ జీవనం సాగించాల్సి వస్తోందంటూ గ్రామ శివారులోని ఎస్సీ కాలనీ ప్రజలు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దాంతో గ్రామ సందర్శనకు వచ్చిన కలెక్టర్.. ఎస్సీ కాలనీలో బాంబు పేలుళ్లతో దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించారు. బ్లాస్టింగ్ వల్ల ఇండ్లకు పగుళ్లు ఏర్పడుతున్నాయా.. లేదా.. అని సింగరేణి అధికారులను ఆయన అడగగా.. డేంజర్ మార్కుకు అవతల బ్లాస్టింగ్ చేస్తున్నామని, నెగిటివ్ ప్రభావం లేదని సింగరేణి అధికారులు వివరించారు. దానిపై కలెక్టర్ స్పందిస్తూ మనిషికి భౌతికంగా కలిగే అనుభవం వేరే ఉంటుందని, మీరు బ్లాస్టింగ్ చేయకపోతే ఇక్కడ ఎందుకు పగుళ్లు వస్తున్నాయని అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగరేణి ఓపెన్ కాస్ట్‌లో బాంబు పేలుళ్ల సమయంలో బ్లాస్టింగ్ ప్రభావం ఎంతవరకు ఉంటుంది, ఏ మేరకు నష్టం వాటిల్లుతుందో మూడు రోజులపాటు పరిశీలించి అంచనా వేయాలని.. సంబంధిత సింగరేణి అధికారులు, ఆర్డీఓ, ఎంపీడీఓ, ఎంపీఓ పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అనంతరం ఆయన గ్రామ ప్రజలతో మాట్లాడుతూ.. ఓపెన్ కాస్ట్ వల్ల జరుగుతున్న నష్టాన్ని అధికారులతో అంచనా వేసి సింగరేణి సంస్థ ద్వారా నష్టం వాటిల్లిన ప్రతి ఇంటికి, అలాగే పంటలకు, పశువులకు అన్నింటికీ నష్టపరిహారం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. అంతకు ముందు భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఓపెన్ కాస్ట్ పరిధిలో భూములు కోల్పోతున్న గడ్డిగాని పల్లి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని ఇండ్లలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్న కొలతలను పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడారు. నిర్దేశిత కొలతల ప్రకారం నష్టపరిహారం అందించి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద గ్రామాన్ని తరలించి అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మంగిలాల్, సింగరేణి జీఎం హుస్సేన్, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అదానీ చేతికి పెన్నా సిమెంట్



న్యూఢిల్లీ : గౌతం అదానీ సిమెంట్ తయారీ రంగంపై మరింత పట్టును పెంచుకుంటున్నారు. ఇప్పటికే అంబుజా, ఏసిసి సిమెంట్స్‌లో వాటాలు కొనుగోలు చేశారు. తాజాగా ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా పని చేస్తోన్న పెన్నా సిమెంట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌ను కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించింది. దీన్ని అదానీకి చెందిన అంబుజా సిమెంట్ ద్వారా రూ.10,422 కోట్లకు కొనుగోలు చేయడానికి ఒప్పందం కూడా కుదుర్చుకున్నారు. పెన్నా సిమెంట్‌ను సొంతం చేసుకోవడం ద్వారా అదానీ గ్రూప్ సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం ఏడాదికి 89 మిలియన్ టన్నులకు పెరగనుంది. ఈ కొనుగోలు వల్ల దేశంలో అదానీ గ్రూప్‌కు సిమెంట్ రంగంలో మార్కెట్ వాటా మరో 2 శాతం పెరగనుండగా, దక్షిణాదిలో 8 శాతానికి చేరనుందని అంచనా. పెన్నా ప్రతాపరెడ్డి, ఆయన కుటుంబసభ్యుల నుంచి నూరు శాతం షేర్లను అంబుజా కొనుగోలు చేయనుంది. పెన్నాకు ఏపి, తెలంగాణ, రాజస్థాన్‌లో సిమెంట్ ప్లాంట్లు ఉన్నాయి.

చెరువులోకి దూకి ఇద్దరు పిల్లలతో సహా
తల్లి ఆత్మహత్యాయత్నం

- ఇద్దరిని రక్షించిన పోలీసులు.. ఒకరు గల్లంతు
- సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో ఘటన

నవతెలంగాణ-అమీన్‌పూర్



సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో దారుణం చోటు చేసుకుంది. గురువారం తెల్లవారుజామున ఓ మహిళ తన ఇద్దరు పిల్లలతో కలిసి అమీన్‌పూర్ పెద్ద చెరువులో దూకి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. గమనించిన పెట్రోలింగ్ పోలీసులు వెంటనే చెరువులోకి దూకి ఇద్దరిని రక్షించగా, ఒకరు గల్లంతయ్యారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. అమీన్‌పూర్ ప్రాంతానికి చెందిన విద్యాధర్ రెడ్డి, శ్వేత దంపతులు ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు. కొంతకాలంగా దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే భర్త విద్యాధర్ రెడ్డి వరంగల్ వెళ్లడంతో భార్య శ్వేత తన ఇద్దరు పిల్లలను తీసుకొని అమీన్‌పూర్ పెద్ద చెరువులోకి దూకింది. అయితే పెట్రోలింగ్ పోలీసులు మూడేండ్ల పాప శ్రీహ, తల్లి శ్వేతను రక్షించారు. కాగా కొడుకు శ్రీ హన్స్ చెరువులో మునిగిపోయాడు. శ్రీ హన్స్ కోసం పెట్రోలింగ్ పోలీసులు గాలించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.




ఎమ్మెల్సీగా
తీన్మార్ మల్లన్న, నవీన్‌రెడ్డి ప్రమాణం

- పలువురు నేతలు, ఎమ్మెల్యేలు హాజరు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికైన కాంగ్రెస్ నేత తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌కుమార్, స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికైనా బీఆర్ఎస్ నేత నవీన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని శాసనమండలిలో మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తీన్మార్ మల్లన్న, నవీన్‌రెడ్డితో వేర్వేరుగా ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాష్, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే యశస్విని‌రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, బీఆర్ఎస్ నుంచి మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాసగౌడ్, నిరంజన్‌రెడ్డి, బసవరాజు సారయ్య, నాయకులు బండ కృష్ణమోహన్‌రెడ్డి, అంజయ్యతోపాటు పలువురు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

22న జీఎస్టీ కౌన్సిల్ మీటింగ్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)కు సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకునే జీఎస్టీ కౌన్సిల్ సమావేశం ఈనెల 22న నిర్వహించనున్నారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన 53వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ఆయా రాష్ట్రాలకు చెందిన ఆర్థిక మంత్రులు హాజరుకానున్నట్టు జీఎస్టీ కౌన్సిల్ ట్విట్టర్ (ఎక్స్)లో వెల్లడించింది. అయితే, ఈ భేటీలో ఏయే అంశాలపై చర్చించ నున్నారో మాత్రం వెల్లడించలేదు. గతేడాది అక్టోబర్ 7న చివరిసారిగా జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జరిగిన విషయం తెలిసిందే. అందులో క్యాసినో, గుర్రపు పందేలు, ఆన్‌లైన్ గేమింగ్‌కు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆ తరువాత జరగాల్సిన కౌన్సిల్ మీటింగ్‌ను, కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకూ వాయిదా వేశారు. ఇటీవల కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడడంతో కేంద్ర ఆర్థిక మంత్రిగా మరోసారి నిర్మలా సీతారామన్ బాధ్యతలు చేపట్టారు. దీంతో తదుపరి కౌన్సిల్ మీటింగ్‌ను నిర్వహించనున్నారు.



ఉద్యోగ భద్రత, కార్మికుల సంక్షేమం సీఐటీయూతోనే సాధ్యం

- కార్మికుల పక్షాన మెరుగైన వేతన ఒప్పందాలు, సదుపాయాలు
- యాజమాన్యానికి తొత్తుగా మారిన హెచ్ఎంఎస్‌ను ఓడించండి
- కార్మికుల మేలు కోరే సీఐటీయూను గెలిపించండి: చుక్క రాములు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉద్యోగ భద్రత, కార్మికుల సంక్షేమం సీఐటీయూతోనే సాధ్యమని, కార్మికుల పక్షాన మెరుగైన వేతన ఒప్పందాలు చేసి సదుపాయాలు కల్పించడం కోసం యాజమాన్యాలపై పోరాడుతున్నదని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు, వరుణ్ బేవరేజెస్ యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని వరుణ్ బేవరేజెస్ పరిశ్రమలో ఈ నెల 15న జరగనున్న గుర్తింపు ఎన్నికల సందర్భంగా గురువారం పోతిరెడ్డిపాడులోని పరిశ్రమ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ.. యాజమాన్యానికి తొత్తుగా మారిన హెచ్ఎంఎస్ నాయకత్వాన్ని ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. గతంలో సీఐటీయూ ఆధ్వర్యంలో పరిశ్రమలో మంచి వేతన ఒప్పందం చేశామని, అధికారంలో ఉన్న హెచ్ఎంఎస్.. కార్మికుల మేలు కోరే విధంగా ఎందుకు ఒప్పందం చేయలేకపోయిందని ప్రశ్నించారు. యాజమాన్యంతో కలిసిపోయి కార్మికవర్గానికి తీరని ద్రోహం చేసిందన్నారు. పరిశ్రమలో కార్మికులపై కక్ష పెంచుకుని వారిని బెదిరిస్తూ ఇబ్బందులు సృష్టిస్తోందన్నారు. యాజమాన్యం వేధింపులు ఆపాలన్నా, కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండాలన్నా.. సీఐటీయూతోనే సాధ్యపడుతుందని స్పష్టం చేశారు. ఈ నెల 15న జరిగే ఎన్నికల్లో సీఐటీయూను గెలిపించేందుకు చుక్క గుర్తుపై కార్మికులు పెద్ద ఎత్తున ఓటు వేయాలని కోరారు. పరిశ్రమల్లో కార్మికుల పక్షాన నికరంగా నిలబడి నిజాయితీతో పోరాడుతున్న కార్మిక సంఘం సీఐటీయూ మాత్రమేనన్నారు. అనేక పరిశ్రమల్లో మూడు దశాబ్దాలకు పైగా ఎన్నికల్లో గెలుస్తూ కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందాలు చేయడంతో పాటు సదుపాయాలు కల్పించడంలో సీఐటీయూ ముందుందన్నారు. వరుణ్ బేవరేజెస్ పరిశ్రమలోనూ సీఐటీయూ గెలిస్తే కార్మికుల శ్రమకు తగిన ఫలితం దక్కేలా పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లిఖార్జున్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బీ.మల్లేశం, జి.సాయిలు, ఉపాధ్యక్షులు బాగారెడ్డి, యూనియన్ ప్రధాన కార్యదర్శి బాలరాజు, నాయకులు రవిందర్‌రెడ్డి, టీమ్‌రెడ్డి, ప్రేంకుమార్, షఫీ, పవన్‌కుమార్, శివ, సుధాకర్, సురేష్, వివిధ పరిశ్రమల యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ శాఖలో ఏం జరుగుతోంది?

(మొదటిపేజీ తరువాయి)

తీవ్ర వ్యతిరేకత రావడంతో వాటి అనుమతులను తాత్కాలికంగా హోల్డ్‌లో పెట్టారు. తెలంగాణ కంపెనీలను కాదని కమీషన్ల కోసం ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం డిస్టలరీలకు అనుమతులిస్తున్నారని దుమారం చెలరేగడంతో ముఖ్యమంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆ శాఖపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించనున్నట్టు సమాచారం.

గత కొన్ని రోజులుగా అబ్కారీ శాఖలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. స్వయంగా ఆ శాఖ మంత్రికే తెలియకుండా విధాన పరమైన నిర్ణయాలు జరిగిపోతున్నాయనే ప్రచారం నెలకొంది.. కొత్త బ్రాండ్లకు అనుమతులిచ్చే తెలంగాణ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రభుత్వానికి తెలియకుండానే ఇతర రాష్ట్రాల కంపెనీలను ప్రవేశ పెడుతున్నదా? ఇందులో ఎవరి ప్రమేయముంది? ఎందుకు చేస్తున్నారు? అంటూ ప్రతిపక్షాలతో పాటు అధికార పక్షంలోని ఓ వర్గం నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. అనుమతులు పొందిన సదరు కంపెనీలపై దేశ వ్యాప్తంగా అనేక ఆరోపణలున్నాయనీ, రాష్ట్రాల ఖజానాలకు గండికొడుతూ, ప్రభుత్వ సంస్థల వద్ద రుణాలను తీసుకొని ఎగ్గొడుతూ, కల్తీ మద్యం వ్యాపారం చేశాయని ప్రతిపక్షాలు ఆరోపించాయి. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సదరు కంపెనీలకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలనే డిమాండ్ సర్వత్రా వ్యక్తమైంది. నిబంధనల మేరకే సోమ్ డిస్టిలరీ కంపెనీకి మద్యం సరఫరా చేసేందుకు అనుమతిచ్చామని ఎక్సైజ్ శాఖ మంత్రి వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. డిమాండ్, సప్లయ్‌ను బట్టి కొత్త కంపెనీలకు బెవరేజ్ కార్పొరేషన్ లిమిటెడ్ అనుమతులను మంజూరు చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. అప్పటికే జరగరాని నష్టం జరిగి పోయింది. మద్యం విషయంలో గత సర్కార్ దారిలోనే కాంగ్రెస్ నడుస్తున్నదనే వాదన ప్రజల్లోకి బలంగా వెళ్లింది.

ఈ నేపథ్యంలో అబ్కారీ శాఖలో జరుగుతున్న పరిణామాలపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. శాఖా పరంగా ఎక్సర్‌సైజ్ చేయకుండా తొందరపడి నిర్ణయాలు ఎందుకు తీసుకున్నారని అక్షింతలు వేయడంతో కొత్త కంపెనీలకు ఇచ్చిన అనుమతులను నిలిపేసారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి నష్ట నివారణ చర్యలకు శ్రీకారం చుట్టారు. వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకు శుక్రవారం అబ్కారీ శాఖపై సమీక్ష చేయాలని నిర్ణయించినట్టు సమాచారం. వీటితో పాటు నాటు సారా తయారీ, అక్రమ రవాణాను అరికట్టడం, కొత్త పాలసీ రూపకల్పన, మద్యం అమ్మకాలను మరింతగా పెంచడం తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉందని భావిస్తున్నారు.

భాగ్యనగరంలో భారీ వర్షం

- పలు ప్రాంతాలు జలమయం



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌లో వివిధ ప్రాంతాల్లో గురువారం సాయంత్రం నుంచి భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో రహదారులపైకి వరదనీరు చేరింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మరో రెండ్రోజులపాటు ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపిన విషయం తెలిసిందే. భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉండటంతో జీహెచ్ఎంసీ, వాటర్‌బోర్డు, విద్యుత్‌శాఖ అధికారులు మరింత ప్రమత్తమయ్యారు. మలక్‌పేట, చాదర్‌ఘాట్, మాదన్నపేట, సైదాబాద్, సంతోష్‌నగర్, మీర్‌పేట్, నాగోల్, ఎల్బీనగర్, చైతన్యపురి, గడ్డి అన్నారం, దిల్‌శుక్‌నగర్, ఉప్పల్, రామంతాపూర్, బోడుప్పల్, హయత్‌నగర్, వనస్థలిపురం తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.

రహదారులపై వరద నీరు చేరింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య తలెత్తాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద భారీగా ట్రాఫిక్ జాం అయింది. చిలకలగూడ, ప్యాట్నీ, ప్యారడైజ్ ప్రాంతాల్లో వర్షంతో రహదారులన్నీ జలమయమయ్యాయి. సికింద్రాబాద్‌లోని మనోహర్‌థియేటర్ వద్ద ప్రధాన రహదారిపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వెంటనే స్పందించిన జీహెచ్ఎంసీ విపత్తు నిర్వహణ బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి.

పొంగిపొర్లుతున్న డ్రయినేజీలు

పాతబస్తీ ఛత్రినాకా, హనుమాన్‌నగర్‌తోపాటు పలు ప్రాంతాల్లో డ్రయినేజీ పొంగిపొర్లింది. రోడ్లపైనే డ్రయినేజీ ప్రవహించడంతో దుర్వాసన వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం పడిన ప్రతిసారీ ఇదే తరహాలో డ్రైనేజీలు పొంగుతున్నాయని, అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.

ఆగస్టు 15 నాటికి 'సీతారామ' నీరు

- ఈలోగా ప్రాజెక్టు పెండింగ్ పనులు పూర్తి చేయాలి..
- ఇప్పటి వరకు ఎకరం ఆయకట్టుకూ నీరివ్వలేదు
- గత ప్రభుత్వం తీరుతో నీటిపారుదలకు తీరని నష్టం
- సీతారామ ఎత్తిపోతల పథకాన్ని సందర్శించిన మంత్రులు
- పురోగతిపై మంత్రులు భట్టి, ఉత్తమ్, తుమ్మల, పొంగులేటి సమీక్ష



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి/ ములకలపల్లి

గత ప్రభుత్వం తీరుతో నీటిపారుదల శాఖకు తీరని నష్టం వాటిల్లిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మంత్రి మల్లు భట్టివిక్రమార్క, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం, మహబూబాబాద్ ఎంపీలు రామసహాయం రఘురాంరెడ్డి, పోరిక బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం, ములకలపల్లి మండలంలోని సీతారామ ప్రాజెక్టు పంప్‌హౌస్, కాలువలను గురువారం సందర్శించారు. అనంతరం ములకలపల్లి మండలం వీకే రామవరం పంప్‌హౌస్ వద్ద ఏర్పాటు చేసిన సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సమీక్షా సమావేశంలో ముందుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్ శ్రీనివాసరెడ్డి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం మంత్రులు మాట్లాడారు.

సీతారామ వ్యయాన్ని పెంచి దుబారా: మల్లు భట్టి విక్రమార్క

వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రూ.2400 కోట్లతో చేపట్టిన రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ ప్రాజెక్టులను ఆ తర్వాత వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా మార్చిందన్నారు. ప్రాజెక్టు వ్యయాన్ని రూ.20వేల కోట్లకు చేర్చి గత ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన ప్రాజెక్టులను తాము అధికారంలోకి రాగానే పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో 2016లో చేపట్టిన సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా ఇప్పటి వరకూ ఒక్క ఎకరాకు నీరివ్వలేదన్నారు. పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు కావాల్సిన నిధులను మంజూరు చేస్తామన్నారు. ఆగస్టు 15 నాటికి దీన్ని పూర్తి చేసి సాగునీరు అందించాలన్నారు. సీతారామ ఎత్తిపోతలను ఎన్నెస్పీతో అనుసంధానం చేసేందుకు కావాల్సిన నిధులను కూడా మంజూరు చేస్తామని, ప్రతిపాదనలు పంపాలని సూచించారు.

గత ప్రభుత్వం తీరుతో ఇరిగేషన్ వ్యవస్థకు తీరని నష్టం: ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు, ప్రణాళిక లేమి కారణంగా ఇరిగేషన్ సెక్టార్‌కు తీరని నష్టం వాటిల్లిందని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. డిసెంబర్ 7న తాను నీటిపారుదలశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అన్ని ప్రాజెక్టులు సందర్శిస్తున్నానని తెలిపారు. గత ప్రభుత్వం ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.94వేల కోట్లు ఖర్చు పెట్టగా, కొత్త ఆయకట్టు 93వేల ఎకరాలు మాత్రమే సేద్యంలోకి వచ్చిందని తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు రూ.23వేల కోట్లు ఖర్చు పెడితే ఒక్క ఎకరానికి కూడా కొత్త ఆయకట్టు ఇవ్వలేదన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.9వేల కోట్లు ఖర్చు పెట్టగా, ఒక్క ఎకరాకి నీరు రాలేదన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క ప్రాజెక్టు ద్వారా కొత్త ఆయకట్టుకు నీరు ఇవ్వలేదని విమర్శించారు. కొత్తగూడెం, పినపాక, భద్రాచలం నియోజకవర్గాలకు వీలైనంత మేరకు ఎక్కువ నీరిస్తామని హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరివ్వాలని ఇరిగేషన్ పాలసీగా పెట్టుకుం దన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాల ద్వారా వీలైనంత ఎక్కువగా ఆయక ట్టును పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పర్యావరణ, అటవీ అనుమతుల కారణంగా ఆగిపోయిన లింక్ కెనాల్స్‌ను పూర్తి చేసి ఆగస్టు 15 నాటికి సీతారామ ఎత్తిపోతల ద్వారా 1.20 లక్షల ఎకరాల నాగార్జున సాగర్ స్థిరీకరణకు నీరిచ్చేలా ముందుకు పోతామని హామీ ఇచ్చారు.

ఉమ్మడి జిల్లాలో పది లక్షల ఎకరాలకు నీరే లక్ష్యం: తుమ్మల నాగేశ్వరరావు

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది లక్షల ఎకరాలకు సాగునీరివ్వడమే లక్ష్యమని వ్యవసాయ, మార్కెటింగ్, సహకారశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. 1997-98లో తాను మంత్రిగా ఉన్నప్పుడు దుమ్ముగూడెం ప్రాజెక్టును చేపట్టామన్నారు. తర్వాత 2004లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. దీనికి రాజీవ్‌సాగర్‌గా నామకరణం చేసిందని తెలిపారు. కావాల్సిన నిధులు విడుదల చేసి పైపులు, మోటార్లు సమకూర్చిందన్నారు. భూ సేకరణ జరగకపోవడంతో తర్వాత వచ్చిన ప్రభుత్వం ఆనాడు సీతారామ ప్రాజెక్టుగా నిర్ణయించి రోళ్లపాడు నుంచి బయ్యారం పెద్ద చెరువుకు నీళ్లు లిఫ్ట్ చేయాలని ఆలోచన చేసిందన్నారు. కానీ రకరకాల సాంకేతిక కారణాలను చూపి గత ప్రభుత్వం సీతారామ పనులను నిర్లక్ష్యం చేసిందన్నారు. హెడ్ వర్క్స్ నుంచి థర్డ్ పంపువరకు నిలిచిపోయిన పనులను పూర్తి చేసి ఎన్నెస్పీ స్థిరీకరణకు నీరివ్వాలన్నారు. జూలూరుపాడు, సత్తుపల్లి, పాలేరు టన్నెల్ పనులను కూడా సకాలంలో పూర్తి చేయాలన్నారు.

గత ప్రభుత్వ అనాలోచిత తీరుతోనే జాప్యం: పొంగులేటి శ్రీనివాసరెడ్డి

గత ప్రభుత్వ అనాలోచిత తీరుతోనే ఇరిగేషన్ పనుల్లో జాప్యం చోటు చేసుకుందని రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆనాటి ప్రభుత్వం హెడ్‌వర్క్స్, మొదట్లో ఉన్న రీచ్‌లు కంప్లీట్ చేయకుండా చివరి రీచ్‌లలోనూ అక్కడోటి.. ఇక్కడోటి గొయ్యి.. తవ్వుతూ ప్రణాళిక లేకుండా చేసిందన్నారు. వైఎస్ఆర్ చేపట్టిన రాజీవ్, ఇందిరాసాగర్‌ల పేర్లు మార్చడంతో పాటు వ్యయాన్ని పెంచినా ప్రాజెక్టును పూర్తి చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తామన్నారు. అశ్వాపురం నుంచి కమలాపురం వరకు సీతారామ కాలువల్లో పేరుకుపోయిన సిల్ట్‌ను తొలగించాలన్నారు. లూజ్ సాయిల్ వల్ల అక్కడక్కడ పైనుంచి మట్టి కొట్టుకు వచ్చి కాలువల్లో చేరుతోందన్నారు. దీనికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నీటిపారుదలశాఖ అధికారులపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నలుగురు మంత్రులు, ఇద్దరు ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరైన సభలో సరైన ఏర్పాట్లు చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పున రావృతం కాకుండా చూసుకోవాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యేలు కూనం నేని సాంబశివరావు, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, జారె ఆదినారాయణ, మట్టా రాగమయి, రాందాస్‌నాయక్, భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్, కొత్తగూడెం అదనపు కలెక్టర్ వేణుగోపాల్, నీటిపారుదల శాఖ సీఈ శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ పులయ్య, ఎంపీడీవో భారతి, ఎంపీవో లక్ష్మణ్‌రావు, అగ్రికల్చర్ ఏవీ కరుణామయి తదితరులు పాల్గొన్నారు.

లాసెట్‌లో 72.66 శాతం ఉత్తీర్ణత

- ఫలితాలు విడుదల చేసిన లింబాద్రి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో లా కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం ఈనెల మూడో తేదీన నిర్వహించిన లాసెట్ రాతపరీక్షల ఫలితాలను గురువారం హైదరాబాద్‌లో ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి విడుదల చేశారు. లాసెట్‌కు 50,684 మంది దరఖాస్తు చేయగా, 40,268 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వారిలో 29,258 (72.66 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. 34,453 మంది అబ్బాయిలు దరఖాస్తు చేయగా, 26,875 మంది పరీక్ష రాశారు. వారిలో 20,237 (75.30 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. 16,226 మంది అమ్మాయిలు దరఖాస్తు చేస్తే, 13,389 మంది పరీక్షకు హాజరయ్యారు. వారిలో 9,017 (67.35 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. ఐదుగురు ట్రాన్స్‌జెండర్లు దరఖాస్తు చేయగా, నలుగురు పరీక్ష రాశారు. నలుగురూ ఉత్తీర్ణులయ్యారు. 30 లా కాలేజీల్లో 8,180 సీట్లు అందుబాటులో ఉన్నాయని లింబాద్రి వివరించారు. ఇందులో ప్రభుత్వ కాలేజీలు నాలుగు, గురుకులాలు నాలుగు, ప్రయివేటు కాలేజీలు 22 ఉన్నాయని అన్నారు. మూడేండ్ల లా కోర్సుకు సంబంధించి 25 కాలేజీల్లో 4,910 సీట్లు, ఐదేండ్ల లా కోర్సుకు సంబంధించి 22 కాలేజీల్లో 2,280 సీట్లు, పీజీ లా కోర్సుకు సంబంధించి 19 కాలేజీల్లో 990 సీట్లున్నాయని వివరించారు. ఆయా కాలేజీల్లో తనిఖీలు పూర్తయ్యాయనీ, వివరాలను బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ)కి పంపించామని చెప్పారు. అనుమతి రాగానే లాసెట్ కౌన్సెలింగ్ ప్రక్రియను చేపడతామని అన్నారు. టీఏఎఫ్ఆర్సీ నిర్ణయించిన ఫీజులనే లా కోర్సుల్లో యాజమాన్య కోటాలో చేరే వారికి వసూలు చేయాలని చెప్పారు. మూడేండ్ల లాసెట్‌లో 97 మార్కులతో హైదరాబాద్‌కు చెందిన పీజీఎం అంబేద్కర్ టాపర్‌గా నిలిచారని అన్నారు. 96 మార్కులతో రంగారెడ్డికి చెందిన ప్రత్యూష్ సరస రెండో ర్యాంకు, 95 మార్కులతో ఖమ్మం జిల్లాకు చెందిన తల్లూరి నరేష్ మూడో ర్యాంకు సాధించారని వివరించారు. ఐదేండ్ల లాసెట్‌లో 87 మార్కులతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన శ్రీరాం బొడ్డు ప్రథమ ర్యాంకు పొందారని చెప్పారు. 87 మార్కులతో కామారెడ్డికి చెందిన పిప్పిరిశెట్టి దినేష్ రెండో ర్యాంకు, 84 మార్కులతో మేడ్చల్ మల్కాజిగిరికి చెందిన ఆర్‌పి విజయనందిని మూడో ర్యాంకు సాధించారని అన్నారు. పీజీలాసెట్‌లో 76 మార్కులతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన పేరి బాల సాయి విష్ణు వర్ధన్ ప్రథమ ర్యాంకు సాధించారని చెప్పారు. 70 మార్కులతో ఏపీకి చెందిన పొట్లూరి అభినీత్ జాసన్ రెండో ర్యాంకు, 67 మార్కులతో హైదరాబాద్‌కు చెందిన నమన్ సిన్హా మూడో ర్యాంకు పొందారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్లు వి వెంకటరమణ, ఎస్‌కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేష్, ఓయూ రిజిస్ట్రార్ లక్ష్మీనారాయణ, లాసెట్ కన్వీనర్ బి విజయలక్ష్మి, మాజీ కన్వీనర్ జీబి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లాసెట్ ఫలితాల వివరాలు

కోర్సు	దరఖాస్తు	హాజరు	అర్హత	శాతం
మూడేండ్ల లా కోర్సు	36,079	27,993	20,510	73.27
ఐదేండ్ల లా కోర్సు	10,197	8,412	5,478	65.12
పీజీలాసెట్	4,408	3,863	3,270	84.65
మొత్తం	50,684	40,268	29,258	72.66

పశుసంవర్ధక శాఖ ఎండీకి నోటీసులు

- రూ. 700 కోట్ల గొర్రెల స్కాంపై 'ఈడీ'
- ఏసీబీ విచారణ ఆధారంగా కేసు నమోదు



నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో సంచలనం రేపిన రూ.700 కోట్ల గొర్రెల పంపిణీ స్కాంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు రంగంలోకి దిగారు. తాజాగా, ఈడీ కూడా రాష్ట్ర అవినీతి నిరోధక శాఖాధికారులు చేపట్టిన విచారణ ఆధారంగా కేసును నమోదు చేసింది. అంతేగాక, రాష్ట్ర గొర్రెలు, మేకల డెవలప్‌మెంట్ ఫెడరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీకి కూడా నోటీసులు జారీ చేసిన ఈడీ.. ఈ స్కాం వెలుగు చూసినప్పటి వివరాలను సంపూర్ణంగా తమకు అందజేయాలని ఆదేశించింది. దీంతో రాష్ట్రంలో గొర్రెల పంపిణీ కుంభకోణం మరో మలుపు తిరిగినట్టయ్యింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న ఈ కుంభకోణంపై కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విచారణను వేగవంతం చేసింది. కొన్ని వందల మంది లబ్దిదారులకు మేలు చేయ తలపెట్టిన ఈ స్కీంలో దళారులతో కుమ్మక్కై పశుసంవర్ధక శాఖకు చెందిన అధికారులు భారీ మొత్తంలో నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్టు ఏసీబీ అధికారులు ఇప్పటి వరకు జరిపిన విచారణలో తేలింది. ఇందులో ఇప్పటి వరకు పది మంది నిందితులను అరెస్ట్ చేసిన ఏసీబీ అధికారులు.. రూ.700 కోట్లకు పైగా నిధుల గోల్‌మాల్ జరిగినట్టు నిర్ధారణకు వచ్చారు. గొర్రెల కొనుగోళ్లు, పంపిణీ, లబ్దిదారులకు చేరవేత, గొర్రెలకు అందాల్సిన దాణా మొదలుకొని ఈ స్కీంకు సంబంధించిన పలు అంశాల్లో అవినీతి అక్రమార్కులు తమ చేతి వాటంను ప్రదర్శించినట్టు ఏసీబీ తన విచారణలో తేల్చింది. ఈ నేపథ్యంలోనే తాజాగా పశుసంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ రాంచందర్‌నాయక్, అప్పటి ఈ శాఖ మంత్రి వద్ద ఓఎస్డీగా పని చేసిన కల్యాణ్ కుమార్‌ను కూడా అరెస్ట్ చేసి సుదీర్ఘంగా విచారించింది. అయితే, పలు కీలక ప్రశ్నలకు ఈ ఇద్దరు నిందితులు నేరుగా సమాధానాలివ్వకుండా దాట వేసినట్టు తెలిసింది. వీరిద్దరిని మరోసారి తమ కస్టడీలోకి తీసుకొని విచారించాలని ఏసీబీ అధికారులు యోచిస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలోనే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు కూడా ఈ స్కాంలో ఏసీబీ ఇప్పటి వరకు జరిపిన విచారణను పరిగణలోకి తీసుకొని నిందితులు పెద్ద ఎత్తున మనీలాండరింగ్‌కు పాల్పడినట్టుగా అనుమానిస్తున్నారు. ఈ మేరకు మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేసి, దర్యాప్తునకు రంగంలోకి దిగారు. ఇందులో భాగంగా ఈ స్కాం ఏ విధంగా వెలుగులోకి వచ్చింది? దానికి సంబంధించిన ప్రాథమిక ఆధారాలు ఏమి లభించాయి? ఈ స్కీంను రూపొందించిన తీరు తెన్నులు, అమలు చేసిన తీరు, అందుకు అనుసరించిన మార్గదర్శకాలు మొదలైన సంపూర్ణ వివరాలను అందజేయాలని గొర్రెలు, మేకలు డెవలప్‌మెంట్ ఫెడరేషన్ కార్పొరేషన్ ఎండీకి ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. అలాగే, ఈ స్కాం విచారణకు సంబంధించిన సమాచారాన్ని తమకు అందజేయాలని రాష్ట్ర ఏసీబీ అధికారులను కూడా ఈడీ కోరినట్టు తెలిసింది. దీంతో ఈ స్కాం దర్యాప్తు మరో మలుపు తిరగగా.. ఇందులో ఇంకా వెలుగులోకి రాకుండా ఉన్న అధికారులు సిబ్బందితో పాటు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రముఖులలో కలవరం మొదలైనట్టు సమాచారం.

ఈ 'పరీక్ష' ఎందుకు?

ఇన్నేండ్ల సేవకు ఇచ్చే గౌరవమిదేనా..

- ఆశాలకు ఎగ్జామ్ ఆలోచనను విరమించుకోవాలి
- వేతనాలు పెంచాలి
- తెలంగాణ ఆశాల వర్కర్స్ యూనియన్ డిమాండ్
- రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట ధర్నా
- ములుగులో మంత్రి సీతక్కకు వినతి
- పరీక్ష లేకుండా చూస్తామని హామీ
- ఆగస్టు వరకు సమస్యలు పరిష్కరిస్తామన్న మంత్రి



ప్రభుత్వం అప్పగించిన ప్రతి పనినీ చేస్తున్నాం.. కనీస వేతనాల్లేకున్నా.. ఎన్నో ఏండ్ల నుంచి ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలను చేరువ చేస్తున్నాం.. కరోనా సమయంలో ప్రజల ఆరోగ్య రక్షణకు తమ ప్రాణాలను పణంగా పెట్టాం.. కుటుంబాలను వదిలి వీధుల్లోకొచ్చి సేవ చేశాం.. ఇన్నేండ్ల మా అనుభవానికి 'పరీక్ష' పేరుతో ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇదేనా?.. అంటూ ఆశాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరీక్ష రాసి తమ జ్ఞాపకశక్తిని, పనితీరును నిరూపించుకోవాలంటున్న ప్రభుత్వ తీరును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆశాలు మళ్లీ రోడ్డెక్కారు. గత ప్రభుత్వం తెచ్చిన ఈ నిర్ణయంపై అప్పట్లోనే పెద్దఎత్తున ఉద్యమించగా.. సర్కార్ వెనక్కి తగ్గింది. అదే నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకురావడంతో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ల ఎదుట ధర్నా చేశారు. సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఆశాలకు ఎగ్జామ్ పెట్టే ఆలోచనను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశంలో ఉన్న మంత్రి సీతక్కను ఆశాలు కలిసి తమ సమస్యలపై మొరపెట్టుకున్నారు. అందుకు స్పందించిన మంత్రి.. పరీక్ష లేకుండా చూస్తామని, ఆగస్టు వరకు సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

నవతెలంగాణ- విలేకరులు

నల్లగొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ దాసరి హరిచందనకు వినతిపత్రం అందజేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. వనపర్తి మర్రికుంట మెయిన్ రోడ్డు నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట పెద్దఎత్తున ధర్నా చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా మెడికల్ ఆఫీసర్ డిఎంహెచ్‌వో వెంకట దాసుకి వినతిపత్రం అందజేశారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ దగ్గర ధర్నా నిర్వహించారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా అనంతరం కలెక్టర్ బిఎల్ సంతోష్‌కి వినతిపత్రం ఇచ్చారు.

రంగారెడ్డిలో ఉద్రిక్తత..

రంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట సుమారు నాలుగు గంటల పాటు బైటాయించి.. కలెక్టర్ వచ్చే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని భీష్మించి కూర్చున్నారు. పోలీసులు నిరసనకారులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. కార్మికుల కోరిక మేరకు పోలీసులు అధికారులుతో మాట్లాడి.. ఒక్కో మండలం నుంచి ఇద్దరి చొప్పున తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవించేందుకు అనుమతి ఇవ్వడంతో ఆశావర్కర్లు శాంతించారు. అనంతరం అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వికారాబాద్‌లో ధర్నా చేపట్టారు. ఆదిలాబాద్‌లో సీఐటీయూ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ ఎదుట బైటాయించారు. నిర్మల్ కలెక్టరేట్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఆసిఫాబాద్, మంచిర్యాల కలెక్టరేట్ల ఎదుట ధర్నా చేశారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా అనంతరం కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం అందజేశారు. సంగారెడ్డిలో కేవల్ కిషన్ భవన్ నుంచి ర్యాలీగా బయల్దేరి కలెక్టరేట్ వరకు చేరుకున్నారు. సిద్దిపేటలో ధర్నా చేశారు.

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టరేట్ల ఎదుట పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. 33 సంవత్సరాల అనుభవం కలిగిన ఆశా వర్కర్లకు ఇప్పుడు ఎగ్జామ్ పెట్టాల్సిన అవసరం ఏముందని నేతలు ప్రశ్నించారు. భద్రాద్రి జిల్లాలో ధర్నా వద్దకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎన్సీడీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వచ్చి కూడిన వినతి పత్రాన్ని స్వీకరించారు.

లోటు బడ్జెట్ వల్లే వేతనాల ఆలస్యం.. : మంత్రి సీతక్క

ములుగు జిల్లా కేంద్రంలో డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్ నుంచి జాతీయ రహదారిపై భారీ ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకుని ధర్నా చేశారు. మంత్రి సీతక్క కలెక్టర్ సమావేశపు హాల్‌లో సమీక్ష సమావేశంలో ఉండగా, మంత్రి రావాలని ఆశాలు పట్టుబట్టారు. డీఎం అండ్ హెచ్ఓ అప్పయ్య ఆశాలతో మాట్లాడి సీతక్క దగ్గరకు తీసుకెళ్లి వినతిపత్రం ఇప్పించారు. మంత్రి స్పందించి.. పరీక్ష లేకుండా చూస్తామని, బడ్జెట్ లోటు వల్ల జీతాలు సమయానికి ఇవ్వలేకపోతున్నామని వెంటనే ఇస్తామని, ఫిక్స్‌డ్ వేతనం, ఇతర అన్ని సమస్యలు మా దృష్టిలో ఉన్నాయని, ఆగస్టు వరకు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మహబూబాబాద్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. జయశంకర్-భూపాలపల్లి, వరంగల్‌లో ధర్నా చేశారు. భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా, వరంగల్‌లో ఏవో శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు.



మల్టీజోన్-2లో 776 మందికి జీహెచ్ఎం పదోన్నతులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మల్టీజోన్-2 పరిధిలో స్థానిక సంస్థలకు సంబంధించి 776 మంది స్కూల్ అసిస్టెంట్లకు గెజిటెడ్ హెడ్మాస్టర్ (జీహెచ్ఎం) పదోన్నతులు లభించాయి. ఈ మేరకు ఆర్జేడీ ఈ విజయలక్ష్మి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల ఎనిమిది నుంచి మల్టీజోన్-1 పరిధిలో 22 వరకు, మల్టీజోన్-2 పరిధిలో ఈనెల 30 వరకు బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం షెడ్యూల్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు వెంటనే కొత్త పోస్టింగుల్లో చేరాలని ఆదేశించారు. పదోన్నతులు పొందిన వారిని వెంటనే బదిలీ చేయాలని హెచ్ఎం/ఎంఈవోను కోరారు. సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఏకీకృత సర్వీసు నిబంధనల కేసుకు సంబంధించి తుది తీర్పునకు లోబడి ఈ పదోన్నతులను ఇచ్చామని తెలిపారు. మల్టీజోన్-2 పరిధిలో స్థానిక సంస్థలకు సంబంధించి స్కూల్ అసిస్టెంట్లకు జీహెచ్ఎం పదోన్నతులు రావడం పట్ల ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

మిగులు విద్యుత్ అందించినందుకు కేసీఆర్‌కు నోటీసులా?

- సీఎం రేవంత్‌రెడ్డికి డాక్టర్ దాసోజ్ శ్రావణ్ బహిరంగ లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

విద్యుత్ లోటుతో సతమతమవుతున్న రాష్ట్రాన్ని, మిగులు విద్యుత్తు అందించి వెలుగులు విరజిమ్మే తెలంగాణగా తీర్చిదిద్దినందుకు కేసీఆర్‌కి సంజాయిషీ నోటీసులేంటని బీఆర్ఎస్ నాయకులు దాసోజ్ శ్రావణ్ గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ప్రతీకార రాజకీయాలకు పరాకాష్టగా తమరి పాలన సాగుతున్నదని విమర్శించారు. రైతాంగానికి 24 గంటలు ఉచిత విద్యుత్తు అందించి, వారి జీవితాల్లో వెలుగులు నింపినందుకు, ప్రతి ఇంటికి, ప్రతి పరిశ్రమకు నిరంతర విద్యుత్తు సరఫరా చేసి, అభివృద్ధికి దారితీసినందుకు సంజాయిషీ నోటీసులు పంపారా? అని ప్రశ్నించారు. ప్రతీకార రాజకీయాలను పక్కనపెట్టి, ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని సూచించారు. 24 గంటల విద్యుత్తు సరఫరా చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రజల ఆకాంక్షలను, అభివృద్ధిని అడ్డుకునే మీ దుష్ప్రయత్నాలను విరమించుకోవాలని హితవు పలికారు. హామీల అమలు చేతకాని గుంపుమేస్త్రీగా డైవెర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రతీకార రాజకీయాలకు తెరలేపారని పేర్కొన్నారు.

మహేశ్వరం నియోజక వర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన రహదారిపై కరూర్ వైశ్య బ్యాంక్ ఎదుట ఉన్న భారీ వృక్షం ఈదురు గాలులు, వర్షానికి కూలిపోయింది. దీంతో భారీ శబ్దం రావడంతో చుట్టుపక్కల ఉన్న ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఆరు ద్విచక్ర వాహనాలు స్వల్ప ధ్వంసం అయ్యాయి. వెంటనే అక్కడకి చేరుకున్న మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది చెట్టు, కొమ్మలు తొలగించారు.



నవతెలంగాణ - మీర్‌పేట్

మంత్రి కిషన్ రెడ్డిని కలసిన ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ - చైతన్యపురి

ఇటీవల కేంద్ర మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన కిషన్ రెడ్డిని గురువారం బీజేపీ రంగా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్ట ఉపేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ చేసిన అభివృద్ధిని చూసి ప్రజలందరూ మరోసారి మోడీకి అవకాశం ఇచ్చారని అన్నారు. ఆయన వెంట బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.



రెండో రోజు 38 విద్యాసంస్థల బస్సులు సీజ్

- డీటీసీ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్

నవతెలంగాణ - సిటీబ్యూరో

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా రెండవ రోజు పాఠశాల, కళాశాల బస్సులపై రవాణాశాఖ అధికారులు తనిఖీలు కొనసాగాయి. ఈ సందర్భంగా ఫిట్‌నెస్ లేని, పన్నులు చెల్లించని 38 బడి బస్సులపై కేసులు నమోదు చేసి.. స్వాధీనపర్చుకున్నట్టు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. మొత్తం 4 బృందాలుగా ఏర్పడి జిల్లా వ్యాప్తంగా రవాణాశాఖ అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారని ఆయన చెప్పారు. ఫిట్‌నెస్ లేకుండా,15 ఏండ్లు దాటిన స్కూల్, కాలేజీ బస్సులు ఎట్టి పరిస్థితులలో రోడ్లపై తిప్పరాదని ఆయన హెచ్చరించారు. అనుభవం గల, 60 ఏండ్లు మించని డ్రైవర్లను నియమించుకోవాలని డీటీసీ సూచించారు. ఈ తనిఖీలు కొనసాగుతాయని, ప్రతీ విద్యాసంస్థ తమకు సంబంధించిన బస్సులకు తప్పనిసరిగా సంబంధిత రవాణాశాఖ కార్యాలయంలో ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలని తెలిపారు. ఈ దాడులలో రంగారెడ్డి, మేడ్చల్, ఉప్పల్ రవాణా శాఖ అధికారులు కిరణ్ రెడ్డి, కృష్ణ వేణి, సునీత, నవీన్, ఉపాసిని, ప్రతాప్ రాజా, త్రివేణి, శ్రీనివాస్, షీతల్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల మరమ్మతు పనుల పరిశీలన

నవతెలంగాణ- బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గ పరిధి బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని కుర్మల్‌గూడ పరిధిలో ఉన్న జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో చేపట్టిన ప్రాథమిక పాఠశాల మరమ్మతు పనులను గురువారం మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జేఎన్ఎన్‌యూ ఆర్ఎం కాలనీలో పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పాఠశాలను ప్రారంభించడానికి సహకరించిన ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్, విద్యాధికారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. గతంలోనే మంత్రి సీతక్కతో అంగన్ వాడీ కేంద్రం ఏర్పాటు విషయాన్ని కూడా మాట్లాడడం జరిగిందని.. అలాగే అక్కడ అంగన్ వాడీ టీచర్‌ను కేటాయించేందుకు కృషి చేస్తామని అన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లలేక కొంత మంది చదువు మధ్యలోనే వదిలేసే పరిస్థితులు ఉండేవని, అందుకే పిల్లలకు ఇక్కడ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పరిశీలనలో ఎంఈఓ కృష్ణయ్య, డీఈఈ జ్యోతి రెడ్డి, నాయకులు భద్రమోని రమేష్, ఆనంద్ రెడ్డి, టి. మల్లారెడ్డి, జంపయ్య, సాదిక్, కుమారి, మైన, హరి, జహంగీర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





ఎస్ఎన్‌డీపీ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే



నవతెలంగాణ - వనస్థలిపురం

ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తన నివాసంలో గురువారం ఎస్ఎన్‌డీపీ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివిధ కాలనీల్లో చేపట్టిన అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎక్కడెక్కడ ఎస్ఎన్‌డీపీ పనులు జరుగుతున్నాయో, వాటి పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఎస్ఎన్‌డీపీ ఫేస్ 2 లో పనుల్లో భాగంగా తీవ్రమైన సమస్యలు గుర్తించి దాదాపు 23 కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. గతంలో దాదాపు 193 కోట్ల రూపాయలు మంజూరు చేయించి, చేపట్టిన పనులు పూర్తికావొచ్చాయని తెలిపారు. సింగిరెడ్డి శివారెడ్డి ఫంక్షన్ హాల్ వెనుక కొంత మేర పనులు మందగించిన నేపథ్యంలో మొన్న పడిన వర్షాలకు కాలనీ నందు వరదనీరు చేరినట్టు చెపారు. మిగిలిన డ్రైన్ పనులు వెంటనే పూర్తి చేస్తామని తెలిపారు. అలాగే వెంకటరమణ కాలనీ నుంచి వచ్చే వరదనీరు పక్క డివిజన్ హస్తినాపురం సాగర్ ఎంక్లేవ్ వద్దకు వచ్చి నిలుస్తుందన్నారు. ఆ వరద నీటిని సాగర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు, క్రిస్టియన్ కాలనీ నుంచి వచ్చే వరదనీరు వెంకటరమణ కాలనీ గుండా సాగర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు కలపడం జరుగుతుందన్నారు. ఈ పనులు సకాలంలో పూర్తైయితే నియోజకవర్గ పరిధిలోని వరదనీటి సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కృష్ణయ్య, కార్తిక్, హేము నాయక్, కిరణ్, రఫీ, హస్తినాపురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సత్యంచారి, శ్రీనివాస్ నాయక్, రోహిత్ రెడ్డి, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- మిద్దెల జితేందర్

నవతెలంగాణ - చైతన్యపురి

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్‌కు చెందిన కార్మిక నాయకుడు సయ్యద్ ఇస్మాయిల్ గురువారం మిద్దెల జితేందర్ సమక్షంలో కాం గ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు సేవా దళ్ రాష్ట్ర కార్యాలయంలో మిద్దెల జితేందర్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వాని ంచారు. అనంతరం జితేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపడుతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను ప్రజలకు వివరించి, వారిని చైతన్యవంతులను చేయాలని సూచించారు. తర్వాత సయ్యద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, సేవాదళ్ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



'సహకార బ్యాంక్' వైస్ చైర్మెన్ సత్తయ్యకు సన్మానం

నవతెలంగాణ - తుర్కయంజాల్

తెలంగాణ కేంద్ర సహకార బ్యాంక్ నూతన వైస్ చైర్మెన్‌గా కొత్తకుర్మ సత్తయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం తుర్కయంజాల్ కు చెందిన కుర్మ సంఘం నేతలు సత్తయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

కురుమ సంఘం అధ్యక్షుడు వస్పరి బాబయ్య, ప్రధాన కార్యదర్శి గుండా నరసింహ, మాజీ అధ్యక్షుడు గుండా లింగమయ్య, మాజీ వార్డు సభ్యులు బొడ్డు శ్రీను, కురుమ సంఘం డైరెక్టర్ గుండా రాజు, బండారి బాబు, బంగి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఆలోచన ఘనం.. ఆచరణ శూన్యం..

- అటకెక్కిన పెద్ద చెరువు సుందరీకరణ
- నాసిరకంగా వాకింగ్ ట్రాక్ పనులు
- మట్టిపోసి మమ అనిపించుకున్న కాంట్రాక్టర్
- బడంగ్‌పేట్ మురుగు నీరంతా పెద్ద చెరువులోకి మళ్లింపు
- తమకేమీ తెలియనట్టు నటిస్తూ పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ - మీర్‌పేట్

రోజురోజుకీ పట్టణీకరణ పెరిగిపోతుంది. ఎక్కడ కాసింత స్థలం లేకుండా పెద్ద పెద్ద అపార్ట్మెంట్స్, భవనాల నిర్మాణం జరుగుతున్నాయి. ఈ తరుణంలో ఉద్యోగం, ఆఫీసు, ఇండ్లకే ప్రజలు పరిమితం అవుతున్నారు. పిల్లలు, వృద్ధులు ఉదయం, సాయంత్రం కాసేపు ఆటవిడుపుగా సేద తీరేందుకు చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, చిన్న పిల్లలు ఆడుకునేందుకు పార్కు, బతుకమ్మ ఘాట్ తదితర పనులు చేయాలనే ఓ మంచి ఆలోచనతో గత ప్రభుత్వంలోని మంత్రి పెద్ద చెరువు సుందరీకరణ పేరుతో చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, లైటింగ్ ఏర్పాటు చేయడం కోసం హెచ్ఎండీఏ ద్వారా రూ.మూడు కోట్లు నిధులు కేటాయించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకున్నారు. కానీ కాంట్రాక్టర్ల కక్కుర్తితో, అధికారుల పర్యవేక్షణ లోపంతో చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ కోసం మట్టి పోసి నాసిరకంగా పనులు చేసి మధ్యలో ఆపేశారు. పనులు ప్రారంభించి సంవత్సరం గడుస్తున్నా ఇప్పటికీ పనులు పూర్తి కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

నాసిరకంగా చెరువు సుందరీకరణ పనులు...

నిత్యం ఉద్యోగం, వ్యాపారం అంటూ బిజీగా ఉండే ప్రజలకు ప్రస్తుత పరిస్థితుల రీత్యా ఆరోగ్యం కోసం కొద్దిసేపైన పిల్లలతో వాకింగ్ చేస్తూ వ్యాయామం చేయాలని ఎంతో ఆశతో వచ్చిన ప్రజలు..పెద్ద చెరువు సుందరీకరణ పనులు పూర్తి కాకపోవడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు. చేసిన పనులు సైతం నాణ్యత లేకుండా పాడైపోయాయంటూ వాకర్స్ వాపోతున్నారు. వాకింగ్ ట్రాక్ పేరుతో చెరువు చుట్టూ మట్టిపోసి మమ అనిపించారు కాంట్రాక్టర్లు. పనిలో నాణ్యత చూడకుండా కాంట్రాక్టర్‌కు బిల్లులు ఇచ్చేశారు. వాకింగ్ ట్రాక్ వేసి కనీసం సంవత్సరం కూడా కాకముందే కురిసిన వర్షాలకు వాకింగ్ ట్రాక్ అంతా నెర్రలు భారీ చెరువులోకి కొట్టుకుపోతుంది. ఇంతా జరుగుతునా అధికారులు తమకేం తెలియనట్లు, పట్టనట్లు వ్యవరించడం చూస్తుంటే పలు అనుమానాలకు తావిస్తోంది. కాంట్రాక్టర్లతో అధికారులు కుమ్మక్కై నాసిరకంగా పనులు చేపించారని ప్రజలు ఆరోపిస్తున్నారు. చెరువు కట్టపై లైటింగ్ కోసం స్తంభాలు పాతి వదిలేశారు. బల్బులు పెట్టకుండా ఉత్సాహ విగ్రహావలె ఉన్నాయంటూ, కొద్దిగా రాత్రి అయిందంటే చీకట్లో భయానికి తొందరగా వెళ్లిపోవాల్సి వస్తుందని కట్టపై వాకింగ్‌కు వచ్చిన వాకర్స్ వాపోతున్నారు.



డ్రైనేజీ మురుగుతో చెరువు నింపుతున్న అధికారులు..?







గత కొన్ని రోజుల కిందట ఇదే ప్రాంతంలోని చెరువులలోకి డ్రైనేజీ మురుగు నీరు చేరింది. దీంతో కంపు వాసనతో పాటు దోమల బెడద ఎక్కువైంది. చెరు వులో డ్రైనేజీ మురుగు కలవ కుండా ప్రత్యేక ట్రంకు లైన్ ఏర్పాటు చేయాలని దాదాపు చాలా రోజులపాటు ధర్నాలు, ర్యాలీలు, నిరాహార దీక్షలతో పోరాటాలు చేస్తే.. ప్రభుత్వం స్పందించి ట్రంకు లైన్ నిర్మాణం కోసం రూ. 23కోట్లను అప్పటి ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో ట్రంక్ లైన్ నిర్మాణం ఏర్పాటు చేశారు. మురుగు నీటి కోసం ట్రంకు లైన్ ఏర్పాటు చేసినా మళ్లీ మునుపటిలాగే చెరువులోకి డ్రైనేజీ, మురుగు నీటిని పంపిస్తున్నారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ కాలనీల డ్రైనేజీ మురుగునీరంతా పెద్ద చెరువులోకి పెద్ద పెద్ద పైపులతో నింపుతున్నారు. ఇది అధికారులే దగ్గర ఉండి పైపులు వేయించడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెరువులలోకి డ్రైనేజీ మురుగు నీరు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సుందరీకరణ పనులు వెంటనే పూర్తి చేయాలి..

అర్ధాంతరంగా ఆగిపోయిన పెద్ద చెరువు సుందరీకరణ పనులను వెంటనే పూర్తి చేయాలి. కాంట్రాక్టర్లు తమ లాభం కోసం కేవలం చెరువు చుట్టూ మట్టి పోసి పని పూర్తైందని బిల్లులు తీసుకున్నారు. నాసిరకంగా చేసిన పనులను పరిశీలించకుండా బిల్లులు చెల్లించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి. అంతేకాదు కాంట్రాక్టర్ లైసెన్స్‌ను కూడా చేయాలి. వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి. చెరువులో మురుగు నీరు కలవకుండా అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలి.

- యాదయ్య, సీపీఐ(ఎం) బాలాపూర్ మండల కన్వీనర్



తొందరలో పనులు పూర్తి చేస్తాం..

పెద్ద చెరువు సుందరీకరణ పనులు మధ్యలో ఆగిపోయిన మాట నిజమే. దానికి కారణం దాదాపు మూడు నెలలుగా ఎన్నికల కోడ్ ఉండడం. అందుకే పనులు ఆగిపోయాయి. ఒకటి, రెండు రోజుల్లో పనులు ప్రారంభం అవుతాయి. వీలైనంత త్వరలో పెద్ద చెరువు సుందరీకరణ పనులు పూర్తి చేస్తాం. నాణ్యత, డ్రైనేజీ మురుగు విషయంలో పనులను పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

- డీఈ వెంకన్న, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్



వీఆర్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఉపేంద్ర




నవతెలంగాణ - సంతోష్ నగర్

వడ్డెర రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బత్తుల ఉపేంద్రను నియమించినట్టు ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గుంజి సంతోష్ కుమార్ తెలిపారు. వీఆర్పీఎస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమీక్షా సమావేశంలో బత్తుల ఉపేంద్రను ఉపాధ్యక్షుడిగా నియమించి ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా బత్తుల ఉపేంద్ర మాట్లాడుతూ ఈ పదవితో నాకు మరిన్ని బాధ్యతలు పెరిగాయని, వడ్డెర జాతి ఐక్యత, మనుగడ కోసం నా వంతుగా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వీఆర్పీఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల నిర్వహణపై నిర్లక్ష్యం ఎందుకు..?

- పాఠశాలల పనితీరును జిల్లా కలెక్టర్, డీఈవో, ఎమ్మెల్యేలు పరిశీలించాలి
- డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్



నవతెలంగాణ - బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులతో నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలల నిర్వహణపై జిల్లా అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్ ప్రశ్నించారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈరోజు మున్సిపల్ కార్యాలయంలో మేయర్ పారిజాత నర్సింహారెడ్డి కార్పొరేషన్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారన్నారు. ముఖ్యంగా పాఠశాలలలో అటెండర్లు, స్వీపర్లు లేకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనీ ప్రధానోపాధ్యాయులు వివరించారని చెప్పారు. టాయిలెట్ల నిర్వహణ సక్రమంగా లేకపోవటం వలన విద్యార్థినులు ప్రైవేటు పాఠశాలకు వెళ్లడంతో ఫీజులు చెల్లించలేక తల్లీదండ్రులు నానా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కోట్లాది రూపాయల నిధులను కేటాయిస్తున్నారు కానీ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం ఎందుకు నిధులు కేటాయించడం లేదని ప్రశ్నించారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యావిధానం ఏర్పడిన తర్వాత పేద కుటుంబాలకు చెందిన విద్యర్థులకు విద్య దూరమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గత నాలుగేండ్లుగా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు, వివిధ అభివృద్ధి పనుల కోసం రూ.281కోట్లు కేటాయించడం, అదే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు శానిటేషన్ నిర్వహణ కోసం రూ.20లక్షలు మాత్రమే కేటాయిస్తుందని చెప్పారు. దాతలు ఆలయాల అభివృద్ధికి రూ.కోట్లు ఇస్తున్నారు కానీ.. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. నేటి సమాజంలో పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గమన్నారు. ప్రభుత్వ పాఠశాలల పనితీరును జిల్లా కలెక్టర్, డీఈవో, స్థానిక ఎమ్మెల్యేలు తనిఖీలు నిర్వహించి.. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరించాలని కోరారు. అప్పుడే విద్యా వ్యవస్థ బాగుపడుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జిల్లా కలెక్టర్, డీఈవోలతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.

'చిరుప్రాయంలోనే లక్ష్యాన్ని ఎంచుకోవాలి'



నవతెలంగాణ - నాగోల్

ప్రతీ విద్యార్థి చిరుప్రాయంలోనే ఒక లక్ష్యాన్ని ఎంచుకొని.. క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చునని నాగోలు డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణా సురేంద్రనాథ్ యాదవ్ విద్యార్థులకు సూచించారు. నాగోల్ డివిజన్ పరిధిలో నాగోల్ ప్రభుత్వ, మన్సూరాబాద్ ప్రభుత్వ పాఠశాలలల్లో ఏర్పాటు చేసిన బడిబాట కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అత్యున్నతమైన విద్యా బోధనను విద్యార్థులకు అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ఎంతోమంది ఉన్నత పదవులలో ఉన్నారని గుర్తు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు విద్యార్థులకు కావాల్సిన పాఠ్య పుస్తకాలు, స్కూల్ దుస్తులు అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు, మీ తల్లీదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీదేవి, పీటర్, దినేష్, నాయకులు కేశీరెడ్డి పద్మ రెడ్డి, రావుల శ్రీనివాస్ గౌడ్, నరేందర్ రెడ్డి, మనోజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య'

నవతెలంగాణ - తుర్కయంజాల్

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందజేయబడుతుందని తుర్కయంజాల్ మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధన్ రాజ్ గౌడ్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే బోధన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొక్క రవీందర్ రెడ్డి, నాయకులు రంగా కృష్ణ గౌడ్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ పాషా, ఆపిల్ కాలనీ అధ్యక్షులు నాయిని చెన్నా రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయత్ రామ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్‌లో గురు వారం సాయంత్రం కురిసిన వర్షానికి కాలనీలు, రోడ్లన్నీ జలమయంగా మారాయి. బడంగ్ పేట్ నాదర్ గుల్ ప్రధాన రహదారి కొత్త మున్సి పల్ కార్పొరేషన్ కార్యాల యం సమీపంలో వాహనదారులు, ప్రయాణి కులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వెంటనే శానిటేషన్ అధికారి యాదగిరి జేసీబీ సహాయంతో రోడ్డు డివైడర్‌ను తొలగించి.. వరద నీటిని పంపించి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు.

నవతెలంగాణ - బడంగ్‌పేట్









చర్లపల్లి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు గణేష్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న కిరాణా షాప్‌ను కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గణేష్‌కు శుభాకాంక్షలు తెలిపి వ్యాపారంలో వృద్ధి చెందాలని ఆకాంక్షించారు. -నవతెలంగాణ,కాప్రా

వాటర్ వర్క్స్ యూజీడీ ఏఈతో కార్పొరేటర్ సమీక్ష



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ కాప్రా సర్కిల్ యూజీడీ వాటర్ వర్క్స్ ఏఈ సందీప్‌తో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. నాలాలపై ఉన్న మూతలను మరోసారి చెక్ చేయాలని, మూతలు లేని నాలాలపై వెంటనే అమర్చాలని సూచించారు. అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పైప్ లైన్ల లీకేజీలను గుర్తించి మరమ్మతులు చేయాలన్నారు. రాబోయే వర్షాకాలంలో వాటర్ స్టోరేజ్ కాకుండా చర్యలు చేపట్టాలని, ఏదైనా కాలనీలో వర్షపు నీరు నిలిచి ఉంటే వెంటనే మాన్ సూన్ టీంకు సమాచారం ఇచ్చి సమస్యను పరిష్కరించాలని పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ ఆఫీస్, జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌లో హెల్ప్ లైన్ నెంబర్ ద్వారా ప్రజలు వారి కాలనీలో నెలకొన్న సమస్యలను జీహెచ్ఎంసీ అధికారుల దృష్టికి తేస్తే పరిష్కరిస్తామని కార్పొరేటర్ శ్రీదేవి తెలిపారు. ప్రతి డివిజన్‌లో కాంగ్రెస్ నాయకులు అందుబాటులో ఉంటారని వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కాలనీ అసోసియేషన్ సభ్యులకు సూచించారు.

మెరుగైన విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యం



- పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి
- విద్యతోనే మంచి భవిష్యత్తు
- కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్

విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థులంతా బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ..విద్యార్థులు చదువుకోవడానికి ప్రభుత్వం అన్నిరకాల వసతులు కల్పిస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులు, నాణ్యతతో కూడిన విద్యను అందిస్తుండడంతో గతం కంటే నేడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నదని చెప్పారు. మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో గత సీఎం కేసీఆర్ నాయకత్వంలో మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా డిజిటల్ క్లాస్ రూమ్స్, ఆగ్లంలో బోధన, కంప్యూటర్ శిక్షణ, మరుగుదొడ్ల నిర్మాణం, డ్రింకింగ్ వాటర్ సౌకర్యంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో అదనపు తరగతి గదులు నిర్మాణం చేశామని తెలిపారు. మున్సిపల్ సిబ్బందితో పారిశుధ్య నిర్వహణ చేపడుతున్నామన్నారు.

-విద్యతోనే మంచి భవిష్యత్..

విద్యతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి అన్నారు. విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల సంఖ్యను పెంచాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బచ్చ రాజు, మధుసూదన్‌రెడ్డి, ఏంపల్ల అనంత్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘు వర్ధన్‌రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి, జావీద్ ఖాన్,ప్రధానోపాధ్యాయులు సత్యపాల్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూ.1 కోటి 45 లక్షలతో కల్వర్టు నిర్మాణం



నవతెలంగాణ-కాప్రా

కాప్రా నుంచి ఎల్లారెడ్డిగూడ దారిలో 40 ఏండ్ల క్రితం నిర్మించిన డాబా గార్డెన్ కల్వర్టు శిథిలావస్థకు చేరడంతో కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి జీహెచ్ఎంసీ నుంచి రూ.1 కోటి 45లక్షలు మంజూరు చేయించి నూతన వంతెన నిర్మాణం చేపట్టారు. రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను రూ.1.20లక్షలతో తొలగించి రోడ్డు పక్కన 9.1మీటర్ల ఎత్తుగల నాలుగు స్తంభాలను ఏర్పాటు చేయించారు. ఈ పనులకు సహకరించిన జీహెచ్ఎంసీ, ఎలక్ట్రిసిటి అధికారులకు కార్పొరేటర్ ధన్యవాదాలు తెలిపారు. కల్వర్టు నిర్మాణం, ప్రమాదకర విద్యుత్ స్తంభాలను తొలగించి నూతన స్తంభాలను ఏర్పాటు చేయడంతో ఎల్లారెడ్డిగూడ, వంపుగూడ, కాప్రా, డాబా గార్డెన్స్, చుట్టు పక్కల కాలనీల ప్రజలు కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ ఏఈ నరేందర్, లైన్ ఇన్‌సెక్టర్ కిశోర్, కాప్రా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

తిరుమలానగర్‌లో కార్పొరేటర్ పర్యటన



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలానగర్ కాలనీలో తాగునీరు, డ్రయినేజీ, ఇతర సమస్యలు తెలుసుకోడానికి కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఆయన దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ సిబ్బందికి , జలమండలి శాఖ అధికారులకు సూచించారు. కాలనీలో ప్రతీ సమస్యను పరిష్కరిస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, వాటర్ వర్క్స్ మేనేజర్ వేణుగోపాల్, ఎస్ఎఫ్ఏ గోవర్ధన్‌రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పి.మల్లేష్ గౌడ్, సెక్రటరీ అమరేంద్ర బాబు, చంద్రశేఖర్, శ్రీనివాస రావు, దాస్, రాజు, రఫీక్, జైపాల్ నాయుడు, మురళీకృష్ణ, సత్యనారాయణ, నారాయణ, శంకర్ రావు, కృష్ణమోహన్, శశికళ, బీఆర్ఎస్ నాయకులు సాయికుమార్, కర్ణాకర్, శేఖర్ గౌడ్, నిస్సార్, అహ్మద్ ఘోరి, తదితరులు పాల్గొన్నారు.

ప్రోడిగిస్ వరల్డ్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ ప్రారంభం



నవతెలంగాణ-కాప్రా

డాక్టర్ ఏఎస్‌రావు నగర్ డివిజన్‌లోని బజాజ్ ఎలక్ట్రానిక్స్ సమీపంలో ఏర్పాటు ప్రోడిగిస్ వరల్డ్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. విద్యార్థులు కూడా కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జహంగీర్ పాషా, నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, మహేష్ గౌడ్, బేతాళ బాలరాజు, స్కూల్ యాజమాన్యం రాహుల్ పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలి



నవతెలంగాణ-కాప్రా

వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి వైద్యులకు, సిబ్బందికి సూచించారు. గురువారం మల్లాపూర్, సూర్యనగర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..వైద్య సిబ్బంది సమయ పాలన పాటిస్తూ రోగులకు చికిత్స అందించాలని డాక్టర్ మాధవిని కోరారు. ఆస్పత్రిలో మౌలిక వసతుల కల్పన, పారిశుధ్య సమస్యలను ఆరోగ్యశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు.

'అవిశ్వాసానికి వేళాయే'

- 'స్టే'ను ఎత్తేసిన ఉన్నత న్యాయస్థానం



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్లపై కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు ప్రవేశ పెట్టిన అవి శ్వాస తీర్మానానికి న్యాయస్థానం విధించిన స్టేను గురువారం కొట్టివేసింది. ఈ మేరకు రాష్ట్ర హైకోర్టు స్టేను తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం. దీంతో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్లపై కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానానికి సుగమమైంది. అయితే అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టడానికి జిల్లా కలెక్టర్ నేతృత్వంలో సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి తేదీని ఖరారు చేయాల్సి ఉంది. కార్పొరేషన్ పాలకమండలిలో తమకు అత్యధిక కార్పొరేటర్ల మద్దతు ఉందని తెలుపుతూ సంతకాలు చేసిన కార్పొరేటర్లు, మేయర్, డిప్యూటీ మేయర్లపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టాలని కోరుతూ గత నెల మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు నోటీసులు అందజేశారు. దీంతో కలెక్టర్ ఈ నెల 6 తేదీన సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించగా, దీన్ని సవాల్ చేస్తూ మేయర్, డిప్యూటీ మేయర్లు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా స్టే విధిస్తూ తదుపరి వాదనలను 12 తేదీకి వాయిదా వేసింది. వాద, ప్రతివాదనలను విన్న న్యాయస్థానం గతంలో విధించిన స్టేను తొలగిస్తూ ఆదేశాలను జారీ చేసింది. ఉన్నత న్యాయస్థానం స్టేను ఎత్తివేయడంతో అవిశ్వాసంపై సమావేశాన్ని ఎప్పుడు నిర్వహిస్తారన్నది జిల్లా కలెక్టర్ నిర్ణయంపై ఆధారపడి ఉంది. ఇదిలా ఉండగా న్యాయ స్థానం స్టేను ఎత్తివేయడంతో కాంగ్రెస్ పార్టీ నేతలు కొత్త మేయర్, డిప్యూటీ మేయర్లను ఎన్నుకునే పనిలో పడ్డారు. ఇప్పటికే దాదాపు నెల రోజులుగా కాబోయే మేయర్ తోటకూర అజయ్ యాదవ్ నేతృత్వంలో 22 మంది కార్పొరేటర్లు క్యాంపులోనే ఉంటున్నారు. మేయర్ పదవికి తోటకూర అజయ్ యాదవ్ పేరు ఖరారు కాగా డిప్యూటీ మేయర్ ఎన్నికలోనే కాంగ్రెస్ నేతలు తర్జనభర్జన పడుతున్నట్టు తెలుస్తోంది. డిప్యూటీ మేయర్ పదవికి కార్పొరేటర్లు పొద్దుటూరి శోభారాణి వెంకటేశ్ గుప్తా, సింగిరెడ్డి పద్మారెడ్డిల పేర్లు తెరపైకి రావడంతో కొంత మేరకు సందిగ్ధంలో పడ్డట్లయింది.

జినోమ్ వ్యాలీని సందర్శించిన ట్రైనీ ఐఏఎస్‌లు



నవతెలంగాణ-శామీర్‌పేట

తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన 2023 బ్యాచ్‌కు చెందిన ఏడుగురు ట్రైనీ ఐఏఎస్‌లకు శిక్షణలో భాగంగా గురువారం డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి ఇన్సిస్టిట్యూట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ శశాంక్ గోయల్, ఐఏఎస్ ఆదేశాల మేరకు జీనోమ్ వ్యాలీని సందర్శించారు. ఈ సందర్భంగా బయోలాజికల్ ఈ లిమిటెడ్ సెజ్ యూనిట్, వివిధ రకాల వ్యాక్సిన్ల తయారీ విధానాన్ని ట్రైనీ కలెక్టర్లకు సైంటిస్టులు వివరించారు. ఇండియన్ మెడికల్ సైన్స్ ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యతతో కూడిన వ్యాక్సిన్లను అందజేస్తున్నందుకు సైంటిస్టులను ట్రైనీ ఐఏఎస్‌లు అభినందించారు. అనంతరం మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరేట్‌ను సందర్శించి వివిధ పాలన అంశాలకు సంబంధించిన సూచనలను ట్రైనీ కలెక్టర్లకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ వివరించారు. అనంతరం ట్రైనీ ఐఏఎస్‌లు అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్యను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి నోడల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ వెంకట శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పథంలో నాగారం మున్సిపాలిటీ



- ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి
- మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-కీసర

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నాగారం మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ.. నాగారం మున్సిపల్ పరిధిలో నాలుగున్నరేండ్ల కాలంలో ప్రజల కోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ, పథకాలు అమలు చేశామన్నారు. మున్సిపల్ పాలకవర్గం ఏర్పడిన నుంచి సుమారు రూ.82 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లోని పలు కాలనీ ల్లో సీసీరోడ్లు, అంతర్గత మురుగు కాలువలు, బీటీ రోడ్లు నిర్మించి ప్రజల ఇబ్బందులు తొలగించామన్నారు. మున్సిపాలిటీ పార్కులు, కమ్యూనిటీ హాళ్లకు ప్రహరీలు నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. మున్సిపాలిటీలో నిర్మించనున్న మార్కెట్‌కు సంబంధించిన పనులు జరుగుతున్నాయన్నారు. నాగారం, రాంపల్లిలో వైకుంఠధామాల అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు. చెత్త సేకరణకు ట్రాక్టర్లు, ఆటోలు కొనుగోలు చేశామని వెల్లడించారు. నాగారం, రాంపల్లిలో జంక్షన్ పనులు పూర్తి చేశామన్నారు. హరితహారం, స్వచ్ఛ సర్వేక్షణ్, ఇతర పనులు చేసినట్టు తెలిపారు. బాక్స్ డ్రైన్ పనులు, సీసీరోడ్లకు, అంతర్గత మురుగు కాలువ పనులకు హెచ్ఎండీఏ నిధులు కేటాయించగా పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. మున్సిపాలిటీలో స్వర్గలోక వాహనాన్ని ఏర్పాటు చేసిన నిరంతరం నిఘా కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఐకాం కంపెనీ సహకారంతో స్వీపింగ్ మెషన్ కొనుగోలు చేశామని అన్నారు. నాలుగు బస్తీ దవాఖానలు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు.







దశదిన కర్మకు హాజరైన బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ నాయకురాలు వర్ల లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించింది. గురువారం ఆమె కుటుంబ సభ్యులు సైనిక్‌పూరిలోని ఎంకే మెమోరియల్ హాల్‌లో నిర్వహించిన వర్లలక్ష్మి దశదిన కర్మకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ పార్టీ ఏఎస్‌రావు డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, మహేష్ గౌడ్, దామోదర్, మహేష్, సురేష్, అంజన్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు నులి పురుగుల నివారణ మందు వేయించాలి

- జవహర్ నగర్ వైద్యాధికారి డాక్టర్ సుష్మ



నవతెలంగాణ-జవహర్‌నగర్

ప్రతి చిన్నారికి నులిపురుగుల నివారణ మందు (అల్బెండజోల్)ను వేయాలని డాక్టర్ సుష్మ అన్నారు. నులిపురుగుల నివారణ దినోత్సవం (నేషనల్ డీవార్మింగ్ డే)పై గురువారం జవహర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్య, మున్సిపల్, విద్య, మహిళ శిశు సంక్షేమ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. చిన్నారుల్లో అనారోగ్య సమస్యలకు కారణమవుతున్న నులిపురుగులను నివారించి ఆరోగ్యాన్ని మెరుగు పరిచేందుకు ఈనెల 20వ తేదీన నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి చిన్నారికి నులి పురుగుల నివారణ(అల్బెండజోల్) మాత్రను వేయించాలన్నారు. 1 నుంచి ఐదేండ్లలోపు చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఆరేండ్ల నుంచి 19 ఏండ్ల వారికి పాఠశాలలు, కళాశాలలో మందును పంపిణీ చేయాలన్నారు. జవహర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 44 పాఠశాలలు, 34 అంగన్వాడీ కేంద్రాల ద్వారా 24,200 మంది పిల్లలకు పంపిణీ చేయనున్నట్టు వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి, ఆర్‌వో ప్రభాకర్, ఆరోగ్య విస్తరణ అధికారి ఎండీ. శౌకత్ అలీ, సూపర్‌వైజర్ ఫాతీమా, అంగన్వాడీ సూపర్‌వైజర్ ధనలక్ష్మి, విద్యాశాఖ సిబ్బంది వేణు, మున్సిపల్ సిబ్బంది సందీప్, తదితరులు పాల్గొన్నారు.

పక్కా ప్రణాళికలే అభివృద్ధికి దోహదపడ్డాయి

- అభివృద్ధిలో దేశంలోని అత్యున్నత స్థాయి నగరాలతో పీర్జాదిగూడ పోటీ
- కర్ణాటక 5వ ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్ డాక్టర్ సీ. నారాయణ స్వామి



నవతెలంగాణ-బోడుప్పల్

పట్టణ స్థానిక సంస్థలు (యూఎల్బీలు), పంచాయతీ రాజ్ సంస్థల ఆర్థిక స్థితిగతులను సమీక్ష, విభజన, వనరుల కేటాయింపుపై ఏర్పాటు చేసిన కర్ణాటక 5వ ఫైనాన్స్ కమిషన్ బృందం సభ్యులు గురువారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్యటించారు. వారికి మేయ ర్ జక్క వెంకట్ రెడ్డి, కమిషనర్ త్రిశేశ్వర్ రావు పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. ప్రధానంగా పీర్జాదిగూడలో సమీకృత వైకుంఠధామం, మినీ ట్యాంక్ బండ్, సమీకృత వ్యర్థ పదార్థాల శుద్ధీకరణ పార్కు, ఎఫ్ఎస్‌పీ, సెట్విన్ సెంటర్, ఎనిమల్ భర్త్ కంట్రోల్ సెంటర్, బస్తీ దావాఖాన తడి, పొడి చెత్త వేరు చేస్తున్న పద్ధతులను వివరించారు. అభివృద్ధిలో దేశంలోని అత్యున్నత స్థాయి నగరాలతో పీర్జాదిగూడ పోటీ పడుతుందని కర్ణాటక 5వ ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్ డాక్టర్ సి. నారాయణ స్వామి కితాబు ఇచ్చారు. అనంతరం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు చాయ చిత్రాలతో కూడిన కాఫీ టేబుల్ బుక్‌ను సభ్యులకు అందజేశారు. కర్ణాటక 5వ ఆర్థిక సంఘం కేంద్రం ప్రభుత్వానికి చేయనున్న సిఫార్సుల ప్రతిని మేయర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మొహమ్మద్ సనాహుల్లా ఐఏఎస్, (రిటైర్డ్) ఆర్ఎస్ ఫోండే, కంట్రోలర్ (రిటైర్డ్) స్టేట్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్, వాహబ్ ఖాన్, ఈఎం ఓఎస్డీ, టీఎస్ జాయింట్ సెక్రటరీ శర్మ, ఆర్ఓ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ భిక్షపతి, జేఏఓ కె. సుమలత, టీపీఓ షేక్ అలీ పాషా, ఐటీసీ చీఫ్ మేనేజర్ ఉమాకాంత్, మారీ ప్రాజెక్ట్ మేనేజర్ సుధా పోలేని తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్లకు కనీస వేతనం చెల్లించాలి

- సీఐటీయూ మేడ్చల్ జిల్లా కార్యదర్శి అశోక్
- సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశావర్కర్ల ధర్నా
- డీఎంహెచ్ఓ రఘునాథ్‌కు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-శామీర్‌పేట, సిటీబ్యూరో

ఆశావర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలని సీఐటీయూ మేడ్చల్ జిల్లా కార్యదర్శి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు కనీస వేతనాలు చెల్లిం చాలని డిమాండ్ చేస్తూ గురువారం సీఐటీయూ ఆధ్వర్య ంలో ఆశావర్కర్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రధాన గేటు ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశావర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వాలని, తమ సమస్యలు పరిష్కరించాలని మేడ్చల్ డీఎంహెచ్ఓ రఘునాథ్‌స్వామికి వినతిపత్రం అందజేశారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ.. ఆశావర్కర్లపై అధికారుల వేధింపులు ఎక్కువయ్యాయన్నారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఉన్ని కృష్ణన్, లింగస్వామి, ఆశా కార్యకర్తల సంఘం జిల్లా కార్యదర్శి రేవతి, కల్యాణి పాల్గొన్నారు.

'ఆయుష్' సమస్యలపై డాక్టర్ ముజీబ్‌కు వినతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ ఆయుష్ విభాగం హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల టి. నరసింహ్మా చారి, ఎస్.లక్ష్మణ్ కుమార్, ఇతర సభ్యులు కలిసి ఆయుష్ సమస్యలపై గురువారం నాంపల్లి గృహకల్పలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేనిని(ముజీబ్) కలిసి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014 జూన్ 2 నుంచి ఇచ్చిన అన్ని ప్రమోషన్లు రివ్యూ చేయాలని, జీవో 317 ప్రకారం అన్యాయంగా కలిపిన స్టేట్ వైడ్ యూనిట్స్ నిజామియా జనరల్ ఆస్పత్రి, టీబీ కాలేజీ తొలగింపు, ఆయుష్ సబార్డినేట్ ఉద్యోగులకు టీఎస్‌పీఎస్సీలో ప్రమోషన్లు ఇవ్వడం, ఆయుష్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధీకరించడంతో పాటు నాల్గవ తరగతి ఉద్యోగులకు వెంటనే ప్రమోషన్లు కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా సెక్రటరీ ఎస్.విక్రమ్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఒమర్ ఖాన్, పబ్లిక్ సెక్రటరీ వైదీక్ శాస్త్ర, జాయింట్ సెక్రటరీ ఖలీద్, ఈసీ సభ్యులు, ఆయుష్ ఉపాధ్యక్షులు కాజమ్ మోయినుద్దీన్, సతీష్ కుమార్, భాను, శ్రీనివాస్, విశాల్, వెంకటరమణ, సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-అల్వాల్

వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం అల్వాల్ పరిధిలోని 133 డివిజన్ మచ్చబొల్లారం కొత్తబస్తీ, జనప్రియ కాలనీ వద్ద చిన్నపాటి వర్షాలకు నీళ్లు నిలిచే ప్రాంతాలను రైల్వే అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సత్వరమే పూడిక తీత పనులను చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, రైల్వే ఏడీఈ రవీంద్ర, జీహెచ్ఎంసీ ఈఈ శ్రీకాంతి, డీఈ కార్తీక్, ఏఈ రవళి, రాధిక, వరుణ్, స్థానిక నాయకులు డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, మల్లేష్ గౌడ్, పవన్, శోభన్, వెంకటేష్ యాదవ్, నార్ల సురేష్, మహేష్, జావీద్, గిరి, హరిత తదితరులు పాల్గొన్నారు.

ఎలాంటి అంతరాయం లేకుండా
మెట్రో రైళ్లు నడపాలి

- ప్రయాణికుల భద్రత, సౌలభ్యం అతి ముఖ్యమైనవి
- ఈ సీజన్‌లో సీనియర్ ఇంజినీర్లంతా అప్రమత్తంగా ఉండాలి
- 24 గంటలపాటు మెట్రో రైలు కార్యకలాపాలు పర్యవేక్షించాలి
- వర్షాకాల సన్నద్ధతలో హైదరాబాద్ మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

వర్షాకాలం సీజన్‌లో మెట్రో రైలు సేవలకు ఎలాంటి అంతరాయం లేకుండా.. నిరంతరయంగా నడపాలని హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం బేగంపేట్‌లోని మెట్రో రైలు భవన్‌లో ఆయన ఎల్‌అండ్‌టీ సీఎండీ కేవీబీ రెడ్డి, ఎల్‌అండ్‌టీఎంఆర్‌హెచ్‌ఎల్ సీనియర్ అధికారులు, ఆపరేషన్స్, మెయింటెనెన్స్ (ఓఅండ్ఎం) కంపెనీ కియోలీస్ ఎండీ ఎస్‌సీ మిశ్రా, ఏఈకామ్ సీనియర్ ఇంజినీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్రో ఎండీ మాట్లాడుతూ వర్షాకాలంలో రైలు సేవలను నిరంతరాయంగా నడపడం, ప్రయాణికుల భద్రత, సౌలభ్యం చాలా ముఖ్యమైనవని నొక్కిచెప్పారు. ఈ సీజన్‌లో సీనియర్ ఇంజినీర్లందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని, మెట్రో రైలు కార్యకలాపాలను 24 గంటలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ముందస్తు రుతుపవన నిర్వహణ కార్యకలాపాలు, తీసుకున్న భద్రతా చర్యలను అభినందిస్తూనే.. పలు జాగ్రతలతో పాటు సూచనలు చేశారు.

- భారీ వర్షాలు, ఈదురుగాలుల సమయంలో రైలు సేవలకు అంతరాయం కలగకుండా, ట్రాన్స్‌కో ఫీడర్ ట్రిప్ అయితే తక్షణమే ప్రత్యామ్నాయ ఎలక్ట్రిక్ ఫీడర్‌లకు మార్చడానికి ఏర్పాట్లు చేయాలి.
- అన్ని విస్తరణ జాయింట్‌లను క్షుణ్ణంగా తనిఖీ, సీలింగ్ చేయడం, వర్షపు నీటి స్పాట్‌లు, పైపులను శుభ్రపరచడం, రెయిన్ వాటర్ గట్టర్ లీకేజీలను నివారించడానికి జాయింట్ల సీలింగ్, వయాడక్ట్‌పై వృక్ష పెరుగుదలను తొలగించడం, కంప్రెస్డ్ ఎయిర్‌తో వయాడక్ట్‌ను శుభ్రపరచడం మొదలైనవి చేయాలి.
- మెట్రో వయాడక్ట్ పక్కనే ఉన్న చెట్లను క్రమం తప్పకుండా కత్తిరించడం, విద్యుత్ ట్రాక్షన్ సిస్టమ్‌పై పడే వస్తువులను తొలగించాలి.
- వర్షం కారణంగా ప్లాట్‌ఫారమ్‌లపై నీరు నిలిచిపోకుండా నిరోధించడానికి అదనపు హౌస్‌కీపింగ్ సిబ్బందిని నిమగ్నం చేయాలి.
- మెట్రో ఇన్‌స్టాలేషన్‌లపై పడి రైలు సేవలకు అంతరాయం కలిగించే మెట్రో వయాడక్ట్ సమీపంలోని ప్రకటన బోర్డుల నుంచి ఫ్లెక్సీలను తొలగించాలి.
- ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లపై వదులుగా నట్స్ అండ్ బోల్ట్‌లను బిగించాలి.
- భారీ వర్షాలు, ఈదురుగాలుల కారణంగా స్టేషన్ పైకప్పు షీట్‌లు పడిపోకుండా ఉండేందుకు బిగించాలి.
- మెట్రో ఎంట్రీ/ఎగ్జిట్ పాయింట్లు, లిఫ్టులు, ఎస్కలేటర్ల వద్ద ముంపు నివారణ
- రైలు ట్రాక్, ఇతర సున్నితమైన ఉక్కు నిర్మాణాల తుప్పు పట్టకుండా చర్యలు తీసుకోవాలి.
- వీటితో పాటు ప్రయాణీకులకు చేయాల్సిన, చేయకూడని విషయాల గురించి వివరిస్తూ అవగాహన ప్రచారాన్ని నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా ఢిల్లీ మెట్రో రైలులో ఇటీవల జరిగిన ప్రమాదంలో ఒక మహిళ తన చీర మెట్రో తలుపుల మధ్యలో ఇరుక్కుపోయి.. ఆమె మరణానికి కారణమైన పరిస్థితిని గుర్తుచేశారు. రైలు ఎక్కేందుకు వేచి ఉండే సమయంలో రైలు ఆగే వరకు వారు నిర్దేశించిన పసుపు గీత వెనుక నిలబడాలని ప్రయాణికులకు అవగాహన కల్పించాలని చెప్పారు. తలుపుల దగ్గర రద్దీని నివారించాలని, ప్రయాణీకులను ముందుగా దిగి, ఆపై రైలు ఎక్కేందుకు అనుమతించాలని సూచించారు. రైళ్లలో ఎక్కేటప్పుడు/ దిగేటప్పుడు చీర అంచులు, బ్యాగ్ పట్టీలు మొదలైన వాటి వదులుగా ఉండే వస్తువులను జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పాలి. ఎస్కలేటర్లను ఉపయోగిస్తున్నప్పుడు హ్యాండ్‌రైల్‌ను పట్టుకోవాలని, రైలు ఎక్కేటప్పుడు/ దిగేటప్పుడు లేదా ఎస్కలేటర్‌లో ఉన్నప్పుడు మొబైల్ ఫోన్‌లలో మాట్లాడటం మానుకోవాలని ప్రయాణికులు చెప్పాలి. ప్రయాణికుల భద్రత, సౌలభ్యం విషయంలో రాజీపడేది లేదని అధికారులతో మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. వర్షాకాల భద్రతా జాగ్రత్తలతో నిరంతరాయంగా మెట్రో రైలు సేవలు అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

విద్యార్థులు బాగా చదువుకుని స్థిరపడాలి



- కార్పొరేటర్ కొడిచేర్ల మహేందర్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

క్రమశిక్షణతో సమయ పాలన పాటిస్తూ బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కార్పొరేటర్ కొడిచర్ల మహేందర్ అన్నారు. వేసవి సెలవులు పూర్తిచేసుకుని, నూతన విద్యా సంవత్సరానికి పాఠశాలకు వస్తున్న విద్యార్థులకు, బబ్బుగూడ ప్రభుత్వ పాఠశాలలో స్వాగతం పలికి, పాఠ్యపుస్తకాలు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు విచ్చేసిన విద్యార్థుల తల్లిదండ్రులతో, మీ పిల్లల వ్యక్తిత్వ వికాసంతో పాటు పిల్లలు ఏ రకంగా ప్రవర్తిస్తున్నారని ఎప్పటికప్పుడు వాళ్ళ నడవడికను గమనించాలని తెలిపారు. సమాజంలో జరుగుతున్న అనేక పరిణామాలపై ముఖ్యంగా బాలికలపై జరుగుతున్నటువంటి, దురాగతాలపై ఎప్పటికప్పుడు వివిధ సామాజిక మాధ్యమాల్లో తెలుసుకొని అప్రమత్తంగా ఉండలన్నారు. పిల్లలకు జాగ్రత్తలు నేర్పించాలని, నెలలో కనీసం రెండుసార్లు అయినా పాఠశాలకు విచ్చేసి వారు ఏ రకంగా చదువుతున్నారని, ఉపాధ్యాయుల వద్ద ఆరా తీయాలన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ.. సంవత్సరాలు గడుస్తూనే ఉంటాయి. ఒక క్లాస్ నుంచి మరొక క్లాస్‌కు మనం వెళ్తున్నప్పటికీ, జీవితంలో మనం ఏం సాధించాలి, ఏం జాబ్ సాధించి, ఈ దేశానికి ఉపయోగ పడే విధంగా తయారయ్యే పద్ధతులను అవలంబించుకోవాలని కోరారు. క్రమశిక్షణతో ప్రతీ పనిని సమయపాలన పాటిస్తూ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని తెలిపారు. మీ పాఠశాల లో ఏ రకమైన సమస్యలు ఉన్న మీ ఉన్నత విద్యాకై ఎలాంటి అవసరం ఉన్నా నేను మీకు అండగా ఉంటానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు విశాల, సత్యనారాయణ, దీపిక, అనిల్, సరోజిని, అవిలయ్య, బసవరాజు, యాదగిరి పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు గురువారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ని కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నిలిచిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తిచేసి, త్వరలోనే నూత పనులను చేపడతామన్నారు.

జై దుర్గ నవదుర్గ ఆలయ ప్రథమ వార్షికోత్సవాలు

జగద్గిరిగుట్ట: ఆలయాలు ప్రశాంతతకు నిలయాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. గురువారం జగద్గిరిగుట్ట డివిజన్ సీసాలబస్తీలోని శ్రీ జైదుర్గ నవదుర్గ ఆలయ మొదటి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యేతోపాటు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డిలు హాజరై ఆలయంలో చండీ హెూమ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శక్తి స్వరూపిణి అయిన జై దుర్గ నవదుర్గ అమ్మవారిని కొలవడం ద్వారా అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయన్నారు. అనంతరం సాయంత్రం పురవీధుల్లో కలశాల ఊరేగింపు,తో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు ఆలయ కమిటీ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ పంతులు సహాయ పూజారి రాఘవేంద్రలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మెన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, యూత్ నాయకులు కొలుకుల జైహింద్, పాపయ్య గౌడ్, విట్టల్ ముదిరాజ్, మెట్ల శ్రీను, దాసు, సాయిలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీశైలం గౌడ్‌ను కలిసిన ఐఎన్‌టీయూసీ సభ్యులు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ డి.పోచంపల్లిలోని ఆల్కాలిక్ మెటల్స్ కంపెనీ ఎంప్లాయిస్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) నూతన కమిటీ అధ్యక్షులుగా ఎం.రాము గౌడ్, కంపెనీ అడ్వైసర్లుగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాజీ జెడ్పీ వైస్ చైర్మెన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డిలను ఇటీవల ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గురువారం యూనియన్ అధ్యక్షుడు, కౌన్సిలర్ ఎం.రాము గౌడ్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు, కంపెనీ ఉద్యోగులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత, కంపెనీ అడ్వైసర్ కూన శ్రీశైలం గౌడ్‌ని తన నివాసం వద్ద కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను మాజీ ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి, అభినందించారు. కంపెనీ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ..ఉద్యోగుల సంక్షేమం కొరకు యూనియన్ పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కౌన్సిలర్ ఎం.రాము గౌడ్, ప్రధాన కార్యదర్శి శంకర్, కమిటీ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం కల్పించాలి..



- తెలంగాణ కురుమ రాజకీయ జేఏసీ డిమాండ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్రంలో 55 లక్షలకు పైగా జనాభా కలిగిన కురుమ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు రాష్ట్ర మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం కల్పించాలని తెలంగాణ కురుమ రాజకీయ జేఏసీ ఏఐసీసీ, టీపీసీసీని డిమాండ్ చేసింది. జేఏసీ ప్రతినిధి జక్కుల వంశీకష్ణ ఆధ్వర్యంలో గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఆయనతో పాటు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ మాట్లాడారు. కురుమలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి తగిన నిధులు కేటాయించాలని, నామినేటెడ్ పదవుల్లో కురుమలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయంగా జీసెస్ క్రీస్తు, మహ్మద్ ప్రవక్త లకు మూలలు ఈ కురుమ సామాజిక వర్గంతో ముడిపడి ఉందని, 1940లో కాంగ్రెస్‌ను రాష్ట్రంలో మొదటి సారిగా కొల్లూరి మల్లప్ప ప్రారంభించి, కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగిన ఇతను, తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ కులస్తుడని, అలాగే ప్రాణాలను అర్పించిన బెల్లి లలిత కురుమ కులస్తురాలేనని చెప్పారు.కురుమ కులస్తుల త్యాగాలను గుర్తించి బీర్ల అయిలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. గతంలో గొర్రెలకు కురుమ కులస్తులు డబ్బులు చెల్లించడం జరిగిందని, తక్షణమే గొర్రెలను పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఫ్రంట్ చైర్మెన్ గొరిగే మల్లేష్ యాదవ్, జేఏసీ నేత గొరిగే మల్లేష్ కురుమ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE CUM FIRST ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS , SANGAREDDY DISTRICT AT:SANGAREDDY

O.S NO. 1291 OF 2023

BETWEEN:-

Lakdaram Narasimulu Goud, S/o: Yellaiah Goud, Aged about:56 Years, Occ: Agriculture, R/o:H.No.2-26, Mutangi Village, Patancheru Mandal, Sangareddy District. .... Plaintiff

Vs

M/s Argute Infraventures Pvt.Ltd., ...Defendant

To

M/s Argute Infraventures Pvt.Ltd., Having its office at 8-3-166/1 &2, 105 TO 108, First Floor, West Wing, B-Block, Challa Estates, Erragadda, Hyderabad. Rep. By its Authorized Person Botta Siva Kumar Reddy, S/o. Sanjeeva Reddy, Aged about 36 Years, Occ: Employee, R/o. SRT 852, Sanathnagar, Hyderabad.

Please take notice that the above named plaintiff have filed the above O.S. for Perpetual Injunction in respect of suit schedule property under mentioned Schedule property. The above said matter stands posted to 24-06-2024 calling for the objections if any from all the concerned.

Therefore, the general public or all concerned who have got any sort of claim or interest over the schedule described property be make it convenient to present before the I ADDL. JUNIOR CIVIL JUDGE CUM FIRST ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS , SANGAREDDY DISTRICT AT:SANGAREDDY on 24-06-2024 with your objections if any at 10-30 A.M. either personally or through your Advocates. Failing which it will be treated as no claims or objections for grant of name change in municipal records and matter will be decided as per the material available on record. Hence this Notice. ..... Cont in next page 2.

SCHEDULE OF PROPERTY

All that part and parcel of agriculture land admeasuring Ac.1.00 Guntas in Sy.No. 316/AA/1, situated at Mutangi Village, Patancheru Mandal, Sangareddy district (Previously Medak District) bounded by:

North:- Land in Sy.no. 317 belongs to P.Rajaiah

South:- Land in Sy.No. 316 belongs to defendant

East :- Land in Sy.No. 316/A/2 belongs to Defendant

West :- Land in Sy.No. 315 belongs to Tumpala Laxmamma

(BY ORDER OF THE COURT)

M/s. .K.V.Rajendra Prasad
Lade Uday
Advocates
Office: flat No.G2, H.No.1-5-924, , Yadav Homes, Beside Water Tank New Maruthi Nagar, Chaitanyapuri, Hyderabad, Telangana.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, ద స్కై మధుశాల బార్ & రెస్టారెంట్, దీనికి మేనేజింగ్ పార్ట్‌నర్‌గా వ్యవహరించే గురుదీప్‌సింగ్, తండ్రి : కీ.శే. దలీప్‌సింగ్, నా క్లైయింట్లువైన యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ వారిని రుణ సదుపాయాల కోసం సంప్రదించారు. ఇంటి నెం.8-3-333/231/4 (పిటిఐఎన్ నెం.1100879841) (పాత ఇంటి నెం.8-3-333/231), ప్లాట్ నెం.231పైన, విస్తీర్ణం : 478.48 చ.గజాలు లేదా 400.00 చ.మీటర్లు, సర్వే నెంబర్లు : 69 మరియు 70లలో భాగంగా ఏర్పడినది, కమలాపురిగా తెలిసిన లేఅవుట్‌లో, ఫేజ్-2, యల్లారెడ్డిగూడ వద్ద ఉన్నది (శ్రీనగర్ కాలనీ పక్కన), హైదరాబాద్, ఈయొక్క ఆస్తిని సెక్యూరిటీగా పెట్టారు. అది ఈ విధంగా ఉన్నది: (1) సేల్ డీడ్ తేది: 18.08.1984, ఖైరతాబాద్ ఎస్.ఆర్.ఓ. సమక్షంలో డాక్యుమెంట్ నెం.1774/1984తో రిజిస్టర్ చేయబడినది, పి.మధుసూధన్‌రెడ్డి చేత ఎం.ఖలీదా రఫూఫ్ పేరిట ఎగ్జిక్యూట్ చేయబడినది, (2) ఎ.జి.పి.ఎ. తేది : 13.09.2005, బంజారాహిల్స్ ఎస్.ఆర్.ఓ. సమక్షంలో డాక్యుమెంట్ నెం.3580/2005తో రిజిస్టర్ చేయబడినది, ఖలీదా రఫూఫ్ చేత ఎం.ఎ.రఫూఫ్ ద్వారా మహ్మద్ వజీరుద్దీన్ మరియు మహ్మద్ విఖారుద్దీన్ పేరిట ఎగ్జిక్యూట్ చేయబడినది, మరియు (3) సేల్ డీడ్ తేది: 25.07.2006, బంజారాహిల్స్ ఎస్.ఆర్.ఓ. సమక్షంలో డాక్యుమెంట్ నెం.3772/2006తో రిజిస్టర్ చేయబడినది, ఖలీదా రఫూఫ్ చేత మహ్మద్ వజీరుద్దీన్ మరియు మహ్మద్ విఖారుద్దీన్ పేరిట ఎగ్జిక్యూట్ చేయబడినది., ఇవి చిక్కడపల్లి మెయిన్ రోడ్ వద్ద 10.06.2024న కనిపించకుండా పోయాయి, మరియు అవి ఇంకా దొరకలేదు. చెప్పబడిన ఆస్తి లేదా దానికి సంబంధించిన రుణ లావాదేవీల విషయంలో, ఎవరైనా వ్యక్తి లేదా వ్యక్తులు ఏవైనా అభ్యంతరాలు లేదా ఏవైనా క్లెయిమ్‌లు ఉన్న యెడల, సంబంధించిన అన్ని డాక్యుమెంట్లతో, క్రింద సంతకం చేసినవారిని ముందస్తు అపాయింట్‌మెంట్‌తో, ఈ నోటీస్ వెల్లడైన 15 రోజుల్లోగా ఉ.10:30 గం.ల నుండి సా.5:00 గం.ల మధ్య కలువగలరు. ఆ తదుపరి వచ్చే ఏవైనా అభ్యంతరాలు/క్లెయిమ్‌లు పరిగణనలోకి తీసుకోబడవు మరియు అటువంటివి ఉన్న యెడల కొట్టివేయబడ్డాయి మరియు చెప్పబడిన రుణ లావాదేవీలపై నాయొక్క క్లైయింట్‌లు ముందుకు వెళ్తారు.

సం/-
(జి. వెంకటసుబ్బయ్య),
న్యాయవాది,
ఆఫీస్ నెం. 221, 2వ అంతస్తు,
కుబేరా టవర్స్, నారాయణగూడ, హైదరాబాద్-29,
సెల్ : 9866573130.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MEDCHAL.
A.A.C.F.NO.47 OF 2024

BETWEEN:

M/s.SHRIRAM RAGHAVENDRA-CHITS PVT LTD.,Dilsukhnagar Branch, ...DISPUTANT

AND

BHARATH GOUD.V, & Others ....OPPONENTS

TO,

1.BHARATH GOUD.V, S/O.KALIDAS, H.NO: 16-2-741/B/47, ASMANGADH, TV TOWER, MALAKPET, HYD.
2.GOVARDHANA.G, S/O. VENKATAPPAIAH, P.NO: 54 W/P &E/P 55, SAMANAGAR, SAHEB NAGAR, VANASTALIPURAM, RANGAREDDY DIST. OCC: IT SURITY, PRAGATHI ADVERTI SING, SAMANAGAR, SAHEB NAGAR, HYD
3.SRIKANTH. P, S/O.SAILU, H.NO: 1-6-350, PHANIGIRI COLONY, CHAITYANAPURI, DILSUKHNAGAR, HYDERABAD. OCC: IT SURITY, PALLAVI TRADERS, PHANGIRI COLONY, CHAITANYAPURI, HYD.
4.JAGAN BABU.A, S/O. KRISHNA, H.NO:1-6-11/2, CHAITANYAPURI COLONY, KOTHA PET, DILSUKHNAGAR, HYD. OCC: CONDUCTOR TSRTC, KACHIGUDA, DEPOT,HYD
5.SRIKANTH.D, S/O.DAYANAND H.NO: 1-5-830, NEW MARUTHI NAGAR, KOTHAPET, HYD. OCC: CONDUCTOR TSRTC, KACHI GUDA, DEPOT, HYD

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.6,56,906/-the same is posted to **Date: 15-06-2024** for your appearance before the office of Deputy Registrar of Chits /Arbitrator, Medchal-Malkajgiri District, At:PBS Kaparthi Towers, Reliance Fresh Supermarket Upstairs, 2nd Floor, Beside Venkateshwara Theatre, Medchal., **at 11-00 AM.** If you fail to attend the office of Deputy Registrar ofChits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
K.MADHA REDDY
ADVOOCATE
HYDERABAD.Cell:9948664234

IN THE COURT OF THE HON'BLE XXIV ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S.No.362 OF 2023

BETWEEN:

VINODINI NATARAJAN & OTHERS ...Plaintiffs

AND

YARRAM RAJASEKHAR REDDY ...Defendant

To,

YARRAM RAJASEKHAR REDDY, S/o.Sri Rami Reddy Yarram, Aged 48Yrs, Occ: Business, R/o.Plot No.115P, Ayyappa Society, Near CGR International School Madhapur, Ranga Reddy District-500081.

Please take notice that Plaintiffs have filed above suit No. 362 of 2023 on the file of the XXIV Additional Chief Judge, City Civil Court, at Hyderabad, seeking Declaration and Perpetual Injunction in respect to suit schedule property as mentioned below and the Hon'ble court was pleased to permit Plaintiffs to Publish case summons through this news paper against you i.e., Yarram Rajasekhar Reddy. Take further notice that the above case OS No. 362 of 2023 is posted **on 24.06.2024** and you are directed to appear in person or through Advocate on the said date **at 10:30 AM** failing which you shall be Ex-parte and the matter will be decided according to the law and procedure.

SUIT SCHEDULE PROPERTY

"All that the property Flat No.403, bearing H.No.3-3-68 & 68A to C/403, 4thFloor, Horizon's Sri Rama Enclave, having plinth area of 1410 Sq.Feet, including common areas, balconies, separate car parking, along with undivided share of land admeasuring 45 Square Yards out of 1183 Sq. Yards in premises No.3-3-68, at chappal bazar, Kachiguda, Hyderabad and bounded by:-
NORTH: Duct and Flat No.402,
SOUTH: Open to sky,
EAST: Corridor, duct and open to sky, **WEST:** Open to sky.

//By order of the Hon'ble Court//
M/s.THAKUR ANOOP SINGH, ADVOCATES & ASSOCIATES,
#3-5-873/A, AG-16, Matrushri Apartments, Hyderguda, Hyderabad-500029,#9030685181.

IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT: L.B. NAGAR
O.S.No.171 OF 2017

Between:-

SMT.MAILARAM AMRUTHA ALIAS A.SUVARNA (died per L.Rs) Mr.Ankagalla Mallesham & Others ... Plaintiffs

AND

Sri MAILARAM SWAMY (died per LRs) Smt.Mailaram Kamsamma & Others ...Defendants

TO,

1.Smt.Mailaram Kamsamma W/o.Late Mailaram Swamy, Aged about 51Yrs,Occ:Household **(D2)**
2.Smt. Mailaram Muraleela D/o. Late Mailaram Swamy, Aged about 32Yrs, Occ:Household,**(D3)**
3.Mailaram Vamshi Krishna S/o. Late Mailaram Swamy, Aged about 30Yrs, Occ:Agriculture,**(D4)**
4.Mailaram Vijay Kumar S/o.Late Mailaram Swamy, Aged about 28Yrs, Occ:Agriculture, **(D5)**
All are residents of H.No.2-78, Manchirevula Village, Gandipet Mandal, Ranga Reddy District,T.S

NOTICE

Please take notice that the above named Plaintiffs filed the above Suit for Partition and Separate Possession and the above Suit is posted on 03-07-2024 for appearance, you are hereby directed to appear before the said Hon'ble Court **on 03-07-2024 at 10.30 a.m.,** in person or through counsel, failing which the above matter will be disposed off in accordance with law.

(BY ORDER OF THE COURT)
I.NAGENDER RAO
Advocate
Residence:Flat No.104, 1 st Floor, Om Chaitanya Samrudhi Apts, Sangam Road, Langer House, Hyderabad-500 008, T.S.
Cell : 9949001407

IN THE COURT OF THE HON'BLE XXIV ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
I.A.NO.312 OF 2023
IN
O.S.No.362 OF 2023

BETWEEN:

VINODINI NATARAJAN & OTHERS ...Petitioners/Plaintiffs

AND

YARRAM RAJASEKHAR REDDY ...Respondent/Defendant

To,

YARRAM RAJASEKHAR REDDY, S/o.Sri Rami Reddy Yarram, Aged 48Yrs, Occ: Business, R/o.Plot No. 115P, Ayyappa Society, Near CGR International School Madhapur, Ranga Reddy District-500081.

Please take notice that Petitioners have filed above I.A. No. 312 of 2023 in Suit No. 362 of 2023 on the file of the XXIV Additional Chief Judge, City Civil Court, at Hyderabad, seeking Ad-interim Injunction restraining the Respondent and his henchmen, servants etc., from interfering or dispossessing the Petitioners in respect to Petition schedule property as mentioned below and the Hon'ble court was pleased to permit Petitioners to Publish case summons through this news paper against you i.e., Yarram Rajasekhar Reddy. Take further notice that the above case I.A. NO. 312 of 2023 in OS No. 362 of 2023 is posted **on 24.06.2024** and you are directed to appear in person or through Advocate on the said date **at 10:30 AM** failing which you shall be set Ex-parte and the matter will be decided according to the law and procedure.

PETITION SCHEDULE PROPERTY

"All that the property Flat No.403, bearing H.No.3-3-68 & 68A to C/403, 4th Floor, Horizon's Sri Rama Enclave, having plinth area of 1410 Sq.Feet, including common areas, balconies, separate car parking, along with undivided share of land admeasuring 45 Square Yards out of 1183 Sq. Yards in premises No.3-3-68, at chappal bazar, Kachiguda, Hyderabad and bounded by:-
NORTH: Duct and Flat No.402,
SOUTH: Open to sky,
EAST: Corridor, duct and open to sky, **WEST:** Open to sky.

//By order of the Hon'ble Court//
M/s.THAKUR ANOOP SINGH, ADVOCATES & ASSOCIATES,
#3-5-873/A, AG-16, Matrushri Apartments, Hyderguda, Hyderabad-500029,#9030685181.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR MEDCHAL – MALKAJGIRI DISTRICT AT:MEDCHAL.
A.A.C.F.NO 38 OF 2024

BETWEEN:

M/s.SHRIRAM RAGHAVENDRA-CHITS PVT LTD., Dilsukhnagar ...DISPUTANT

AND

K.PAWAN KUMAR&Others ...OPPONENTS

TO,

1.K.PAWAN KUMAR, S/O.SRINIVASA REDDY, AGED ABOUT 46 YRS, OCC; BSINESS, R/O.H.NO. B1-13, DATTA SAI ENCLAVE, HUDA COLONY, CHANDANAGAR, SERILINGAM PALLY,HYD
2.D.RAMANA CHARY, S/O. PRABHU CHARY, AGED ABOUT 41YRS, OCC; BUSINESS, R/O. H.NO.22-189, RALLAGUDA, SHAMSHABAD, R.R.DIST.
3.P.RAGHAVENDER REDDY, S/O. SHEKAR REDDY, OCC; SR ASST, O/O.TSSPDCL, MINT COMPOUND, HYD, R/O.H.NO.6-3-320, CHANDRANAGAR, CHINTAL, HYD
4.CH.VENKATA RANGA REDDY, S/O.CH.KRISHNA REDDY, OCC; FIELD ASST, O/O.SUB COURT MEDCHAL, RANGAREDDY DIST, R/O.P.NO.123, MIG, BDL, R.C. PURAM, HYD
5.K.JYOTHI, W/O.K.PAWAN KUMAR,AGED ABOUT 42 YRS, OCC; BUSINESS, R/O.H.NO.B1-13, DATTA SAI ENCLAVE, HUDA COLONY, CHANDANAGAR, SERILINGAMPALLY, HYD

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.20,61,417/- the same is posted to **Date:15-06-2024** for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator, Medchal-Malkaj giri District, At:PBS Kaparthi Towers, Reliance Fresh Superma rket Upstairs, 2 nd Floor, Beside VenkateshwaraTheatre, Medchal., **at 11-00 AM.** If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
K.MADHA REDDY
ADVOOCATE
HYDERABAD.Cell:9948664234

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR MEDCHAL – MALKAJGIRI DISTRICT AT: MEDCHAL.
A.A.C.F.NO 53 OF 2024

BETWEEN:

M/s.SHRIRAM RAGHAVENDRA-CHITS PVT LTD.,Dilsukhnagar Branch, ...DISPUTANT

AND

BIKSHAMAIAH.N, &Others ....OPPONENTS

To,

1.BIKSHAMAIAH.N, S/O.VEERAMALLU N, PLOT NO.19, STREET NO.2, NEAR NRCM, JAYARESIDENCY, CHENGI CHERLA, MEDIPALLY.
2.MUTHAIAH.K, S/O. SOMAIAH, AGED ABOUT R/O.H.NO.1-1-422/1/B, NEHRUNAGAR, SURYAPET. OCC: SGT N MPP KODAKANDLA, WARANGAL.
3.SATYANARAYANA P, S/O. SRREERAMULU, R/O.H.NO.29-1435-124, STREET NO.7, KAKATHIYANAGAR, NEREDMET, HYDERABAD. OCC: INSPECTOR, SOUTHERN RAILWAY, TIRUCHARAPALLI DIVISION, 5BN/RPSF/TRICHY-23.
4.MANOJ PRASAD JAISWAL, S/O.MANOHAR PRASAD JAISWAL, R/O.H.NO.12-1-901/6,NEAR GANDIMAISAMMA TEMPLE, ASIFNAGAR, HYDERABAD. OCC: INSPECTOR, SOUTH CENTRAL, R. 78N/RPSF, MOULA ALI, HYD.
5.LINGAM NAIDU L, S/O.KRISHNA RAO, R/O.D.NO.44-400/1B, THIRUMALANAGAR,MOULA ALI, HYDERABAD. OCC: CONSTABLE SOUTH CENTRAL R, 7BN/RPSF, MOULA ALI,HYDERABAD.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs. 3,10,656/- the same is posted to Date: 15-06-2024 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator, Medchal-Malkajgiri District, At: PBS Kaparthi Towers, Reliance Fresh Supermarket Upstairs, 2 nd Floor, Beside Venkateshwara Theatre, Medchal., at 11-00 AM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBI-TRATOR)
K. MADHA REDDY
ADVOOCATE
HYDERABAD.
Cell:9948664234

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR MEDCHAL – MALKAJGIRI DISTRICT AT: MEDCHAL.
A.A.C.F.NO 54 OF 2024

BETWEEN:

M/s.SHRIRAM RAGHAVENDRA-CHITS PVT LTD.,Dilsukhnagar Branch, ...DISPUTANT

AND

KIRAN KUMAR A&Others ....OPPONENTS

TO,

1.KIRAN KUMAR A, S/O.GOPAL, H.NO.3-16-100/712, PLOT NO. 133, VENKATA REDDYNAGAR, RAMANTHAPUR, HYDERABAD.
2. KONDAL REDDY. A, S/O. NARAYANA REDDY, R/O.H.NO.8-7-177/1/93 AND 94,SWARNADHMA NAGAR, OLD BOWENPALLY, SECUNDERABAD, HYDERABAD. OCC:SCHOOL ASSISTANT, ZPHS SERLINGAMPALLY, MEDHCAL, R. R. DIST.
3. NARESH REDDY M, S/O.POTTI REDDY R/O.H.NO.3-22, CHINOOR VILLAGE,NAGIREDDYPALLY MANDAL, KAMAREDDY. OCC: PET, ZPHS BOLLARAM, KAMAREDDY.
4. A.RAVINDER, S/O.PARVATHALU, R/O.H.NO.1-15-29, APHB COLONY, MEDAK MUNICIPALITY, MEDAK. OCC: TSRTC CONDUCTOR, MEDAK DEPOT, MEDAK.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs. 89,088/- the same is posted to Date: 15-06-2024 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator, Medchal-Malkajgiri District, At: PBS Kaparthi Towers, Reliance Fresh Supermarket Upstairs, 2 nd Floor, Beside Venkateshwara Theatre, Medchal., at 11-00 AM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBI-TRATOR)
K. MADHA REDDY
ADVOOCATE
HYDERABAD.
Cell:9948664234

IN THE COURT OF HON'BLE VII ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM VII ADDL METROPOLITAN MAGASTRATE RANGA REDDY DISTRICT AT: HAYATH NAGR
O.S.No.867 of 2022

BETWEEN:

Gattu Vijay Choudary and another ...Plaintiffs

AND

Allam Prathap Reddy and others ...Defendants

To,

1.Gade Simon Reddy S/o. G.Anthoni Reddy, Aged about 52yrs, Occ:Business, R/o.Plot No. 334/A, Phase-2, Allwyn Colony, Kukatpally, Hyderabad-500 072.
2.Thumma Raja Reddy S/o. T.Balashow Reddy, Aged about 53yrs, Occ: Business, R/o.H.No. 4-6-137/27/2, Sai Nagar, Allwyn Colony, Kukatpally, Hyd-500 072.
3.Gangireddy Anoop Reddy S/o. G.Jithender Reddy Aged about 45 yrs, Occ: Business, R/o.H.No.2-4-30/1/A, Road No.2, R.K.Puram, Snehapuri Colony, Hyd-500 075.
4.S.Chary S/o not known Aged about 50yrs, Occ: Business, C/o Allam Pratap Reddy S/o.Late A.Show Reddy, R/o.Plot No.56, Priya Darshini Colony, Hayath nagar, R.R.District-501 505.
5.Janardhan Reddy S/o not known Aged about 53 yrs, Occ: Business, C/o.Gade Simon Reddy S/o.G.Anthoni Reddy, R/o.Plot No. 334/A, Phase-2, Allwyn Colony, Kukatpally, Hyd-500 072.
6.Shamala Luviz Reddy S/o.not known Aged about 52 yrs, Occ: Business, C/o.Allam PratapReddy S/o.Late A.Show Reddy, R/o.Plot No.56, Priya Darshini Colony, Hayathnagar, R.R.Dist-501 505.

Take notice that the Plaintiff filed the above suit for Perpectual Injunction against you and other Defendants in respect of the suit Schedule of property i.e., Plot bearing No.69 admeasuring 230 Sq yards, in Sy No.421, situated at Pasumamla Village, Abdullapurmet Mandal, Pedda Amberpet Municipality, Ranga Reddy District which is bounded by:
NORTH :33' Wide Road;
SOUTH :Neighbour's land;
EAST :33' Wide Road;
WEST :Plot No.68;
The above suit is posted **on 25-07-2024 at 10:30 am** before the above said Hon'ble Court for your appearance. If you fail to appear on the above said date, the Hon'ble court will proceed on merits as per records available

//BY THE ORDERS OF THE HON'BLE COURT//
S.VIJAY PRASHANTH
ADVOCATE
Off: 1-7-204, Road No.13, Chaitanyapuri, Dilsukhnagar, Hyderabad, Mobile: 9848040508.

మహబూబియా కళాశాలలో దరఖాస్తుల ఆహ్వానం



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

గన్ ఫౌండ్రి లోని మహబూబియా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ సువాసిని తెలిపారు. గురువారం కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. గత ఇంటర్మీడియట్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థినిలు రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయిలో మంచి ఫలితాలతో రాణించారని తెలిపారు. 61 శాతం రిజల్ట్ సాధించామన్నారు. తమ కళాశాల హెచ్ సీ విద్యార్థిని కేజీయ స్టేట్ ర్యాంకర్‌గా రాణించా లన్నారు. బైపీసీలో వర్షిని, ఎంపీసీలో గీత లు కళాశాల టాపర్ నిలిచారని తెలిపారు. తమ కళాశాలలో ఎంపీసీ బైపీసీ ఎంఈసి హెచ్ఈసి కోర్సులు ఉన్నాయన్నారు. కళాశాల విద్యార్థినిలకు ఉచితంగా టెక్స్ట్ పుస్తకాలను అందిస్తామన్నారు. స్కాలర్షిప్, బస్సు పాస్ సౌకర్యం కల్పిస్తామన్నారు. ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ విద్యను అందిస్తున్నామని తెలిపారు.

సామాజికవేత్త అమ్మాని మలుగుకు గౌరవ డాక్టరేట్



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రముఖ సంఘ సేవకురాలు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా నిరుద్యోగ యువతకు సరైన మార్గ నిర్దేశం చేస్తున్న అమ్మాని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు అమ్మాని మలుగుకు గౌరవ డాక్టరేట్ దక్కింది. హెూలీ స్పిరిట్ క్రిస్టియన్ యూనివర్సిటీ నుంచి ఆమె చేస్తున్న సేవలకు గుర్తింపు గాను గురువారం పోలీస్ ఫ్రింట్ క్రిస్టియన్ యూనివర్సిటీలో నిర్వహించినకార్యక్రమంలో వారికి గౌరవ పురస్కారాన్ని అందజేశారు. బిషప్ బి.ఆనంద్ కుమార్ మాట్లాడుతూ అమ్మాని మలుగు సేవారంగంలో చూపిన అంకితభావం ఎంతోమందికి ప్రేరణ కలిగించేలా ఉందని కొనియా డారు.సమాజంలో మానవీయ విలువలకు పట్టం కట్టేందుకు ఆమె చేసిన కృషికి గాను డాక్టరేట్ ప్రదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. బిషప్ వై ఎస్ మూర్తి,ఆదర్శ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.కుసుమ భోగరాజు,డా.అబ్రహం లింకన్,అమ్మాని ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ భారతి,ట్రెజరర్ యమునా రాణి,ఆదర్శ ఫౌండేషన్ కోఆర్డినేటర్ కుసుమ నాని తదితరులు పాల్గొన్నారు.



తాగునీటీ సమస్య ఉంటే చెప్పండి..

- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఏ బస్తీలో అయినా తాగునీటి సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, శాయశక్తుల కృషి చేసి సమస్యను పరిష్కరిస్తానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. ఐదో వార్డు సంజీవయ్య నగర్‌లో ప్రభుత్వ నిధులతో మంజూరైన పవర్ బోర్ వెల్ పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు.కాగా కాలనీవాసులు మహిళల చేత కూడా ఆయన కొబ్బరికాయలు కొట్టించి శంకుస్థాపన కార్యక్రమం చేయించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు ఇంకా అధికారం మత్తులో ఉన్నట్టు భ్రమలో ఉన్నారని, ఓటు రూపంలో ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. ఇది ఎవరి సొంత నిధులతో చేస్తున్న అభివృద్ధి పనులు కావని రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ప్రజా సొమ్ముతో చేస్తున్న అభివృద్ధి పనులని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంకి రవీందర్, శ్యామ్ రెడ్డి, నగేష్ యాదవ్, భాస్కర్ గౌడ్, విక్కీ, సాయి, సంతోష్ యాదవ్,సందీప్ యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



కిర్గిస్తాన్‌లో ఘర్షణలపై ఆందోళన వద్దు

- భారతీయ విద్యార్థులకు ఐహెచ్ఎస్ఎం వైద్యుల భరోసా

నవతెలంగాణ - బంజారాహిల్స్

తమ దేశంలో ఇతర దేశస్తులపై దాడులు జరుగుతున్నాయని వస్తున్న వార్తలలో ఎలాంటి వాస్తవం లేదని కిర్గిస్తాన్ దేశానికి చెందిన ఇంటర్నేషనల్ హయ్యర్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ (ఐహెచ్ఎస్ఎం) వైద్యులు అజియా అజిబెకోవా, సితోరా జక్కిరోవాలు తెలిపారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐహెచ్ఎస్ఎం స్టేట్ డైరెక్టర్ భాను ప్రసాద్‌తో కలిసి మాట్లాడారు. తమ దేశంలోని స్థానికుల మధ్య జరిగిన ఘర్ష ణను విదేశీ విద్యార్థులపై దాడులుగా ప్రచారం జరగడంతో అక్కడ నివాసం ఉంటున్న ఇతర దేశస్థులు తీవ్ర ఆందోళన గురయ్యారని తెలిపారు. ఘర్షణలకు భయపడి ఎక్కడి విద్యార్థులు అక్కడే హాస్టళ్లకు పరిమితమైన మాట వాస్తవ మేనన్నారు. కాగా ఇక్కడ జరుగుతున్నదంతా కేవలం ఊహ జనితమైననని చెప్పారు. దేశ రాజధానికి సుదూర ప్రాంతంలో జరిగిన వివాదాన్ని యావత్ దేశ వ్యాప్తంగా జరిగినట్టుగా ప్రచారం జరిగిందని, విదేశీ విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్యనందిస్తున్న తమ దేశం పట్ల కొంతమంది ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారేమోనన్న అనుమానాలు సైతం కలుగుతున్నాయని అన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళనకు చెందకుండా తమ దేశంలోని విశ్వవిద్యాలయాలు అందిస్తున్న కోర్సులలో చేరాలని కోరారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు లేవనెత్తుతున్న అనుమానాలను నివత్తి చేస్తున్నట్టు చెప్పారు. రామారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం కబ్జా.. అధికారులకు బెదిరింపులు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్



ఓ వ్యక్తి ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేయడమే కాకుండా అడ్డుకోవడానికి వచ్చిన రెవెన్యూ అధికారులను బెదిరించాడు. ఈ ఘటన రహమత్ నగర్ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే.. రాజీవ్ గాంధీ నగర్‌లో ప్రధాన రోడ్డుపై పిల్లర్లు వేసి ఓ వ్యక్తి ఇంటి నిర్మాణం చేస్తున్న విషయం తెలుసుకున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ గురువారం సిబ్బందితో వచ్చి ప్రభుత్వ స్థలమని బోర్డు ఉన్నప్పటికీ ఇంటి నిర్మాణం ఎలా చేస్తున్నారని ప్రశ్నించారు. నిర్మాణాన్ని ఆపివేయాలని స్థల యజమానిని ఆదేశించారు.విషయం తెలుసుకున్న బస్తీ లీడర్ గా చెప్పుకునే శాంత కుమార్ అక్కడికి వచ్చి ఇది ప్రభుత్వ స్థలం కాదని, నిర్మాణం ఆపేది లేదని ఆర్ ఐతో వాగ్వాదానికి దిగాడు. తాను బస్తీ నాయకుడిని అని, తన వెనకాల నాయకులు ఉన్నారని వెంటనే అక్కడి నుంచి వెళ్ళిపోవాలని ఆర్‌ఐను బెదిరించాడు. చేసేదేమీ లేక డిప్యూటీ తాసిల్దార్‌కు, ఎమ్మార్వోకు ఆర్ఐ ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఆర్ఐ విజయ్ కుమార్‌ను నవతెలంగాణ రిపోర్టర్ ఫోన్లో సంప్రదించగా ప్రభుత్వ స్థలంలో ఇల్లు నిర్మిస్తున్నారని, విషయం తెలుసుకుని అక్కడికి వెళ్ళామని బస్తీ నాయకుడిగా చెప్పుకుంటున్న శాంత కుమార్ తమను అడ్డుకొని విధులకు ఆటంకం కలిగించాడన్నారు. ఈ విషయమై డిప్యూటీ తాసిల్దార్‌కు, ఎమ్మార్వోకు ఫిర్యాదు చేశానని, అతనిపై బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఆదేశాలు ఇచ్చారని శాంత కుమార్‌పై బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్నట్టు తెలిపారు.



పేద విద్యార్థులకు సాంకేతిక విద్య అందేలా కృషి

- ఏడోధ్వజ సంస్థ సీఈఓ మధులాష్ బాబు

నవతెలంగాణ-బంజారా హిల్స్

ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించడమే లక్ష్యంగా ఫ్యూచరిస్టిక్ ల్యాబ్ ఆన్ వీల్స్ (ఫ్లో)ను అందుబాటులోకి తెచ్చినట్టు ఏడోధ్వజ సంస్థ సీఈవో మధులాష్ బాబు తెలిపారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చే ఈ ప్రత్యేక వాహనాన్ని ప్రారంభింపజేసినట్టు చెప్పారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు ఈ వాహనంలో రోబోటిక్ ఏఐ ఆధారిత ల్యాబ్ లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ ప్రత్యేక వాహనం రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలలో సంచరిస్తూ ఆయా ప్రాంతాల్లోని పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వీటిపై అవగాహన కల్పిస్తుందని చెప్పారు. గ్లోబలైజేషన్ నేపథ్యంలో ప్రపంచమే కు గ్రామంగా మారుతున్నందున అదే స్థాయిలో ఇక్కడ విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా సంస్థను నెలకొల్పినట్టు చెప్పారు. ప్రభుత్వంతోపాటు ప్రయివేటు వ్యక్తుల సహాయ సహకారాలతో తమ బోధన కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిటిఓ బి.పవన్ కుమార్, సీఐడీ మధుకర్ బాబు, డైరెక్టర్ డాక్టర్ కె ప్రసన్న మౌనిక, నిధి వెంచర్ కోఫౌండర్ కె. వికాస్ తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంకు విశేష స్పందన

- ఓయూలోని పీటీఎన్ఆర్-పీఎఫ్ఆర్‌డీలో ప్రారంభమైన కార్యక్రమం
- 15 వరకు నిర్వాహణ



నవతెలంగాణ-ఓయూ

ఫెర్మెంటేషన్ టెక్నాలజీలో నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం సర్టిఫికేట్ ప్రోగ్రామ్‌ను గురువారం ఓయూలోని ప్రొఫెసర్ టి. నవనీత్ రావు సెంట్రల్ ఫెసిలిటీస్ ఫర్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ (పిటిఎన్ఆర్-సిఎఫ్ఆర్డి) లో నిర్వహించారు. జూన్ 15 వరకు ఓయూలోని పీటీఎన్ఆర్-సీఎఫ్ఆర్‌డీలో నిర్వహించనున్నట్టు నిర్వాహకులు పేర్కొన్నారు. జాతీయ నైపుణ్య అభివృద్ధి కార్యక్రమంలో భాగమైన ఫెర్మెంటేషన్ టెక్నాలజీ సర్టిఫికేట్ ప్రోగ్రామ్ ప్రొఫెసర్ టి. నవనీత్ రావు సెంట్రల్ ఫెసిలిటీస్ ఫర్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ (పీటీఎన్ఆర్-సిఎఫ్ ఆర్డి), సీఎస్ఐఆర్-సీఎస్ఎంసిఆర్ఐ, గుజరాత్, అబోడ్ బయోటెక్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్ సంయుక్తంగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. లిమిటెడ్ సీఎస్ఐఆర్ ఇంటిగ్రేటెడ్ స్కిల్ ఇనిషియేటివ్లో మూడు రోజుల సర్టిఫికేట్ ప్రోగ్రామ్ ఉంటుందన్నారు. ఈ పాఠ్యప్రణాళిక విద్యార్థులకు కిణ్వ ప్రక్రియ సాంకేతికత ప్రాథమిక అంశాలు, ఆచరణాత్మక ఉపయోగాలను నేర్పడానికి కృషి చేస్తోం దన్నారు. విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న రంగాలపై సర్టిఫికేట్ కోర్సుల ను అందించడానికి సీఎస్ఐఆర్-సీఎస్ఎంసీఆర్ఐ, సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, అబోడ్ బయోటెక్, ఒక పరిశ్రమ, ఓయూ అనే విద్యా సంస్థ భాగస్వామ్యం కలిగి ఉన్నాయి.

ముఖ్య అతిథిగా హాజరైన ఓయూ సైన్సు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. వీరయ్య, ఈ త్రైపాక్షిక సహకారాలను ఎందుకు సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు వివరించారు. అదనంగా 2023 విద్యా సంవత్సరం నుండి ఓయూ డిపార్ట్మెం ట్ ఆఫ్ మైక్రోబయాలజీ కొత్త ఎంఎస్సీని అందిస్తుం దని పేర్కొన్నారు. ఫెర్మెంటేషన్ టెక్నాలజీలో డిగ్రీ ఈ రకమైన శిక్షణలు విద్యార్థులు తమ సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి, భవిష్యత్తు కోసం వారిని సిద్ధం చేసుకోవడానికి సహాయపడతాయన్నారు. ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పీటీఎస్ఆర్- సీఎఫ్ఆర్డీ ఓయూ డైరెక్టర్ ప్రొఫెసర్ శాందిప్తా బుర్గుల, గత 14 సంవత్సరాలలో సాంకేతిక సహాయాన్ని అందించడం ద్వారా ఓయు, అంతకు మించిన పరిశోధకులకు సీఎఫ్ఆర్డీఏ విధంగా సహాయం చేసిందో చెప్పారు.

గుజరాత్‌లో గల సీఎస్ఐఆర్ -సీఎస్ఎంసిఆర్ఐకి చెందిన శాస్త్రవేత్త, సమన్వయకర్త డాక్టర్ సౌరిష్ భట్టాచార్య మాట్లాడుతూ మహమ్మారి సమయంలో టీకాలను భారీగా ఉత్పత్తి చేయడం ద్వారా కోవిడ్ వ్యాక్సిన్ కోసం భారతదేశం, ప్రపంచం రెండింటి అవసరాలను ఎలా తీర్చగలిగింది అనేది తెలిపారు. అబోడ్ బయోటెక్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్ డైరెక్టర్లు. మాదపాటి శ్రీనాథ్, రంజిత్ కుమార్ మాట్లాడుతూ. పులియబెట్టడం సాంకేతిక పరిజ్ఞానం పారిశ్రామిక స్థాయి భాగాలు, పద్ధతులను అర్థం చేసుకోవడానికి విద్యార్థులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. భారత్‌లో, అబోడ్ బయోటెక్ స్థాపించినప్పటి నుండి ప్రోబయోటిక్ తయారీలో ముందంజలో ఉందన్నారు. వారు నిరాడంబరమైన స్థాయిలో ప్రోబయోటిక్స్ ఉత్పత్తిని ఎలా ప్రారం భించారు, పది సంవత్సరాలలోపు వారు వివిధ సాంకేతిక పరిజ్ఞానాలను ఎలా పెంచగలిగారు అనే అంశంపై మాట్లాడారు. ఈ కార్యక్రమంకన్వీనర్లు, షాలిని, డాక్టర్ హమీదా బీ, ఛైర్పర్సన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్, డిపార్ట్మెంట్. మైక్రోబయాలజీ, లైఫ్ సైన్సెస్ చదువుతున్న విద్యార్థులకు ఈ సర్టిఫికేట్ కోర్సుల ప్రాముఖ్యతను వివరించారు. కోవిడ్ ప్రోబయోటిక్స్, పులియబెట్టిన ఆహారాలు, వినూత్న ఔషధ జీవ అణువుల గురించి ప్రజల జ్ఞానాన్ని పెంచినందున, ఈ కార్యక్రమాలు అట్టడుగు స్థాయి ఆవిష్కరణలను ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ దశకు ముందుకు తీసుకు వెళతాయి.. వాటి పరిధిని విస్తరిస్తాయి అన్నారు.



లాల్ దర్వాజ నిధుల గోల్ మాల్ పై ఆరా తీయాలి..

- మంత్రికి శివ కుమార్ యాదవ్ వినతి

నవతెలంగాణ - ధూల్ పేట్

లాల్ దర్వాజ మహంకాళి ఆలయ నిధుల గోల మాల్ పై అరా తీయాలని లాల్ దర్వాజా సింహవాహిని శ్రీ మహంకాళి దేవాలయ ఫోర్ మెన్ కమిటీ చైర్ పర్సన్స్ శివ కుమార్ యాదవ్ అన్నారు.ఆషాఢ మాస బోనాల ఉత్సవాలను ప్రత్యేక అధికారిని నియమించి సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. ఆలయంలో జరుగుతున్న నిధుల గందరగోళంపై ఫోర్ మెన్ కమిటీ చైర్ పర్సన్స్ ఏ బద్రీనాథ్ గౌడ్ , పోసాని సురేందర్, పి సుధాకర్ ముదిరాజ్ వైస్ ప్రెసిడెంట్, పి సదానంద్ మాణిక్ ప్రభు, రంగ శ్రీకాంత్ గౌడ్ లతో ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సచివాలయంలో కలిసి వినతి పత్రం అందజేసి, వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాల్ దర్వాజ ఆలయంలో నిధులు గోల్ మాల్ చేస్తున్నారన్నారు. ప్రభుత్వానికి తప్పుడు నివేదికలు పంపిస్తూ, అటు ప్రభుత్వాన్ని, ఇటు ఆలయంలో గందరగోళానికి పాల్పడుతున్నారన్నారు. ఆలయ ఆదాయంతో ప్రయివేటు వ్యక్తులపై ఆస్తుల కొనుగోలు చేస్తూ మోసం చేస్తున్నారన్నారు. 2021-22, 2023-24 కాలవ్యవధిలో పనిచేసిన చైర్మెన్లు దేవాదాయ శాఖ నోటీసులు ఇచ్చిన ఆదాయ వివరాలు తెలియజేయడం లేదన్నారు. ఆలయంలో చోటుచేసుకుంటున్న గోల్మాలపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయం వద్ద అనాదిగా వస్తున్న ఆచారాలను సక్రమంగా జరిగేలా చూడాలని మంత్రికి విన్నవించామన్నారు. ఈ బోనాల ఉత్సవాలను ఆటంక పరచకుండా స్పెషల్ ఆఫీసర్‌ను నియమించి విచారణ జరిపించాలన్నారు. ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించే బోనాల ఏర్పాట్లను, ఆషాఢ మాసంలో జరిగే బోనాల జాతర ఉత్సవాలకు స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో పారదర్శకంగా జరిపించాలని కోరామన్నారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించడం జరిగిందని పేర్కొన్నారు. లాల్ దర్వాజా సింహవాహిని శ్రీ మహంకాళి దేవాలయ ఫోర్ మెన్ కమిటీ చైర్ పర్సన్స్ శివ కుమార్ యాదవ్ , ఏ బద్రీనాథ్ గౌడ్ , పోసాని సురేందర్, పి సుధాకర్ ముదిరాజ్ వైస్ ప్రెసిడెంట్, పి సదానంద్ మాణిక్ ప్రభు, రంగ శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి అత్యాధునిక సంతానోత్పత్తి చికిత్స



నవతెలంగాణ-బంజారాహిల్స్

అమ్మాయిల చదువు దేశానికే వెలుగు నిస్తుందని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డాక్టర్ హిప్నో పద్మా కమలాకర్ అన్నారు. హెూప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ సామాజిక వేత్తలు హిమజ, మల్లీశ్వరీ ఆధ్వర్యంలో చాంద్రాయణ గుట్టలో ఉన్న రెసిడెన్షియల్ బ్రిడ్జ్ కోర్స్ క్యాంప్ అమ్మాయిలు స్కూల్‌లో బాలికలు-చదువు పై గురువారం 3గంటలు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో అమ్మాయిలు ఆకర్షణలకులోనై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా 5 నుంచి 14 ఏండ్ల బాలికలు, బాలురు కన్నా ఎక్కువ కష్టపడుతున్నారన్నారు. సామాజిక అంశాలు, లైంగిక వేధింపులపై వారికి అవగాహన కల్పించాల న్నారు. వేధింపుల వల్లే ఏటా 24.6కోట్ల బాలికలు అర్ధాంతరంగా చదువు ముగిస్తున్నారన్నారు. మనిషి నడతలన్నీ మనసు పోకడలను బట్టే ఉంటాయన్నారు. మనో చాంచల్యం మగవారి చర్యల్లో కనిపిస్తుందని తెలిపారు. ప్రధానంగా సామాజిక, ఆర్థిక ఒత్తిళ్లతో, బాల్యంలోని అనుభవాలతో మానసిక సమస్యలు వస్తాయన్నారు. చిన్న చిన్న విషయానికే ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. దేశవ్యాప్తంగా చైల్డ్‌లైన్‌లలో వచ్చిన డేటాను పరిశీలిస్తే, రిపోర్ట్ అవుతున్న కేసుల సంఖ్య ఇటీవల పెరిగినట్లు తెలుస్తోందన్నారు."తమను తాము ఎలా సురక్షితంగా ఉంచుకోవాలో పిల్లలకు మనం అవగాహన కల్పించడం లేదన్నారు. ఈ సమస్యే చిన్నారులపై వేధింపులు పెరగడానికి కారణమన్నారు. చాలా పాఠశాలలు బాధితురాలినే నిందిస్తాయని తెలిపారు. నేరస్థులు పిల్లలను లొంగదీసుకోవడానికి, ఈ నేరాలను బయటకు చెప్పకుండా ఉండేందుకు పిల్లలను భయపెడతారని చెప్పారు. పిల్లలకు తమ అండ ఉంటుంది అనే నమ్మకం కలిగించాలని సూచించారు. బాలికలకు చదువే ధైర్యాన్ని, నమ్మకాన్ని ఇస్తుందన్నారు. చదువుకోవడం వల్ల తానే కాక చుట్టూ ఉన్న వారిని మార్చగలరన్నారు. బాలికలు చదువు దేశ ప్రగతికి సోపానాలన్నారు..ఇప్పటికైనా ప్రభుత్వాలు స్కూల్, కళాశాలలో సైకాలజిస్ట్ లను నియమించాలని డిమాండ్ చేశారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి కోసం టెక్నిక్స్ సాధన చేయించారు. బాలికల్లో నాయకత్వ లక్షణాలను, స్కిల్స్ , పెంపొందించడానికి , 12 నుంచి 18 సంవత్సరాల బాలికలను లయన్స్ లియోస్ క్లబ్ లోకి తీసుకోవడం జరిగిందన్నారు. బాలికలకు భగవద్గీత, శతకాలు, పజిల్స్ పుస్తకాలు, శానిటరీ నాప్కిన్స్ అందజేశారు.

సివిల్ సర్వీసెస్ పరీక్షను పగడ్బందీగా నిర్వహించాలి

- ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద జామర్ ఏర్పాటు
- హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈనెల 16 ఆదివారం నిర్వహించు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షను సాఫీగా, ప్రశాంతంగా నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.గురువారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో గల సరోజిని నాయుడు వనిత మహావిద్యాలయంలోని మందిరంలో యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణపై సూపర్వైజర్లు, రూట్ ఆఫీసర్లు లతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో 99 పరీక్షా కేంద్రాలలో 45,153 మంది అభ్యర్థులు సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష రాస్తున్నారని తెలిపారు. యూపీఎస్సీ నిబంధనలు అనుగుణంగా పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. జూన్ 16న పేపర్ 1 ఉదయం 9.30 గంటల నుండి ఉదయం 11.30 గంటల వరకు, పేపర్ 2 మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 4.30 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. యూపీఎస్సీ నిబంధనల మేరకు పరీక్ష కు 30 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేట్లు మూసి వేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు 30 నిమిషాల ముందే అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆ తర్వాత వచ్చిన వారికి అనుమతించడం జరగదని తెలిపారు. యూపీఎస్సీ నిబంధనల మేరకు అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు పరిష కేంద్రాలలోకి తీసుకువెళ్లడానికి అనుమతి లేదన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలలోకి వెళ్లేటప్పుడు మహిళా అభ్యర్థులకు మహిళా పోలీసులు, పురుష అభ్యర్థులకు మగ పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమతించాలని పోలీసు శాఖకు కలెక్టర్ సూచించారు. గుర్తింపు కార్డు లేని వారిని ఎవరినీ పరీక్ష కేంద్రం లోకి అనుమతించకూడదన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎట్టి పరిస్థితుల్లో కూడా ఎలక్ట్రానిక్ పరికరాలు, క్యాలిక్యులేటర్లు, సెల్ ఫోన్, పెజర్స్, బ్లూ టూత్, పెన్ డ్రైవ్స్, స్మార్ట్ వాచ్, ప్రోగ్రామ్ డివైస్, ఎలక్ట్రానిక్ గాడ్జెస్, ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకురావద్దన్నారు. ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద జామర్ ఏర్పాటు చేయాలన్నారు. పరిశుభ్రమైన టాయిలెట్స్, తాగునీరు ఉండేలా చూడాలని, ప్రతి పరీక్షా కేంద్రంలో అన్ని సౌకర్యాలు ఉండేలా ముందుగానే పరీక్ష కేంద్రం సూపర్వైజర్లు పరిశీలించి నివేదిక సమర్పించాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి యూపీఎస్సీ పరీక్ష నిర్వహణ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్, యూపీఎస్సీ డిప్యూటీ సెక్రటరీ శైలేష్ గౌతమ్, అశోక్ జోషి, ఆర్డీవోలు మహిపాల్, దశరథ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ క్రీడా కోడ్‌ను అమల్లోకి తీసుకురావాలి



- తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్ర ప్రభుత్వం జాతీయ క్రీడా కోడ్‌ను వెంటనే అమల్లోకి తీసుకురావాలని తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏ టోర్నమెంట్ జరిగినా సంబంధిత క్రీడల్లో గుర్తింపు కలిగిన రాష్ట్ర, జిల్లా క్రీడా సంఘాల అనుమతితోనే జరిగాయని గుర్తు చేశారు. డబ్బులు దండుకోవడానికి తీరుకోక టోర్నమెంట్ పెడుతూ క్రీడాకారుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అంతర్ రాష్ట్రీయ క్రీడా పోటీల పేరుతో కొంత మంది లక్షల్లో డబ్బులు దండుకుంటున్నారని, క్రీడలపై అవగాహన లేని తల్లిదండ్రులు అప్పులు చేసి మరి పనికి రాని ఆటలు ఆడించి ఆ తరువాత బాధ పడుతున్నారని విచారం వ్యక్తం చేశారు. క్రీడా రంగాన్ని కుల, మత, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలోకి తెచ్చేలా ప్రభుత్వం క్రీడా ప్రణాళికలను ఏర్పాటు చేయాలని, తెలగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్ టీఏజీ)ని నిద్రావస్థ నుంచి లేపి క్రీడా రంగాన్ని అభివద్ధి పరచడానికి ప్రతి విభాగం ఉరకలు పెట్టేలా చర్యలు చేపట్టాలని, క్రీడా రంగాన్ని తప్పించే వారిపై ఎస్ఏటీజీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ (టీఓఏ)ని ప్రక్షాళన చేసి సరైన రథసారథులతో క్రీడా సంఘాలు ఏర్పడేలా చూడాలని, క్రీడా సంఘాలన్నింటికి సముచిత స్థానం కల్పించేలా చూడాలన్నారు. అన్ని పరిపాలనా విభాగాల్లో ఉన్నట్లుగా క్రీడా సంఘాల కోసం నెలకొకసారి, మూడు నెలలకొకసారి గ్రీవెన్స్ డే ఫర్ స్పోర్ట్స్ అసోసియేషన్ అటు టీఓఏలో ఇటు ఎస్ ఏటీజీలో ఏర్పాటు చేయాలని, దీంతో ఎప్పటి సమస్యలు అప్పుడు తీర్చుకోవడానికి వీలు ఉంటుందన్నారు. దొంగ అసోసియేషన్ బాధలు తగ్గుతాయని, క్రమశిక్షణ కలిగిన సమాజం క్రీడారంగం ద్వారానే సాధ్యమవుతుందని వారు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అసోసి యేషన్ కోశాధికారి కనపర్తి రమేష్, ప్రతినిధులు లక్ష్మణ్, తిరుమల్ రెడ్డి, విజయ్ కుమార్, సురేందర్, సంజయ్ కుమార్, సి.పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లు నిర్మించుకునేందుకు అనుమతివ్వాలి..



- శ్రీ సాయి కృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

కాప్రా మున్సిపాలిటి పరిధిలోని ఈసీఐఎల్ సమీపం లో తాము చట్ట ప్రకారం కొనుగోలు చేసిన స్థలాల్లో ఇండ్లు నిర్మించుకునేందుకు జీహెచ్ఎంసీ అనుమతి ఇవ్వాలని, అలాగే రీసేల్ చేసుకునేందుకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అవకాశం కల్పించాలని శ్రీ సాయి కృష్ణ వెల్ఫేర్ అసోసి యేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు సింగిరెడ్డి లక్ష్మారెడ్డి, సభ్యులు ఎస్.దుర్గాప్రసాద్, ఎస్.శ్రీధర్ రెడ్డి, రాము, రాజేష్, పి.ఎస్.మూర్తి మాట్లాడారు. ఈ విషయమై సీఎం ఎ.రేవంత్ రెడ్డి కార్యాలయం ప్రజావాణిలో, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాలు అందజేసినట్టు తెలిపారు. సర్వే నెంబర్.177లో గల 13 ఎకరాల, 20 గుంటల భూమిని పట్టాదారుల నుంచి 15 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసినట్టు చెప్పారు. ఇందులో 220 ప్లాట్లు ఉన్నాయని, సగం మంది ఇండ్లు కూడా నిర్మించు కున్నారని తెలిపారు. కాగా మిగిలిన వారు ఇండ్లు నిర్మించు కునేందుకు జీహెచ్ఎంసీ అనుమతి కోరడం జరిగిందని, అలాగే రీసేల్ చేసుకునేందుకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అనుమతి కోరామని, కానీ అధికారులు నిరాకరించారని చెప్పారు. పాత పట్టాదారుల్లో ఒకరిద్దరు ముఖ్యంగా విజయ్ భరత్ రెడ్డి అనే వ్యక్తి పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై తమను ఇండ్లు నిర్మించుకోకుండా, రీసేల్ చేసుకోనివ్వకుండా అడ్డుపడుతున్నాడని, ప్లాట్ యజమానులను బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. వెంటనే పాత పట్టా దారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంలో సీఎం తక్షణమే జోక్యం చేసుకుని తమ సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని వారు కోరారు.

సీజనల్ వ్యాధులపై దృష్టి సారించాలి

- బస్తీల్లో సమస్యలను పరిష్కారించాలని
- డివైఎఫ్ఐ అధ్వర్యంలో బస్తీ బాట



నవతెలంగాణ-అంబర్‌పేట

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా వర్షాకాలంలో మ్యాన్ హెూల్స్ ప్రమాదాలకు గురికాకుండా జీహెచ్ఎంసీ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డీవైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కమిటి అధ్వర్యంలో గురువారం అంబర్‌పేట జోన్ బతుకమ్మ కుంటలో బస్తీబాట కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం బస్తీ సమస్యలపై సర్వే చేసి మాట్లాడారు. బతుకమ్మ కుంటలో డ్రయినేజీ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వర్షం వచ్చినప్పుడు డ్రయినేజీ మ్యాన్ హెూల్స్ లీకేజీ అవుతుండడంతో ఇండ్ల నుంచి ప్రజలు బయటికి వెళ్లలేకపోతున్నారని తెలిపారు. దుర్వాసనతో బతుకమ్మ కుంట కాలనీలు ఉన్నాయన్నారు. అదేవిధంగా వార్డు కార్యాలయం దగ్గర ఉన్న పార్క్ 4 ఏండ్లుగా మూసివేసి ఉన్నదని.. జీహెచ్ఎంసీ అధికారులు పార్క్ ను ఓపెన్ చేసి నిరంతరం పరిశుభ్రంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కరెంట్ ట్రాన్స్ ఫార్మర్ల స్థంభాల దగ్గర ఫెన్సింగ్ లేకపోవడంతో విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని.. వెంటనే అధికారులు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. సామాజిక కమ్యూనిటి హాల్‌ను శంకుస్థాపన చేసి వదిలేసారని.. త్వరితగతినా నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నుండి, డ్రయినేజీ మ్యాన్ హెూల్స్ ప్రమాదాల నుంచి ప్రజల ప్రాణాలను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హస్మీబాబు, జిల్లా కార్యదర్శి జావెద్ నాయకులు క్రాంతి,జాజుల రవి, వేణు, శ్రీను, బస్తీ ప్రజలు,యువత పాల్గొన్నారు.

రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి..



- మెడికల్ క్యాంప్ కో- కన్వీనర్ కల్పనా దత్తా

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

రక్తం మనిషి శరీరానికి ఇంధనం లాంటిదని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ శాఖ మెడికల్ క్యాంపు కోకన్వీనర్ కల్పనాదత్త అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ.. మన జీవన విధానం, పౌష్టికాహార లోపం, వ్యాధి నిరోధక శక్తి మందగించడం, ప్రమాదాల్లో గాయపడి రక్తస్రావం ఏర్పడినప్పుడు రక్తం కొరత ఏర్పడుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు, క్యాన్సర్ చికిత్సలు, తలసేమియా చికిత్స, ప్రసవ సమయంలాంటి ఎమర్జన్సీ సమయంలోనూ రక్తం అవసరం ఉంటుందని. రక్తదానం చేయడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో ఇంకొకరి ప్రాణం కాపాడొచ్చు అన్నారు. ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా రక్తదానం చేసేందుకు ప్రజల్ని చైతన్యపర చడంతో పాటు రక్తదానం చేసే విషయంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి హైదరాబాద్ శాఖ వారు ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తు న్నామన్నారు.కాలేజీలు , సాఫ్ట్‌వేర్ కంపెనీలు, ఎన్.జి.ఒ లకు అవగాహన కలిగించి తద్వారా గత 8 సంవత్సరా లుగా దాదాపు 4000 మందితో రక్త దానం చేయించిన ఘనత ఐఆర్‌సీఎస్ కే దక్కింది అన్నారు. ఒక వ్యక్తి సజీవంగా ఉండాలంటే రక్తం చాలా అవసరమని. రక్తాన్ని దానం చేయడానికి ముందుకొచ్చే వ్యక్తులు నిజ జీవితంలో సూపర్ హీరోలు అన్నారు. డబ్బు మనిషిని రక్షించదు కానీ మీ రక్తం ప్రాణం ఒకరి నిలుపుతుంది అన్నారు.రక్తం దానం చేయండి ప్రాణదాతలు కండి అని పిలుపునిచ్చారు.

గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి



- గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మనాయక్

నవతెలంగాణ-ధూల్ పేట్

రాష్ట్రంలో గిరిజనులకు పది శాతం రిజర్వేషన్ అమలు చేయాల్సిందేనని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మనాయక్ అన్నారు. హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గిరిజన సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎం.బాలు నాయక్ అధ్యక్షత వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడు తూ.. రాష్ట్రంలో గిరిజనులు 10 శాతం ఉన్నారని, గత పదెండ్ల కాలంలో పోరాటం చేసి జీవో నెంబర్ 33ను తీసుకొచ్చారన్నారు. జీవో అమలు చేయకుండా కొంత మంది అధికారులు నిర్లక్ష్యం చేస్తూ కాలయాపన చేస్తు న్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రమోషన్లు రిజర్వేషన్ అమలు చేయకుండా కొంతమంది కోర్టులో చుట్టూ తిరిగి గిరిజనులకు నష్టం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జీవో నంబర్ 33 ను అన్ని శాఖలలో తూచా తప్పకుండా అమలు చేయాలన్నారు. ఇప్పటికి అనేక సంస్థలలో 10 సంవత్సరాల పాటు గిరిజనులు10శాతం నష్టపోయి ఉన్నారని ఆరోపించారు.

జెన్కో, విశ్వ విద్యాలయాలలో ఉన్న గిరిజన ఉద్యోగులకు ప్రమోషన్లు రిజర్వేషన్ ఇవ్వకుండా మోసం చేసే ప్రయత్నం కొనసాగుతున్నదని, ఇది సరికాదన్నారు. ఇదే జరిగితే రాష్ట్రంలో ఉన్న గిరిజన తెగలు అన్ని ఒక్కటై తమ రిజర్వేషన్ అమలయ్యే విధంగా మరో పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. ఇప్పుడు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనగా అభివర్ణిస్తా వస్తున్నదని, 10శాతం రిజర్వేషన్ అమలయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కోర్టుల్లో కూడా ప్రభుత్వమే వాదన వినిపించి పది శాతం రిజర్వేషన్ అమలయ్యే విధంగా చూడాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆంగోత్ కష్ణా నాయక్, సీఐటీయు జిల్లా కార్యదర్శి సభావత్ కిషన్ నాయక్, సీఐటీయు నాయకురాలు మీనా, మహేష్ దుర్గే తదితరులు పాల్గొన్నారు.

'విద్యలో 'శ్రీ'మంతులను చేయడమే లక్ష్యం..



- పాఠశాల పున ప్రారంభంలో డైరెక్టర్ శ్యామ్ వేరా

నవతెలంగాణ-ధూల్ పేట్

'విద్య లో శ్రీ'మంతులుగా తీర్చి దిద్దడం విద్యా శ్రీ లక్ష్యమని ఆ స్కూల్ డైరెక్టర్ శ్యామ్ వేరా అన్నారు. పాఠశాలల పున: ప్రారంభం సందర్భంగా జియాగూడలోని విద్య శ్రీ స్కూల్లో కరస్పాండెంట్ సునీత శ్యామ్ వేరాలతో కలిసి విద్యార్థుల, ఉపాధ్యాయ బృందంతో ప్రత్యేక సరస్వతి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఎస్‌సీలో ప్రతిభను కనబరచిన విద్యార్థులకు సన్మానం, క్రీడా, యోగాలో విజయం సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమానాలు అందజేశారు. అలాగే డెడికేటెడ్‌గా పని చేస్తున్న ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సంస్కృతి సాంప్రదాయ కనుగుణంగా విద్యార్థులకు విద్యాబోధనలందిస్తు విద్యలో రాణిస్తున్నామన్నారు. 35 ఏండ్లుగా విద్యనే ప్రామాణికంగా ముందుకు తీసుకెళ్తూ విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో అధిరోహించేలా తీర్చి దిద్దుతున్నామన్నారు. పదో తరగతిలో 98 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఇప్పటికే రెండు సార్లు రాష్ట్ర ముఖ్యమంత్రుల నుంచి ప్రతిభ పురస్కార అవార్డును అందుకున్నా మన్నారు. లక్ష్మి భూమా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫీజు తగ్గింపుతో పాటు నర్సరీ నుండి పదో తరగతి వరకు స్కాలర్షిప్ లను అందజేస్తూ, ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు, సైన్స్ ల్యాబ్, డిజిటల్ తరగతులు కల్పిస్తున్నామన్నారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఏటా విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్, తెలంగాణ పండుగలైన సంక్రాంతి, దసరా, దీపావళి, రంజాన్, క్రిస్మస్ వేడుకలు, వార్షికోత్సవం, ఆటలు, పాటలు వంటి కార్యక్రమాలతో విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేలా వారి ప్రతిభను ప్రోత్సహిస్తూ తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీనే నమ్ముకున్నా.. చైర్మెన్ పదవి ఇవ్వాలి

- పీసీసీ రాష్ట్ర కార్యదర్శి సంజయ్ కుమార్ యాదవ్




నవతెలంగాణ-సుల్తాన్ బజార్

కాంగ్రెస్‌ను నమ్ముకొని కొన్ని ఏండ్లుగా పనిచేస్తున్న తనకు ఏదైనా కార్పొరేషన్ చైర్మెన్ పదవి ఇవ్వాలని పార్టీ అధిష్టానానికి పీసీసీ రాష్ట్ర కార్యదర్శి సంజయ్ కుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. గురువారం గౌలిగూడలోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. గత 38 ఏండ్లుగా పార్టీని నమ్ముకుని పనిచేస్తున్నాను అని అన్నారు. తమ తల్లిదండ్రులు గతంలో మహారాజ్ గంజ్ ఎమ్మెల్యేగా పోటీ చేశారని గుర్తు చేసుకున్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన జోడోయాత్రలో పాల్గొన్నానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పదవులు ఉన్న వారికే కార్పొరేషన్ చైర్మెన్ పదవులు ఇచ్చారని వాపోయారు. గోషామహల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకున్న సమయంలో పార్టీ అధిష్టానం చెప్పినట్టు పార్టీ కోసం పనిచేశామన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి, పార్టీ రాష్ట్ర ఇన్చార్జి దీప్‌దాస్ మున్షి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క,నగర పార్టీ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌లకు తనకు చైర్మన్ పదవి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గతంలో పార్టీ ఆదేశాల మేరకు ఆయా జిల్లాలో పార్టీ కో-ఆర్డినేటర్‌గా వెళ్లి పార్టీ గెలుపు కోసం కషి చేశామని తెలిపారు.

నగరంలో హైటెక్ వ్యభిచారం గుట్టురట్టు

- మాయమాటలతో వివిధ రాష్ట్రాల నుంచి అమ్మాయిల అక్రమ రవాణా
- ఇద్దరు ప్రధాన నిందితులతోపాటు మరో ముగ్గురి అరెస్టు
- రూ.89వేల నగదు, రెండు కార్లు, మూడు ద్విచక్రవాహనాల స్వాధీనం



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో హైటెక్ వ్యభిచారం గుట్టురట్టయింది. మాయమాటలతో వివిధ రాష్ట్రాల నుంచి అమ్మాయిలను అక్రమ రవాణా చేస్తూ వ్యభిచార గృహాలకు తరలిస్తున్న ఇద్దరు ముఠానాయకులతోపాటు మరో ముగ్గురిని టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.89వేల నగదు, రెండు కార్లు, మూడు ద్విచక్రవాహనా లతోపాటు 18సెల్‌ఫోన్లు, వివిధ బ్యాంక్‌లకు చెందిన 45 డెబిట్, క్రెడిట్ కార్డులు, చెక్‌బుక్స్‌తోపాటు వివిధ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. గురువారం టాస్క్‌ఫోర్సు డీసీపీ రష్మీ పెరుమాళ్ తెలిపిన వివరాల మేరకు అమీర్‌పేట్‌కు చెందిన కే.సూర్యకుమారీ అలియాజ్ వర్షా అంజలీ, కే.విజయ్ శేఖర్‌రెడ్డిలు సులువుగా డబ్బలు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్, వెస్ట్‌బెంగాళ్, తిరుపతి వివిధ ప్రాంతాల నుంచి అమ్మాయిలను మాయమాటలతో అక్రమంగా హైదరాబా ద్‌కు తీసుకొస్తు న్నారు. అనంతరం వారిని అద్దెఇంట్లో పెడుతున్నారు. 2020నుంచి అమ్మాయిలను అక్రమంగా తీసుకొస్తున్న ఇద్దరిపై రాచకొండ, హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలల్లో 16కేసులు నమోదయ్యాయి. ఇద్దరిపై పోలీసులు పీడీ యాక్టు సైతం నమోదు చేశారు. అయినా వారి ప్రవర్తనలో మార్పురాలేదు. జైలు నుంచి బయటకు వచ్చిన ఇద్దరు వారి దందాను విస్తరించారు. వెస్ట్‌బెంగాళ్‌కు చెందిన అర్కోజిత్ ముఖర్జీ, తిరుపతికి చెందిన వేణుగోపాల్ బాలాజీని కమీషన్లపై సబ్‌ఏజెంట్లుగా ఏర్పాటు చేసుకున్నారు. వారి ద్వారా అమ్మాయిలకు వివిధ రాష్ట్రాలనుంచి తరలిస్తున్నారు. అమ్మాయిలకు డబ్బుల ఆశచూపించి వ్యభిచారంలోకి లాగుతున్నారు. ఆన్‌లైన్‌లో కస్టమర్లను బుక్‌చేస్తున్న సుర్యకుమారి, విజయశేఖర్‌రెడ్డి ఆన్‌లైన్‌లోనే డబ్బులు వసూళ్లు చేస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు పంజాగుట్టలోని పార్క్ హెూటల్‌పై దాడులు నిర్వహించారు. నలుగురు ముఠా సభ్యులతోపాటు కే.కార్తిక్ తేజా అనే యువకున్ని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆరుగురు అమ్మాయిలను రక్షించినట్టు డీసీపీ తెలిపారు. యజమానులు ఇంటిని కిరాయికి ఇచ్చేముందు అద్దెకు తీసుకునేవారి వివరాలను సేకరించాలని డీసీపీ సూచించారు. అనుమానితులకు అద్దెకు ఇవ్వరాదని తెలిపారు. ఈ సమావేశంలో వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్సు ఇన్‌స్పెక్టర్ ఇ.జంగయ్య, ఎస్‌లు ఎన్.రంజిత్, జీ.నవీన్, అరవింద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంగీతా బావి...

చిన్నపట్టణంలో పుట్టి పెరిగినా పెద్ద కలలు కన్నారు. టెక్నికల్ రంగంలో తన కంటూ ఓ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ఏ సంస్థతో కలిసి పని చేసినా ప్రారంభం నుండి దాని విజయం చూసే వరకు అహర్నిశలూ శ్రమిస్తున్నారు. నోకియాలో కొత్త ఫీచర్స్ ప్రారంభించడంలో కీలక పాత్ర పోషించారు. పురుషాధిక్యత రాజ్యమేలుతున్న ఈ రంగంలో ఎన్నో విభాగాలకు నాయకత్వం వహిస్తున్నారు. ఎన్నో టీమ్‌లను విజయవంతంగా నడిపిస్తున్నారు. ఈ రంగంలో తిరిగి వర్క్‌లోకి రావాలనుకుంటున్న మహిళల కోసం ఓ ప్రత్యేక ప్రణాళికను రూపొందించిన ఆమెతో సంభాషణ....

మహిళా నాయకులను ప్రోత్సహిస్తాం



మీ బాల్యం ఎలా గడిచింది..?

మహారాష్ట్రలోని షోలాపూర్ అనే చిన్న పట్టణంలో పుట్టి పెరిగాను. చిన్నతనం నుండి పెద్ద కలలు కంటుండేదాన్ని. మా నాన్న సంప్రదాయంగా ఉన్నప్పటికీ పిల్లల విషయంలో ఉదారంగా ఉండేవారు. మా అమ్మ మాకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చేది. దాంతో రెండు భిన్నమైన ఆలోచనల మధ్య పెరిగాను. అయితే నా జీవితంలో చాలా ప్రభావం చూపిన వ్యక్తి మా అమ్మమ్మ. ఆమె నాల్గవ తరగతి వరకు చదువుకుంది. చాలా చిన్న వయసులోనే భర్తను కోల్పోయింది. ఆమె నాతో ఎప్పుడూ 'మీరు ఏం చేసినా, మీకు ఆర్థిక స్వేచ్ఛ ఉండాలి' అని చెప్పేది. మా ఇంట్లో డాక్టర్లు ఎక్కువగా ఉండేవారు. నేను దానికి భిన్నంగా ఇంజనీరింగ్ ఎంచుకున్నాను.

మీరు ఐటీ బూమ్ ప్రారంభంలో మీ కెరీర్‌ని ప్రారంభించినట్టున్నారు..?



మొదట వరంగల్‌లో ఎన్ఐటీలో కంప్యూటర్ ఇంజనీరింగ్‌లో మేజర్‌గా చేరాను. టెక్ పరిశ్రమలో 24 ఏండ్ల పాటు కొనసాగాను. విప్రోలో కొద్ది కాలం పనిచేశాను. అప్పట్లో నోకియా మార్కెట్‌లో ఆధిపత్యం చెలాయిస్తోంది. Symbian ఫోన్‌లతో, యూఎస్‌బీ, బ్లూటూత్ కోర్ స్టాక్‌తో సహా ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌లలో పని చేశాను. అలాగే ఫిన్‌లాండ్‌లో కూడా కొంత కాలం పని చేసి వచ్చాను. ఫిన్‌లాండ్‌లో యూఎస్‌బీ, బ్లూటూత్ ప్రాజెక్టుల్లో పని చేయడం వల్ల హార్డ్‌వేర్, అప్లికేషన్ లేయర్ ఫోక్స్‌తో సహా వివిధ బృందాలతో నేను సమన్వయం చేసుకున్నాను. ఒక ఇంజనీరింగ్ నేను ఉత్పత్తి నిర్వహణ పాత్రకు బాగా సరిపోతానని సంస్థ భావించింది. నాకు కొన్ని ప్రత్యేకమైన బాధ్యతలు ఇచ్చారు.

UIDAIకి ఎలా వచ్చారు..?

ఫిన్‌లాండ్‌లో పని చేస్తున్నప్పుడు బెంగళూరులో పెద్ద కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచన చేశారు. అక్కడ ఉత్పత్తి నిర్వహణ బృందానికి నాయకత్వం వహించడానికి నేను భారతదేశానికి తిరిగి వచ్చాను. అదే సమయంలో UIDAI (యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా) స్పేస్‌లో జరిగిన పరిణామాలను కూడా గమనిస్తుండేదాన్ని. దాంతో నా సొంత పరిశోధన చేయడం ప్రారంభించాను. దాని కోసం ఓ బ్లాక్ రాసుకునేదాన్ని. ఆ తర్వాత UIDAIలో పనిచేసేందుకు కార్పొరేట్ రంగానికి చెందిన వ్యక్తుల నందన్ నీలేకని నుండి సర్క్యులర్ వచ్చింది. వెంటనే అందులో భాగం కావాలనుకున్నాను.



UIDAIతో మీ అనుభవాన్ని వివరించగలరా?

ఇప్పుడు EkStep కోసం చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్, ఆధార్ చీఫ్ ఆర్కిటెక్ట్ ప్రమోద్ నేను చాలా నేర్చుకున్నాను. UIDAIలో నోకియా పాత్ర పోషిస్తుందని నేను గ్రహించాను. కాబట్టి మేము మొబైల్ పరికరంతో మొదటి ఇంటిగ్రేటెడ్ ఫింగర్‌ప్రింట్ సెన్సార్‌ను ప్రారంభించాం. చాలా చిన్న వయసులోనే ఫిన్‌లాండ్‌లోని జట్టుకు నాయకత్వం వహించాను. అయితే ఆ ప్రాజెక్ట్ నిలిపివేయవలసి వచ్చింది. నేను దానిపై సుమారు రెండేండ్లు పనిచేశాను.

స్టార్టప్‌లతో మీ పని గురించి చెప్పండి?

భారతదేశంలో స్టార్టప్ వ్యాపారాన్ని ఇంక్యుబేట్ చేయడం కోసం ప్లేబుక్‌ను రూపొందించడంలో పనిచేసిన బృందంలో నేను భాగమయ్యాను. అది ప్రపంచవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్‌కు మోడల్‌గా మారింది. కాబట్టి మేము మా ప్లేబుక్‌ని మిగిలిన మైక్రోసాఫ్ట్‌తో పంచుకున్నాము. గత మూడేండ్లుగా ఇది కొనసాగుతోంది.

మీ జీవితంలో విప్రో నుండి మైక్రోసాఫ్ట్ వరకు నిర్వచించిన క్షణాలు ఎలా అనిపించాయి?

నేను 0-టు-1 వ్యక్తిని. మొదలుపెట్టిన నాటి నుండి విజయం పొందే వరకు ప్రాజెక్ట్‌లపై పని చేస్తున్నాను. మైక్రోసాఫ్ట్‌లో నా అద్భుతమైన ప్రయాణం పదేండ్ల నుండి సాగుతోంది. ప్రధాన వాణిజ్య అంశాలపై దృష్టి సారించి భారతదేశం కోసం ISV-GTM ప్రోగ్రామ్‌ని స్థాపించాను. ఇంజనీరింగ్, ప్రాడక్ట్ మేనేజ్‌మెంట్, ప్రచారం, మార్కెటింగ్, కేటగిరీ మేనేజ్‌మెంట్ ఇలా ఒక దాని తర్వాత ఒక దానికి బాధ్యతలు చూసుకున్నాను.

ఎవరికైనా ఎంఎన్‌సీలో స్టార్టప్‌ని స్థాపించడం చాలా సవాలుతో కూడుకున్న పని. సత్య(నాదెళ్ల)తో సహా భారతదేశం, ఆసియా, అలాగే ప్రపంచ స్థాయిలలోని నాయకత్వం మా చొరవకు మద్దతు ఇచ్చింది. ప్లేబుక్ రచనలను ప్రయోగాలు చేసి నిరూపించమని వారు మమ్మల్ని ప్రోత్సహించారు.



మీ ప్రస్తుత బాధ్యతలు ఏమిటి?

ప్రస్తుతం నేను మొత్తం డిజిటల్ స్థానిక వ్యాపార యూనిట్‌ను పర్యవేక్షిస్తున్నాను. ఇంతకు ముందు ప్రారంభ దశ స్టార్టప్‌లపై దృష్టి సారించి స్టార్టప్ వ్యాపారాన్ని నిర్వహించాను. ఇప్పుడు ప్రారంభ దశ వెంచర్ల నుండి ఐపీఓలను లక్ష్యంగా చేసుకునే వారి వరకు విస్తరించి ఉన్నాయి. స్థూలంగా మా వద్ద మూడు ప్రోగ్రామ్‌లు ఉన్నాయి. ప్రారంభ దశ, పెరుగుదల, యునికార్న్ వెంచర్లు, వీటిలో భారతదేశంలో 100 కంటే ఎక్కువ యునికార్న్‌లు ఉన్నాయి. భారతదేశం, దక్షిణాసియా కోసం ఈ మొత్తం వ్యాపార యూనిట్ P&Lకి జవాబుదారీగా ఉన్నాను.

టెక్నికల్ రంగంలోకి వస్తున్నప్పటికీ చాలా మంది మహిళలు నాయకత్వ స్థాయికి రావడంలేదు దీనికి కారణం?


మహిళ కెరీర్ సైకిల్ పరిశీలిస్తే పదోన్నతి పొందడం, మరిన్ని బాధ్యతలు తీసుకోవడం వంటి సరైన స్థాయికి వచ్చే సరికి వివాహం చేసుకుని పిల్లలను కలిగి ఉంటారు. దాంతో అనివార్యంగా కొంత విరామం అవసరమవుతుంది. అయితే నేడు మైక్రోసాఫ్ట్ ఇండియా లీడర్‌షిప్ టీమ్ మిక్స్‌ని చూస్తే పురుషులతో పోలిస్తే మహిళలే ఎక్కువ మంది ఉన్నారు.

మీరు ఈ కార్యక్రమాల గురించి వివరించగలరా?

మాతృత్వం లేదా వివిధ కారణాల వల్ల విరామం తీసుకున్న మహిళా నాయకులను మేము ప్రోత్సహిస్తాం. కెరీర్ పరంగా వారు ఏమి ఆలోచిస్తున్నారో అర్థం చేసుకోవడానికి మేము వారిని కలుస్తాం. మైక్రోసాఫ్ట్ పూర్వ విద్యార్థులు, విరామం తీసుకున్న మహిళలు, ప్రాథమికంగా కార్పొరేట్ జీవితాల్లోకి తిరిగి రావాలనుకునే ఇతర మహిళా నాయకులతో చాలా లోతుగా నిమగ్నమయ్యే ప్రోగ్రామ్ ప్లాన్ చేశాం.

ఎవరికి అవసరం?

ముఖ్యంగా మహిళల విషయంలో క్యాల్షియం పాత్ర చాలా ప్రధానమైంది. 25 నుంచి 50 సంవత్సరాల వయస్సు ఉన్న మహిళలకు రోజుకు 1,000 ఎంజీ కాల్షియం అవసరం. 50 ఏండ్లు పైబడిన మహిళలయితే.. రోజుకు 1,000-1,200 ఎంజీ వరకు క్యాల్షియం తీసుకోవాల్సి ఉంటుంది. 25 నుంచి 70 ఏండ్లున్న పురుషులకు రోజుకు 1,000 ఎంజీ కాల్షియం కావాల్సి ఉంటుంది.



అదే 70 ఏండ్లు పైబడిన వాళ్ళకైతే రోజుకు 1,000-1,200 ఎంజీ కాల్షియం అవసరం. క్యాల్షియం ట్యాబ్లెట్స్ పరగడుపున అస్సలు వేసుకోకూడదు. కచ్చితంగా భోజనం తర్వాతనే తీసుకోవాలి. అయితే క్యాల్షియం ట్యాబ్లెట్స్‌లో రెండురకాలుంటాయి.

వీటిలో క్యాల్షియం మాత్రమే ఉండే ట్యాబ్లెట్స్. ఒకరకం అయితే , క్యాల్షియం తోపాటు విటమిన్ డి ఉండే టాబ్లెట్స్ మరోరకం. ప్రతి మనిషికి ప్రతిరోజూ రెండువేల ఇంటర్నేషనల్ యూనిట్ల విటమిన్ డి అవసరమవుతుంది.

క్యాల్షియం ట్యాబ్లెట్ మాత్రమే వాడుతున్నప్పుడు డి విటమిన్ లోపం ఉంటే ఆ ట్యాబ్లెట్ పనిచేయదు. కాబట్టి విటమిన్ డి పరీక్ష చేయించుకొని నార్మల్ ఉంటే క్యాల్షియం ట్యాబ్లెట్ ఒక్కటే వాడొచ్చు.

ఎముకలు బలహీనంగా ఉండేవాళ్ళు మాత్రమే క్యాల్షియం ట్యాబ్లెట్స్ వాడాల్సి ఉంటుంది.

మెనోపాజ్ వయసులో ఉన్న మహిళలకు మాత్రమే క్యాల్షియం ట్యాబ్లెట్స్ వాడాల్సి ఉంటుంది. ఇతరులు కొన్ని సందర్భాల్లో మాత్రమే వాడాల్సి వస్తుందని నిపుణులు చెబుతున్నారు.

జులై రెండో వారంలో రాష్ట్ర బడ్జెట్

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో శ్వేతపత్రాన్ని ప్రకటించింది. ఈ అప్పుకు నెలకు రూ.1,700 కోట్ల నుంచి రూ.1,800 కోట్ల వరకూ వడ్డీలు చెల్లించాల్సి వస్తోంది. వెరసి ఖజానాపై విపరీతమైన భారం పడుతోంది. ఇదిగాక ఆగస్టు 15 నాటికి రైతులకు రుణమాఫీ చేసి తీరాలని సీఎం రేవంత్ నిర్ణయించారు. 'స్థానిక సంస్థల ఎన్నికల' నేపథ్యంలో ఎట్టి పరిస్థితుల్లోనూ దాన్ని ఆపకూడదని ఆయన భావిస్తున్నారు. ఇందుకోసం రూ.35 వేల కోట్లు కావాలని అధికారులు సీఎంకు తెలిపారు. ఇలాంటి ప్రతిష్టాత్మక పథకాలకు పూర్తి స్థాయి బడ్జెట్‌లో నిధులు కేటాయించాల్సి ఉంటుంది. ఆసరా పింఛన్లు రూ.4 వేలకు పెంపు, రైతు భరోసా తదితరాలను అమలు చేయటంలో జాప్యం చోటు చేసుకోవటంతో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ఒకింత గుర్రుగా ఉన్నారు. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఎనిమిది సీట్లు గెలవటానికి ఈ అంశాలు కొంతలో కొంత ఉపయోగపడ్డాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వీలైనంత త్వరగా రైతు భరోసా, రైతు రుణ మాఫీ హామీలను అమలు చేయటం ద్వారా 'స్థానిక సమరం'లో మరింతగా సత్తా చాటాలని సీఎం రేవంత్... తన సన్నిహితులతో చెప్పినట్టు సమాచారం. ఈ క్రమంలోనే ఈనెల 18న నిర్వహించబోయే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పూర్తి స్థాయి బడ్జెట్‌తోపాటు రైతు రుణమాఫీపై చర్చించి పలు కీలక నిర్ణయాలను వెలువరించనున్నారని ఓ ఉన్నతాధికారి వివరించారు. బడ్జెట్ కసరత్తులు అనుకున్నంత వేగంగా పూర్తయితే జులై రెండో వారంలో, లేదంటే ఆ నెల మూడో వారంలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహించే అవకాశముందని ఆయన అభిప్రాయపడ్డారు.

రాష్ట్రంలో మహిళాశక్తి క్యాంటీన్లు

(మొదటిపేజీ తరువాయి)

సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న సీఎం ఆదేశాల మేరకు అన్ని ప్రధాన కార్యాలయాలు, కలెక్టరేట్లు, పర్యాటక ప్రాంతాలు, దేవాలయాలు, బస్టాండ్‌లు, పారిశ్రామిక ప్రాంతాల్లో మహిళా సంఘాల నిర్వహణలో ప్రత్యేకంగా క్యాంటీన్‌లను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఇప్పటికే, "అన్న" క్యాంటీన్ల పేరుతో కేరళలో, దీదీ కా రసోయ్ అనే పేరుతో బెంగాల్‌లో నడుస్తున్న క్యాంటీన్‌ల పని తీరుపై అధ్యయనం చేసినట్టు వివరించారు. రానున్న రెండేండ్లలో కనీసం 150 క్యాంటీన్లను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. ఈ క్యాంటీన్‌ల నిర్వహణను గ్రామైఖ్య సంఘాలకు అప్పగించనున్నట్టు తెలిపారు. క్యాంటీన్ నిర్వహణపై ఆ సంఘాలకు ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. క్యాంటీన్‌ల పనితీరు, నిర్వహణ, వీటి ఏర్పాటుకు ఎంత విస్తీర్ణంలో స్థలం అవసరం, తదితర అంశాలపై రోడ్ మ్యాప్ రూపొందించాల్సిందిగా గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్‌ను సీఎస్ ఆదేశించారు. ఈ సమావేశానికి రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, ఆరోగ్యశాఖ కమిషనర్ కర్ణన్, దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, టూరిజంశాఖ డైరెక్టర్ నిఖిల, టూరిజం కార్పొరేషన్ ఎండీ రమేష్ నాయుడు, తదితరులు హాజరయ్యారు.


317జీవోపై ఎస్సీ ఎస్టీ గురుకులాల ఉపాధ్యాయ సంఘాలతో సీతామహాలక్ష్మి భేటీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

317జీవో అమలు, ప్రమోషన్లు, బదిలీలు, నూతనంగా అపాయింట్‌మెంట్ ఆర్డర్‌లు తదితర అంశాలపై ఎస్సీ, ఎస్టీ గురుకులాల కార్యదర్శి సీతామహాలక్ష్మి ఉపాధ్యాయ సంఘాలతో భేటీ అయిందని ఉపాధ్యాయుల అభిప్రాయాలను తెలుసుకున్నది. త్వరలో తమ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఉపాధ్యాయులకు హామీ ఇచ్చినట్టు టిగార్యా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి నారాయణ, మధుసూదన్ తెలిపారు. జులై ఒకటి వరకు సమస్యలన్నీ పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)



సమస్యను పరిష్కరించాలి. గత మూడేండ్లుగా రాష్ట్రంలో వ్యవసాయ ప్రణాళికలు ప్రకటించలేదు. ఫలితంగా రైతులు ఏ పంటలు వేయాలో స్పష్టత లేక తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికైనా తక్షణమే వ్యవసాయ ప్రణాళిక ప్రకటించాలి. రాష్ట్రమంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటన ప్రకారం ఈ ఖరీఫ్‌లో 70 లక్షల ఎకరాల్లో పత్తి, 60 లక్షల ఎకరాల్లో వరి పండించబోతున్నారు. అంటే పప్పులు, నూనెలు, ముతకధాన్యాలకు కేవలం 10 లక్షల ఎకరాలే మిగులుతాయి. ఇవి అనేక సమస్యలకు దారితీస్తాయి. అందుకే రాష్ట్ర ప్రభుత్వం తక్షణం వ్యవసాయ ప్రణాళిక ప్రకటించి, రైతులకు తగిన సూచనలివ్వాలి. గత రెండేండ్లుగా రాష్ట్రంలో పంటల బీమా సౌకర్యం లేదు. ప్రీమియం మొత్తం ప్రభుత్వమే చెల్లించేవిధంగా పంటల బీమాను అమలు చేయాలి. సన్నధాన్యానికే కాకుండా దొడ్డు ధాన్యానికి కూడా బోనస్ ఇవ్వాలి. ఇతర పంటలకు కూడా బోనస్ వర్తింపచేయాలి.'అని సీపీఐ(ఎం) కోరింది. 'ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూ.రెండు లక్షల వరకు రుణాన్ని ఏకకాలంలో మాఫీ చేయాలి. రుణమాఫీ వెంటనే అమలుచేయగలిగితే వానాకాలం సాగు పెట్టుబడికి రైతులకు ఉపయోగం జరుగుతుంది. లేకుంటే రైతులు ప్రయివేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకోవాల్సి వస్తుంది. ఆగస్టులోనే రుణమాఫీ చేయాలనుకుంటే ఇప్పుడున్న అప్పులతో నిమిత్తం లేకుండా రైతులకు కొత్తగా రుణాలివ్వాలి. లీడ్ బ్యాంక్ ఇందుకనుగుణంగా రుణ ప్రణాళిక ప్రకటించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి.'అని సీపీఐ(ఎం) సూచించింది.

'రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. గత బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉద్యోగుల సప్లిమెంటరీ బిల్లులు, గ్రాట్యూటీ, ప్రభుత్వ జీవిత బీమా, జీపీఎఫ్, సరెండర్ లీవ్స్, కమ్యూటేషన్ వంటి బిల్లులు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు నుంచి తొమ్మిది నెలల వేతనం, మున్సిపల్ కార్మికులకు మూడు నెలలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఐదు నెలల బకాయిలు, వైద్యరంగంలో 104 ఉద్యోగులకు ఎనిమిది నెలల బకాయిలున్నాయి.'అని సీపీఐ(ఎం) పేర్కొంది.

'షెడ్యూల్డ్ ఎంప్లాయిస్ పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల వేతనాల సమస్య తీవ్రంగా ఉంది. కావున ప్రభుత్వం తక్షణమే వేతనాలు చెల్లించి, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి. కనీసవేతనాల డ్రాఫ్ట్ జారీలో జరిగిన లోపాలను సరిదిద్ది, పెరుగుతున్న ధరలకనుగుణంగా జీతాలను రాష్ట్ర ప్రభుత్వం సవరించాలి. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై న్యాయవిచారణ జరిపించాలి'అని కేంద్ర ప్రభుత్వాన్ని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది.

అఫిడవిట్లను పరిశీలించాకే విచారణ

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని బూర్గుల రామకృష్ణారావు భవన్(బీఆర్‌కే)లో మీడియాతో స్వల్ప వ్యవధిలో ఆయన చిట్‌చాట్ చేశారు. గురువారం హైడ్రాలజీ శాఖ అధికారులను విచారించినట్టు తెలిపారు. బ్యారేజీలో ఎక్కువగా నీటిని నిల్వ చేసినందు వల్లే సమస్య వచ్చిందని నిపుణులు చెప్పినట్టు వివరించారు. విజిలెన్స్ విభాగం నివేదికను సైతం కోరినట్టు చెప్పారు. సాంకేతిక అంశాల అనంతరమే ఆర్థిక అంశాలపై దృష్టిసారిస్తామన్నారు. అంచనాలు, రుణాలు, వడ్డీ రేట్లు తదితర విషయాలను అధ్యయనం చేస్తామన్నారు. ఇదిలావుండగా వ్యక్తులతోపాటు ఇతర రూపాల్లో కూడా జస్టిస్ ఘోష్ కమిషన్ సమాచారం సేకరిస్తున్నట్టు తెలిసింది. అలాగే ఆకస్మిక పర్యటనలు చేసేందుకు సైతం సిద్ధమవుతున్నదని సమాచారం.

గ్రేస్ మార్కులు తొలగిస్తాం

న్యూఢిల్లీ : నీట్ పరీక్ష సందర్భంగా సమయం కోల్పోయారనే కారణంతో 1563మంది విద్యార్థులకు కలిపిన గ్రేస్ మార్కులను ఉపసంహరించుకుంటామని కేంద్రప్రభుత్వం గురువారం సుప్రీంకోర్టుకు తెలియజేసింది. వారిలో పరీక్ష తిరిగి రాసేందుకు సిద్ధమైన విద్యార్థులకు జూన్ 23న పరీక్ష నిర్వహించే అవకాశం వుందని తెలిపింది. ఈ విద్యార్థులకు గ్రేస్ మార్కులు కలపకుండా వారికి వచ్చిన ఒరిజినల్ స్కోర్‌ను తెలియజేస్తామని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన వెకేషన్ బెంచ్‌కు కేంద్రం తెలియజేసింది. పరీక్ష రాయడానికి అవసరమైన 3.2 గంటల సమయాన్ని వారికి అనుమతించలేదనే కారణంతో నార్మలైజేషన్ ఫార్ములా ప్రాతిపదికన 1563మంది అభ్యర్థులకు గ్రేస్ మార్కులు కలపడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై కోర్టు విచారణ జరుపుతోంది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ఏర్పాటు చేసిన కమిటీ సిఫారసు మేరకు ఈ గ్రేస్ మార్కులు కలిపారు. ఈ చర్యపై పెద్దఎత్తున విద్యార్థులు ఆందోళనలు చేశారు. దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తం కావడంతో ఎన్‌టిఎ మరో కమిటీని నియమించింది. ఈ కమిటీ ఈ నెల 10, 12 తేదీల్లో చర్చలు జరిపింది. కేంద్రం తరపున వాదనలు వినిపిస్తున్న న్యాయవాది కనూ అగర్వాల్ మాట్లాడుతూ, గ్రేస్ మార్కులు కలపడం వల్లనే ఈ ఆందోళనకర పరిస్థితి ఎదురైందని కమిటీ అభిప్రాయపడినట్లు చెప్పారు. అసలు ప్రయత్నం చేయని ప్రశ్నలకే ఈ గ్రేస్ మార్కులు పరిమితం చేశారు. మే 5న జరిగిన పరీక్షలో పొందిన గ్రేస్ మార్కులు కలపకపోయినప్పటికీ, తిరిగి పరీక్ష రాయడానికి ఇష్టపడని బాధిత విద్యార్థుల వాస్తవ మార్కులను వెంటనే ప్రకటించాలని కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. 1563 మంది అభ్యర్థుల్లో తిరిగి పరీక్ష రాసే అభ్యర్థులకు కొత్తగా వచ్చిన మార్కులనే పరిగణనలోకి తీసుకుంటామని, ముందు పరీక్ష నాటి మార్కులను రద్దు చేస్తారని కోర్టు తెలిపింది. తిరిగి పరీక్ష ఎప్పుడు నిర్వహించేది తేదీ కూడా ఈ రోజే చెబుతామని ఎన్‌టీఏ తరపు న్యాయవాది నరేష్ కౌశిక్ అంతకుముందు తెలిపారు.

జూన్ 23న పరీక్ష నిర్వహించి, 30న ఫలితాలు ప్రకటిస్తామని ఆ తరువాత ఎన్‌టీఏ ప్రకటించింది. జులై 6 నుంచి జరగాల్సిన కౌన్సెలింగ్ సెషన్‌కు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా జాగ్రత్తలు తీసుకుంటామని ఎన్‌టీఏ తెలిపింది. గ్రేస్ మార్కులపై దాఖలైన పిటిషన్లను బెంచ్ విచారించింది. ప్రశ్నాపత్రం లీక్‌ల ఆరోపణలపై స్పందనను రెండు వారాల్లోగా దాఖలు చేయాలని కోర్టు ఎన్‌టిఎను ఆదేశించింది. పది మంది అభ్యర్థులు దాఖలు చేసిన మరో పిటిషన్‌ను విచారించిన కోర్టు, విచారణను జులై 8కి వాయిదా వేసింది.

ఎన్డీఏలో యూసీసీ మంట

(మొదటిపేజీ తరువాయి)

ఆయన చెప్పారు. యూసీసీ అమలును బీజేపీ ఎన్నికల మ్యానిఫెస్టో పార్టీ ఎజెండాగా చేర్చిన విషయం తెలిసిందే.

యూసీసీపై 2017 నుండి తమ పార్టీ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని బీజేపీకి జేడీయూ గుర్తు చేస్తోంది. ఆ సంవత్సరం యూసీసీపై బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ లా కమిషన్‌కు తమ అభిప్రాయాన్ని లిఖితపూర్వకంగా తెలియజేశారు. 'యూసీసీని తీసుకురావాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అయితే అలాంటి అంశాలపై విస్తృత ఏకాభిప్రాయం ద్వారానే నిర్ణయాలు తీసుకోవాలి తప్పించి ఏకపక్షంగా రుద్దకూడదు' అని లా కమిషన్‌కు సమర్పించిన లేఖలో నితీష్ తెలిపారు. వేర్వేరు మతాలు, విభిన్న జాతుల కోసం చట్టాలతో, పాలనాపరమైన సూత్రాలతో సున్నితమైన సమతూకం పాటిస్తున్న దేశం మనదని నితీష్ వివరించారు. యూసీసీని రుద్దేందుకు చేసే ఏ ప్రయత్నమైనా సామాజిక ఘర్షణకు దారితీస్తుందని, మత స్వేచ్ఛకు సంబంధించి రాజ్యాంగం కల్పించిన గ్యారంటీపై నమ్మకాన్ని వమ్ము చేస్తుందని ఆయన తెలిపారు. లా కమిషన్ పంపిన ప్రశ్నావళిపై నితీష్ కుమార్ ఆ సమయంలో అభ్యంతరం వ్యక్తం చేశారు. నిర్దిష్ట పద్ధతిలో స్పందించేలా సమాధానాలు ఇచ్చే వారిపై ఒత్తిడి చేసే విధంగా ఆ ప్రశ్నావళిని రూపొందించారని ఆయన విమర్శించారు.

మెగా డీఎస్సీపై తొలిసంతకం

(మొదటిపేజీ తరువాయి)

అజయ్‌జైన్, శ్రీలక్ష్మి, పీఎస్ఆర్ ఆంజనేయులు, సునీల్‌కుమార్, కేవీవీ సత్యనారాయణ తదితరులు చంద్రబాబు రాగానే సచివాలయం మొదటి బ్లాక్ వద్దకు పరుగులు పెట్టారు. వీరిని కలిసేందుకు సీఎం కార్యాలయం అనుమతించకపోవడంతో వెనుతిరిగారు.

బాబుకు రాజధాని రైతుల స్వాగతం

ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబుకు స్వాగతం చెప్పడానికి రాజధాని రైతులు భారీగా తరలివచ్చారు. ఉండవల్లిలోని తన నివాసం నుంచి వెలగపూడి సచివాలయానికి బయల్దేరిన చంద్రబాబుకు సీడ్ యాక్సెస్ రోడ్‌లో దారి పొడవునా పూలు చల్లుతూ స్వాగతించారు. అమరావతికి మళ్లీ మంచి రోజులు వచ్చాయని హర్షం వ్యక్తం చేశారు. క్రేన్ సాయంతో భారీ గజమాల వేసి తమ అభిమానం చాటుకున్నారు. దారి పొడవునా రైతులకు అభివాదం చేస్తూ సీఎం ముందుకు సాగారు.

'మానవాళి'పై ఇజ్రాయిల్ దాడి @250 రోజులు

(మొదటిపేజీ తరువాయి)

జర్నలిస్టులు ఉన్నారు.. గాజాకు వెళ్లే అన్ని రహదారులను దిగ్బంధించడంతో పాటు ఆహారంతో సహా సామాగ్రి పూర్తిగా నిలిచిపోయింది. దీంతో ఇప్పటివరకు 33 మంది ఆకలితో మరణించారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారిక నివేదిక వెల్లడించింది. మతుల్లో 70 శాతం మంది మహిళలు, చిన్నారులే. ఇప్పటి వరకు ఇజ్రాయిల్ 79,000 టన్నుల పేలుడు పదార్థాలను గాజాపై వేసింది. ప్రధాన ఆసుపత్రులు, ప్రార్థనా స్థలాలు ధ్వంసమయ్యాయి. 206 రక్షిత భవనాలు కూడా నేలమట్టమయ్యాయి. 17,000 మంది పిల్లలు తమ తల్లిదండ్రులను కోల్పోయారు. గాజాపై ఇజ్రాయిల్ దాడి చేసిన మొదటి నెలల్లో లైంగిక హింస కూడా జరిగిందని యుఎన్(ఐక్యరాజ్యసమితి) నిపుణులు తెలిపారు. ఇజ్రాయిల్ చేసిన ఈ దాడిని మానవాళికి వ్యతిరేకంగా చేసిన నేరంగా యుఎన్ నివేదిక పేర్కొంది. ఇజ్రాయిల్ చేస్తున్న ఆరోపణలను ఖండించింది. దాడి ప్రారంభమైన అక్టోబర్ 7, 2023 నుండి సంవత్సరం చివరి వరకు జరిగిన సంఘటనలను బందం పరిశీలించింది. గాజాలో కాల్పులను వెంటనే నిలిపివేయాలన్న ఐక్యరాజ్యసమితి తీర్మానానికి సంబంధించి హమాస్ ప్రతిపాదనను బ్లింకెన్ పరిశీలిస్తుందని అమెరికా విదేశాంగ మంత్రి ఆంథోనీ బ్లింకెన్ తెలిపారు. కొన్ని ప్రతిపాదనలు ఆచరణ సాధ్యం కానివని, పూర్తి కాల్పుల విరమణ, గాజా నుంచి ఇజ్రాయిల్ సైన్యాన్ని పూర్తిగా ఉపసంహరించుకోవడం వంటి ప్రతిపాదనలను హమాస్ ముందుంచినట్లు సమాచారం. హమాస్ మరియు పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ మధ్యవర్తిత్వ చర్చలకు నాయకత్వం వహిస్తున్న ఖతార్ మరియు ఈజిప్ట్ ద్వారా మార్పులను ప్రతిపాదించాయి.

మత్స్యకారుల జీవితాల్లోని సంఘర్షణతో రేవు



వంశీ రామ్ పెండ్యాల, అజయ్, స్వాతి భీమిరెడ్డి, ఏపూరి హరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'రేవు'. ఈ చిత్రాన్ని సంహిత్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై డా. మురళీ గింజుపల్లి, నవీన్ పారుపల్లి సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

సినిమా ప్రొడక్షన్ పర్యవేక్షకులుగా ఫిలిం జర్నలిస్ట్ ప్రభు, ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా ఫిలిం జర్నలిస్ట్ పర్వతనేని రాంబాబు వ్యవహరిస్తున్నారు. హరినాథ్ పులి దర్శకుడు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.

గురువారం ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ పర్వతనేని రాంబాబు పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలో సినిమా పర్యవేక్షకులు, ఫిలిం జర్నలిస్ట్ ప్రభు మాట్లాడుతూ, 'సముద్రతీర ప్రాంతంలో చేపలు పట్టడమే జీవనాధారంగా బతికే మత్స్యకారుల జీవితాల్లోని సంఘర్షణ చూపించే చిత్రమిది. చాలా సహజంగా సినిమా సాగుతుంది. మూవీలో ఎమోషన్ ఆకట్టుకుంటుంది. ఆర్టిస్టుల నేచురల్ పర్‌ఫార్మెన్స్ చేశారు. దర్శకుడు హరినాథ్ పులి చిన్న ఎంతో క్లారిటీగా ఆకట్టుకునేలా సినిమాను రూపొందించాడు. ఈ సినిమా చూసి ప్రొడ్యూసర్ మురళీ గింజుపల్లి చాలా హ్యాపీగా ఫీలయ్యారు. మేమంతా ఈ సినిమా చూసి ఎలాంటి అనుభూతికి లోనయ్యామో...అదే అనుభూతిని రేపు మీరంతా థియేటర్‌లో చూస్తూ పొందుతారు. సినిమా రిలీజ్‌కు రెడీగా ఉంది' అని తెలిపారు.

'మంచి కంటెంట్ ఉన్న చిత్రమిది. డాక్టర్ మురళీ గింజుపల్లి నాకు నుంచి మంచి మిత్రులు. మేము చెప్పిన వెంటనే సినిమాను ప్రొడ్యూస్ చేస్తామంటూ ముందుకొచ్చారు. సంహిత్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో మరిన్ని మూవీస్ ప్రొడ్యూస్ చేయాలని, ఆయనతో మా ట్రావెల్ కొనసాగాలని కోరుకుంటున్నాం' అని ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ పర్వతనేని రాంబాబు చెప్పారు. నిర్మాత డా.మురళీ గింజుపల్లి మాట్లాడుతూ, 'నేను యూఎస్‌లో ఉంటాను. సినిమాలంటే ప్యాషన్. మా సంస్థ ద్వారా మొదట ఒక మంచి సినిమాతో అడుగుపెట్టాలని కోరుకున్నాను. ఈ సినిమా కాపీ చూశాక నేను చాలా ఎగ్జైట్ అయ్యాను. మంచి మూవీ. ఈ సినిమా గురించి చెప్పగానే నా స్నేహితుడు నవీన్ పారుపల్లి కూడా మూవీలో భాగమవుతానంటూ ముందుకొచ్చారు' అని అన్నారు.

రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్



హెబ్బా పటేల్, చైతన్య రావ్

చైతన్య రావ్, హెబ్బా పటేల్ జంటగా నటిస్తున్న సినిమా 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్'. ఈ చిత్రాన్ని న్యూ రీల్ ఇండియా బ్యానర్ పై కేకేఆర్, బాలరాజ్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాని ప్రయోగాత్మకంగా ఫ్యూచరిస్టిక్ రొమాంటిక్ కామెడీగా దర్శకుడు బాల రాజశేఖరుని రూపొందించారు.

ఈ సినిమా ఈ నెల 21న వరల్డ్ వైడ్ థియేటర్లలో రిలీజ్ అవుతుంది. ఈ నేపథ్యంలో గురువారం ప్రసాద్ ల్యాబ్స్‌లో చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ని ఘనంగా నిర్వహించారు.

హీరోయిన్ హెబ్బా పటేల్ మాట్లాడుతూ, 'ఈ సినిమాతో ఎగ్జైటింగ్, ఇంట్రెస్టింగ్ జర్నీ చేశాం. మీరంతా థియేటర్స్‌లో చూసి ఆదరిస్తారని కోరుకుంటున్నా' అని అన్నారు.

'ఈ సినిమాని యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్ అందరికీ నచ్చేలా రూపొందించాం. 30 వెడ్స్ 21 చైతన్య రావ్‌ను, కుమారి 21 ఎఫ్ హెబ్బా పటేల్‌ను జంటగా ఈ మూవీలో చూపించడమే ప్రత్యేకత. చైతన్య రావ్‌కు, హెబ్బా పటేల్‌కు డిఫరెంట్ ఇమేజ్‌లు ఉన్నాయి. వారి జంట ఈ మూవీలో ప్రేక్షకులకు కొత్త ఫీల్ కలిగిస్తుంది. వంద కోట్ల సినిమా అయినా పది కోట్ల రూపాయల సినిమా అయినా కంటెంట్ బాగుంటేనే ప్రేక్షకులు చూస్తారు. అలాంటి మంచి కంటెంట్ మా మూవీలో ఉంది. కల్యాణి మాలిక్ పాటలు బ్యూటిఫుల్‌గా కంపోజ్ చేశారు. మంచి రొమాంటిక్ కామెడీ మూవీగా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది' అని దర్శకుడు బాల రాజశేఖరుని చెప్పారు.

హీరో చైతన్య రావ్ మాట్లాడుతూ, 'ప్రతి నటుడికి అన్ని రకాల ఎమోషన్స్ ఉన్న క్యారెక్టర్ చేయాలనే కోరిక ఉంటుంది. నాకు అలాంటి అవకాశం ఈ సినిమా ద్వారా దక్కింది. దర్శకుడు బాలాలో హాలీవుడ్ ఫిల్మ్ మేకింగ్ స్టైల్ ఉంటుంది. ఈ సినిమాలోనూ అది కనిపిస్తుంది. లవర్స్, పెళ్లి చేసుకోబోయే వాళ్లు, పెళ్లి చేసుకున్న కొత్త జంట, పెళ్లై ఇరవై ఏళ్లయిన జంటలు ప్రతి ఒక్కరికీ నచ్చేలా ఈ సినిమా ఉంటుంది. వాళ్లందరికీ రిలేట్ అయ్యే అంశాలుంటాయి' అని చెప్పారు.

నవచిత్రం

సెప్టెంబర్ 27న దేవర రిలీజ్



ఎన్టీఆర్

ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'దేవర'. కొరటాల శివ డైరెక్షన్‌లో ఈ మూవీ అత్యద్భుతంగా, శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో మరో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ కీలక పాత్రను పోషిస్తున్నారు. గురువారం చిత్ర యూనిట్ ఈ మూవీ కొత్త రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేసింది. ప్రేక్షకులకు ఈ హై యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో మంచి సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించటానికి దీన్ని రెండు భాగాలుగా రూపొందిస్తున్నారు.

అందులో తొలి భాగం 'దేవర: పార్ట్ 1' సెప్టెంబర్ 27న తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఎంటైర్ ఇండియాలోని సినీ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఈ పాన్ ఇండియా భారీ చిత్రాన్ని విడుదల చేయటానికి ఇదే కరెక్ట్ డేట్ అని మేకర్స్ భావిస్తున్నారు. తాజా రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్‌తో ఈ చిత్రంపై అంచనాలు మరింతగా పెరిగాయి. ఎన్టీఆర్ పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజన్స్, కొరటాల శివ టేకింగ్‌ను ఎప్పుడెప్పుడు సిల్వర్ స్క్రీన్‌పై చూద్దామా అని ఎన్టీఆర్ అభిమానులు, ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, షైన్ టామ్ చాకో, నరైన్ కీలక పాత్రలను పోషించారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె ఈ సినిమాను నిర్మిస్తున్నారు. శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్, ఆర్.రత్నవేలు సినిమాటోగ్రఫీ, సాబు శిరిల్ ప్రొడక్షన్ డిజైనింగ్ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

ఫ్రెష్ లుక్‌తో హరోం హర



సుధీర్ బాబు

హీరో సుధీర్ బాబు నటించిన తాజా చిత్రం 'హరోం హర'. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు నిర్మించిన ఈ ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్‌కి 'సెహరి' ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహించారు.

ఈ సినిమా నేడు (శుక్రవారం) విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో సుధీర్ బాబు మీడియాతో మాట్లాడుతూ, 'చాలా అథంటిక్‌గా చేసిన కమర్షియల్ సినిమా. ఆడియన్స్‌కి ఓ కొత్త వరల్డ్ చూసిన ఫీల్ వస్తుంది. ట్రైలర్ చూసి మహేష్‌బాబు కూడా ఇదే అన్నారు. వరల్డ్ బిల్డింగ్, బ్యాక్ డ్రాప్ ఫ్రెష్‌గా ఉన్న సినిమాలని ప్రేక్షకులు ఇష్టపడుతున్నారని చెప్పారు. మహేష్ చాలా ఎగ్జైట్‌గా ఉన్నారు. యాక్షన్ సీన్స్ చాలా బావున్నాయని మెచ్చుకున్నారు. నేను చేసిన గన్ స్మిత్ క్యారెక్టర్ చాలా కొత్తగా ఉంటుంది. నాపాత్ర అందరికీ గుర్తుండిపోతుంది. ఇలాంటి బ్యాక్‌డ్రాప్‌తో తెలుగులో ఏ సినిమా రాలేదని నా ఫీలింగ్.

ఇందులో క్యారెక్టర్‌కి డైలాగ్ మ్యానరిజం ఉంటుంది. 'ఇంక సెప్పేదేమ్ లేదు.. 'సేసేదే' అనే డైలాగ్ సినిమాలో చాలా చోట్ల వస్తుంది' అని అన్నారు.

నీ దారే.. నీ కథ



అంజన బాలాజీ, ప్రియతమ్ మంతిని

వంశీ జొన్నలగడ్డ దర్శకత్వంలో సంగీత ఆధారిత కథతో రూపొందిన చిత్రం 'నీ దారే నీ కథ'. ఆకర్షణీయమైన సినిమాటిక్ అనుభవాన్ని ఈ సినిమా అందించనుంది. అభిరుచి, స్నేహం, మన కలలను సాధించాలనే సంకల్పం, తండ్రీ కొడుకుల మధ్య ఉన్న బంధం వంటి అంశాలతో ప్రేక్షకులు భావోద్వేగాల రోలర్‌కోస్టర్‌లా ఫీల్ అవుతారు. నేడు(శుక్రవారం) ఈ సినిమా రిలీజ్ కాన్ను నేపథ్యంలో మేకర్స్ ప్రీమియర్ షోని ప్రదర్శించారు. ఈ షోకి సర్వత్రా ప్రశంసలు దక్కాయి.

ఈ సందర్భంగా దర్శకుడు, నిర్మాత వంశీ జొన్నలగడ్డ మాట్లాడుతూ, 'ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేసినప్పటి నుంచి మమ్మల్ని సపోర్ట్ చేసి ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. టీజర్, ట్రైలర్ చూసిన ప్రతి ఒక్కరు ఈ సినిమా గురించి చాలా పాజిటివ్‌గా మాట్లాడారు. ఇప్పుడు ప్రీమియర్‌లో ఈ సినిమా చూసినవారు బాగుందని ప్రశంసిస్తుంటే చాలా ఆనందంగా ఉంది. ప్రేక్షకులు కూడా ఈ సినిమాని చూసి ఆదరిస్తారని ఆశిస్తున్నాను' అని చెప్పారు.

సినిమా కాదు.. జీవితం



అజయ్ ఘోష్, చాందినీ చౌదరి

అజయ్ ఘోష్, చాందినీ చౌదరి ప్రముఖ పాత్రల్లో నటించిన చిత్రం 'మ్యూజిక్ షాప్ మూర్తి'. ఫ్లై హై సినిమాస్ బ్యానర్ పై హర్ష గారపాటి, రంగారావు గారపాటి నిర్మించారు. శివ పాలడుగు ఈ సినిమాకి కథ, కథనాన్ని అందించి దర్శకత్వం వహించారు. ఈ సినిమా నేడు (శుక్రవారం) విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.

అజయ్ ఘోష్ మాట్లాడుతూ, 'మా చిత్రాన్ని చూసి రిలీజ్ చేసేందుకు ధీరజ్ ముందుకు వచ్చారు. టాలెంట్‌ను గుర్తించి, భుజం తట్టే వాళ్లు నడిపించే వాళ్లు లేకపోతే ముందుకు వెళ్లలేం. ప్రతీ ఒక్కరూ ఈ సినిమాతో కనెక్ట్ అవుతారు. ఏం అవ్వాలను కున్నామో.. ఏం అయ్యామో.. ఏమై మిగిలిపోయామో.. ఈ సినిమా చూసిన తరువాత తెలుస్తుంది. ఈ మూవీ చూసి ఆనందపడతారు. కుమిలిపోతారు. దయానంద్, చాందినీ, ఆమని ఇలా ప్రతీ ఒక్కరూ అద్భుతంగా నటించారు. ఇది సినిమా కాదు.. జీవితం. ఈ సినిమా చూసిన తరువాత ఎవరైనా ఏదైనా సాధిస్తారు. ప్రతీ కుటుంబం చూడాల్సిన సినిమా. అన్ని వర్గాల వారికి ఈ చిత్రం నచ్చుతుంది' అని తెలిపారు.

'కల కనడానికి ఓ వయసంటూ ఉండదు. ఓ లక్ష్యం, కల కనడానికి వయసుతో సంబంధం లేదని చెప్పడమే మా సినిమా ఉద్దేశ్యం' అని చాందినీ చౌదరి చెప్పారు. దర్శకుడు శివ పాలడుగు మాట్లాడుతూ, 'మా చిత్రం అందరికీ వంద శాతం నచ్చుతుంది. స్ఫూర్తిదాయకంగా, ఎమోషనల్‌గా ఉండే చిత్రమిది' అని అన్నారు.

'అజయ్ ఘోష్ ఎంతటి నటులో ఈ చిత్రం చూస్తే అందరికీ తెలుస్తుంది' అని నిర్మాత హర్ష గారపాటి తెలిపారు.

17న రాష్ట్రానికి రానున్న కేంద్రమంత్రి బండి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బాధ్యతలు స్వీకరించిన తర్వాత బండి సంజయ్‌కుమార్ 17న హైదరాబాద్‌కు రానున్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగే సమావేశంలో పాల్గొంటారు. అనంతరం కరీంనగర్ నియోజకవర్గంలో మూడు రోజుల పాటు పర్యటించనున్నారు.

ఏసీబీకి చిక్కిన సీసీఎస్ సీఐ

- కేసును క్లోజ్ చేసేందుకు రూ.15లక్షలు డిమాండ్
- రెండో విడత రూ.3 లక్షలు తీసుకుంటూ..



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఓ కేసు విషయంలో లంచం తీసుకుంటూ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ఏసీబీకి చిక్కాడు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్ బోయిన్‌పల్లికి చెందిన శ్రీమణి రంగస్వామిపై సీసీఎస్‌లో ఓ కేసు నమోదైంది. ఆ కేసును విచారిస్తున్న డిటెక్టివ్ డిపార్ట్‌మెంట్ ఎకనామిక్ అఫెన్స్ వింగ్ టీం 7లో పని చేస్తున్న ఇన్‌స్పెక్టర్ చామకురి సుధాకర్.. కేసును అతనికి అనుకూలంగా క్లోజ్ చేసేందుకు రూ.15 లక్షలు లంచం డిమాండ్ చేశాడు. తొలి విడతగా రూ.5 లక్షలు తీసుకున్నాడు. ఒప్పందం ప్రకారం గురువారం రెండో విడతగా రూ.3 లక్షలు సీసీఎస్ ఎదురుగా ఉన్న పార్కింగ్ ప్లేస్‌లో సీఐ కారులో పెడుతున్న సమయంలో ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అయితే ఏసీబీ అధికారులను చూసిన సుధాకర్ తప్పించుకోవడానికి ప్రయత్నించగా అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి రూ.3 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్‌పై కేసు నమోదు చేసి నాంపల్లి ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు.

స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు అర్హత మార్కుల శాతం తగ్గింపు

- లాంగ్వేజ్ పండితులు, పీడీ, పీఈటీలకు అమలు : విద్యాశాఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు దరఖాస్తు చేసేందుకు వీలుగా అర్హత మార్కుల శాతాన్ని ప్రభుత్వం తగ్గించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో ఉన్న ఉత్తర్వులను సవరించామని తెలిపారు. స్కూల్ అసిస్టెంట్ అన్ని సబ్జెక్టులు, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్, స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజ్ పండిట్, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులకు దరఖాస్తు చేయాలంటే డిగ్రీ లేదా పీజీ సంబంధిత సబ్జెక్టుల్లో కనీసం 45 శాతం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, వికలాంగులకు 40 శాతం మార్కులుండాలని పేర్కొన్నారు. 2015కు ముందు డిగ్రీ లేదా పీజీ ఉత్తీర్ణులైన వారికే ఈ నిబంధన వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను మార్చి 29న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ గడువు ఈనెల 20 వరకు ఉన్నది. జులై 17 నుంచి 31 వరకు ఆన్‌లైన్‌లో డీఎస్సీ రాతపరీక్షలను నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది.

బలవంతంగా నిర్వాసితులైన వారు 120కోట్ల మంది

- ఐక్యరాజ్య సమితి శరణార్థ సంస్థ వెల్లడి

జెనీవా : గతేడాది చివరి నాటికి బలవంతంగా నిర్వాసితులైనవారు రికార్డు స్థాయిలో 11.73కోట్ల మంది ప్రజలు వున్నారని ఐక్యరాజ్య సమితి శరణార్థ సంస్థ గురువారం తెలిపింది. అంతర్జాతీయంగా ప్రధానమైన రాజకీయ మార్పులు చోటు చేసుకోకపోతే ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశముందని హెచ్చరించింది.

వీరందరూ కూడా ఆశ్రయం కోరుతూ వెళ్ళినవారే, శరణార్థులే, అంతర్గత ఘర్షణలు, కుమ్ములాటలతో ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్ళినవారే, వేధింపులు, ఘర్షణలు, హింస ఇంకా ఇతరత్రా కారణాల రీత్యా వీరందరూ తమ స్వదేశాలకు, స్వస్థలాలకు దూరంగా వుంటున్నవారేనని ఐక్యరాజ్య సమితి శరణార్థుల హై కమిషనర్(యుఎన్‌హెచ్‌సిఆర్) ఫిలిపో గ్రాండీ తెలిపారు. ఇలా నిర్వాసితులు కావడానికి ఘర్షణలే ప్రధాన కారణంగా వుంటున్నాయని పేర్కొన్నారు.

బలవంతపు నిర్వాసితుల్లో అంతర్జాతీయంగా నెలకొన్న ధోరణులపై ఒక నివేదికను ప్రచురించింది. గత 12ఏళ్ళ కాలంలో వీరి సంఖ్య పెరుగుతునే వస్తోందన్నారు. ఈ ఏడాది మొదటి నాలుగు మాసాల్లో ఇలా బలవంతంగా స్థానభ్రంశం చెందడమనేది పెరుగుతోందని యుఎన్‌హెచ్‌సిఆర్ అంచనా వేసింది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

నేడు ఐసెట్ ఫలితాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఐసెట్ రాతపరీక్షల ఫలితాలు శుక్రవారం విడుదల కానున్నాయి. ఈ ఫలితాలను కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ) వీసీ వాకాటి కరుణ, ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటలకు హైదరాబాద్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో విడుదల చేస్తారని ఐసెట్ కన్వీనర్ ఎస్ నర్సింహాచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

టెన్త్, ఇంటర్ దూరవిద్య ఫలితాలు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదో తరగతి, ఇంటర్ దూరవిద్య ఫలితాలను తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) డైరెక్టర్ పివి శ్రీహరి గురువారం విడుదల చేశారు. పదో తరగతి దూరవిద్యలో 31,691 మంది పరీక్షలు రాయగా, 16,226 (51.20 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఇంటర్ దూరవిద్యలో 41,668 మంది పరీక్షలు రాస్తే, 21,967 (52.72 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారని వివరించారు. ఈనెల 18 నుంచి 27 వరకు రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రేపు సెర్ఫ్ వార్షిక రుణ ప్రణాళిక విడుదల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ఫ్) సంబంధించి ఎస్‌హెచ్‌జీ బ్యాంకు లింకేజి 2024-25 సంవత్సరం వార్షిక రుణ ప్రణాళికను శనివారం మంత్రి సీతక్క విడుదల చేయనున్నది. ఈ కార్యక్రమం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ లోని దాశరథి ఆడిటోరియంలో జరగనున్నట్టు సెర్ఫ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది.

రక్తదాతలకు శుభాకాంక్షలు

- రాష్ట్ర గవర్నర్ సీ పీ రాధాకష్ణన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నిస్వార్థంగా రక్తదానం చేస్తూ ప్రజల ప్రాణాలను కాపాడుతున్న రక్తదాతలకు రాష్ట్ర గవర్నర్ సీ.పీ.రాధాకష్ణన్ ప్రపంచ రక్తదాతల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఏడాది జూన్ 14న ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గురువారం గవర్నర్ ఒక ప్రకటన విడుదల చేశారు. రక్తదానం చేయడం ఉన్నతమైన, మానవీయమైన కార్యక్రమమని తెలిపారు. స్వచ్ఛంద రక్తదాతల సేవలను వెలకట్టలేనివని కొనియాడారు.

రగ్బీ క్రీడల్లో

ఎంజేపీ విద్యార్థులకు బంగారు పతకం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర స్థాయిలో జరిగిన రగ్బీ ఆటల పోటీల్లో మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల విద్యార్థులు బంగారు పతకాన్ని సాధించారు. ఈ నెల 11 నుంచి 13 వరకు సికింద్రాబాద్ జింఖానా మైదానంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి ఐదో జూనియర్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఎంజేపీ విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. పోటీల్లో పాల్గొన్న క్రీడాకారుల జట్టులో నల్గొండ జిల్లా కొలిముంతల్ పహాడ్ కు చెందిన శ్రీకాంత్, చందు, ఆకాష్ ,మధు, శివ, లింగ స్వామి, హరికృష్ణ, విష్ణు, ఎంజేపీ పోచంపల్లి నుంచి జైవిందర్ పాల్గొన్నారు. వీరిని ఎంజేపీ సొసైటీ సెక్రటరీ బడుగు సైదులు, జాయింట్ సెక్రటరీ జి తిరుపతి అభినందించారు. జట్టు నుంచి నలుగురు విద్యార్థులు జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమని వారు తెలిపారు. విద్యార్థులను ప్రతిభావంతులైన క్రీడాకారులుగా తీర్చిదిద్దిన కోచ్ దాసరి పృథ్వీరాజ్ ను అభినందించారు.

15న ఎస్‌హెచ్‌జీ-బ్యాంకు లింకేజి

వార్షిక రుణ ప్రణాళిక విడుదల

- ముఖ్య అతిథిగా హాజరుకానున్న మంత్రి సీతక్క

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్)కు సంబంధించిన ఎస్‌హెచ్‌జీ -బ్యాంకు లింకేజి 2024-25కు సంబంధించిన వార్షిక ప్రణాళికను డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రంలో 15న విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క హాజరుకానున్నారు. ఆమెతో పాటు కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సెర్ప్ సీఈఓ అనితా రామచంద్రన్, ఎస్ఎల్‌బీ కోఆర్డినేటర్, ఆర్‌బీఐ కోఆర్డినేటర్, నాబార్డు సీజీఎమ్, ఆయా బ్యాంకుల ఉన్నతాధికారులు పాల్గొంటారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌జీలకు రుణాల మంజూరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బ్యాంకు అధికారులకు, బ్రాంచ్ మేనేజర్లకు, జిల్లా అధికారులకు అవార్డులు ఇవ్వనున్నారు.

ఒకటో తరగతిలో 24 వేల మంది చేరిక

- కొనసాగుతున్న బడిబాట

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతిలో 24,082 మంది విద్యార్థులు ప్రవేశం పొందారని సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ మల్లయ్య బట్టు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం రెండోరోజు 10,577 మంది విద్యార్థులు ఒకటో తరగతిలో చేరారని వివరించారు. 12,05,065 మంది విద్యార్థులకు యూనిఫారాలను అంజేశామని పేర్కొన్నారు. గురువారం ఒక్కరోజే 2,47,335 మందికి యూనిఫారాలను ఇచ్చామని తెలిపారు. ఇప్పటి వరకు 17,14,012 మంది విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశామని పేర్కొన్నారు. 12,52,041 మంది విద్యార్థులకు నోట్‌పుస్తకాలను ఇచ్చామని తెలిపారు. 2,33,613 మంది విద్యార్థులకు వర్క్‌బుక్స్‌ను పంపిణీ చేశామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా జయశంకర్ బడిబాట కార్యక్రమం కొనసాగుతున్నదని తెలిపారు.

బుర్రా వెంకటేశం మెయిల్ ఐడీ హ్యాక్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్


గవర్నర్ ముఖ్యకార్యదర్శి, విద్యా, బీసీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం మెయిల్ ఐడీ హ్యాక్‌కు గురైందని అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హ్యాక్‌కు గురైన మెయిల్‌ఐడీ నుంచి వచ్చే మెయిల్స్, వాట్సాప్ సందేశాలకు ప్రతిస్పందించొద్దని సూచించారు. హ్యాకర్లు ఆ మెయిల్‌తో ఎవరినైనా సంప్రదించడానికి ప్రయత్నిస్తే ఆ ఖాతాను బ్లాక్ చేయాలని కోరారు. ఎవరైనా ఆ హ్యాకర్‌ని, నేరస్తుడిని గుర్తించగలిగితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు.


కార్పొరేట్ శక్తుల దుర్మార్గాలను అడ్డుకుందాం


- యూఎస్ కాన్సులేట్ జనరల్ వద్ద పలువురి ఆందోళన
- అరెస్ట్ చేసిన పోలీసులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మానవాళి వ్యక్తిగత గోప్యతను దెబ్బతీస్తున్న కార్పొరేట్ శక్తుల దుర్మార్గపు ప్రయోగాలను అడ్డుకోవాలని పలువురు ఎన్నారైలు పిలుపునిచ్చారు. ఈ మేరకు హైదరాబాద్ నానక్‌రాంగూడలోని యూఎస్ కాన్సులేట్ జనరల్ వద్ద వారు ఆందోళనకు దిగేందుకు ప్రయత్నించారు. వారి ప్రయత్నాన్ని అడ్డుకున్న పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్స్, న్యూరో వెపన్స్ ఎలక్ట్రానిక్ అస్సాల్ట్, ఏఐ విక్టిమ్స్ అనే పదాలు తెలుగు వారికి కొత్త కావచ్చు. కానీ అమెరికా లాంటి సంపన్న దేశాల్లో ఉన్న భారతీయులకు కొత్త కాదని తెలిపారు. వీటి బారిన పడి తాము చాలా ఇబ్బందులకు గురవుతున్నామని వాపోయారు. ఉద్యోగాల కోసం అమెరికా వెళ్లిన భారతీయ సంతతికి చెందిన చాలా మంది ఈ న్యూరో వెపన్స్ ద్వారా అమెరికా నిఘా విభాగాల వేధింపులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.









కేంద్ర మంత్రులుగా బాధ్యతలు స్వీకరిస్తున్న తెలుగు రాష్ట్రాలకు చెందిన ....

మహిళా సంఘం సభ్యురాలు చనిపోతే

రూ.2 లక్షల బీమా

- 15 రోజుల్లో క్లయిమ్ వివరాలు సమర్పిస్తేనే అర్హులు
- లోన్ బీమా పథకం మార్గదర్శకాలు జారీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహిళా సంఘం సభ్యురాలు చనిపోతే రూ.2 లక్షలను మహిళా సంఘం ఖాతాల్లో జమచేసే లోన్ బీమా పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను స్త్రీ నిధి క్రెడిట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జి.విద్యాసాగర్ రెడ్డి గురువారం విడుదల చేశారు. గుండె, రక్త, డయాబెటీస్, కాలేయ, ఊపిరితిత్తులు, మూత్రపిండ సంబంధిత, క్యాన్సర్, అనీమియా, కామెర్లు, ప్రసవ మరణాలు, అపెండెంటీస్, వైరల్ ఫీవర్, హెచ్ఐవీ, పాండమిక్, అల్జీమర్స్, మస్క్యులర్ డిస్ట్రోఫీ వ్యాధులతో మరణించిన వారికి ఈ బీమా వర్తించనున్నది. రోడ్డు, ట్రైన్, విమాన, ఫైర్ ప్రమాదాలు, కరెంట్ షాక్, జంతువుల దాడి, ఉద్యోగ సమయంలో ప్రమాదానికి గురికావడం, క్రీడల్లో ప్రమాదానికి గురికావడం, వరదలు, ప్రకృతివిపత్తులు, పిడుగులు పడిన సందర్భాల్లో మరణించినా, వంద శాతం, యాభై శాతం వైకల్యం పొందినా బీమా వర్తిస్తుంది. ఎస్‌హెచ్‌జీ గ్రూపులో 18 ఏండ్లకు పైబడి ఈ ఏడాది మార్చి 14 వరకు 60 ఏండ్ల లోపు వారికి వర్తిస్తుంది. సభ్యురాలు చనిపోయిన తర్వాత రిజిస్ట్రేషన్ ప్రక్రియలో జాప్యం జరుగకుండా వీఓ/ఎస్ఎల్ఎఫ్ అధికారులు వెంటనే తమ ట్యాబ్‌లలో అప్‌లోడ్ చేయాలి. జాప్యం చేస్తే క్లయిమ్‌ను పరిగణనలోకి తీసుకోరు. మరణంపై ధ్రువీకరించేందుకు సంఘంలోని 80 శాతం సభ్యులు సమావేశం కావాలి. సంబంధిత వీఓ/ఎస్ఎల్ఎఫ్ ఆ సమావేశాన్ని సమన్వయం చేయాలి. మరణ క్లయిమ్‌కు సంబంధించి రికార్డు డిటేయిల్స్‌పై సంఘం సమావేశంలో సమగ్రంగా చర్చ జరగాలి. ఆన్‌లైన్ క్లయిమ్ ఏడు రోజుల్లో ఉన్నతాధికారులకు సమర్పించాలి. అందులో చనిపోయిన సభ్యురాలి మరణ ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, ఇతర గుర్తింపు కార్డు, సంఘం చేసి తీర్మానం, వీఓ/ఎస్ఎల్ఎఫ్ తీర్మానం, చనిపోయిన సభ్యురాలు లోన్ తీసుకున్నప్పటి నుంచి చనిపోయే వరకు ఆమె ఖాతాకు సంబంధించిన లావాదేవీల వివరాలు పొందుపర్చాలి. ప్రమాదాల్లో మరణిస్తే ఎఫ్ఆర్ఐ కాపీ, పోస్టుమార్టం రిపోర్టు, మెడికల్ రిపోర్టు తప్పనిసరి. ఈ క్లయిమ్ క్షేత్రస్థాయిలో స్త్రీనిధి ఏఎమ్ లేదా మేనేజర్ తనిఖీ చేయాలి. ఈ రిపోర్టును రీజనల్ మేనేజర్ పంపిస్తే అక్కడ పరిశీలిస్తారు. అన్నీ సక్రమంగా ఉంటే బీమాకు అర్హురాలు అని స్త్రీనిధి రాష్ట్ర కార్యాలయానికి రీజినల్ మేనేజర్ సిఫారసు చేస్తారు. మూడు రోజుల్లో స్త్రీనిధి రాష్ట్ర కార్యాలయంలో సెటిల్ చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ అంతా 15 రోజుల్లో పూర్తికావాలి. ఈ బీమా వీఓ/ఎస్ఎల్ఎఫ్ యుటిలైజేషన్ సర్టిఫికెట్‌ను సమర్పించాలి.

14 బ్లడ్ బ్యాంకుల అప్ గ్రేడ్

- అధికారులకు మంత్రి దామోదర ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మెరుగైన పనితీరును కలిగిన 14 ప్రభుత్వ రక్తనిధి కేంద్రాల కాంపొనెంట్స్‌ను అప్ గ్రేడ్ చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు ఆదేశించారు. గురువారం హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో ఆయన రాష్ట్రంలోని 63 బ్లడ్ బ్యాంకుల పనితీరు ,నిర్వహణ, బలోపేతంపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో నిర్వహించారు. జూన్ 14న (నేడు) ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అన్ని



జిల్లా కేంద్రాల్లో రక్తదాన ఆవశ్యకతపై అవగాహన సదస్సులను నిర్వహించాలని సూచించారు. రక్తదాన శిబిరాలను నిర్వహించాలని ఆదేశించారు. ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపీఎం)ను ఆధునీకరించనున్నట్టు మంత్రి వెల్లడించారు. ఈ సమీక్షా సమావేశంలో వైద్యారోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టీనా చొంగ్తూ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్.వీ.కర్ణన్, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ హైమావతి, డీఎంఈ డాక్టర్ వాణి, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, ఐపీఎమ్ డైరెక్టర్ డాక్టర్ శివలీల, మెడికల్ అండ్ హెల్త్ అదనపు డైరెక్టర్ డాక్టర్ అమర్‌సింగ్ పాల్గొన్నారు.

శాప్ ఎండీపై కోర్టు ధిక్కరణ కేసు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

శాఖాపరమైన విచారణ పేరుతో 18 ఏండ్లుగా నిలిపేసిన పెన్షన్ బకాయిలను చెల్లించాలనే గత ఉత్తర్వులను అమలు చేయలేదనే కోర్టుధిక్కరణ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో వాదనలు పూర్తి అయ్యాయి. ఈ కేసుకు సంబంధించిన తీర్పును న్యాయస్థానం వాయిదా వేసింది. స్పోర్ట్స్ అథారిటీ వీసీ, ఎమ్‌డీ శైలజా రామయ్యర్ ఉద్యోగి శామీర్‌పేట చెందిన కె దొరారెడ్డి వేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌ను జస్టిస్ ఎస్ నంద విచారించారు. గత 18 ఏండ్లుగా పెన్షన్ బకాయిలను పిటిషనర్‌కు చెల్లించలేదని అతడి తరుపు లాయర్ చెప్పారు. గత ఏడాది హైకోర్టు ఆదేశించినా చెల్లించలేదని తెలిపారు. దీనిపై శాప్ న్యాయవాది స్పందిస్తూ పిటిషనర్ ప్రభుత్వ ఉద్యోగి కాబట్టి పెన్షన్‌ను చెల్లించాల్సింది శాప్ కాదని చెప్పారు. అనంతరం తీర్పును వాయిదా వేస్తున్నట్టు న్యాయమూర్తి వెల్లడించారు.

వినియోగదారుల ఫోరం చైర్మెన్ నియామకంపై పిటిషన్

రాష్ట్ర వినియోగదారుల కమిషన్ అధ్యక్షుడి నియామకంపై నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఇదే వ్యవహారంపై గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలని సూచించింది. హైకోర్టు న్యాయమూర్తిగా చేసిన వ్యక్తికి పరీక్ష అవసరంలేదని సుప్రీంకోర్టు చెప్పిన అంశాన్ని పరిగణనలోకి తీసుకుని తగిన నిర్ణయం తీసుకోవాలని చెప్పింది. రాష్ట్ర వినియోగదారుల కమిషన్ అధ్యక్షుడి పోస్టును భర్తీ చేయకపోవడంపై న్యాయవాది బగ్లేకర్ ఆకాష్‌కుమార్ వేసిన పిల్‌ను చీఫ్ జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.అనిల్‌కుమార్‌లతో కూడిన డివిజన్ బెంచ్ విచారించింది. విచారణను ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది.

విద్యార్థికార్డుల్లో కుల,మతాలొద్దు పిల్‌పై హైకోర్టు విచారణ

పాఠశాలల అడ్మిషన్లు, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లల్లో కుల, మత వివరాలు లేకుండా చేయాలంటూ దాఖలైన పిల్‌ను హైకోర్టు చీఫ్ జస్టిస్ ఆలోక్ అరాదే, జస్టిస్ జె అనిల్ కుమార్లతో కూడిన డివిజన్ బెంచ్ గురువారం విచారించింది. గతంలో పలుసార్లు గడువు ఇచ్చినా కౌంటర్ వేయలేదని ప్రభుత్వాన్ని తప్పుపట్టింది. ఈసారి కేసును వాయిదా వేయబోమని చెప్పింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని చెప్పింది. పాఠశాల అడ్మిషన్, బదిలీ సర్టిఫికెట్లలో తల్లిదండ్రుల కులం, మతం వివరాలు పేర్కొనాలనే నిబంధనను సవాల్ చేస్తూ హైదరాబాద్‌కు చెందిన డివి రామకృష్ణతో పాటు ఇంకొకరు దాఖలు చేసిన 2017లో పిల్‌పై తదుపరి విచారణను జులై రెండుకు వాయిదా వేసింది.

కొనసాగుతున్న ఆర్టీఏ దాడులు

- భద్రతా ప్రమాణాలు పాటించని 61 బడిబస్సులపై కేసులు

నవతెలంగాణ-సిటీబ్యూరో



నిబంధనలను ఉల్లంఘిస్తున్న ప్రయివేట్ పాఠశాలల బస్సులపై ఆర్టీఏ అధికారుల దాడులు కొనసాగుతున్నాయి. రెండ్రోజులుగా గ్రేటర్‌లోని ప్రధాన కూడళ్ల వద్ద రవాణా శాఖ అధికారులు విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. భద్రతా ప్రమాణాలు పాటించని 61 బడి బస్సులపై కేసులు నమోదు చేశారు. ఉదయం 7 నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు తనిఖీలు నిర్వహిస్తున్నారు. గురువారం హైదరాబాద్ జేటీసీ రమేష్ ఆధ్వర్యంలో చేపట్టిన తనిఖీల్లో 23 బస్సులను సీజ్ చేశారు. వాటిలో 18 బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్స్ లేవు. 7 బస్సులకు పర్మిట్ లేకపోవడంతో కేసులు నమోదు చేసి.. బస్సులను స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో ఇప్పటివరకు 48 విద్యాసంస్థల బస్సులపై కేసులు నమోదు చేశారు.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నాలుగు బృందాలు గురువారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఫిట్‌నెస్ లేని, పన్నులు చెల్లించని 38 విద్యాసంస్థల బస్సులపై కేసులు నమోదు చేసి.. స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 84 బస్సులపై కేసులు నమోదు చేశారు. ఈ ఆకస్మిక తనిఖీలు మరింత వేగవంతం చేస్తామని రవాణాశాఖ ఉన్నతాధికారులు తెలియజేశారు.

ఏడు మండలాలు ఏపీలో కలిపితే

ఎందుకు మాట్లాడలేదు..?

- బీఆర్ఎస్ నేతలకు సతీష్‌మాదిగ ప్రశ్న

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో రేవంత్‌రెడ్డి ములాఖత్ అయినట్టు బీఆర్ఎస్ నేతలు అవాకులు, చెవాకులు పేల్చుతున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత సతీష్ మాదిగ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఏడు మండలాలు ఏపీలో కలిపితే ఆనాడు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నోటికి అదుపులేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టే సమయంలో పెద్ద రాష్ట్రం వస్తుందనీ, ఆ చిన్న మండలాలెంత? అని కేసీఆర్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ ప్లాంట్‌కు టెండర్లు లేకుండా పనులు అప్పజెప్పారని విమర్శించారు. టీపీసీసీ అధికార ప్రతినిధి భవానీరెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో అవినీతే జరగలేదంటూ మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీష్‌రెడ్డి సుద్ద పూసల్లా మాట్లాడుతున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, ఫోన్ ట్యాపింగ్, లిక్కర్ కుంభకోణం, పాఠశాలల మరమ్మత్తుల్లో ఇలా చెప్పుకుంటూ పోతే వారి అవినీతి బాగోతానికి అంతేలేదన్నారు. హరితహారం, గొర్రెలు, చేపల పంపిణీ నుంచి మొదలు పెడితే, విద్యార్థులకు ఇచ్చే శానిటరీ ప్యాడ్స్ వరకు అన్నింటిలోనూ అవినీతి చేశారని ఆరోపించారు.



అరుణాచల్ ప్రదేశ్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తున్న పేమాఖండు

ఆధునిక సవాళ్లకు అనుగుణంగా

అగ్నిమాపక శాఖ



- రూ.190.14 కోట్లతో నూతన భవనాల నిర్మాణం, వాహనాల్ల కొనుగోలు
- హైదరాబాద్ సహా పది ఉమ్మడి జిల్లాలకు ప్రయోజనం...

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆధునిక కాలంలో ఎదురవుతున్న సవాళ్లకనుగుణంగా అగ్నిమాపక శాఖను బలోపేతం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నది. బహుళ అంతస్తుల భవనాలు, పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాలతో పాటు ఇతర విపత్తుల సమయంలో తక్షణమే స్పందించడంతో పాటు నూతన సాంకేతిక పరిజ్ఞానం, అధునాతన పరికరాల వినియోగించుకునేందుకు వీలుగా రూ.190.14 కోట్లతో శాఖను బలోపేతం చేసేందుకు చర్యలు ప్రారంభించింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ గ్లోబల్ సిటీగా గుర్తింపు పొందడంతో100 నుంచి 200 మీటర్లపైబడిన బహుళ అంతస్తుల భవనాల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. అంత ఎత్తు భవనాల్లో ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు సంప్రదాయ పద్ధతుల్లోని వాహనాలు, సామగ్రితో సహాయక చర్యలు చేపట్టడం కష్టం. అలాగే పరిశ్రమలు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రమాదాల సమయంలోనూ వేగంగా సహాయక చర్యలు చేపట్టేందుకు ఆధునిక యంత్రాలు అవసరం. వీటన్నింటిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం అగ్నిమాపక శాఖను బలోపేతం చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఈ శాఖపై దృష్టిసారించారు. దేశ ఆర్థిక చోదక శక్తిగా ఉన్న అయిదు నగరాల్లో హైదరాబాద్ ఉన్నందున నగరం అవసరాలను వివరించడంతో పాటు రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. అందుకనుగుణంగా అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ వై.నాగిరెడ్డి కేంద్ర ప్రభుత్వంలోని హోం శాఖ అధికారులతో సంప్రదింపులు జరిపారు. ఫలితంగా రాష్ట్రంలో రూ.190.14 కోట్లతో అగ్నిమాపక శాఖ బలోపేతానికి కేంద్ర హోం శాఖ, రాష్ట్ర అగ్నిమాపక శాఖ అధికారుల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.142.61 కోట్లు విడుదల చేయనుండగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.47.53 కోట్లు అందజేయనుంది. త్వరలోనే ఈ మొత్తం నిధులు విడుదల కానున్నాయి. 2026 నాటికి ఈ నిధులన్నింటిని వినియోగించనున్నారు.

ఆధునిక పరికాలకు...

ఎత్తైన భవనాలు, పరిశ్రమలు, ఇతర ప్రమాదాల సమయంలో వినియోగించుకునేందుకు గానూ రూ.87.57 కోట్లతో ఆధునిక పరికరాలు కొనుగోలు చేయనున్నారు. ఇందులో 104 మీటర్ల ఎత్తైన హైడ్రాలిక్ ప్లాట్‌ఫాం, 68 మీటర్ల ఎత్తైన టర్న్‌టబుల్ నిచ్చెన, 32 మీటర్ల ఎత్తైన హైడ్రాలిక్ ప్లాట్‌ఫాం, ఫైర్‌ఫైటింగ్ రోబోట్స్, 20 ఇన్‌ఫ్లాటబుల్ రెస్క్యూ బోట్స్, వేగంగా మంటలార్పే హైప్రెజర్ పంపులతో కూడిన 18 అగ్నిమాపక శాఖ వాహనాలు కొనుగోలు చేయనున్నారు.

భవనాల ఆధునికీకరణ... నూతన వాహనాలు

ప్రమాదాల సమయంలో త్వరగా చేరుకోవడంతో పాటు ఆస్తి, ప్రాణ నష్టాలను సాధ్యమైనంతగా తగ్గించేందుకు వీలుగా రూ.57.04 కోట్లతో రాష్ట్రంలోని 18 నూతన అగ్నిమాపక శాఖ కార్యాలయాలను ఆధునికీకరించనున్నారు.నూతన వాహనాలు, అగ్నిమాపక పరికరాలు కొనుగోలు చేయనున్నారు.

మేడ్చల్-మల్కాజిగిరి, చాంద్రాయణగుట్ట, ఎల్.బి.నగర్, జూబ్లీహిల్స్, అంబర్‌పేట, రాజేంద్ర నగర్, షాద్ నగర్ కేంద్రాలలో రెండు వాహనాలుండగా, అలంపూర్, మక్తల్, స్టేషన్ ఘన్‌పూర్, నర్సాపూర్, హుస్నాబాద్, డోర్నకల్, కల్వకుర్తి, పినపాక, బాల్కొండ, ధర్మపురి, నందిపేట ఒకే వాహనం ఉన్నది. ప్రమాదాల సమయంలో తక్షణ సమాచారం చేరవేత, సహాయం అందజేతకు వీలుగా అగ్నిమాపక శాఖ రాష్ట్ర కార్యాలయాన్ని బలోపేతం చేయడంతో పాటు అధునాతన కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు, సమాచార నిర్వహణ వ్యవస్థ, వనరుల నిర్వహణ, కమాండ్ స్టాఫ్ ఏర్పాటుతో పాటు శాఖ పరంగా ఇచ్చే నిరభ్యంతర పత్రాలు (ఎన్‌వోసీ), బాణసంచా అనుమతులు తదితరాలకు రూ.9.50 కోట్లు వ్యయం చేయనున్నారు. అగ్నిప్రమాదాలను ఎదుర్కొనే విషయంలో సిబ్బందికి శిక్షణ, ప్రమాదాల సమయంలో ఉపయోగించే ఆధునిక పరికరాల కొనుగోలు, రాష్ట్ర విపత్తు నిర్వహణ కార్యాయలంలో శిక్షణకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుకు రూ.9.53 కోట్లు వ్యయం చేయనున్నారు .రూ.28.52 కోట్లతో ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లా కేంద్రాల్లో జిల్లా అగ్నిమాపక శాఖ కార్యాలయాలతో పాటు, చెన్నూర్, నిజమాబాద్ రూరల్, పాలకుర్తి, జయశంకర్ భూపాలపల్లి, వైరా, కొత్తకోట, మక్తల్, కొడంగల్, ఆలేరు, ఖానాపూర్, మోత్కూరు, జడ్చర్లలో నూతన అగ్నిమాపక శాఖ భవనాలు నిర్మించనున్నారు.

బిజినెస్

కార్పొరేట్లకు రూ.5 లక్షల కోట్ల రుణాలు..

- అప్పులకూ పెరిగిన డిమాండ్
- సాఫీగా రిటైల్, ఎంఎస్ఎంఈ రుణాలు
- ఈ ఏడాది 16 శాతం వృద్ధి అంచనా
- ఎస్‌బీఐ చైర్మెన్ దినేష్ ఖరా వెల్లడి

న్యూఢిల్లీ : కార్పొరేట్ల రుణాల డిమాండ్‌లో భారీ పెరుగుదల ఉందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) చైర్మెన్ దినేష్ కుమార్ ఖరా అన్నారు. బడా పారిశ్రామికవేత్తలకు సంబంధించి ప్రస్తుతం రూ. 5 లక్షల కోట్ల విలువైన రుణాల జారీ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. కార్పొరేట్‌ల వద్ద పుష్కలంగా నగదు నిల్వలు ఉన్నప్పటికీ.. ఇంతక్రితం మాదిరిగా కాకుండా, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు, సామర్థ్య విస్తరణకు నిధులు సమకూర్చేందుకు రుణాలను కోరుతున్నారని తెలిపారు. టర్మ్ లోన్ శాతాన్ని 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గించామన్నారు. వర్కింగ్ మూలధనం వినియోగంలో పెరుగుదల ఉందని.. ప్రస్తుత రుణ డిమాండ్ స్పష్టం చేస్తుందన్నారు. ఈ మార్పులు గణనీయమైన ప్రయివేటు రంగ అవకాశాలను సూచిస్తాయని ఖరా తెలిపారు. రుణాల విలువను సృష్టించేందుకు ఎస్‌బీఐ మంచి స్థానంలో ఉందన్నారు. ప్రాసెసింగ్ ప్రక్రియలోని కొత్త ప్రతిపాదనలు ఆశాజనకంగా ఉన్నాయన్నారు. దాదాపు రూ.5 లక్షల కోట్ల విలువ చేసే అప్పుల కోసం తమ వద్ద కార్పొరేట్లు ప్రతిపాదనలు పెట్టారన్నారు. ఈ ఏడాది రిటైల్, వ్యవసాయం, ఎంఎస్ఎంఈ రుణాల రంగాలలో 16 శాతం వృద్ధి చోటు చేసుకోవచ్చని అంచనా వేశారు. రిటైల్, అగ్రికల్చర్, ఎంఎస్ఎంఈ రుణాలకు సంబంధించి తమకు ఎలాంటి సవాళ్లు లేవని ఖరా తెలిపారు. ఈ రంగాలకు గత ఆర్థిక సంవత్సరం 2023-24లో రూ.21 లక్షల కోట్ల రుణాలు జారీ చేశామన్నారు. అధిక వడ్డీ రేట్లు ఉన్నప్పటికీ ఎస్‌బీఐ రిస్క్ అసెస్‌మెంట్, పూచీకత్తు ప్రక్రియల పటిష్టంగా ఉందన్నారు. వడ్డీ రేట్ల ప్రభావం రుణ పుస్తకం నాణ్యత్‌పై ప్రభావం చూపిస్తాయని భావించడం లేదన్నారు. గృహాలు, వాహన రుణాలపై ఎలాంటి ఒత్తిడి లేదన్నారు. మొత్తం రిటైల్ పోర్ట్‌ఫోలియోలో స్థూల ఎన్‌పీఏలు 0.7 శాతంగా మాత్రమే ఉన్నాయన్నారు. ఇది తమ పూచీకత్తు ప్రమాణాలు, సరైన నాణ్యమైన వ్యాపారాన్ని ఎంచుకునే తమ సామర్థ్యానికి నిదర్శనమన్నారు. తనఖా, కారు రుణాలను పూచీకత్తుతో చెల్లించడంతో తమకు అవకాశాలు పెరుగుతున్నాయని.. ఈ విభాగాల్లో ఎటువంటి సవాళ్లు లేవన్నారు.

జీవిత బీమా నూతన బీమా ప్రీమియంలో 15 శాతం వృద్ధి



ముంబయి : దేశంలోని జీవిత బీమా కంపెనీల నూతన బీమా ప్రీమియం, పాలసీల్లో పెరుగుదల నమోదయ్యింది. ప్రస్తుత ఏడాది మేలో జీవిత బీమా కంపెనీల నూతన వ్యాపార ప్రీమియం (ఎన్‌బీపీ) 15.5 శాతం పెరిగిందని లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ గణంకాలు వెల్లడించాయి. గడిచిన నెలలో పరిశ్రమ ప్రీమియం ఆదాయం రూ.27,034.2 కోట్లుగా నమోదయ్యింది. 2023 ఇదే నెలలో రూ.23,477.8 కోట్ల ప్రీమియం వసూల్లయ్యింది. గత మే నెలలో వ్యక్తిగత జీవిత బీమా కొత్త పాలసీలు 12.45 శాతం పెరిగి 18,68,096గా నమోదయ్యాయి. గతేడాది ఇదే నెలలో కొత్తగా 16,61,324 పాలసీలు జారీ అయ్యాయి. 2024 మేలో గ్రూపు పాలసీ ప్రీమియం వసూళ్లు 13.15 పెరుగుదల చోటు చేసుకుంది. వ్యక్తిగత, కార్పొరేట్ వినియోగదారుల నుంచి మెరుగైన బీమా రక్షణకు బల మైన డిమాండ్ చోటు చేసుకుందని లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ తెలిపింది. ఇది బీమా విస్తరణలో భవిష్యత్ పురోగతికి అవకాశాలను సృష్టిస్తోందని పేర్కొంది.

ఇక సిమ్ కార్డ్ ఉచితం కాదు..!

- ట్రాయ్ ప్రతిపాదనలు



న్యూఢిల్లీ : టెలికం కంపెనీల మధ్య ఉన్న పోటీ వల్ల ఇప్పటి వరకు సిమ్ కార్డులు ఉచితంగా అందించాయి. ప్రస్తుతం దేశంలో బీఎస్ఎన్ఎల్ మినహా మూడు ప్రయివేటు టెల్కోలు మాత్రమే మిగలడంతో టెలికం మార్కెట్‌పై గుత్తాదిపత్యం పెరిగింది. క్రమంగా చార్జీలు పెంచుతూ.. వినియోగ దారులపై భారం మోపుతున్నాయి. ఇదే క్రమంలో సిమ్ కార్డులను ఉచితంగా జారీ చేసిన కంపెనీలు.. ఇకపై కొత్త కనెక్షన్లకు ఛార్జీ వసూలు చేయనున్నాయి. ఇందుకోసం టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) ప్రతిపాదనలు సిద్ధం చేసిందని సమాచారం. ఫోన్ నంబర్‌కు, ల్యాండ్‌లైన్ నంబర్‌కు ఛార్జీలు వసూలు చేయాలని యోచిస్తోందని రిపోర్టులు వస్తున్నాయి. సహజ వనరుల్లానే ఫోన్ నంబర్ కూడా చాలా విలువయ్యిందని ట్రాయ్ భావిస్తుందని ఓ ఆంగ్ల మీడియాలో కథనాలు వస్తున్నాయి. కానీ.. ఇంతకాలం ఈ విషయాన్ని ఎవరి ప్రయోజనం కోసం పట్టించుకోలేదో స్పష్టం చేయలేదు. మరోవైపు తక్కువ వినియోగం కలిగిన నంబర్ల విషయంలో ఆయా టెలికాం కంపెనీలకు జరిమానా విధించాలని ట్రాయ్ యోచిస్తోందని సమాచారం. అదే జరిగితే భవిష్యత్తులో రెండో నెంబర్ వాడినా.. వాడకపోయిన, ఆలస్యంగా రీచార్జ్ చేసిన ప్రతీ నెల కనీస బిల్ చెల్లించాల్సి రావొచ్చేమో. ట్రాయ్ సిఫార్సులను త్వరలోనే ప్రభుత్వ ఆమోదానికి పంపనుందని సమాచారం. 2024లో దేశంలో దాదాపు డజన్ టెలికం కంపెనీలు ఉన్నాయి. రిలయన్స్ జియో రాక తర్వాత 2016 నుంచి అనేక కంపెనీలు కనుమరుగు అయ్యాయి. ఇప్పుడు బీఎస్ఎన్ఎల్ సహా జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా మాత్రమే మిగిలాయి. దీంతో పోటీ తగ్గి.. చార్జీల పెంపు వాటికి సులభం అయ్యిందనే విమర్శలు ఉన్నాయి.

బీఎండబ్ల్యూ కొత్త బైక్.. రూ.20.95 లక్షలు



న్యూఢిల్లీ : బీఎండబ్ల్యూ మోటారోడ్ తన ఆర్ 1300 జీఎస్‌ను ఆవిష్కరించింది. ఎక్స్‌షోరూం ధర రూ.20.95 లక్షలతో గురువారం దీన్ని భారత మార్కెట్లోకి విడుదల చేసింది. ఇప్పటికే మార్కెట్లో అందుబాటులో ఉన్న బీఎండబ్ల్యూ ఆర్ 1250 జీఎస్ కంటే రూ.40వేలు ఎక్కువ. కాగా.. కొత్త బైక్ ఆర్ 1300 జీఎస్ బైక్ 1300 సీసీ లిక్విడ్ కూల్డ్ బాక్సర్ ట్విన్ ఇంజన్‌తో ఆవిష్కరించింది. ఇంజిన్ 6 స్పీడ్ గేర్‌బాక్స్‌తో డిజైన్ చేసింది. ఈ బైకు దాదాపు 237 కిలోలు బరువుంటుంది.

బిగ్ సీలో సామ్‌సంగ్ గెలాక్సీ ఏఐ సూపర్ సేల్



హైదరాబాద్ : ప్రముఖ స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ తన గెలాక్సీ ఎఐ సిరీస్ మొబైల్స్‌ను తాము అందుబాటులోకి తెచ్చామని బిగ్ సీ ఫౌండర్, సీఎండీ బాలు చౌదరి తెలిపారు. ఈ ఫోన్ల సూపర్ సేల్ తమ సంస్థ షోరూమ్‌లలో జూన్ 14 తేదీ నుంచి ప్రారంభమవుతుందన్నారు. అంతర్జాతీయంగా అత్యంత పేరు ప్రఖ్యాతులు పొందిన గెలాక్సీ ఎఐ సిరీస్ మొబైల్ ఫోన్ల సూపర్ సేల్ తెలుగు రాష్ట్రాలలోని తమ షోరూంలల్లో లభ్యమవుతాయన్నారు. వీటి ప్రారంభపు ధర రూ.39,999గా ఉందన్నారు. సర్కిల్ టు సెర్చ్, లైవ్ ట్రాన్స్‌లేట్, చాట్ అసిస్ట్, నోట్ అసిస్ట్, 50 ఎంపి అడాప్టివ్ పిక్సెల్ టెక్నాలజీ తో కూడిన కెమెరా, నైటోగ్రఫీ, ఏఐ ఎడిట్ కెమెరా, గేమింగ్, స్నాప్ డ్రాగన్ 8 జెన్ 3, బిగ్గర్ వేపర్ ఛాంబర్ తదితర అత్యంత అధునాతన ఫీచర్లు ఈ ఫోన్‌లో ఉన్నాయన్నారు. వీటిని జీరో డౌన్ పేమెంట్, 24 నెలల నో కాస్ట్ ఇఎంఐ వంటి సదుపాయాలు లభిస్తాయని తెలిపారు. వీటి కొనుగోళ్లపై రూ.16000 వరకు ఇన్‌స్టంట్ క్యాష్ బ్యాక్, రూ 18,000 వరకు ఎక్స్ఛేంజ్ బోనస్ వంటి ఆకర్షణీయమైన ఆఫర్లు లభిస్తాయన్నారు.

ముంచెత్తిన నకిలీ పత్తి విత్తనాలు



రామగుండం కమిషనరేట్‌లో... పట్టుబడ్డ పత్తి విత్తనాలు, నిందితుడు అరెస్టు



కరీంనగర్ కమిషనరేట్‌లో పట్టుబడిన పత్తివిత్తనాలు, నిందితుల అరెస్టు

ఇప్పటికే క్వింటాళ్ల కొద్దీ పట్టుకున్న పోలీసులు

- దొడ్డిదారిన పల్లెలకూ నకిలీ ప్యాకెట్లు
- బైక్‌లు, ఎద్దుల బండ్లపై తరలింపు
- పోలీసుల తనిఖీల్లో నిషేధిత బీటీ-3పత్తి విత్తన ప్యాకెట్లు
- మరోవైపు డిమాండ్ ఉన్న పత్తివిత్తన ప్యాకెట్ల కృత్రిమ కొరత
- వ్యాపారుల మాయాజాలంతో ధరలు పైపైకి..
- పలుచోట్ల వ్యవసాయాధికారుల నిర్లక్ష్యం.. నష్టపోతున్న రైతులు

వ్యాపారులు మాయాజాలం సృష్టిస్తున్నారు. ఓ వైపు డిమాండ్ ఉన్న పత్తి విత్తన ప్యాకెట్ల కృత్రిమ కొరత ఏర్పడేలా చేస్తుండగా.. మరోవైపు నకిలీ విత్తనాలు సరిహద్దులు దాటి రాష్ట్రంలో రైతుల చెంతకు చేరుతున్నాయి.. ప్రతి ఏడాదిలాగే నకిలీ విత్తనాల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. అధికారులు, పోలీసులు ఎక్కడికక్కడ తనిఖీలు చేపట్టి క్వింటాళ్ల కొద్దీ నకిలీ విత్తనాలను పట్టుకుంటున్నా.. కొత్త దారుల్లో అవి రవాణా అవుతూనే ఉన్నాయి. నిషేధిత బీటీ-3 సహా ఊరూ పేరూ లేకుండా నకిలీ ధ్రువీకరణ వివరాలతో ముద్రించిన పత్తి విత్తనాలు సరి'హద్దు'లు దాటి రాష్ట్రంలోని కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ తదితర ప్రాంతాలకు చేరాయి. ప్రధానంగా గుజరాత్, మహారాష్ట్ర నుంచి అక్రమార్కులు ఈ నకిలీ విత్తన ప్యాకెట్లను మంచిర్యాల, అటు ఆదిలాబాద్ బార్డర్లు దాటిస్తున్నారు. అక్కడి నుంచి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు. అనుమానం రాకుండా బైక్‌లపైనా, ఎడ్ల బండ్లపైనా తరలిస్తున్నారు. విశ్వసనీయ, పక్కా సమాచారంతో పోలీసులు చేసే తనిఖీల్లో పట్టుబడుతున్న పత్తివిత్తన ప్యాకెట్లే క్వింటాళ్లలో ఉంటుంటే.. వారి కండ్లుగప్పి పల్లెలకు చేరిన విత్తనాలు ఏ స్థాయిలో ఉంటాయో బేరీజు వేసుకోవచ్చు. ఇదిలా వుంటే... డిమాండ్ ఉన్న పత్తి విత్తన ప్యాకెట్ల కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారులు తమ మాయాజాలంతో ధరలు అమాంతం పెంచుతూ బ్లాక్‌లో విక్రయిస్తూ రూ.లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా పలుచోట్ల వ్యవసాయాధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారు. దీంతో దళారీలు ఆడిందే ఆటగా తయారైంది. నకిలీ విత్తనాల విక్రయాలు రాష్ట్రంలో బహిరంగంగా జరుగుతున్నా పట్టుబడింది కొద్దిగా మాత్రమే. ఇంకా కోట్ల రూపాయల విత్తనాలు లక్షలాది మంది రైతులకు అంటగట్టినట్టు తెలిసింది.

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో పత్తి సాగు చేసేందుకు రైతులు విత్తనాల కోసం దుకాణాలకు వెళ్తే తాము కోరుకున్న కంపెనీలవి ఎమ్మార్పీకన్నా అధిక ధర పెట్టాల్సి వస్తోంది. ఎక్కువ మంది ఒకే రకం విత్తనాలు అడుగుతుండటంతో వ్యాపారులు పత్తి విత్తనాల కృత్రిమ కొరత సృష్టిస్తూ కర్షకులను ఆగం చేస్తున్నారు. నో స్టాక్ బోర్డులు పెడుతున్నారు. అవే రకం కావాలని రైతులు బతిమిలాడితే ఎక్కువ ధరకు తెప్పించగలమని నమ్మించి రెట్టింపు కన్నా అధిక ధర వసూలు చేస్తున్నారు. రూ.860కి లభించే విత్తనాల ప్యాకెట్‌ను రూ.1600కు అమ్ముతున్నారు. కొన్ని చోట్ల కొన్ని కంపెనీల విత్తనాల ధర రూ.2 వేల వరకు పలుకుతోంది.

గతేడాది రూ.14వేలు పలికిన క్వింటా పత్తి..

పదేండ్ల కిందటి సాగు కంటే ప్రస్తుతం పత్తి సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిందనే చెప్పొచ్చు. రాష్ట్రంలో ఈసారి 60లక్షల ఎకరాల్లో పత్తి సాగవుతుందని వ్యవసాయ శాఖ అంచనా. ధర ఎక్కువ ఉండటంతో రైతులు పత్తిపైనే మక్కువ చూపారు. ప్రభుత్వం 1.20కోట్ల విత్తనాల ప్యాకెట్లను అందుబాటులో ఉంచింది. అయినా నకిలీ పత్తి విత్తనాల ప్యాకెట్లు గుజరాత్, మహారాష్ట్ర నుంచి దళారుల ద్వారా రైతులకు చేరడం గమనార్హం. ఉదాహరణకు.. 2014కంటే ముందు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సుమారు 4లక్షల ఎకరాల్లో సాగైన పత్తి నేడు కనీసం లక్షా 50వేల ఎకరాలు కూడా దాటడం లేదు. అందుకు కారణాల్లేకపోలేదు. సాగునీటి రంగం అభివృద్ధి చెంది ప్రస్తుతం మెట్ట ప్రాంతాల్లో కూడా నీటి లభ్యత పెరిగింది. దీంతో ఒకప్పుడు 3లక్షలు కూడా సాగవని వరి సాగు విస్తీర్ణం నేడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 12లక్షల వరకు సాగవుతోంది. దీంతో ఉన్న కొద్దిపాటి విస్తీర్ణంలోనే పత్తి వేస్తున్నారు. అయితే, 2022 నుంచి పత్తి క్వింటా ధర అమాంతం పెరిగింది. గతంలో క్వింటా పత్తి రూ.4వేల నుంచి రూ.6వేలు కూడా పలికేది కాదు. 2022లో ఏకంగా రూ.18వేలకు క్వింటా పత్తిని వ్యాపారులు కొనుగోలు చేశారు. గతేడాది రూ.14వేల వరకూ పలకడంతో ఈ ఏడాది పత్తి సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఇదే అదునుగా వ్యాపారులు విత్తనాల కృత్రిమ కొరత సృష్టించడం, అడ్డదారుల్లో నిషేధిత బీటీ -3 పత్తి విత్తన ప్యాకెట్లు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని తెలిసింది.

వరి విత్తనాలూ సక్రమమేనా?

గతంలో మానకొండూర్ సీడ్స్ కంపెనీలో నిర్వహించిన తనిఖీల్లో వరి విత్తనాల నిల్వలో 796 బ్యాగుల తేడా రాగా.. హుజూరాబాద్ మండలం సింగాపూర్ సీడ్‌ప్లాంట్‌లో 350 క్వింటాళ్లను రికార్డుల్లో నమోదు చేయకపోవడంతో కేసులు నమోదు చేశారు. దమ్మక్కపేట సమీపంలోని సీడ్ ప్లాంట్‌లో విత్తన ధ్రువీకరణ లేకుండా గతంలో జారీ చేసిన లేబుళ్లు(ట్యాగులు) అంటించి విత్తన సంచులను మార్కెటింగ్ చేస్తున్నట్టు తేలింది. జేజీఎల్‌కు సంబంధించి జారీ చేసిన లేబుళ్లను బీపీటీ విత్తన సంచులకు వినియోగించడం అధికారుల పర్యవేక్షణ తీరును చాటుతోంది. ఈ పరిస్థితులను చూస్తుంటే వరి విత్తనాలు కూడా సక్రమమేనా? అనే అనుమానాలు తలెత్తుతున్నాయి.

పోలీసుల తనిఖీల్లో పట్టుబడిన నకిలీ విత్తనాలు, నమోదైన కేసుల వివరాలు

దుర్శేడ్ తనిఖీల్లో 60కిలోల పట్టివేత

ఈనెల 7న పోలీసులకు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ గ్రామంలో కరీంనగర్ టాస్క్‌ఫోర్స్, స్పెషల్‌బ్రాంచ్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. మంచిర్యాల జిల్లా వారం గ్రామంలో నివాసం ఉంటున్న చందు నాగేశ్వరరావు తన బైక్‌పై రూ.1.20లక్షల విలువజేసే 60కేజీల నకిలీ పత్తి విత్తనాలను తరలిస్తుండగా పట్టుకున్నారు.

ఎడ్ల బండిపై తరలిస్తూ..

ఈ నెల 5న రామగుండం కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లా వేమనపల్లి ఫెర్రీ పాయింట్ వద్ద ఎద్దుల బండిపై తరలిస్తున్న 2.5క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను పోలీసులు, స్థానిక మండల వ్యవసాయాధికారితో కలిసి పట్టుకున్నారు. మహారాష్ట్ర నుంచి సిరోంచ నుంచి సుమారు రూ.6.75లక్షల విలువైన నకిలీ పత్తి విత్తనాలు రాష్ట్ర సరిహద్దులు దాటాయన్న పక్కా సమాచారం మేరకు నిందితులను అరెస్టు చేశారు.

అనుమానం వచ్చి తనిఖీ చేయగా..

నమ్మదగిన సమాచారం మేరకు రామగుండం పోలీసు కమిషరేట్ పరిధిలోని సీపీ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సంజయ్, ఎస్ఐ లచ్చన్న తన సిబ్బందితో మంచిర్యాల జోన్‌లోని హాజీపూర్ పరిధిలోని ముల్కల వద్ద తనిఖీలు చేపట్టారు. ఈక్రమంలో జగిత్యాల జిల్లా కోరుట్ల నుంచి మంచిర్యాల వైపుగా బైక్‌పై సంచులతో ఇద్దరు వస్తుండగా అనుమానం వచ్చి తనిఖీ చేయగా సంచుల్లో రూ.1.80లక్షల విలువజేసే 60కిలోల నకిలీ పత్తి విత్తనాలను గుర్తించారు.

రూథర్‌ఫోర్డ్ అర్ధ సెంచరీ

న్యూజిలాండ్‌పై గెలుపుతో సూపర్-8కు వెస్టిండీస్



ట్రినిడాడ్: టి20 ప్రపంచకప్ సూపర్-8కు ఆతిథ్య వెస్టిండీస్ జట్టు దూసుకెళ్లింది. గ్రూప్-సిలో న్యూజిలాండ్‌తో గురువారం జరిగిన మ్యాచ్‌లో వెస్టిండీస్ జట్టు 13 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ గెలుపుతో వెస్టిండీస్ సూపర్-8లోకి ప్రవేశించగా.. కివీస్ రెండు మ్యాచుల్లో ఓటమితో సూపర్-8కు చేరడం క్లిష్టం చేసుకుంది. తొలుత విండీస్ బ్యాటర్ రూథర్‌ఫోర్డ్.. అజేయ అర్ధ సెంచరీకి తోడు పూరన్(17), హొసైన్(15) బ్యాటింగ్‌లో రాణించారు. దీంతో విండీస్ జట్టు తొలిగా బ్యాటింగ్‌కు దిగి నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 149 పరుగులు చేసింది. రూథర్‌ఫోర్డ్ అద్భుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. 39బంతుల్లో 68 పరుగులు చేసి విండీస్ నుంచి గట్టెక్కించాడు. అతని ఇన్నింగ్స్‌లో ఆరు సిక్సర్లు , రెండు ఫోర్లు ఉన్నాయి. ఓ దశలో విండీస్ 12.3 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 76 పరుగులు మాత్రమే చేసింది. ఆ దశ రూథర్‌ఫోర్డ్ సాహసోపేత ఇన్నింగ్స్ ఆడాడు. విండీస్ జట్టు 112పరుగులకే 9వికెట్ల కష్టాల్లో పడ్డా.. చివరి వికెట్‌కు రూథర్ ఫర్డ్... పేసర్ మోంటీ(0) సహకారంతో జట్టు స్కోర్‌ను 149పరుగులకు చేర్చాడు. చివరి 12బంతుల్లో 37పరుగులు చేసి జట్టు విండీస్ జట్టు భారీస్కోర్‌కు దోహదపడ్డాడు. అనంతరం 150 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 136 పరుగులే చేసింది. వెస్టిండీస్ బౌలర్లలో అల్జరీ జోసెఫ్‌కు నాలుగు, మోంటీకి మూడు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రూథర్‌ఫోర్డ్‌కు లభించింది.

స్కోర్‌బోర్డు...

వెస్టిండీస్ ఇన్నింగ్స్: కింగ్ (సి)కాన్వే (బి)నీషమ్ 9, ఛార్లెస్ (బి)బౌల్ట్ 0, పూరన్ (సి)కాన్వే (బి)సౌథీ 17, రోస్టన్ ఛేస్ (సి)రచిన్ రవీంద్ర (బి)ఫెర్గుసన్ 0, రువాన్ పావెల్ (సి)కాన్వే (బి)సౌథీ 1, రూథర్‌ఫోర్డ్ (నాటౌట్) 68, ఆకెల్ హొసైన్ (సి)నీషమ్ (బి)సాంట్నర్ 15, రస్సెల్ (సి)ఫెర్గుసన్ (బి)బౌల్ట్ 14, షెఫర్డ్ (ఎల్‌బి)ఫెర్గుసన్ 13, జోసెఫ్ (బి)బౌల్ట్ 6, మోంటీ (నాటౌట్) 0, అదనం 6. (20ఓవర్లలో 9వికెట్ల నష్టానికి) 149పరుగులు.

వికెట్ల పతనం: 1/1, 2/20, 3/21, 4/22, 5/30, 6/58, 7/76, 8/103, 9/112

బౌలింగ్: బౌల్ట్ 4-1-16-3, సౌథీ 4-0-21-2, ఫెర్గుసన్ 4-0-27-2, నీషమ్ 4-0-27-1, ఫిలిప్స్ 1-0-9-0, సాంట్నర్ 2-0-27-1, మిఛెల్ 1-0-19-0

న్యూజిలాండ్ ఇన్నింగ్స్: కాన్వే (సి)రోస్టన్ ఛేస్ (బి)ఆకెల్ హొసైన్ 5, ఫిన్ అలెన్ (సి)రస్సెల్ (బి)జోసెఫ్ 26, రచిన్ రవీంద్ర (సి)రస్సెల్ (బి)మోటీ 10, విలియమ్సన్ (సి)పూరన్ (బి)మోంటీ 1, మిఛెల్ (బి)మోటీ 12, ఫిలిప్స్ (సి)రువన్ పావెల్ (బి)జోసెఫ్ 40, నీషమ్ (సి)కింగ్ (బి)జోసెఫ్ 10, సాంట్నర్ (నాటౌట్) 21, సౌథీ (సి అండ్ బి)జోసెఫ్ 0, బౌల్ట్ (బి)రోస్టన్ ఛేస్ (బి)రస్సెల్ 7, ఫెర్గుసన్ (నాటౌట్) 0, అదనం 4, (20ఓవర్లలో 9వికెట్ల నష్టానికి) 136పరుగులు.

వికెట్ల పతనం: 1/20, 2/34, 3/39, 4/64, 5/63, 6/85, 7/108, 8/108, 9/117

బౌలింగ్: ఆకెల్ హొసైన్ 4-0-21-1, షెఫర్డ్ 3-0-36-0, రస్సెల్ 4-0-30-1, జోసెఫ్ 4-0-19-4, మోంటీ 4-0-25-3, ఛేస్ 1-0-4-0

రష్యా మానవాళికి గొప్ప సహకారం అందించింది : వెనిజులా



కారకాస్ : రష్యా మానవాళికి గొప్ప సహకారం అందించిందని వెనిజులా పేర్కొంది. బుధవారం కారకాస్‌లో నిర్వహించిన 'రష్యా డే' 34వ వార్షిక వేడుకల్లో వెనిజులా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్, రష్యా రాయబారి సెర్గీ మెలిక్ పాల్గొన్నారు. మానవాళికి రష్యా అందించిన తోడ్పాటు, అందించనున్న సహకారం దృష్ట్యా తాము రష్యాడేను జాతీయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని వెనిజులా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ పేర్కొన్నారు. సైన్స్, ఫైనాన్స్, ఎకానమీ, ఎనర్జీ, సెక్యూరిటీకి సంబంధించిన రంగాలలో 340 సహకార ఒప్పందాలపై వెనిజులా, రష్యా సంతకం చేశాయని తెలిపారు. అమెరికా, దాని మిత్రదేశాలు విధించిన 21,000కు పైగా ఏకపక్ష ఆంక్షల కారణంగా రష్యా ఆర్థిక వ్యవస్థ దిగ్బంధనాన్ని ఎదుర్కొందని చెప్పారు. రష్యా తన సార్వభౌమత్వాన్ని, స్వతంత్రతను కాపాడుకోవాలని నిర్ణయించుకుందని రోడ్రిగ్జ్ పేర్కొన్నారు. బ్రిక్స్ దేశాల మాదిరిగా స్వతంత్ర దేశాలు ఉమ్మడి కూటమిని ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. ఈ ఆర్థిక సహకారం అంతర్జాతీయ వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థను డాలర్ రహితంగా మార్చేందుకు అనుమతిస్తుందని, ఫలితంగా మానవాళిని తుడిచిపెట్టాలని నిర్ణయించుకున్న ఆధిపత్య దేశాలను విచ్ఛిన్నం చేసే చారిత్రక యత్నం అవుతుందని అన్నారు. వెనిజులా, రష్యా, ఇతర దేశాలు బహుళ ఆధిపత్య వ్యతిరేక యత్నాలతో కొత్త అంతర్జాతీయ కూటమిని ఏర్పాటుచేసే దిశగా కదులుతున్నాయని రోడ్రిగ్జ్ ఉద్ఘాటించారు.

పెరుగుతున్న యాజమాన్యాల దాడులు

- సన్నగిల్లుతున్న కార్మికుల హక్కులు
- ఇంటర్నేషనల్ ట్రేడ్ యూనియన్ కాన్ఫెడరేషన్ ఆందోళన



బ్రసెల్స్ : యాజమాన్యాల నుంచి పెరుగుతున్న దాడులతో కార్మికుల హక్కులు సన్నగిల్లుతున్నాయని ఇంటర్నేషనల్ ట్రేడ్ యూనియన్ కాన్ఫెడరేషన్ (ఐటీయూసీ) ఆందోళన వ్యక్తం చేసింది. ట్రేడ్ యూనియన్లపై పెరుగుతున్న దాడులను, ప్రజాస్వామ్య విలువలపై దాడులను గ్లోబల్ రైట్స్ ఇండెక్స్-2024 నివేదిక తెలియజేస్తుంది. బంగ్లాదేశ్, బెలారస్, (42 మంది యూనియన్ అధికారులు ఇప్పటికీ జైలులో ఉన్నారు), ఈక్వెడార్, ఈజిప్ట్, ఎస్వాటిని, గ్వాటెమాల, మయన్మార్, ఫిలిప్పీన్స్, ట్యునీషియా, టర్కీ దేశాలలో ట్రేడ్ యూనియన్ల పరిస్థితి దారుణంగా ఉందని పేర్కొంది. బంగ్లాదేశ్, కొలంబియా, గ్వాటెమాల, హోండురాస్, ఫిలిప్పీన్స్, రిపబ్లిక్ ఆఫ్ కొరియాలో ట్రేడ్ యూనియన్లకు చెందిన 22 మంది హత్యకు గురయ్యారని నివేదిక వెల్లడించింది. రొమేనియా, బ్రెజిల్ మాత్రమే తమ రేటింగ్‌లను మెరుగుపర్చుకున్నాయని, ట్రేడ్ యూనియన్లకు ప్రపంచంలోనే అత్యంత అధ్వానమైన ప్రాంతంగా మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికా నిలిచాయని తెలిపింది. ఈ సందర్భంగా ఐటీయూసీ ప్రధాన కార్యదర్శి లూక్ ట్రయాంగిల్ మాట్లాడుతూ పౌర స్వేచ్ఛ, కార్మికుల హక్కులు, శ్రామిక ప్రజల ప్రయోజనాలపై జరుగుతున్న అత్యంత భయానకమైన దాడిని నివేదిక వెల్లడించిందని తెలిపారు. యూరప్‌లో కార్మిక సంఘాలపై దాడులు పెచ్చుమీరుతున్నాయని, సమ్మె హక్కు, ఇతర డిమాండ్లపై దాడి జరుగుతుందని చెప్పారు. స్వీడన్‌లో యూనియన్లకు, టెస్లా మధ్య జరిగిన వివాదమే ఇందుకు ఉదాహరణ అని తెలిపారు. తమ సహోద్యోగుల జీవితాలను మెరుగుపరచడానికి, ప్రజాస్వామ్య హక్కులను రక్షించడానికి, మితవాదులను ఎదిరించడానికి తీవ్రమైన ప్రమాదాలను ఎదుర్కొనే ధైర్యవంతులైన కార్మికులు, ట్రేడ్ యూనియన్ నేతల పరిస్థితిని ఈ సూచిక చెబుతుందని ట్రయాంగిల్ వివరించారు.

అమెరికా క్రికెట్ స్టేడియం తొలగింపు



న్యూయార్క్: అమెరికాలోని నసావు కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియాన్ని తొలగించారు. ఈ టోర్నీ కోసం న్యూయార్క్‌లో నసావు కౌంటీ క్రికెట్ గ్రౌండ్‌ను ఆగమేఘాల మీద నిర్మించిన సంగతి తెలిసిందే. ఈ స్టేడియంలో జరగాల్సిన మ్యాచ్‌లన్నీ ముగియడంతో ఈ మైదానాన్ని తీసేశారు. ఆ స్టేడియాన్ని క్లీన్ చేసేందుకు కసరత్తులు సిద్ధం అయ్యాయి. బుధవారం అమెరికాతో భారత్ ఆడిన మ్యాచే ఆ వేదికలో చివరిది. ఈ పాక్షిక స్టేడియాన్ని క్రమంగా తొలగించనున్నారు. కేవలం వంద రోజుల వ్యవధిలోనే నసావు స్టేడియాన్ని నిర్మించారు. అయితే ఈ పిచ్‌పై ఆడిన అన్ని జట్లు తీవ్ర ఇబ్బందులు పడ్డాయి. అనూహ్యమైన బౌన్స్ ఉన్న ఈ స్టేడియంలో బౌలర్లే పైచేయి సాధించారు. బ్యాటర్లకు పరుగులు తీయడం కష్టం అయ్యింది. మైదానంలో ఉన్న పచ్చికను అడిలైడ్‌ను తీసుకువచ్చి ఇక్కడ పరిచారు. లాంగ్ ఐలాండ్‌లో ఉన్న ఈసన్‌ఓవర్ పార్కులో ఈ స్టేడియాన్ని నిర్మించిన విషయం తెలిసిందే. పది రకాల డ్రాప్ ఇన్ పిచ్‌లతో ఇక్కడ మైదానాన్ని నింపేశారు. దీంట్లో నాలుగు గ్రౌండ్లు ప్రధానమైనవి కాగా, ఆరు శిక్షణ కోసం వాడారు. బుధవారం మ్యాచ్ తర్వాత క్రమ పద్ధతిలో నసావు స్టేడియాన్ని తొలగించనున్నారు. మైదానం నుంచి తీసిన పచ్చిక లాస్ వెగాస్‌కు తరలించనున్నారు. ఆరు వారాల వ్యవధిలో నసావు స్టేడియాన్ని పూర్తిగా నిర్మూలిస్తారు. ఈ స్టేడియం సామర్థ్యం 34 వేలు. జూన్ 9వ తేదీన భారత్, పాక్ మధ్య జరిగిన మ్యాచ్‌కు ఈ స్టేడియం పూర్తిగా నిండిపోయింది.

బాలికల చెస్ ఛాంప్ దివ్య



గాంధీనగర్(గుజరాత్): ప్రపంచ జూనియర్ బాలికల చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను భారత్‌కు చెందిన దివ్య దేశ్‌ముఖ్ చేజిక్కించుకుంది. గురువారం జరిగిన చివరి రౌండ్ పోటీలో దివ్య బల్గేరియాకు చెందిన క్రస్టేవాపై సంచలన విజయం సాధించింది. నాగ్‌పూర్‌కు చెందిన 18ఏళ్ల దివ్య.. ఈ టోర్నీలో టాప్‌సీడ్‌గా బరిలోకి దిగింది. మొత్తం 11 రౌండ్‌లకు జరిగిన ఈ పోటీలో దివ్య 9విజయాలు 2డ్రాలతో 10పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. మిర్చియన్(9.5), అల్లహృదియేవా(8.5) ఆ తర్వాత స్థానాల్లో నిలిచారు. ఆర్మేనియాకు చెందిన గరిబ్యాన్(8.5పాయింట్లు), అమెరికాకు చెందిన యెమిన్ ఒహన్యాన్ కూడా 8.5పాయింట్లతో గరిబ్యాన్‌తో సమంగా నిలిచినా.. టై బ్రేక్‌లో విజయం సాధించడంతో గరిబ్యాన్ ఆ తర్వాతి స్థానంతో సరిపుచ్చుకుంది.

అయిదుగురి హత్య కేసులో ముగ్గురికి జీవితఖైదు : హైకోర్టు తీర్పు

హైదరాబాద్: .అంబర్‌పేటలో 2010లో అయిదుగురి హత్య కేసులో ముగ్గురికి హైకోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది.ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురిని హత్య చేసేందుకు నిందితులు నేరపూరిత కుట్రకు పాల్పడ్డారనే తేల్చుతూ జస్టిస్ కె. లక్ష్మణ్, జస్టిస్ జువ్వాడి శ్రీదేవిలతో కూడిన డివిజన్ బెంచ్ గురువారం తీర్పు చెప్పింది. నిందితులపై సెక్షన్ 302 (హత్య), 120-బి (నేరపూరిత కుట్ర) కింద శిక్ష విధించింది. నిందితులు సయ్యద్ జహంగీర్, అతని సోదరుడు సయ్యద్ కరీం మరియు బావ షేక్ జబ్బర్ హుస్సేన్‌లను నిర్దోదోషులని కింది కోర్టు చెప్పిన తీర్పును రద్దు చేసింది.. కుటుంబ హత్య కేసులో నిందితులుగా ఉన్న ఈ ముగ్గురితో పాటు మరో ఆరుగురిని నిర్దోషులుగా 2012లో కింది కోర్టు తీర్పు చెప్పింది. దీనిపై దాఖలైన అప్పీల్‌ను హైకోర్టు ఆమోఇంచింది. ప్రాసిక్యూషన్ సమర్పించిన సాక్ష్యం వైద్యపరమైన సాక్ష్యాధారాలు ఉన్నాయని గుర్తు చేసింది. సయ్యద్ జహంగీర్ 2008లో నేహా అఫ్రీన్‌ను వివాహం చేసుకున్నాడు. పెండ్లయిన కొద్ది నెలలకే భార్యాభర్తల మధ్య విభేదాలు వచ్చాయి. ఆ మహిళ తన తల్లిదండ్రులు మహమ్మద్ ఖమరుద్దీన్, సాజిదా బేగంలతో కలిసి జీవించడం ప్రారంభించింది. ఆమె అత్తమామలపై ఫిర్యాదు ఆధారంగా పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు ఆమె భర్తపై వరకట్న నిషేధ చట్టం కింద కేసు కూడా నమోదైంది. ఆమె భర్త, తల్లిదండ్రులు ఆ కేసుల విచారణ నిమిత్తం కోర్టుకు హాజరౌతున్నారు. ఒకసారి కోర్టు నుండి ఇంటికి తిరిగి వెళుతుండగా జహంగీర్ తల్లి రోడ్డు ప్రమాదంలో మరణించింది. దీంతో జహంగీర్ తన భార్య ఆమె కుటుంబంపై కక్ష పెంచుకున్నారు. మే 30, 2010 తెల్లవారుజామున, జహంగీర్, అతని ఇద్దరు సోదరులు, బావ, మరో ఐదుగురు అత్తమామల ఇంట్లోకి చొరబడి, మొద్దుబారిన ఆయుధాలతో అఫ్రీన్, ఆమె తల్లిదండ్రులు, ఇద్దరు సోదరులను హత్య చేశారు. అఫ్రీన్ మరణవాంగ్మూలం నమోదు కాలేదని చెప్పి నిందితులను నిర్దోషిగా విడుదలకు కింది కోర్టు ఇచ్చిన తీర్పును తప్పుపట్టింది.

క్రిమినల్ రూల్స్ ఆఫ్ ప్రాక్టీస్‌లోని రూల్-33 ప్రకారం, డాక్టర్ తన డిక్లరేషన్‌ను రికార్డ్ చేయడానికి ముందు గాయపడిన వారి పరిస్థితిని నిర్ధారించాలి. బాధితురాలు తన వాంగ్మూలాన్ని ఇచ్చే పరిస్థితిలో లేనికారణంగా వాంగ్మూలాన్ని నమోదు చేయకపోవచ్చునన్న విషయాన్ని కింది కోర్టు విస్మరించి ఉదాశీనంగా తీర్పు చెప్పిందని తేల్చింది. ముగ్గురు నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. నెల రోజుల్లోగా సంబంధిత కోర్టులో లొంగిపోవాలంది. నిందితులకు రూ.20 వేలు చొప్పున జరిమానాను విధించింది.